ఆంధ్రసచిత్రవా... త్రిక

ఇంటికి దీపం ఇల్లాలు



25 న.పై. 20-1-60

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



"పండిత పుత్రః"

—ఫొటో: డి. వెంకటేశ్వరరావు (ఏలూరు).



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ్) చాల ఇంపైన టాల్కుం చేర్చబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో మెరుగు చూపుట, చెమటను ఆపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను అపుచేయును.

గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుభ్రమైన వేపపుకొమ్మల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు, క్రిమి సంహారక సంబంధమగు శక్తియు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును

టి. యస్. ఆర్ & కో., కుంబకోణమ్

C. L. Mani

ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 19

20-1-60
బుధవారం

వికారి పుష్య బహుళ షష్ఠి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1

ముఖచిత్రం

సారథివారి 'కాళిదాసు' చిత్రంలో
నాగేశ్వరరావు

లేఖలు

సంక్రాంతి సంచిక

ఆర్యా,

సంక్రాంతి సంచికలో "కలియుగ వైకుంఠం" అని శ్రీ చెలికాని అన్నారావు వ్రాసినవ్యాసంచాలా బాగుంది. మధ్యపేజీలలో ప్రచురించిన చిత్రములుగూడా చాలా బాగున్నాయి. ఆ వ్యాసాల్లో శ్రీ తిరుపతి వేంకటేశ్వరుని అవతరణ, ఆయన మహిమలు, మరియు ఆయనపేరుతో నిర్మించబడుచున్న భవనములు మొదలగునవన్నియు సచిత్రముగా ప్రచురించి, ఈ సంక్రాంతి శుభదినములలో పాఠకుల మనస్సులకు ఆనందము చేకూర్చిన సంపాదకులకు పాఠకలోకము తరఫున అభివందనములు తెలుపుచున్నాను.

కే. వి. యస్. చిరంజీవి,
విజయవాడ.

* * *

సంక్రాంతి సంచిక గారు వ్రాసిన, "అత్తగారూ...అవు స్పెం. 28" అన్న తమాషా వ్యాసం, ఎస్. వి. రంగారావుగారు వ్రాసిన "వేట" అన్న వ్యాసం, సావిత్రిగారి "అగ్రాయాత్ర", అక్కినేని నాగేశ్వరరావుగారు వ్రాసిన, "దైవం-స్వర్గం" మొదలైనవి నన్నాకర్షించినవి.

అచ్చి రఘురామరెడ్డి,
మద్రాసు.

త్యాగం

"త్యాగం" అను నాటకం చాల బాగుగానున్నది. రచయిత పి. దేవయ్యగారికి నా అభినందనలు.

బి. ప్రేమమోహన్,
నూజివీడు.

* * *

ఖైదీ పి. దేవయ్యగారు ఖైదులో వుండి వ్రాసిన చరకు కథను ఖైదులోకే పర ప్రకాశం వేశానా అనిపిస్తుంది. నాకు ఈ కథ పి. దేవయ్యగారి కథే గాబోలనిపిస్తుంది. లోకంలో ప్రతివారు జీవితాన్ని త్యాగము చేసేందుకు సిద్ధపడాలి అని ఈ నాటకం నిరూపిస్తుంది.

మందాళ్ వెంకటేశ్వరరెడ్డి
సంగంజాగర్లమూడి.

* * *

పి. దేవయ్యగారు వ్రాసిన "త్యాగం" కడురమ్యముగా ఉంది. విద్యాగంధములేని ధనమందాంధులుచేయు అకృత్యములు, విమర్శనాజ్ఞానము లేనివిద్యావంతుల చర్యలు, తమజీవితములు త్యాగముచేసియైనను సజ్జనులనురక్షించు గొప్పవ్యక్తులనుబహుప్రజ్ఞావంతముగా చిత్రించి పత్రికా పాఠకులను ఉర్రూతలూగించిన దేవయ్యగార్కి నా కృతజ్ఞతలు.

కాతపూడి రమణయ్య
మంచిలి.

రాజధాని కబుర్లు

ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి

ఈనెల 10వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ సభ్యులు సమావేశమయ్యారు. జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి పార్టీ నాయకత్వానికి రాజీనామా ఇచ్చారు. కొత్త నాయకుడుగా శ్రీ దామోదరం సంజీవయ్యను శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించగా, డా. ఎన్. లక్ష్మీనరసయ్య బలపరిచారు. శ్రీ సంజీవయ్య ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మంత్రివర్గంలో ఎంతమంది, ఎవరెవరూ ఉండవలసినదీ కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో సంప్రతించి వారి ఆమోదాన్ని పొందటానికి 10వ తేదీ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వెళ్లారు. నాయకుడుగా ఎన్నిక కాగానే ఆయన, శ్రీ సంజీవరెడ్డి కలిసి గవర్నరు సచారును కలిసికొన్నారు. ఇవి పదో తేదీన జరిగిన విశేషాలు.

అవకాశం వచ్చినప్పుడు, తనకై వినియోగించుకున్న వారికే భగవంతుడు మళ్ళీ మళ్ళీ అవకాశాలిస్తుంటాడు – అన్నారు శ్రీ సంజీవరెడ్డి. ఇదివరకు ఒకసారి [illegible] మంత్రిపదవి కాదని, ఆంధ్ర కాంగ్రెసుకు నాయకులయ్యారాయన. ఆ అవకాశం [illegible] అలా వినియోగించుకున్నందుకు, [illegible] ముఖ్యమంత్రి పదవితరువాత కాంగ్రెసు అధ్యక్ష పదవి వరించే అవకాశం ఆయనకు లభించింది.

[illegible] పొందారని తెలిసి కూడా [illegible]. చిన్నప్పుడు బాల్యంలో [illegible], [illegible] పద్యాలు కట్టడం నేర్పిన రాఘవాచారి గారి హృదయపూర్వకమైన దీవెనలతో, [illegible] తెచ్చి ఇచ్చిన [illegible] కనడంవలనో, ఆయన జీవితంలో ప్రతి మెట్టు వద్ద కలిసి అదృష్టం ఆయన్ను వరించింది! పూలమాలలు వేసి ఆయనను సత్కరించింది.

శ్రీ సంజీవరెడ్డి [illegible] కొత్త ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు కూడా [illegible] శ్రీ సంజీవయ్య [illegible] ప్రజల [illegible] [illegible]

1950 లో శ్రీ సంజీవయ్య [illegible] [illegible] 1955 లో [illegible] శ్రీ సంజీవయ్య [illegible]

[illegible] శ్రీ సంజీవరెడ్డి [illegible]

సమస్యలు – సంజీవరెడ్డి

[illegible] శ్రీ [illegible] 10, 11 [illegible]




ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి.

రాజధాని కబుర్లు

కారికంగా ఆంధ్రులకు వీడ్కోలు చెప్పారు.


ఈ సమీక్షలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం ప్రస్తావించవలసిన అవసరంలేదు. వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధినిగురించి ప్రస్తావన ఆవశ్యకతలేదు. శ్రీ సంజీవరెడ్డి శక్తివంతమైన విధానాలకు చిహ్నంగా నిలబడబోయే ఎరువుల కర్మాగారం ప్రసక్తి అవసరం ఉండదు. శ్రీశైలం, పోచంపాడుల సంగతి ప్రస్తావించ నక్కరలేదు. దినపత్రికల పుటల్లో పాఠకులు చదువుతూనే ఉంటారు.

సంజీవరెడ్డి ప్రభుత్వం 1956 నవంబరులో అధికారం స్వీకరించినప్పుడు రెండు విభిన్నమైన పరిపాలనా వ్యవస్థల లీనీకరణ జరిగింది. స్థానికులు తమ వ్యవస్థలపట్ల గౌరవం, గర్వం, ఆంధ్రప్రాంత వ్యవస్థలపట్ల ఈసడింపు, అనుమానం వ్యక్తంచేయకపోలేదు. విభిన్నతలో ఏకత్వాన్ని సమర్థించడానికి బదులు, రాజకీయవాదులు మంటలు రేపడానికి యత్నించారు. జీతాల విషయంలో, జీవన ప్రమాణాల విషయంలో, పదవుల విషయంలో, పరిపాలనా విధానం విషయంలో– తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చాయి.



కాంగ్రెస్ కొత్త ప్రెసిడెంట్, మాజీ ప్రెసిడెంట్.

1960 లో ఈ అభిప్రాయ భేదాలు చాల ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డిది; వ్యక్తిగా వరకు సమసిపోయాయంటే – ఆ విజయం శ్రీ సంజీవరెడ్డిది. ★



రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ గతనెల 29-వ తేదీన దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి చెందిన మొదటి బ్లాస్ట్ ఫర్నేసుకు ప్రారంభోత్సవం జరిపారు.

"అధికారులలో అవినీతి!": ప్రధానికి రాష్ట్రపతి లేఖ

పరిపాలనా యంత్రాంగంలో లేనిపోని చిక్కులు

అధికారాలున్నా బాధ్యతలులేని ప్రణాళికాసంఘం

అధికారులలో అవినీతికి ఆందోళన అన్నిచోట్లా వ్యాపించివుంది. అహర్నిశం కష్టించి నవభారతనిర్మాణం తలలుగంటున్నతరుణంలో ఆ లక్ష్యానికే ద్రోహం తలపెట్టే లంచగొండితనం, బంధుపక్షపాతం, యథేచ్ఛాప్రవర్తన ప్రభుత్వోద్యోగులలో, అధికారులలో దారుణంగా పెరిగిపోయింది. ఇది మహానేరం. ఈ నేరవిచారణకు విశేషాధికారాలుగల న్యాయవిచారణసంఘం వెంటనే నియమించడం అత్యవసరం.

న్యూఢిల్లీ లేఖ — శ్రీ కృష్ణ

శీతాకాలం ఢిల్లీలో ఎక్కడ చూసినా అనారోగ్యమే. ఈ సంవత్సరం ఎక్కడచూసినా జబ్బులే. మశూచి, ఇన్‌ఫ్లూయెంజా లాంటి రోగాలు తలయెత్తి చిందరవందరగా ఉంది ఢిల్లీ. వాతావరణం పొడిగా వేడిగా వుంటే ఇటువంటి జబ్బులుండవు. గాలి పొడిగా ఉన్న చల్లదనం ఒంటికి మంచిదికాదు.

కొత్త సంవత్సరం వచ్చింది. హిందువుల పండుగలూ వచ్చాయి. ఈ కాలంలో మామూలుగా వస్తూఉంటాయి. 'శక' సంవత్సరాల లెక్క బహుళప్రచారంలోకి తీసుకురావాలనే యత్నం జరుగుతున్నది. కాని క్రిస్టియనుల క్యాలెండరు అంతర్జాతీయంగా ఈనాడు వాడుకలో ఉంది. కాగా మన దేశంలోనే పట్టణప్రాంతాలలో ఈ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరాలు జరుగుతున్నవిగాని హిందూ పంచాంగం ప్రకారంజరగటమేలేదు.

ఇది ఇలా ఉండగా పాలకవ్యవహారపు వాదవివాదాలలోకి రాష్ట్రపతికూడా ప్రవేశిస్తున్నట్లు కనపడుతున్నది. ఇప్పటికే ఈ ఈ ముహూర్తానికి చాలా ఆలస్యమైంది. రాష్ట్రపతి, కేంద్రమంత్రులలో ఎవరిపైనైనాగానీ ఏవిధమైన ఆరోపణ జరిగినా విచారించేందుకు ఒక అధిష్ఠానస్థాయిసంఘం ఏర్పాటు చేయడం మంచిదని ఆయన ప్రధానమంత్రికి వ్రాసినట్లు కొన్ని పత్రికలు యిటీవల ప్రకటించాయి. ఎవరుగానీ యింతవరకు యీ వార్తలు ఖండించలేదు. మొట్టమొదట ఈ సలహా చెప్పిన గౌరవం శ్రీ దేశ్‌ముఖ్‌కు దక్కుతుంది.

'అధికారులలో బంధు పక్షపాతం, దురుసుతనం, యథేచ్ఛాప్రవర్తన, కూతుళ్లకేర కొడుకులపేర అందినది జాగ్రత్త చేసుకోవడం పెల్లు పెరిగిపోతున్నదనీ అనేకంగా జనంలో వదంతులు ఆధారాలతో సహా వ్యాపించిఉన్నాయి. కానీ, కావలసిన వివరాలు, అంకెలు, సాక్ష్యం, ఋజువులూ లేనందువల్ల ఏమీ చేయలేనిస్థితి యేర్పడుతున్నది. కాగా ఈ విషయాలు వివరాలతో సహా తెలిసిఉన్నవారు కూడా అధికారులతో ఎటిచిక్కులైనా రావచ్చునని చాలా భయపడిపోతున్నారు. ఇందుకోసం ప్రబల అధికారాలుగల న్యాయవిచారణ స్థాయీ సంఘం నియమించడం ఎంతయినా అవసరం. నిష్పక్షపాతమైన ఉన్నతన్యాయస్థానం అత్యవసరం. అటువంటి విచారణ సంఘమంటూ ఏర్పడటమే గనుక జరిగితే అందరికంటె ముందు నేను అరడజను నేరారోపణలు చేస్తాను.'

శ్రీ చింతామణి దేశముఖ్ 'శాస్త్రి స్మారక ఉపన్యాసాల' సందర్భంలో అన్న మాటలే ఇవి.

కర్నల్ హత్యకేసు సందర్భంలో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పు పత్రికలలో ప్రకటించేవరకూ ఎవరికీ శ్రీ దేశ్‌ముఖ్ అన్నమాటలు పట్టనేలేదు. దానిపైన లోగడ అనేక వ్యాఖ్యానాలు బయలుదేరాయి. ఇప్పుడు శ్రీ దేశ్‌ముఖ్ మాటలు అందరికీ జ్ఞాపకం వచ్చిఉంటాయి ఈనాటికి పాలనావ్యవస్థను పరిశుద్ధంచేయవలసిన అగత్యాన్ని గూర్చి రాష్ట్రపతి ప్రధానిని కోరడం జరిగింది.

అయితే శ్రీ దేశ్‌ముఖ్ సూచించిన న్యాయవిచారణ కమిటీ అధికారాలు మంత్రులకే పరిమితంకావు. సందర్భాన్నిబట్టి, రాష్ట్రపతిని, గవర్నర్లనీ కూడా అది విచారించవచ్చు. శ్రీ దేశ్‌ముఖ్ చేస్తానన్న నేరారోపణల తప్పొప్పులు తమకు తెలియజేయమని ప్రధానమంత్రి ఇటీవల శ్రీ దేశ్‌ముఖ్‌కు వ్రాశారని రూఢిగా తెలుస్తున్నది. అయితే తాను కోరినట్లు న్యాయవిచారణ కమిటీ ఏర్పడినప్పుడే తానూ విషయాలు వెల్లడిస్తానని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారట!

ఇటీవల ఢిల్లీలో ఒక కాంగ్రెస్ సేవకుడు ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న లంచగొండితనానికి ఋజువులతో సహా వివరాలు సేకరించి, వెంటనే అధికారులకు ఈ వివరాలు అందజేశాడు. దానితో అంతా అనుకున్నట్లే అతను చిక్కులలో పడవలసి వచ్చింది.


వివరాలు కావాలంటూ శ్రీ నెహ్రూ ఇలా శ్రీ దేశ్‌ముఖ్‌ను కోరడం దేనికి? తలచుకుంటే మాటవరసకు తన మంత్రులందరూ బెంగుళూరు కాంగ్రెస్ సభలపేరు పెట్టి దుబారా ప్రయాణాలు ఎన్ని పెట్టుకున్నారో, ఈ పర్యటనలెందుకో, ఏమిటో శ్రీ నెహ్రూ కనుక్కోలేరా?

గత దశాబ్దం ఒక్కసారి పునరాలోకిస్తే ఈ పదేళ్లూ కాంగ్రెస్‌పార్టీ, శ్రీ నెహ్రూ భారత్ పై తమ పూర్తి పలుకుబడి వినియోగించినట్లు తెలుస్తుంది. 1959 వ సంవత్సరం వెళ్లిపోయే సంజవలుగులో భారత్ ఆకాశంలో చైనా పతాక రెపరెపలు ఎక్కడో ఉత్తరదిశను కనిపించాయి. ఇంట ప్రణాళికా పద్ధతిపైన అభివృద్ధి కార్యక్రమాలు, బయట 'పంచశీల' ప్రవచనాలు జోరుగా సాగిపోయినాయి. సహజీవనం చల్లగాసాగింది ఈ పదేళ్లలో!

'వరల్డ్ మార్క్సిస్ట్ రివ్యూ' నవంబర్ సంచిక "'శాంతియుత సహజీవనం' గూర్చి ఒక వ్యాసం ప్రకటించింది. దీన్ని జాగ్రత్తగా ప్రతి భారతీయుడు తప్పక చదవాలి. ఈ వ్యాసరచయిత శ్రీ ఎల్. ఇలియాషోవ్ మధ్యలో ఒకచోట ఇలా అన్నారు.

"ఆదర్శాలూ — ఆచరణ — వీటిలో ఆదర్శాలు ఏమాత్రం వదులుకోవడం జరిగినా సిద్ధాంతాలకు అపచారం చేసినట్లే. బూర్జువా సిద్ధాంతానికి ఏమాత్రం చోటుపెట్టినా మార్క్స్ - లెనిన్ సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చినట్లే! సిద్ధాంతాలను రద్దుచేసుకుంటూ వస్తే, సర్వానికి వర్తిస్తుంది. కొన్ని ఆమోదించి, కొన్ని వదులుకోవడమంటూ జరగదు. ఏ ఒక్క సిద్ధాంతం పోయినా అన్ని పోయినట్లే! కనుక సిద్ధాంతం ఎంత చిన్నదయినా, ఏమాత్రమైనా సరే వదులుకోడం అంటూ జరిగితే తెలిసిగాని, తెలియకగాని కమ్యూనిస్టు ఆదర్శాలకు, సోషలిస్టు లక్ష్యాలకు మహాద్రోహం తలపెట్టినట్లే!

మీ ఉత్తరాలు పెందరాడే బట్వాడా చేస్తాము



చిరునామాతో
జోన్ నెంబరు
వ్రాయండి

పెదపెద్ద నగరాలు అనేక తపాలు బట్వాడా జోనులుగా విభజింపబడ్డాయి.

జోన్ నెంబరునుబట్టి సార్టింగు వికేంద్రీకరింపబడి. మీ ఉత్తరాల బట్వాడా త్వరగా జరుగుతుంది.

జోన్ నెంబరు పైన వ్రాసి వున్న తపాలు తిన్నగా ఆ బట్వాడా జోనుకే పంపబడుతాయి.

జోన్ నెంబరు వ్రాసిలేని తపాలుకు సార్టింగు నిమిత్తం వ్యవధి పడుతుంది కనుక బట్వాడా ఆలస్యం కావచ్చును. మీ వూళ్ళో తపాలు బట్వాడాకు జోనులు ఏర్పడివుంటే, మీకు జాబులు వ్రాసేవారికి మీ చిరునామాతోపాటు ఆ జోన్ నెంబరుకూడా వ్రాయమని తెలియజేయండి.



మీ సౌకర్యంకోసం మాతో సహకరించండి

తంతి, తపాలా శాఖ

DA 59/348

★ న్యూఢిల్లీ లేఖ ★

సామ్యవాద సిద్ధాంతాలపై వర్గరహిత రాజ్యస్థాపనకు చేసే విప్లవం కమ్యూనిస్టులు మానుకోగలరా? అలా మానుకుంటే పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచిన వారు అవుతారు. ప్రైవేటు పెట్టుబడిదారుల ఆస్తులను జాతీయ (ప్రభుత్వ) సంపద క్రిందికి మార్చివేసే నిరంతర ఉద్యమం కమ్యూనిస్టులు విరమించగలరా? ఎప్పటికీ అలా విరమించలేరు. ఎందుచేతనంటే అలా విరమించడం జరుగుతే మనిషిని మనిషి స్వలాభానికి పీడించి, పీక్కుతినే వర్గరాజ్యం శాశ్వతంగా ఏర్పడిపోతుంది గనుక.

ప్రజలకు చెందిన జాతీయ ఆర్థిక వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరచుకునే సూత్రాన్ని కమ్యూనిస్టులు త్రోసి రాజనగలరా?

ముమ్మాటికి అనలేరు. తిరిగి పెట్టుబడిదారీ హింసాశక్తులు విజృంభించి లక్షలాది బీదలకు తిండి, నీడ, కరువై—నిరుద్యోగ బాధ తప్పదు.

శాంతియుత సహజీవనపు, ఆర్థిక, రాజకీయ పునాదుల కూర్పు చర్చలు రేగుతున్నాయి. సిద్ధాంత విషయికమైన ఏ విప్లవం వల్లను ఈ పునాదులు సడలవు. ఈ విప్లవం ఆయుధాలతో సంబంధంలేనిది, శాంతియుతమైనది. ప్రజలకు నచ్చచెప్పటం, తెలియచెప్పటం, వీటిద్వారా ఈ విప్లవం సాగుతుంది. బలప్రయోగంతో సిద్ధాంత రీత్యా గల తగాయిదాలు పరిష్కారం కావు. సిద్ధాంతాలపై ద్వేషంతో గయార్డనో బ్రూనోను దారుణంగా దహనం చేసినా అతని సిద్ధాంతాలు బుగ్గి కాలేదు. బలప్రయోగంతో హిట్లర్ లక్షలాది ప్రజలను బానిసలు చేసి తన సిద్ధాంతాలు రుద్దబోయినా ఆ సిద్ధాంతాలు నిలవనేలేదు. కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఖండించేవారు సామ్రాజ్యవాదులూ, కార్మిక వర్గంలోని వారి ప్రతినిధులూను. కాగా వీరు కమ్యూనిస్టు ఆదర్శాలను పాతాళంలో పాతిపెట్టే యత్నాలు చేస్తూ ఉంటారు. అందులో ఒకటి కమ్యూనిస్టులు మొదలంటా హింసావాదులనీ, ప్రపంచ మానవ సంస్కృతీ నాశకులనీ, ప్రాచీనులు నిర్మించిన నైతిక స్థాయికి వ్యతిరేకులనీ తీవ్రంగా ప్రచారం చేయడం.

ఈ ప్రచారాలకు అసలు మార్క్స్—లెనిన్‌ల ప్రవచనాలకు పొత్తూ, పొంతనా లేనే లేవు. సూత్రాల్లోను, ఆచరణలోనూ కూడా అంతే. ప్రపంచంనుంచీ, సమకాలీన భావధోరణుల నుంచి మార్క్స్ సిద్ధాంతాలు వ్యతిరేకంగా గాని, విడిపోయిగాని లేవు. కాగా ప్రపంచం నిత్యం పొందే అభ్యుదయానికి చిహ్నమే మార్క్స్ సిద్ధాంతం."

ఇదీ కమ్యూనిస్టుల 'సహజీవనం'! ప్రస్తుత ప్రపంచంలో కమ్యూనిస్టులు ఆయుధాల సహాయంతో పరాయిదేశాలు ఆక్రమించుకోరు! నిజానికి బలప్రయోగం ఇకముందు అవసరమే లేదు. గోతులు తవ్వుతూ, గుట్టు చప్పుడు కాకుండా చొచ్చుకువస్తూ కమ్యూనిస్టులు దేశాలన్నీ జయించగలరు. కమ్యూనిస్టులు ఇటువంటి గుట్టు చప్పుడు కాని దండయాత్రలలోనే విశ్వాసం గలవారు. అధికారం హస్తగతం చేసుకునేటందుకు భారత్‌లో కమ్యూనిస్టులు బూర్జువా ప్రజాస్వామ్య ధోరణులు అవలంబిస్తున్నారు.

కాగా, ఇటువంటి 'సహజీవనం' పట్ల శ్రీ నెహ్రూ అభిప్రాయాలేమిటో ఇంత వరకు తెలియవు. హిట్లర్ తెలివితేటలన్నీ గూఢచారులను నియమించడంలో కనిపిస్తాయి. కాగా ఈ విభిన్న ఆదర్శాల తర్జనభర్జనలలో గూఢచారులు వారంతట వారే ఏర్పడతారు. మరి ఇదేనా 'సహజీవనం?'

ప్రధానమంత్రిని మించి మనకు విశేషం లేదు. ఆయన మాటలు కాక మిగిలిన విశేషాలు లేవు. గడచిన వారం బొంబాయిలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు.

"పరిపాలనా యంత్రాంగంలో గల లోపాలను ఏరివేయడానికి కేంద్రప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నది. మొత్తంమీద పాలనావ్యవస్థ గట్టిగా నే వుంది. ప్రభుత్వంలో కీలకస్థానాలలో గలవారు అప్రమత్తులుగానే ఉన్నారు. పన్నులు సులువుగా వసూలుచేయడానికి, అరాచకం రాకుండాను నాడు బ్రిటిష్‌వారు రూపొందించిన పాలనా విధానంలోనే తగుమార్పులు మనం చేసుకుందామంటే, అది వచ్చిన పెద్దచిక్కుగా అన్ని శాఖలలోను సరైన అజమాయిషీ ఉంటేనే పరిపాలన పటిష్ఠంగా సాగుతుంది. కాని అజమాయిషీ జాస్తి కావటంతో పరిపాలన దెబ్బ తిని పోయింది. దానితో జాతి పురోగతికి భంగం వాటిల్లింది."

ఇక్కడ కొంత పరిశీలించిచూదాం. 1947, ఆగస్టు 15 నుంచి కాంగ్రెసుపార్టీ భారత్‌లో అధికారపక్షంగా ఉంటున్నది. శ్రీ నెహ్రూ నాయకత్వంతో తిరుగులేని ఎలుబడి సాగిస్తున్నది. కాగా, నాడు బ్రిటిష్‌వారు ఏర్పాటుచేసిన (ఆ) కొన్ని పాలనాపద్ధతులు తగినట్లు మార్చుకోడానికి వీరికి వచ్చిన చిక్కేమిటి—అభ్యంతరం ఎటువంటిది? శ్రీ నెహ్రూ తానే కొన్ని లేనిపోని అజమాయిషీలు తీసుకువచ్చి పెట్టలేదా? తానే చైర్మన్‌గా ఉన్న ప్రణాళికాసంఘం లేనిపోని అజమాయిషీ చెలాయించటం లేదా?

ఉదాహరణకి ఈఉదంతం చూడండి. ఆరునెలల క్రితం పబ్లిక్ రంగంలో ప్రముఖ శాఖలలో ఒకటైన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ తన అస్సాం సర్వీసులలో డకోటాలను తొలగించడానికై అయిదు 'ఫోకర్ ఫ్రెండ్‌షిప్' విమానాలు కొనాలని నిశ్చయించింది.

ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ స్వతంత్ర సంస్థ. అయినా ఈ నిర్ణయం పరిశీలనకై కేంద్ర తంతితపాలా మంత్రిత్వశాఖకు పంపబడింది. అక్కడితో ఆగక చివరికి ప్రణాళికాసంఘానికి చేరింది. 1964 నాటికి భారత్ అవసరాలకు అనువైన చిన్న విమానాల తయారీ సాధ్యంకాగలదు గనుక డచ్ విమానాలు అయిదింటిని 1959 లోనే కొనాల్సిందని రక్షణశాఖ ఇందుకు అభ్యంతరం తెలిపింది. ఈ గొడవలో తన కనుకూలంగా నిర్ణయం జరిగేందుకు శ్రీ ఎస్. కె. పాటిల్ వంటి కార్యదక్షుడికే నెలలుపట్టింది! ఇనుము, ముడి మాంగనీస్‌లకు బదులుగా విమానాల కొనుగోలుకు ఏర్పాటు జరిగింది. అక్కడినుంచి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు వెళ్లింది. ముడిలోహం ఇచ్చి విమానాలు కొనే మార్పిడి బేరానికి కార్పొరేషన్ మరికొన్ని నెలలు తీసుకుంది. ఇన్నీ అయిన తర్వాత ప్రణాళికా సంఘంవారి ఆమోద ముద్ర, ఆర్థికశాఖవారి కేటాయింపులకోసం ప్రస్తుతం నిరీక్షణ జరుగుతున్నది.

బ్రిటిష్‌వారు చాలా ఘనకార్యాలు చేశారు. మంచీ—చెడూ రెండూ ఉన్నాయి, వాటిలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ విద్య, శిక్షణకూడా ఉన్నాయి. పరిపాలనా రథానికి ప్రణాళిక సంఘం అనవసరమైన అయిదో చక్రం. ఇది బ్రిటిష్‌వారు ఏర్పాటు చేయలేదు. ఇది ప్రభుత్వంలో మరో ప్రభుత్వం అయిపోయింది. "ప్రణాళికా సంఘానికి ఉన్న బాధ్యత లేదు, లేని అధికారమూ లేదు." ★

తెలుగు వెలుగులు 18



అదృష్టం వెంటపడతారు కొందరు. అదృష్టమే కొందరి వెంటపడుతుంది. వెంటపడీ అదృష్టాన్ని పట్టుకోలేరు కొందరు. అదృష్టం వెంటపడినా అందుకోనివ్వరు మరికొందరు. ఇలాంటి వారెన్నడూ అదృష్టవంతులుగా లేరు. అదృష్టం వెంటపడితే పారిపోకుండా ఉన్నవారే నిజానికి అదృష్టవంతులవుతారు. అలాంటి అదృష్టవంతుడు శ్రీ దామోదరం సంజీవయ్య.

అప్పుడూ ఇప్పుడూ అన్నీ తనకు కావాలని ఎన్నడూ ఆశపడడు. అట్టని వగిరా మోకాలొడ్డి చెడగొట్టుకోడు. కాబట్టే ఏనాడు రాజకీయాలలో అడుగుపెట్టాడో ఆనాటి నుంచీ క్రమక్రమంగా ఒక్కొక్క మెట్టే ఎక్కుతున్నాడు. ఎక్కిన మెట్టుమీద నెమ్మదిగా ముందు వెనుకలు చూచుకొని నిలకడ సంపాదించుకొంటున్నాడు. ఎక్కడికక్కడ రాణిస్తున్నాడు. అనుభవంతో పైకి ఎదుగుతున్నాడు.

"పరకొంగవోయీ కలుకొంగవోయీ
ఉప్పెరితేనూ తప్పేసినారూ
గాంధీమహాత్మ గాంధీమహాత్మ
కాచి రచ్చించూ గాంధీమహాత్మ"

శారద విద్యానికేతనం (అనంతపురం)లో కావచ్చు — ప్రశాంత సాయంసమయం. ఆరుబయట అంత సంతృప్తితోనూ, అంత హాయిగానూ పాట వినిపించేది. అదే సాయింత్రం నే, అదే శ్రుతిలో నా నేటికీ పనిముగిసిన పిక వెళ్లాక చెవిపెట్టి వింటే సంజీవయ్య కలకంఠం అలాగే వినవస్తుంది. పాటమీదా పద్యంమీదా బహు మోజు — నాటికీ నేటికీ.

ఇంకో గుణం — ఎదుటివారి నాకర్షించే ముఖ్య లక్షణం ప్రసన్నత. చిటచిటలాడుతూ ఎన్నడూ కనిపించడు; దుంపటలాడుతూ పలుకడు. నలుగురైదుగురు మిత్రులతో మైలాపురం కోలను ముందున్న ఒక మామూలు ఇంటిలో ఉన్నప్పుడెంత సులభుడో, ఆ తర్వాత సచివాలయం చల్లని గదిలోనూ అంతే సులభుడు. ఆ మామూలు రోజులలో హఠాత్తుగా మంత్రి అవుతాడన్నారు. అవునా అని అడిగిన మిత్రులకు అవునట అని అంత నెమ్మదిగానూ అదేదో అతి సహజమైన తొలినాటి ఉద్యోగంలాంటిదిగనే జవాబు చెప్పి ఊరుకున్నాడు. ఉబ్బితబ్బిబ్బులై ఉలికిపడే తత్త్వం కాదు మరి!

సాహిత్యమంటే, అందునా కవిత్వమంటే, దానిలోనూ గజగమనంగల పద్యాలంటే తగని మమకారం. వానిని చదువుకొని — కొందు పాడుకొని ఆనందిస్తాడు. అప్పుడెప్పుడో చెన్నపురిలో ఒక కావ్యం ఒక మిత్రుడు అంకితం చేసినప్పుడు అవునని పించేట్టు మాటలాడి సాహితీప్రియుడని పించుకున్నాడు. అన్నీ తెలిసినట్లెన్నడూ నటించడు గనుకనే, ఆ తెలిసిన కొన్నీ నిజంగా తెలుసునని నిరూపించుకోగలడు.

స్వశక్తియుక్తులమీదనే, స్వావలంబనంతోనే, శ్రమపడి నిచ్చెన తయారుచేసుకొని జీవితసౌధాన్ని అధిరోహించే వారెన్నడూ, తటాలున విమానంలో పైకిలేచినవారివలె తలతిరిగి, తలక్రిందులుగా లోకాన్ని చూడరు. తగనివానికై ప్రాకులాడరు. కనుచీకటిలో తడవులాడరు. నిబ్బరంగా నిండుకుండలా కాళ్ళు తేలిపోకుండా అచ్చి అచ్చి ముందుకు నడుస్తారు. ఆ శ్రేణిలోనివాడే సంజీవయ్య.

పట్టభద్రుడైనాడు. లా పట్టం పుచ్చుకున్నాడు. ఉద్యోగం చేశాడు. ప్రజాపరిషత్తుకు వెళ్ళాడు. రాజాజీ మంత్రివర్గంలో పనిచేశాడు. ప్రకాశం మంత్రివర్గంలో పాల్గొన్నాడు. గోపాలరెడ్డి సాచివ్యంలో చేయి కలిపాడు. సంజీవరెడ్డి సారథ్యం వహించిన ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేశాడు. ఇన్ని అనుభవాలతో పరిపక్వమైన మనసుతో నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవుతున్నాడు — ముప్పైఎనిమిదేళ్ళ వయసులోనే!

రుక్మిణీ సందేశం

'స్వాతిశ్రీ'



అకస్మాత్తుగా లోపలకు ప్రవేశించినవారినిచూసి రుక్మిణి తెల్లబోయింది.

"రేపే అమ్మాయిని చూడ్డానికి పెళ్ళివారు వస్తున్నారు. అబ్బాయికూడా చూడటానికి బాగానే ఉన్నాడు. మన రుక్మిణికి తగినవాడే దొరికాడు. ఆ హుందా, ఆ తీరు ఆ వినయం చూస్తే నా ఈ పదేళ్ళ అన్వేషణలోనూ ఇలాంటివాడు కన్పించలేదు. ఇదంతా మన రుక్మిణి అదృష్టం."

"అంతా దాని అదృష్టమే. కాని ఏం లాభం? పెళ్ళిచూపులకని వచ్చిపోతూండడం ఒక ఆచారమైపోయింది. అసలు ఈ కాలంలో పిల్ల నచ్చినా, కట్నం లేకుండా ఎవరు పెళ్ళిచేసుకుంటారండీ? అయినా దాని అదృష్టం ఎలాఉందో మన కేం తెలుసు! ఇంతకుపూర్వం ఎంతమందిరాలేదు. ఎంతమంది పోలేదు" అంటూ విసుక్కుంది సోమసుందరంగారి భార్య లక్ష్మమ్మ.

"ఈ అబ్బాయి అందరిలా కాదే. చాలా వినయవిధేయతలు. పెద్దలంటే భక్తిగౌరవం ఉన్నవాడులా కనిపిస్తున్నాడు. మనిషి మీదు మిక్కిలి సంస్కారట. అతని దృక్పథంలో కట్నాలభావాలు ఉన్నట్టే కన్పించదు."

"ఔను మీకు అందరూ అలాగే కనిపిస్తారు. తీరా పెళ్ళిచూపులై పిల్లనచ్చేవేళకి అయిదు వేలిస్తారా? పదివేలిస్తారా? అంటూ కూరగాయల్లా బేరాలాడుతారు. కట్నం అవసరంలేదని చెప్పిన కనకమ్మగారి కామేశ్వరరావు పదివేలు యిస్తేగాని పెళ్ళి చేసుకోనన్నాట్ట. కట్నాలంటే చీదరించుకునే పుల్లమ్మగారి బుల్లేశ్వరరావు ఐదువేలకు చిల్లిగవ్వ తక్కువైతే మంగళసూత్రం కట్టనని పెళ్ళిపీటలమీంచి లేచిపోయాడు. వరకట్నాలగురించి గంటలతరబడి ఉపన్యాసాలిచ్చే వెంకటసుబ్బారావు మామగారు సైకిలూ వాచి యివ్వలేదని పిలని పుట్టింటిదగ్గరే వదిలేశాట్ట. అన్నీ తెలిసికూడా మీరు యింకా పూర్వకాలపు ఫక్కీలోనే మాట్లాడుతారు"

"పోనీ! నీమాటే కానీ! ఇంతసమయంకు పెళ్ళిచూపులకు ఎందరు రాలేదు—ఎందరు పోలేదు. వీళ్ళనికూడా ఆ జాబితాలో చేరుద్దాం"

"భలేమాటన్నారు. ఇంతకీ పిల్లడు ఏం చదివేడో. ఏం చేస్తున్నాడో చెప్పారు కాదు?" అంటూ ప్రశ్నించింది లక్ష్మమ్మ.

"ఔనౌను అసలు విషయం చెప్పడం మరిచా. నామతి కాలిపోను" అంటూ కోటుజేబులోనుండి కవరుతీసి, ఫోటో చూపిస్తూ అబ్బాయి చాల అందంగానూ, ఆకర్షణీయంగానూ ఉన్నాడు. లక్షణంగా ఫస్టుక్లాసులో బి.యే. ప్యాసయ్యాట్ట. సుమారు విభ వేలకుపైగా ఆస్తిపాసులున్నాయి. ఉద్యోగం చెయ్యొద్దని వాళ్ళ నాన్న చెప్తే వింటేనా? "ఉద్యోగం పురుషలక్షణం" అని, ఉద్యోగం లేకపోతే ఈ కాలంలో గౌరవంలేదని పోలీసు డిపార్టుమెంటులో సబ్ యిన్స్పెక్టరుగా చేరేట. పైగా తల్లిదండ్రులకు ఒక్కగానొక్క బిడ్డ!" అంటూ ఏకరువుపెట్టారు. అంతా వింటున్న లక్ష్మమ్మగారు భర్తచేతిలోని ఫోటో యిటూ, అటూ తిప్పిచూస్తూ "అబ్బాయి నిజంగా నవమన్మథునిలా ఉన్నాడండీ! మన అమ్మాయికీ అబ్బాయికీ, ఈడూ, జోడూ సరిగ్గా సరిపోయింది. ఇద్దర్నీ ఒకచోట నిలబెడితే చూసే చిలుకా, గోరంకల్లా ఉంటారు. కాని దిక్కుమాలిన వరకట్నం యిచ్చుకోడానికి మనకు తాహతు లేకపోయింది" అంటూ గట్టిగా నిట్టూర్చింది.

"ఎందుకలావిచారిస్తావు? కక్కువచ్చినా కళ్యాణయోగం ఉన్నా ఆగదంటారు పెద్దలు! దేనికీ అదృష్టపడి చేసేదేముంది? అంతా భగవదిచ్ఛ!" అంటూ కుర్చీలో సోమసుందరంగారు వాలిపోయారు. మరిఅక్కడే ఉన్నా లాభంలేదని గట్టిగా ఒకనిట్టూర్పు విడిచి వంటింట్లోకి వెళ్ళిపోయింది లక్ష్మమ్మ.

* * *

"ఏమిటోయ్ ఈ హడావిడీ అంతా. కబురుపంపించకుండానే ఇలా కొట్టుకొచ్చావ్. ఈ మధ్య పోలీసు డిపార్టుమెంటులో చేరినదగ్గరనుంచి మనిషివి బొత్తిగా మారిపోయావ్" అంటూ పలకరించాడు సి. ఐ. డి. ఇన్స్పెక్టర్ కుమార్.

"బ్రదర్! కబురు పంపించడానికి కూడా వ్యవధి లేదు. అందుకే స్వయంగా నీ దగ్గర కొచ్చాను"

"ఎప్పుడూ నువ్వూ, నీ కేసులున్నూ. వెధవకేసులు! ఈ కేసులో వేగలేక చస్తున్నానంటే నమ్మరా బ్రదర్!" అంటూ పెనామా సిగరెట్టు అందించాడు. ఇన్స్పెక్టరు కృష్ణారావు సిగరెట్టు ముట్టించి పొగ గాల్లోకి వదులుతున్నాడు.

సి. ఐ. డి. ఇన్స్పెక్టర్ కుమార్ సిగరెట్టు కాలుస్తూ "బ్రదర్! ఇంకా పెళ్ళిసంబంధాలు రావటంలేదా? అయినా కృష్ణా! నీది గట్టిబుర్రరా! ఏ సర్కిల్లో, ఏ సూపరింటెండెంటో ప్రమోషనువస్తే అప్పుడు పెళ్ళి చేసుకుంటావ్. ఔను కానీ మొన్న పెళ్ళిచూపులకని వెళ్ళేవుట ఏమయింది?" అంటూ ప్రశ్నించాడు.

"అందుకే బ్రదర్! నీ దగ్గర కొచ్చింది.

★ రుక్మిణీ సందేశం ★

పిల్లలక్షణంగా, బాజాగా ఉంది. థర్డ్ ఫారంవరకు స్కూల్లో చదివి ప్రయివేటుగా మెట్రిక్ కట్టి పాసయింది. సంగీతంలో కూడా కొంచెం ప్రవేశముందని మొదట్లో చెప్పారు. ముచ్చటకని ఒక పాటపాడమన్నారు నాన్నగారు. అహో, ఏం పాటనుకున్నావ్. అద్భుతంగా పాడేసింది. ఆ పాటకి ఎండి పోళ్ళు చిగిరిస్తాయిరా" అంటూ ఏదేదో చెప్పుకుపోతున్నాడు. "ఆగరాబాబూ ఆగు! అసలు విషయం చెప్పకుండా"......అన్న కుమార్ మాటలతో కృష్ణారావు ఈలోకంలో పడ్డాడు.

"అదేరా. ఆ కట్నం ఉంది చూశావ్. అక్కడే వచ్చింది పేచీ! నాన్నగారు పదివేలకు తక్కువైతే వీల్లేదన్నారు. నాకు మాత్రం..."

"ఆపిలని చేసుకోవాలని ఉంది. అంతేనా?" అన్నాడు సి. ఐ. డి. ఇనస్పెక్టర్ కుమార్ వాక్యం పూర్తిచేస్తూ.

"అవును బ్రదర్. కరెక్టుగా చెప్పావు" అన్నాడు కృష్ణారావు.

"ఛీ. చెప్పుకోడానికి సిగ్గు లేకపోతే సరి. స్కూల్లో ఉపన్యాసాలు దంచెయ్యడం గాదురా బ్రదర్! ఇంత సబ్ ఇన్‌స్పెక్టరు పనిచేస్తూ మీనాన్నకు ఆమాత్రం చెప్పలేక పోయావే. ఆపిల్లని తప్ప ఇంకోపిల్లని పెళ్ళి చేసుకోనని చెప్తే మీ నాన్న మాత్రం ఏంచేస్తాడు?" అంటూ వేళాకోళం చేశాడు.

"అందుకేరా, హుటాహుటీని నీ దగ్గర కొచ్చింది" అంటూ ఒక ఉత్తరం అందించారు. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు కుమార్ ఉత్తరాన్ని ఇలా చదివాడు.

హరిపురం
తేదీ 15-12-59

శ్రీ కృష్ణారావు గారి పాదసన్నిధికి రుక్మిణి వ్రాయు లేఖాంశములు:—


తొలి చూపులోనే మీకు నా హృదయం అర్పించాను. హృదయంతో పాటు మనసు ఏనాడో మీకు అంకితమై పోయింది.

కట్నాల విషయంలో నాన్నగారు తమ అసమ్మతిని తెలియజేశారని, తత్ఫలితంగా మన వివాహప్రసక్తి ముగిసిందని విన్నాను. నేనొక దురదృష్టవంతురాల్ని. కలకాలం కన్యగా జీవించేకన్న మరణిస్తే మేలు! ఈ ఉత్తరం అందిన తక్షణం మీ ఉద్దేశ్యాన్ని తెలియచెయ్యండి. గడువు లోపల ఏ విషయమూ తెలియని ఎడల ఈ నిర్భాగ్యురాలు సోమవారం రాత్రి 9 గంటలకు అంతిమ యాత్ర చేస్తుంది. మన మిరువురం వివాహం చేసుకొనే అదృష్టం ఉంటే వచ్చే జన్మలో మళ్ళీ కలుసుకుందాం.

ఇట్లు
మీ
రుక్మిణి.

ఉత్తరం చదివిన కుమార్ ఒక్కసారి నిర్విణ్ణుడైపోయాడు. "కృష్ణా! ఈ వేళ సోమవారం అనుకుంటా. అప్పుడే టైము ఎనిమిది కావచ్చింది. ఆలస్యంచేస్తే మరి లాభంలేదు. వేగం పద" అంటూ మోటర్ సైకిలు స్టార్టు చేశాడు. కృష్ణారావు ఆదోలా ముఖంపెట్టి "నాకు చిన్న సందేహంగా ఉంది" అనా, డుకుమార్ ముఖంలోకి చూసూ.


మనోహరమైన
మల్లెపూవుల సువాసన
ఆనందించుటకు
పాల్-తోరా పర్‌ఫ్యూమ్
&
పాల్-తోరా హేరాయిల్
వాడండి.
అన్నిచోట్ల మీకు లభించును.
ది మోహిని ఏజెన్సీస్ పర్‌ఫ్యూమర్స్
జకారియ బిల్డింగ్, మజ్‌జిద్ బందర్ రోడ్, బొంబాయి. 9.
ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయగోరుదురు.

చీకటిలో మీ సహవాసి
ఎస్ట్రెలా బ్యాటరీలు

మీ బేటరీ లైటు IS:203 ISI
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ నుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎక్కువ
ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.


ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

సందేహ మేమిటోయ్? ఊఁ. వేగం కూర్చో" అన్నాడు. కృష్ణారావు చేసేది లేక వెనుక సీట్లో కూర్చొని "పోనియ్" అన్నాడు. మోటర్ సైకిలు తీవ్ర వేగంతో చెట్లనీ, చేమల్నీ దాటుకుంటూ మెలికలు తిరిగిన రోడ్డు గుండా హరిపురం చేరుకొంది. కుమార్ ఒక ఇంటిముందు స్టేండ్ వేసి "ఏమిటోయ్ నీ సందేహం?" అన్నాడు. కృష్ణారావు అతని దగ్గిరగా వెళ్ళి ఏదో చెవిలో చెప్పాడు. అంతా విని "ఆమాట నిజమే. అందులోనూ చదువుకున్న పిల్ల అని మొదట్లో నీ చెప్పావు. కొంపతీసి మనల్ని బోల్తా కొట్టించడానికి అలా ఉత్తరం రాసి ఈ వ్యూహం పన్నిందేమో. అయినా జాగ్రత్తగా కనిపెడుతూ వుండు. ఆఖరికయినా అసలు విషయం తెలియకపోదు" అంటూ ఏదో సంజ్ఞ చేశాడు. కృష్ణారావు మారు మాటాడకుండా కుమార్‌ని అనుసరించాడు.

ఇద్దరూ పెరటిగోడదాటి వరాండా గుండా రుక్మిణి గది చేరుకున్నారు. గది ముందు ఏ అలికిడీ లేనట్లు నిశ్శబ్దం తాండవము చేస్తోంది. గదిలో ఏదో లైటు వెలుగుతున్నట్లు ఊహించాడు కుమార్. ఒకసారి వాచీకేసి చూశాడు. టైము 8 45 అయింది. గట్టిగా శ్వాస విడిచి తలుపు రంధ్రంగుండా తన దృష్టిని సాగించాడు.

టేబిల్ ముందు రుక్మిణి కూర్చుంది. టేబిల్ మీద తలవాల్చి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది. టేబిల్ మీద ఒక గ్లాసులో పాలు, గ్లాసుకు పక్కగా ఏదో పొట్లం కుమార్‌కి అస్పష్టంగా కనిపించాయి. రుక్మిణి రాసిన కాగితాన్ని ఒకసారి తనలో తాను చదువుకొంది. కడసారిగా తల్లిదండ్రుల్ని జ్ఞాపకం తెచ్చుకొని ఎదురుగా ఉన్న ఫోటోలకి కళ్ళకద్దుకొని "అమ్మా! కలకాలం కన్యగా ఉండి ఈ ప్రపంచంలో బ్రతకలేను. మళ్ళీ అదృష్టం ఉంటే నీ కడుపున పుడతాను. ఈ జన్మలో నీ ఋణం తీర్చుకోలేకపోయాను" అంటూ కన్నీరు కార్చింది.

ఇదంతా ఒక ప్రక్కనుంచి చూస్తున్న కృష్ణారావు మరి ఆగలేకపోయాడు. క్షణం ఆలస్యమయితే కొంప మునిగే విషమ పరిస్థితి ఏర్పడుతుందని ముందుగా ఊహించి గట్టిగా తలుపుల్ని ఒక్క తాపు తన్నేడు. తలుపులు ఊడిపోయి క్రింద పడిపోయేయి. అమాంతంగా లోపలకు ప్రవేశించి ఒక్క ఉదుటున గ్లాసుని, పక్కనే ఉన్న పొట్లాన్ని అందుకున్నాడు. అకస్మాత్తుగా లోపలకు

వచ్చేసంచికలో
ప్రత్యేకాకర్షణ
వ్యాసరచన పోటీ
వివరాలకు వచ్చేసంచిక చూడండి.

ప్రవేశించిన ఎబ్ ఇన్‌స్పెక్టరు కృష్ణారావుని, కుమార్‌ని చూసి రుక్మిణి తెల్లబోయింది

ఈ అలజడికి రుక్మిణిగదిలో ప్రవేశించిన సోమసుందరంగారు పోలీసు డ్రస్‌లో ఉన్న కృష్ణారావుని, ఇన్‌స్పెక్టర్ కుమార్‌నీ చూసి వెనక్కి తగ్గాడు. "ఈ నేరానికి శిక్షేమిటో తెలుసా?' అంటూ రుక్మిణి వేపు చూస్తూ కృష్ణారావు గద్దించాడు.

సోమసుందరంగారి ఒళ్ళు చల్లబడి పోయింది. అర్ధరాత్రి సమయంలో పోలీసు ఇనస్పెక్టర్ కృష్ణారావు, కుమార్ రావలసిన అగత్యం అతనికి బోధపడలేదు. "బాబూ! ఒక్కగానొక్క బిడ్డ. ఏదో తెలియక నేరం చేసి ఉంటుంది. ఆ నేరానికి శిక్ష నాకు విధించండి. యావజ్జీవ కారాగారమైనా ఆనందంతో అనుభవిస్తాను" అంటూ ముందుకు వచ్చాడు. రుక్మిణి మాట్లాడకుండా అలా చూస్తూ నిలుచుంది.

"అలా వీల్లేదు. శిక్ష అనుభవించవల్సింది రుక్మిణి. మీరు మాత్రం కాదు. వెంటనే పోలీస్ స్టేషనుకి నడవండి" అంటూ హుంకరించాడు కృష్ణారావు.

"అయ్యో రుక్కూ! ఎంతపని చేశావే! నీకిలాంటి దుర్బుద్ధి ఎలా పుట్టిందే" అని గుండె బాదుకుంటూ ఆరున్నరస్థాయిలో రాగాన్ని అందుకున్నారు లక్ష్మమ్మగారు. ఆమెని ఓదారుస్తూ సోమసుందరంగారు "బాబూ! చేసిన నేరమేమిటో చెప్పండి" అంటూ ప్రాధేయపూర్వకంగా వాళ్ళని బ్రతిమాలుతున్నారు. ఇంక నాటక మాడితే రక్తి కట్టదని అంతటితో నాటకానికి ఫుల్ స్టాప్ పెట్టి "ఈ నేరానికి శిక్షేమిటో తెలుసా?" అన్నాడు కుమార్ సోమసుందరం గారి వేపు చూస్తూ.

సోమసుందరంగారు గజగజ లాడి పోయారు. కనురెప్ప వాల్చకుండా తదేక ధ్యానంతో కుమార్ వేపు చూస్తున్నారు. "ఇది శిక్ష" అంటూ రుక్మిణి చెయ్యి కృష్ణారావు చేతిలో పెట్టాడు. అదేమిటో అర్థంగాక సోమసుందరం దంపతులు తెల్లబోయి చూస్తున్నారు.

"వేగం ముహూర్తం నిశ్చయించి పెళ్ళి చెయ్యండి. క్షణం ఆలస్యమయితే మరి రుక్మిణి మీది కాదు," అంటూ కోటు జేబులో కవరుతీసి "ఇది మీ రుక్మిణి పంపిన సందేశం! ఆనాడు రుక్మిణీదేవి శ్రీకృష్ణ పరమాత్మకు వృద్ధబ్రాహ్మణుని ద్వారా తన సందేశాన్ని పంపించింది. ఈనాడు మీ రుక్మిణీదేవి ఈ కవరుద్వారా తన సందేశాన్ని ఈ కృష్ణుడికి పంపించింది" అంటూ కథంతా చెప్పేడు.

"మా భలే సందేశం పంపించింది. మా రుక్మిణిమాత్రం ఆ రుక్మిణికి తీసిపోతుందా?" అంటూ సోమసుందరం దంపతులు రుక్మిణీ కృష్ణుల్ని ఆశీర్వదించారు. ★



పెళ్ళిచూపులు

★ గోపు శ్రీహరనాథ్ ★

ఆ వేళ ఆదివారము. రామచంద్రరావు ఇంటి వసారాలో కూర్చుని అప్పుడే వచ్చిన డెయిలీ తిరగవేస్తున్నాడు. ఈగె బల్లమీద ఖాళీ అయిన కాఫీ గ్లాసు డాన్సు చేస్తోంది. కాళ్ళు పెట్టుకోడానికి అడ్డం తీసి ఒక ప్రక్కన పెట్టాడు. ఏదో ఆలోచిస్తూ బల్ల సొరుగు లాగేడు. 'అరె! నిన్ననే వచ్చిందన్నమాట. నాతో చెప్పలేదే!' అనుకొంటూ 'లక్ష్మీ! ఇటు గా ఒకసారి!' అన్నాడు. ఆమె పూర్తి పేరు రాజ్యలక్ష్మి అయినా అతనికి 'లక్ష్మి' అని పిలవడమే అలవాటై పోయింది.

'ఏమండీ! ఎందుకు పిలిచారు' అంటూ వచ్చిందామె.

'వారపత్రిక వచ్చిందని చెప్పలేదేం!'

'మీరు ఎలాగూ చూస్తారని బల్ల సొరుగులో పెట్టాను. చూడకపోతే నేనేం చెయ్యను?' అంది.

'సరేలే! ముందీ కాఫీ గ్లాసు తియ్యి'.

గ్లాసు తీసుకొని ఆమె వెళ్ళిపోయింది. రామచంద్రరావు పత్రిక చదవడంలో పడ్డాడు. అలా చదువుతూ ఎంతసేపు ఉన్నాడో ఏమో! 'టెలిగ్రాం సార్!' అన్న కేక విని ఉలిక్కిపడి లేచాడు. 'టైమెంతయిందోయ్' అని అడిగాడు టెలిగ్రాం తీసుకొంటూ. 'పది గంటలైందండి' అంటూ వెళ్ళిపోయాడు. కవరు చించాడు. అంతలో అక్కడికి వచ్చిన లక్ష్మి వస్తూనే 'ఎక్కడినుంచండి టెలిగ్రాం?' అంటూ ఖంగారుగా అడిగింది.

'ఏ ఫ్రెండుదగ్గరనుంచో వచ్చి వుంటుంది. అప్పుడే అంత ఖంగారెందుకు? మీ ఆడవాళ్ళలో ఉన్న గుణమే అంత!' అన్నాడు.

'మీ సొద అంతా సావకాశంగా వింటాను అది చూడండి తొందరగా."

టెలిగ్రాం చదువుతూనే 'నే చెప్పలేదూ. కమలాకరంగాడు ఏదో ముఖ్యమైన పని మీద వస్తున్నాడట. స్టేషనుకు రమ్మన్నాడు.'

'ఏ ట్రైనుకు వస్తున్నారండీ!'

'మెయిలుకు. ఇంతకూ ఇక్కడకు మెయిలు ఎన్ని గంటలకు వస్తుంది?'

'పదకొండు గంటలకండి. త్వరగా భోంచేసి వెళ్ళండి.'

'మళ్ళీ వచ్చి, వాడూ, నేను భోంచేస్తాంలే' అని డ్రస్సు వేసుకొని స్టేషనుకు బయలుదేరేడు.

* * *

కమలాకరం, రామచంద్రరావు ఇద్దరు కలిసి మొత్తం నాలుగేళ్ళు చదివి, ఇంటరు, బి.ఏ. పూర్తి చేసేరు. ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేవారు. వాళ్ళు చదువు పూర్తి చేసి అప్పుడే రెండేళ్ళయింది. రామచంద్రరావు బి.ఏ. అయిపోగానే హాయిగా పెళ్ళిచేసుకొని ఇక్కడ ఉద్యోగములో చేరాడు. కమలాకరం డబ్బున్నవాడు. తెలివైనవాడు. చదువుమీద శ్రద్ధ వున్నవాడు. అందుకే అతనీ రెండేళ్ళలోనూ ఎం. ఏ. పూర్తి చేసేడు. రామచంద్రరావుకూడ ఇంకా చదివి వుండేవాడే. కాని డబ్బు సర్దుబాటు లేక మానివేసేడు.

వాళ్ళు చదువుకొనే రోజుల్లో విచిత్రమైన వాదోపవాదాలు వాళ్ళమధ్య జరిగేవి: పెళ్ళివిషయంలో అవి ఉచ్ఛస్థాయి నందుకొనేవి.

'పెళ్ళి చేసుకొనేటప్పుడు అన్ని విషయాలు సాధ్యమైనంతవరకు ఆమెతోనే మాట్లాడి ఆమెను సరిగా అర్థంచేసుకొని పెళ్ళిచేసుకోవడం ఉత్తమమనేవాడు' కమలాకరం.

'ఒకరిని అర్థంచేసుకోవడంకోసం వాళ్ళతోనే అన్ని విషయాలు మాట్లాడనక్కరలేదు. ముఖాన్నిచూసే మనసులో భావాలన్ని తెలుసుకోవచ్చు. కాకపోయినా ఈ కాలంలో ఈ మోసగాళ్ళయిన మొగాళ్ళతో అంత ధైర్యంగా మాట్లాడే మగువ లెవ్వరురా' అనేవాడు, కవిత్వంలోఅప్పుడప్పుడు కలందూర్చే రామచంద్రరావు.

'ముఖాలనుచూసి మనుష్యులను అర్థంచేసుకోవడం ప్రతివారికి సాధ్యంకాదు! అందులోనూ ఆడవాళ్ళను అర్థంచేసుకోవడం మరీ కష్టం. వాళ్లు నివురుగప్పిన నిప్పులాంటివారు' అనేవాడు కమలాకరం.

ఇవన్నీ రామచంద్రరావు దృష్టిపథంలో ఒక్కసారి మెదిలాయి' అంతలోకే స్టేషను వచ్చేసింది. ఒక పాటుఫారం టికెట్టుకొని ఎంక్వయిరీ ఆఫీసువైపు నడిచాడు.

'మెయిలు టైము ఎప్పుడండీ?' అన్నాడు. రావలసిన టైముమాత్రం పదకొండుగంటలే, కాని అరగంట లేటట. హిగ్గిన్‌బాథమ్స్ బుక్‌స్టాల్‌లో ఏవో రెండు పుస్తకాలు కొన్నాడు. అక్కడే వున్న బెంచీమీద కూర్చుని చదవడం మొదలెట్టాడు.

ట్రైను టైం అయిందని బెల్లు కొట్టారు. పోర్టర్లు అటూ ఇటూ పరుగెత్తుతున్నారు. ప్రయాణీకులు తమ సామాను రెడీగా పెట్టుకొంటున్నారు. పండ్లవాళ్లు, పేపరువాళ్లు జోరుగా తిరుగుతున్నారు. స్టేషను చాలా హడావిడిగా ఉంది.

ఇంతగందరగోళం జరుగుతున్నా ట్రైను వచ్చేవరకు రామచంద్రరావుకు ఆ సంగతి తెలియనేలేదు. 'అరె! అప్పుడేవచ్చేసిందే!' అనుకొంటూ ఒక్కొక్క పెట్టె చూస్తూ నడుస్తున్నాడు. సెకండుక్లాసు పెట్టెలోనున్న కమలాకరం పెట్టె, బెడ్డింగు పోర్టరు నెత్తిమీద పెట్టాడు. అంతలోనే అక్కడికి వచ్చిన రామచంద్రరావుని చూసి, 'హల్లో! రావు! నీవు స్టేషనుకు రావు అనుకొన్నానురా! పద పోదాం!" అన్నాడు.

'ఏరా! కమలం! కులాసా?' అన్నాడు.

'ఏదో! నీ దయవల్ల!

కమలం అని పిలవడం రామచంద్రరావుకి, రావు అని పిలవడం కమలాకరంకి అలవాటు.

టాక్సీలో ఇంటికి వచ్చి, భోజనాలు పూర్తిచేసేటప్పటికి ఒంటిగంట అయింది.

"ఒరే! కమలం! రోజూ పదింటికయ్యే భోజనం నీ పుణ్యమా అని ఇప్పటికి అయిందిరా!' అన్నాడు.

'నిన్నసలు భోజనం చేయకుండా ఎవరు రమ్మన్నారా? భోజనంచేసి ఏడవలేకపోయ్యావు?'

'భోజనంచేసివస్తే నీవు ఏడుస్తావేమోఅని, సరేలే కాస్సేపు పడుకో' అని పక్క వేసేడు.

రామచంద్రరావు మూడు గంటలకే లేచి కాఫీతయారు చేయించాడు. అప్పటికి కమలాకరం మంచినిద్రలో ఉన్నాడు. లేపడమెందుకని ఊరుకొన్నాడు. కమలాకరం లేచి కాఫీ పూర్తిచేసేటప్పటికి నాలుగైంది.

'ఒరేయ్! తొందరగా ముఖం కడుక్కోరా! బజారుకెళదాం' అన్నాడు రామచంద్రరావు.

'నేను స్నానం చేయాలి. ఆలస్యం అవుతుంది' అన్నాడు.

'అయితే స్నానంచేసి రెడీగా వుండు. నేనూ, లక్ష్మి వెళ్లి వచ్చేస్తాము. సాయంత్రం సినిమా కెళదాం' అని బజారు కెళ్ళారు రామచంద్రరావు దంపతులు.

కమలాకరం సావకాశంగా లేచి స్నానం చేశాడు. ఫుల్ పాంటు, ఫుల్ షర్టు వేసి టక్ చేసుకొన్నాడు. పెద్దఅద్దం ఒకటి గుమ్మానికెదురుగా ఉంది. గుమ్మందగ్గరకు ఎవరువచ్చినా అద్దంలో స్పష్టంగా కనపడతారు. టై కట్టుకుంటూ ఏదో, హుషారుగా 'రావో రావో ప్రియతమా' అంటూ పాట పాడుతున్నాడు. ఎవరో గబగబా పరుగెత్తుకొని వచ్చి గుమ్మందగ్గరే ఆగిపోయారు. వెనక్కి తిరిగిచూసేటప్పటికి ఒక పదిహేడేళ్ళ అమ్మాయి 'మీ రెవ రన్నట్లు ఆశ్చర్యంగా చూస్తూ గుమ్మందగ్గరే నిలబడివుండిపోయింది. అందం, ఆకర్షణ తగుపాళ్ళలో మిళితమై కళకళలాడే ముఖము, గుండ్రని కళ్లు, పిరుదులవరకు వ్రేలాడే అందమైన జాట్టు, భారతీయ సాంప్రదాయాన్ని చాటే ఎఱ్ఱని బొట్టూ—ఇవన్నీ ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. లేతగులాబీ చీర, ఆకుపచ్చని వెల్వెట్టు జాకెట్టు ఆమె చామన ఛాయ శరీరానికి ఎంతో వింతసోయగాన్నిస్తున్నాయి.

ఏమి ఆలోచన తట్టిందో ఏమో చటుక్కున ఇంకోవైపు తిరిగి జేబులో ఫోటో నొకసారి చూచుకొన్నాడు. చాల ఆశ్చర్యపడ్డాడు. అప్పుడు జ్ఞాపకమొచ్చిం దతనికి. ఆ అమ్మాయిని చూశొచ్చేమని అయినా అనలేదని.

కుర్చీ చూపించి, 'కుర్చీలో కూర్చొండి'. ఎవరు కావాలండీ?' అన్నాడు.

ఆ అమ్మాయి తడబడుతూ రెండడుగులు ముందుకు వేసి 'రాజ్యలక్ష్మిగారు కావాలండి' అంది.

'బజారుకు ఏదో పనుండి వెళ్ళారు. కూర్చొండి ఇప్పుడే వస్తారు' అన్నాడు కమలాకరం. పెద్దవాళ్ళ ఎదురుగా కూర్చోవకూడదనో ఏమో, ఆమె మాత్రం అలా నిలబడేవుంది.

'కూర్చొండి, ఫరవాలేదు' అన్నాడు. అప్పటికి ఆమె భయపడుతూనే కూర్చుంది.

కమలాకరం బూటు తొడుక్కుంటూ 'ఎవరమ్మాయండి మీరు' అన్నాడు.

ఆమె వినయంగా 'అడ్వొకేటు శోభనరావుగారమ్మాయినండి' అంది.

'మీ పేరు?'

'సంధ్య...మీ పేరు?' కొంచెం జంకుతూనే అడిగింది.

'కమలాకరం.'

'ఎంతవరకు చదివారండీ?'

'ఆ! ఏదో ఎం. ఏ. ప్యాసయ్యాను.'

'ఎం. ఏ. ప్యాసయికూడా ఇంకా ఏదో అంటారేమండీ?'


'ఏం ప్యాసయినా ఉద్యోగాలుమాత్రం కరువేకదండీ మన దేశంలో.'

'ఎంత ఉద్యోగాలుకరువయినా ఎం. ఏ. చదివినవారికి ఆమాత్రం ఉద్యోగాలే ఉండవటండీ?'

'మీకు పెళ్లియిందాండీ?'

'లేదండి' అంటూ ఎంతో సిగ్గుతో ముఖం దించేసుకొంది.

'ఏమిటో! ఆడవారి మనస్తత్వం. ఎంత



★ పెళ్ళిచూపులు ★

సరదాగా మాట్లాడినా పెళ్ళిమాట వినేసరికి ఎంతో సిగ్గుపడుతూంటారుగా' అనుకొంటూ మళ్ళీ సంభాషణలో సద్దారు.

'ఏదో పొరపాటున అలా అడిగేను. ఏమీ అనుకోకండి' అన్నాడు.

'పర్వాలేదండి' అని ఆమె అన్నా సిగ్గు దొంతరలు ఆమె ముఖంలో బూచిలాదో బూచులాడుతున్నాయని, స్పష్టంగా తెలుస్తోంది.

కమలాకరం "ఇంతకీ శ్రీ యూనివర్సిటీలో మీ గ్రూపు ఏమిటండీ?" అనిఅడిగాడు.

'బై. పి. సి.'

'అంటే బొమ్మలు వేయడం బాగా చేతవునన్న మాట.'

'కొంచెంగా వచ్చునండి'

'రాజ్యలక్ష్మిగారికి మీరు బంధువులా? స్నేహితులా?'

'స్నేహితులమేనండి! ఏదో సినిమాలో కలుసుకొన్నాం. అప్పటినుండీ స్నేహం.'

'మనసువిప్పి మాట్లాడే స్నేహితులతో మాట్లాడటమంటే నాకు ఎంతో సరదాగా ఉంటుందండి, అటువంటివాళ్ళతో ఎంత సేపైనా బాతాఖాని కొట్టబుద్ధి వేసుందండి.'

'నాకూ అలాగే వుంటుందండి. ఆడవాళ్ళతోనైనా మగవాళ్ళతోనైనా కొంతమందిని చూడండి. మాట్లాడితేనే తమ గౌరవం ఏదో పోయినట్లుగా భావపడ్తారు' అంది సంధ్య.

'మీరు కాలేజీలో నాటకాలు మొదలైన వాటిలో ఎప్పుడైనా పాల్గొనేవారా?'

'నాటకాల్లో పాల్గొనలేదండి. కాని ఒకటి రెండుసార్లు మా కాలేజీ స్టేజీమీద పాటలుమాత్రం పాడేవండి.'

'అయితే మీకు పాటలుకూడా వచ్చునన్న మాట'

'ఏదో! స్నేహితుల బలవంతంమీదపాడేవండి'

'ఒక విషయము అడుగుతాను. మీరు బాధపడరుగదా.'

'అడగండి! పర్వాలేదు' అంటూ హామీ ఇచ్చింది సంధ్య.

'ఇంతవరకూ మీరెవరినైనా ప్రేమించడం జరిగిందా?'

'ఇంతవరకూ లేదండి' అంది 'ఇంతవరకూ' అన్న మాట నొక్కి పలుకుతూ.

'ఇక ముందు జరుగుతుందనుకోవచ్చా?'

'ఏమో! ఎలా జరుగుతుందో ఎవరికి తెలుసండీ!'

'ప్రేమంటే మీ అభిప్రాయం?'

'ఒకరిపై ఒకరికి కలిగే విశ్వాసము లేక నమ్మకనే ప్రేమంటారనుకొంటాను. ఇది నా అభిప్రాయము మాత్రమే సుమండీ!'

అంతటితో ఆ సంభాషణ ఆపు చేద్దాం అనే ఉద్దేశ్యంతో 'నా అభిప్రాయమూ అదే ననుకోండి...అప్పుడే ఆరుగంటలైంది. అయినా వీళ్ళు రాలేదు. ఇచట సినిమాలు ఎన్నింటికి మొదలుపెడ్తారండీ?' అని అడిగాడు కమలాకరం.

'ఆరున్నరకండి. సినిమా ప్రోగ్రాం ఉందేమిటండీ?'

'ఔనండీ. మా రావువెళ్దాం రెడీగా వుండమన్నాడు.'

అంతలోనే ఊడిపడ్డారిద్దరు. 'ఏమిటోయ్! సావకాశంగా మాస్కు కొడుతున్నారు.' అప్పటికే సంధ్య రాజ్యలక్ష్మితో వంటింటిలోనికి వెళ్ళిపోయింది.

'అబ్బే! ఏమీ లేదు. ఆ అమ్మాయి మీ శ్రీమతికోసం వచ్చింది. మీ రొచ్చేవరకు కూర్చోమన్నాను.' అన్నాడు కమలాకరం.



కీ॥ శే॥ డి. వి. సుబ్బారావు

నటరాజశేఖర శ్రీ డి. వి. సుబ్బారావు ఈ నెల 7 వ తేదీన బందరులో స్వర్గస్థులయ్యారు. వీరి వయస్సు 66 సం॥. హరిశ్చంద్ర, వింధ్యరాణి, నారాజువంటి నాటకాలలో అత్యుత్తమ నటనాస్థాయిని ప్రదర్శించి, ఆంధ్ర రసిక హృదయాలను చూరగొన్న వీరి మృతితో ఉజ్జ్వలమైన ఓ కానాక తరానికి చెందిన మరొక తార రాలిపోయింది. దుఃఖసాగరంలో మునిగిన వీరి కుటుంబానికి మా సానుభూతి.

సంధ్య లోపలినుండి వస్తూ, 'రామచంద్రరావుగారూ! మా నాన్నగారు మిమ్మల్నీ, మీ శ్రీమతిని రేపు 8 గంటలకు తప్పకుండా రమ్మన్నారు.'

'ఎందుకూ' అన్నాడు మధ్యలో రామచంద్రరావు.

'అది మీ శ్రీమతిని అడగండి. వెళ్ళొస్తానండి కమలాకరంగారూ!' అంటూ సమాధానానికి ఎదురు చూడకుండా వెళ్ళిపోయింది పరుగెత్తుకుంటూ——

'చూశావురా! ముందొచ్చిన చెవులకంటె వెనకొచ్చిన కొమ్ములవాడి అంటారు, అలాగ మాతో చెప్పకుండా నీతో చెప్పిందివెళ్ళొస్తానని' అన్నాడు రామచంద్రరావు.

'మీతో చెప్పకపోయినా నాతో చెప్పిందిలెండి. సినిమాకు టైమయింది పదండి' అంది రాజ్యలక్ష్మి అప్పుడే లోపలినుండివస్తూ.

'ఇంతకూ రేపుఎందుకు రమ్మన్నట్లు!'

'ఆ అమ్మాయిని పెళ్లిచూపులు చూడటానికి ఎవరో వస్తున్నారట! అందుకు'

ముగ్గురూ సినిమాహాలు వైపు నడిచారు.

* * *

తెల్లవారింది. అప్పుడే $7\frac{1}{4}$ గంటలు కావస్తోంది. బహుబద్ధకస్తుడు కమలాకరం, ఇంకా లేవనేలేదు.

'ఒరే! కమలం! అప్పుడే $7\frac{1}{2}$ అయింది లేవరా!' అన్నాడు రామచంద్రరావు. లేచిన కమలాకరం కాలకృత్యాలు, కాఫీ టిఫిన్లు పూర్తిచేసేటప్పటికి 8 గంటలైంది.

'కమలం! మేము శోభనరావుగారింటికి వెళ్ళాలి. నువుఉంటావుగా! పదిగంటలకల్లా వచ్చేస్తాం!' అన్నాడు రామచంద్రరావు.

'నాకూ పనుందిరా' తాళం ఇచ్చి వెళ్ళండి' అన్నాడు.

* * *

వాళ్ళు శోభనరావుగారింటికి వెళ్ళారు. శోభనరావుగారు బయటకు రాగానే, 'రండి! రండి! మీ కోసమే చూస్తున్నాం' అన్నారు ఆప్యాయత ఉట్టిపడేలా.

లక్ష్మి లోపలికెళ్ళింది. రామచంద్రరావు, శోభనరావు బయటగదిలో కూర్చున్నారు.

'ఏమిటండీ సంగతులు? అబ్బాయి గురించి ఏమి భోగట్టా చేశారు?' అన్నాడు రామచంద్రరావు.

'ఆ అబ్బాయిని మాత్రం చూశాను. బాగానే ఉంటాడు నెమ్మదస్తుడు. ఆ వేళ అతనేదో ఊరు వెళుతున్నాడు. అతనితో మాట్లాడడం పడలేదు. వాళ్ళ నాన్నగారు చెప్పారు. ఆ అబ్బాయి తనకు కావలసిన సంగతులన్నీ అమ్మాయినడిగే తెలుసుకుంటాడట. అమ్మాయికూడ ఏమైనా అడగదల్చుకొంటే అడగవచ్చునట!

'నేను చదువుకొనేటప్పుడు మా స్నేహితు

డాక్టరు అలాగే వాదించే వాడండి. అన్ని సంగతులు పెళ్ళిచేసుకోబోయే అమ్మాయినే అడగాలని. వాడిప్పుడు ఏదో పనిమీద ఇక్కడకు వచ్చాడు.'

'ఇన్ని షరతులు పెట్టినతర్వాత నేనూ ఒక విషయము చెప్పేను. అమ్మాయి నచ్చినదీ లేనిదీ చూసి వెళ్ళబోయే ముందే చెప్పాలన్నాను. తర్వాత ఇంటికివెళ్ళి ఉత్తరాలు వ్రాసుకోవడం. అవీ కుదరవన్నాను. ఆయన అబ్బాయినడిగి చెప్తానన్నారు. తర్వాత ఉత్తరం వ్రాశారు—ఆ అబ్బాయి నే పెట్టిన షరతుకు ఒప్పుకున్నట్లు ఇవాళ 9 గంటలకు పెళ్ళిచూపులకు వస్తాడన్నట్లు—చాలా బుద్ధిమంతుడని తెలిసిందనుకోండి. ఆ అమ్మాయికి అబ్బాయి, ఆయనకి అమ్మాయి నచ్చితే వెంటనే పెళ్ళి చేసేస్తాను' అన్నారు.

ఈ సంభాషణ ఇలా సాగుతూ వుంది.

* * *

ఇంట్లోకి వెళ్ళినలక్ష్మి తిన్నగా సంధ్య గదిలోకివెళ్ళింది. ఆమె అప్పుడే ముస్తాబు అవటం మొదలుపెడుతోంది. ఆమె తల్లిగారు సహాయిస్తూ చీర జాకెట్టు అక్కడ పెట్టి 'లక్ష్మిగారూ! కొంచెం అమ్మాయి ముస్తాబు చూడండి. నేనిప్పుడే వంటపని చూస్తాను అన్నారు.'

'అలాగేనండి' అంది లక్ష్మి.

'సంధ్యా! పెళ్ళికొడుకుగారు నిన్ను చూడడంతోటే ముగ్ధులైపోవాలన్న మాట. అలాతయారు కావాలి' అంది లక్ష్మి.

'మీరేగా ముస్తాబు చేస్తున్నారు. ఎలా చేస్తారో మీ ఇష్టం.'

జడలో పువ్వులు పెడుతూన్న లక్ష్మి 'సంధ్యా! ఒకసారి ఆ వచ్చే ఆయన ఫొటో చూపించుదూ' అని అడిగింది.

'మా నాన్నగారు నా ఫొటో ఇచ్చేరు కాని...ఆయన ఫొటో తీసుకు రాలేదండి. సరే కానండీ! నిన్న మీ ఇంటికి వచ్చిన ఆయన ఎవరండీ? చాల సరదాగా గౌరవంగా మాట్లాడేరు.'

'ఆయన మా ఆయన స్నేహితుడట. చాల మంచివాడూ, నెమ్మదస్తుడూనట. ఏదో పని మీద ఇక్కడకు వచ్చాడు. నిన్న ఆయనతో మాట్లాడేవు కదా! మళ్ళీ ఎందుకడిగావు?' అని ఎదురుప్రశ్న వేసింది.


'అబ్బే! ఏమీ లేదండి. అసలు తెలుసుకుందామని.'

'నీవు గాని ఆయన నచ్చారేమిటి?'

'అబ్బెబ్బే! లేదండి' అంటూ నసిగింది సంధ్య.

ఆ నసుగుడులో అర్థం కనిపెట్టిన రాజ్యలక్ష్మి సంధ్యను నొక్కినొక్కి అడిగింది. వచ్చినట్లుగా చెప్పింది.

'కాని ఇప్పుడాయన్ని గురించి ఆలోచించడం ఎలా కుదురుతుందండి? 9 గంటలకు ఎవరో వస్తున్నారు గదా!' అంది సంధ్య.



'ఎవరు వచ్చినా, ఆ వచ్చినాయనకు నచ్చాలిగా అయినా.'

ఆ సంభాషణకు అంతలో బ్రేకు పడింది. 'ముస్తాబు పూర్తయిందా' అంటూ సంధ్య అమ్మగారు అక్కడకువచ్చారు.

కమలాకరం నీటుగా డ్రస్సు వేసుకొన్నాడు. తెల్లటి షర్టు, బూడిద రంగు ప్యాంటుమీద టక్ చేసి, టై ఒకటి కట్టుకొని కోటు వేసుకున్నాడు. నైలాన్ సాక్సుతో నల్లటి బూటు వేసుకొని కూలింగ్ గ్లాస్ కళ్ళజోడు పెట్టుకొని టిప్‌టాప్‌గా తయారయ్యాడు. ఒకటికిపదిసార్లు అద్దంలో చూసుకొని గదికి తాళంవేసి బయలుదేరేడు.

రోడ్డుమీదకు వచ్చాడు. అప్పుడే టైము పావుతక్కువ తొమ్మిది అయింది. అలావెళ్తే ఆటోరిక్షా కేకేసి 'ఫలానావారిల్లు తెలుసా' అన్నాడు. 'తెలుసునండి!' అన్నాడు డ్రైవరు. ముందుగానే అయిదురూపాయల నోటుఇచ్చేసి నన్నక్కడ దింపేసి నీవు వెళ్ళిపోవచ్చు' అన్నాడు. ఆటోరిక్షా సాగిపోతోంది.

అది ఆ వీధిలో రెండంతస్తుల మేడదగ్గర ఆగింది. కమలాకరం దిగాడు. రిక్షా వెళ్ళిపోయింది. కిటికీలోంచి చూసిన శోభనరావుగారు గబగబా బయటికి వచ్చి "రండి, మీకోసమే కూర్చున్నాం." అంటూ ఆహ్వానించారు. "ఇలా వచ్చేవేమిరా కమలం, నా కోసమేనా?" అనబోయే రామచంద్రరావు నోటికి తాళం పడింది. అంతలోనే "వీరేనండి" అంటూ శోభనరావుగారు రామచంద్రరావుకి పరిచయం చేయబోయారు.


"వీరేనాండీ! వీరు నే చెప్పిన స్నేహితుడే నండి" అన్నాడు ఆశ్చర్యపోయిన రామచంద్రరావు. కమలాకరాన్ని ఒక గదిలో సోఫాలో కూర్చోబెట్టారు. ఆ గది కొంచెం ప్రత్యేకంగా అలంకరించినట్టుగానే వుంది. అప్పటికి సరిగ్గా 9 గంటలైంది.

శోభనరావుగారు ఖంగారుగా అమ్మాయిని ముస్తాబు అవమంటున్నారు. టిఫిన్, కాఫీ అన్నీ కమలాకరానికి ఏర్పాటుచేశారు. ఏమీ తీసుకోకపోవడం బావుండదని ఒక కాఫీ మాత్రమే తీసుకొన్నాడు. అదైనా శోభనరావుగారి బలవంతం మీద.

సంధ్యను తీసుకురమ్మన్నారు. రాజ్యలక్ష్మిగారు తీసుకువస్తూనే ముందు రామచంద్రరావును చూశారు. ఆయన కమలాకరం వైపు చూపించారు. ఒక్కసారిగా ఆశ్చర్యపోయిందావిడ. 'నీ కోరిక నెరవేరింది. నీకు కావలసిన మొగుడే' అన్నారు రాజ్యలక్ష్మి సంధ్య చెవిలో. ఆ మాటలు నమ్మలేక నిజం తెల్సుకుందామనో ఏమో తక్కువ బుర్రఎత్తి కమలాకరంవైపు చూచింది. అప్పటికే కమలాకరం చిరునవ్వు నవ్వుతూ చూస్తున్నాడు. ఈ సంఘటన అందరూ చూస్తున్నారన్న తలపు రాగానే అంత ధైర్యంగా చూచిన సంధ్య సిగ్గుతో తల దించేసుకొంది. సంధ్యను కమలాకరంకి ఎదురుగాఉన్న సోఫాలో కూర్చోబెట్టారు.

ఎంతో బలవంతంమీద ఇంకోసారి ముఖం చూపించేరు, శోభనరావుగారు. "మీరు అడగదలచిన ప్రశ్నలుఅడగవచ్చు" అన్నారు.

(55 వ పేజి చూడండి)



కాపీతెచ్చిన కలకలం

(మొదటి బహుమతి రూ 10)

అవి నేను ఇంటరు చదివే రోజులు. నాకు రామకృష్ణ అని ఒక స్నేహితుడుండే వాడు. అతనికి సరిగ్గా యూనివర్శిటీ పరీక్షలు వారం రోజులున్నాయనగా పెళ్ళి అయింది. పరీక్షలు కనుక తప్పనిసరై హాజరయ్యాడు. పరీక్ష హాల్లో ఇద్దరం పేపర్లు వ్రాస్తున్నాము. వాచరు హాలంతా కలయ తిరుగుతున్నాడు. మా వాడు ఆయన దూరంగా వెళ్ళినప్పుడు మధ్య మధ్య ఏదో తీసి చూస్తూ, తిరిగి దాన్ని పేపర్ల క్రింద పెట్టి ఝామాఝామాలుగా పేపరు వ్రాసేవాడు. వాచరుకు అనుమానం కలిగింది. గబగబా దగ్గరకు వచ్చి 'నువ్వు వ్రాస్తున్న కాపీ యిలా ఇయ్యి,' అన్నాడు. రామకృష్ణ ఇవ్వనని మొరాయించాడు. వాచరు అదిరించి, బెదిరించి, సాధ్యంకాక చివరకు ప్రిన్సిపాలుకు కబురుపంపాడు. ప్రిన్సిపాలు వచ్చి "నువ్వు వ్రాస్తున్న కాపీ, పేపర్లు ఇచ్చి బయటకు వెళ్ళిపో" అని తీక్షణంగా అన్నారు. మా వాడు దీనంగా మొగంపెట్టి, పేపర్ల అడుగునవున్న కాగితం తీసి యిచ్చాడు. అది చూచిన ప్రిన్సిపాలుకు నవ్వాగిందికాదు. "ఎవరోయ్, ఈమె?" అని అడిగారు. వాడు నసుగుతూ "అది మా ఆవిడ ఫొటో అండి," అన్నాడు. విద్యార్థులందరూ గొల్లుమని నవ్వారు. రామకృష్ణ సిగ్గుపడి తలవంచుకున్నాడు. ఎవరో "కొత్త పెళ్ళికూతురు కదండీ" అన్నారు. ప్రిన్సిపాలుగారు నవ్వుతూ వెళ్ళిపోయారు.

ఎస్. వి. రమణమూర్తి, భీమవరం.

* * *

పెద్దమనుషులు

(రెండవ బహుమతి రూ. 5)

మా అక్కయ్య కూతురు సాయికి అయిదేళ్ళు. ఆరోజున ఏదో తిక్కపుట్టి ఏడుస్తోంది. "ఏడవకమ్మా, నిన్ను సినిమాకి తీసుకువెడతాను," అన్నాను. "ఏసినిమాకి మామయ్యా?" అంది. "పెద్దమనుష్యులు" అన్నాను. "ఎప్పుడుకి?" అంది. "అదు మరీ. కాసేపాగి చూపిస్తాను," అన్నాను. మరో రెండునిమిషాలకి కొందరు కాలేజి అమ్మాయిలు మాయింటిముందునుంచివెడుతున్నారు. వాళ్ళని మాసాయి చూసింది.

"వీళ్ళేనా మామయ్యా, పెద్దమనుషులు" అంది. వాళ్ళంతా నన్ను, మాసాయిని చూసి నివ్వెరపోయారు. వెంటనే సాయిని లోపలికి తీసుకుపోయి "అలాగ ఎందుకు అన్నా" వని అడిగాను. "నువ్వేగా చెప్పావు, పెద్దమనుషులను చూపిస్తానని. మరి వాళ్ళు పెద్దమనుషులేగా. అందుకనే అడిగాను," అంది సాయి. "వాళ్ళు పెద్దమనుషులని నీకెలా తెలుసే?" అన్నాను ఆశ్చర్యపడి.

"నాకు తెల్సు. పెద్దమనుషులయ్యాకే చీరలు కట్టుకుంటారు. లేకపోతే చాలాగా చొక్కాలే తొడుక్కుంటారు," అంది. దానిమాటలకు విరగబడి నవ్వుకున్నాము అందరం.

కె. బుచ్చిరాజు, రాజమండ్రి.

* * *

మరుక్షణంలో ఏమౌతుందో....

(రెండవ బహుమతి రూ. 5)

ఆరోజు జూలై 29. మా నాన్నగారు ఏదో ఊరు వెళ్లారు. ఇంట్లో నేను, మా అమ్మ, మా అక్కయ్య పిల్లలిద్దరు వున్నాం. ఉదయం మేము బడులకు వెళ్ళి వచ్చాం. సాయంత్రం ఎవరమూ వెళ్ళలేదు. అందుకని, ఆపూట మా అమ్మకు సెలవిచ్చి, నేను, మా అక్క పిల్లలు కలసి వంటచేశాము.

మా ఇంట్లో సన్నజాజులు పూస్తాయి. వాటిని ఎప్పుడూ కోయని మా అమ్మ, ఆ సాయంత్రం అన్నీకోసి యిరుగు పొరుగు వాళ్ళకు పంచి వచ్చింది. వంట ముగిసిన తరువాత మా అమ్మను స్నానం చేయమన్నాను. "ఈ రోజు నాకు బద్ధకంగా వుంది, రేపు ఏకంగా ఒకసారే తలంటి స్నానము చేస్తా"నంది.

రాత్రి భోజనాలయినాయి. అప్పుడు రాత్రి 9 గంటలయింది. మా అమ్మ నాకు తాంబూల మిచ్చింది వేసుకోమని. తనూ వేసుకున్నది. మా అక్క పిల్లలు అంతవరకూ చదువుకుని, నిద్రపోయారు. నేను పత్రిక చదువుతూ వున్నాను. అప్పుడే పడుకున్న మా అమ్మ "గాలి లేదమ్మా, ఆ కిటికీ కొంచెం తెరిచి తీయి" అన్నారు. నేను లేచి కిటికీతీసి, "పోనీ, నీ పడక బయట వేస్తానులే," అని దగ్గర కెళ్లాను. ఆమె కదలలేదు. "లే, అమ్మా," అని చెయ్యి పట్టుకున్నాను. చెయ్యి జారి పడింది. లైటు తీసికొచ్చి చూశాను. ఆమె నిద్రపోతోంది. దీర్ఘనిద్ర! ఆ నిద్దురకు మెలకువ లేదు!

తెల్లవారింది. పాల మనిషివచ్చి ఎప్పుడూ ఆ వేళప్పుడు పడకమీద చూడని మా అమ్మను చూసి, "అమ్మగారూ, ఈ వేళ ఏమిటి యింత ప్రొద్దుదాకా పడుకున్నారు?" అంది ఆశ్చర్యంగా.

జి. హేమలతా జాషువా,

మద్రాసు.

* * *

కాళికా ప్రభావం

(రెండవ బహుమతి రూ. 5)

నాకు కాళిదాసు, కాళికాదేవి ప్రభావం వలన మహాపండితుడై కీర్తి గాంచినట్లు మనం గ్రంథాలద్వారానే తెలుసుకొన్నాంగాని యీ కాలంలోనే జరిగిన యీ దిగువ వర్ణించిన సంఘటనవలన మనకు కాళీమాత ప్రభావం స్పష్టంగా గోచరమవుతుంది.

కొన్ని సంవత్సరములక్రితం నేనొక సమావేశానికి హాజరయేనిమిత్తం కలకత్తా వెళ్లవలసి వచ్చింది. ప్రయాణానికి ముందు రోజున ఒక జోళ్లజతను కొనుక్కున్నాను. షాపులో తొడుక్కున్నప్పుడే జోళ్ళు కొద్దిగా బిగుతుగా ఉన్నట్లనిపించింది కాని, షాపు యజమాని అదే సర్దుకుంటుందని ధైర్యంచెప్పగా కుండె నిబ్బరం చేసుకొని యింటికి వచ్చేశాను. కలకత్తాపట్నం చూడటానికి నాతో యిద్దరు మిత్రులుకూడా రాగా, ముగ్గురం బయలుదేరాం. హౌరా స్టేషన్‌లోదిగి కలకత్తాలో మాకొరకేర్పాటు చేసిన బస చేరుకునేవరకు, కాలు క్రింద మోప నక్కరలేకుండా మా ప్రయాణం హాయిగా సాగింది. మర్నాడు సమావేశము లేకపోవటంచేత ఆ నాడు మధ్యాహ్నం భోజనాలు చేసుకొని, పట్నం వింతలు చూచుటకు ముగ్గురం వెంటనే బయలుదేరాం. కొంత

(63-వ పేజీ చూడండి)

హరివంశము

హారిత శివశర్మ

వ్రజనివాస పర్వము—5

భువనక్లేశము లెల్లమాన్ప శిశుతా

స్ఫూర్తిన్ ప్రవర్తిల్లుచున్

వివిధ క్రీడల ప్రోడయైన ప్రభువున్

విష్ణుం ప్రవర్ధిష్ణు నా

నవనీతామృత చోరు చూచి యొలమిన్

రాజాన్య యాత్మీయ సం

భవతా బుద్ధి ప్రవృద్ధమైన మమతా

బంధంబు సంధిల్లెడున్.

రాముడు కృష్ణుడు పెరుగుతున్నారు. రామునికి ఇప్పుడు గబ గబా నడిచే యీడు వచ్చింది. ఎప్పుడూ పరుగులు పెడతాడు. అల్లరి చేస్తాడు. రోహిణికి అతణ్ణి పట్టుకోవడమే కష్టమైపోతున్నది. అతణ్ణి ఏమరి వుండటం అసాధ్యమై పోతున్నది. ఎప్పుడూ కృష్ణునితో గాని ఆడుకోడు. ఆ కృష్ణుణ్ణి తాను ఎత్తుకుంటా నంటూ ఏవో తొక్కు మాటలు మాట్లాడుతాడు. ఆ మాటలు ఎవరికీ అర్థం కావు. కాకపోయినా ఏవో అర్థాలు కల్పించి "అట్లాగా! నాన్నా! కృష్ణుణ్ణి ఎత్తుకుందువు గానిలే! ఇంకా కొంచెం పెద్దవాడివి కా" అంటుంది రోహిణి. యశోద నవ్వుతుంది. నందుడు నవ్వుతాడు. రాముడు నవ్వుతాడు. అందరూ నవ్వగా తాను కూడా నవ్వుతాడు కృష్ణుడు.

కృష్ణుడు ఇప్పుడు బోర్లగిల పడుతున్నాడు. లేచి కూర్చుందామని ప్రయత్నాలు చేస్తున్నాడు. తొట్టిలో పడుకోపెడితే ఆగడు. కాలుమూలలు కలియ తిరుగుతాడు. తాళ్లు పుచ్చుకు నుంచోబోతాడు. తొట్టిలోంచి క్రింద పడతాడేమోనని యశోద భయపడుతుంది. రోహిణి నవ్వుతుంది. "పిల్లవాడు ఒక్కసారి పడితే ఏమీ! గోపెమ్మా!" అంటుంది. "రోహిణి అమ్మగారు! మా నాన్న అంటే మీకు అంతేనండి. మీ బలరాముడు పడితే తెలుస్తుంది" అంటుంది. "అబ్బో గోపెమ్మా! ఏమో అను కున్నాను" అంటుంది రోహిణి. కృష్ణుణ్ణి ఎత్తుకుని ముద్దుపెట్టుకుంటుంది. చక్కలిగింతలు పెడుతుంది. పిల్లవాడు గలగలా నవ్వుతాడు.

కృష్ణుడు ఇంట్లో నడవాలో ప్రాకుతూ వుంటే, బలరాముడు కూడా అతనితో పాటు ప్రాకుతాడు. "ఏమండోయ్! రోహిణీ అమ్మగారు! మీ వాడు మరీ చిన్నవాడై పోతున్నాడండీ" అంటుంది యశోద. "అవునమ్మా! తమ్ముణ్ణి చూచి పాట్లబుద్ధులు నేర్చుకుంటున్నాడు" అంటుంది రోహిణి. ఒకరోజున రోహిణి కృష్ణుణ్ణి చేతులు పుచ్చుకు నడిపించింది. అప్పటినుంచి కృష్ణుణ్ణి అంతా చేతులు పుచ్చుకు నడిపించాలి. లేకపోతే వూరుకోడు. నందునికి తన యీ పుత్రుని బాలలీలలు చూస్తూ వుంటే ఆనందం పుక్కిలింత లవుతున్నది. ఆయనకూడా అంగుళి ఊతయిచ్చి కుఱ్ఱవానిచేత తప్పటడుగులు వేయిస్తాడు. "మా నాన్న కాదు! మా తండ్రి కాదు! ఇటూ రావయ్యా! విందుల విందా!" అని యశోద కొంచెం దూరంలో నిలబడి పిలిస్తే, కృష్ణుడు తప్పటడుగులు వేసుకుంటూ, ఆవిడ దగ్గరకు వస్తాడు. తొందరగా నడవబోయి బోర్ల బొక్కలుగా పడతాడు. నందునికి అది పెద్ద ఆఘాతం తగిలినట్లు వుంటుంది. "అమ్మా! నా తండ్రీ!" అంటూ యశోద పరుగున వచ్చి పిల్లవాణ్ణి ఎత్తుకుని అక్కున అత్తుకుంటుంది. రోహిణి నవ్వుతుంది. యశోద నవ్వుతుంది. కృష్ణుడు ఏవో గజిబిజిమాటలు మాట్లాడుతాడు. అంతా నవ్వుతారు.

రామకృష్ణుల శైశవోత్సవం ఇట్లా సర్వగోపుల నేత్రోత్సవంగా నడుస్తున్నది. అంతా వారిని ఎత్తుకుంటూ వుంటారు. ముద్దు పెట్టుకుంటూ వుంటారు. ఒకప్పుడు ఎవరన్నా వచ్చి "ఓయి! రామ! ఓయి! కృష్ణ! ఒక్క ముద్దు ఇచ్చిపొండయ్యా!" అంటే వాళ్లు వారికి అందకుండా పారిపోతారు. యశోద రామకృష్ణుల కాళ్ళకు గజ్జెలు చేయించింది. రోహిణి వాళ్లకు చుంచుదువ్వి మెలకు మువ్వల గంటలు కట్టి కాళ్ళకు గజ్జెలుకట్టి, ఆడుకో పెడుతుంది. వాళ్ళు ఆడుకుంటారు. ఒకరోజున వాళ్ళ కూకటులలో రావిరేకలు అలంకరిస్తుంది. కాళ్ళకు గజ్జెలు, మెడలో మువ్వలగంటలు, తలలో రావిరేకులు — ఆ పిల్లలు ఆడుకుంటూవుంటే, వ్రేపల్లెలో అందరకు ఎంతో చూడ ముచ్చటగా వుంటుంది.



యశోద ప్రతిదినము రామకృష్ణులకు వెన్న ఆరగింప పెడుతుంది. కృష్ణుడికి గోరుముద్దలుచేసి పెడుతుంది. పాలు త్రాగిస్తుంది. ఇప్పుడుగూడా గోపెమ్మ ఒకొక్క రోజున కృష్ణుడికి కడుపుకు పెడుతుంది.

"జీర్ణం జీర్ణం, వాతాపిజీర్ణం, వంజీర్ణం, సర్వజీర్ణం, గోవులు తిన్న గడ్డిపొల్ల, ఏనుగులు తిన్న వెలగపళ్ళు" అంటూ వ్యస్తస్త్యయనం చదువుతుంది. రోహిణికి నవ్వు ఆగదు. "పిల్లవాడికి రెండో నెల కాదుటే! గోపెమ్మా! అంగుళీ ఈ స్వస్తి" అంటుంది. యశోద "అలునమ్మా! నా తండ్రి నాకు ఎప్పుడు రెండు నెలల పసివాడు లాగానే వుంటాడు" అంటుంది. ఇద్దరూ నవ్వుకుంటారు. ఆముదం కృష్ణుడికి ఇప్పుడు వెగటైపోతోంది. తల్లి ఆముదం పెట్టినప్పుడల్లా చిన్నికృష్ణుడు వాక్రుసయసుడౌతూ వుంటాడు. యశోద చన్ను విడిపి అనునయిస్తుంది.

ఇంటిలో తల్లులు ఏపకడ పనిచేసుకుంటూ వుంటే, రామకృష్ణులు వ్రేతల ఇండ్లకు బయలుదేరివెళ్ళి, అక్కడ పాలు ఇమ్మని అడిగి త్రాగుతూవుంటారు. వెన్న పెట్టించుకు తింటూవుంటారు. ఎంత పెట్టినా వాళ్ళకు సరిపోదు. మా యింట్లో మీకు సరిపోయే పాలు, వెన్నలు లేవురా! అంటే వినరు. ఆగడం చేస్తారు. కృష్ణుడు మరీ మొండి తరిత్రాడు పట్టుకొని వాళ్ళను కవ్వం త్రిప్పనీయడు. ఆ గోపికలు కొంచెం కోపం చేస్తే, కుచ్చిళ్ళు పుచ్చుకుని చీరలు విరియలాగుతాడు. "ఏమిపిల్లవాడు! ఏమి బుద్ధులు!!" అని వాళ్లు విరగబడి నవ్వుతారు. తర్వాత రోహిణితో యశోదతో చెబుతారు. వాళ్లూ, వాళ్లూ, కలిసి ఒకటే నవ్వుకుంటారు.

కృష్ణుని చేతిలో ఎప్పుడు వెన్నముద్ద వుండవలసిందే. ఏనుగు కోదమ వెలితమ్మిని తొండంతో ధరించి వనం అంతా కలయతిరుగుతూ వుండేటిలాగా, కృష్ణుడు నవనీతం చేతో పుచ్చుకొని వ్రేపల్లె అంతా కలయతిరుగుతూ వుంటాడు. గోపికలు "ఒరేయి! కృష్ణా! ఇట్లారా! వెన్న పెడతాము! మీ అన్నయ్య ఏడీ, రాముడు! అడుగో! ఒరేయ్! రాముడూ! మీ ఇద్దరు ఇట్లా రండిరా! వెన్న పెడతాము గాని కొంచెం ఆడండిరా! చూస్తాము" అంటారు. ఆ గోపికలు వెన్న పెట్టగా ఆరగిస్తూ రామకృష్ణులు మొలగంటలు మ్రోగగా నాట్యంచేస్తారు. గోపికలు సంతోషిస్తారు. పాలసముద్రం మధించగా దేవతలకు అమృతం లభించినట్లు, గోపికలు పెరుగును మధించగా, రామకృష్ణులకు నవనీతాలు లభిస్తున్నాయి.

ఆ ఇద్దరు బాలచంద్రార్క వర్చస్వులు; ఏకమూర్తిధరులు; ఏకనిర్మాణ నిర్మితులు; ఏకశయ్యాసనాశనులు; ఏకవేషధరులు;- శిశువ్రతంలో పువ్వయూణులవుతున్నారు. ఏక కౌమారాంతరాగతులయి వచ్చిన ఏక దేహులు, ద్విధాకృతులైనట్లు రామకృష్ణులు ఒప్పుతున్నారు. వారి చర్యలుగూడా ఒకేవిధంగా వుంటున్నాయి. మహావీరులు ఎవరో శిశువుల ఆకారం ధరించి వచ్చినట్లు ఆ ఇద్దరు వ్రేపల్లె యందంతటా నిరాఘాటధాటితో క్రుమ్మరుతూ వుంటారు. ఏ దేవతలో మనుష్యాకారాలు తాల్చి వచ్చినట్లు ప్రవర్తిస్తారు. గోకులమే వారికి త్రివిష్టపంగా వుంది. గోపదారకులే బృందారకులౌతున్నారు.



ఇప్పుడు వారిని పట్టుకోవడం వ్రేపల్లెలో అందరికీ మహాకష్టం అయిపోతున్నది. వారి విశృంఖల విహారాన్ని గోపికలు సహించలేకపోతున్నారు. అకలేని మేఘాల్లాగా గోకులంఅనే ఆకాశంలో వారు నిరాటంకంగా సంచరిస్తున్నారు. రామునితో అయితే అంత బాధలేదు. కృష్ణుని అల్లరే అల్లరి. ఆ అల్లరి పడలేక ఆ గోపికలు ఆ కృష్ణుణ్ణి పట్టుకొని యశోదదగ్గరకు తీసుకువస్తారు. "ఇదుగో నమ్మా! మీ అబ్బాయి! వీడిబాధలు పడలేకుండా వున్నాము" అంటూ అప్పగిస్తారు. ఆ గోపెమ్మ కన్నవాణ్ణి కేకలువేస్తుంది. "ఇక చెయ్యకు లేండమ్మా" అంటుంది. చెయ్యడు! అంటూ వాళ్లు నవ్వుకుంటూ వెళ్లిపోతారు. అక్కడ మళ్లీ కృష్ణుడు సిద్ధం. ఇల్లు ఇల్లు తప్పకుండా తిరుగుతాడు. ఇలు ఇల్లు ఒక కొలిక్కి తెస్తాడు. ఇట్లా నిచ్చలూ జరుగుతూ వుంటుంది,

ఇప్పుడు రామకృష్ణు కొంచెం ఎదిగారు. అన్యోన్య కిరణ గ్రస్తులయిన సూర్యుడు చంద్రుడులాగా వాళ్లు పెంపొందుతున్నారు. వారి బాహువులు సర్పదేహతుల్యాలై ఒప్పుతున్నాయి. పాంసుదిగ్ధాంగులై. ఏనుగుకొదమలకు మల్లే గోకులం అంతటా వాళ్లు విహరిస్తున్నారు ఇప్పుడు కొంతమంది గోపదారకులు గూడా రామకృష్ణులతో వ్రేపల్లెలో క్రుమ్మరుతున్నారు. వారితో ఆడుతున్నారు. వారిని వెంటబెట్టుకొని శ్రీకృష్ణుడు వ్రేపల్లెలో చేయరానిపనులు చేస్తున్నాడు. వ్రేతల ఇండ్లలో దూరి పాలు, పెరుగులు, వెన్నలు, కుండల్లో మూతపెట్టుకుపోతే, తాను ఆ మూతలు తొలగించి, ఆ కుండలలో మూతిపెట్టి, ఆ పాలను, ఆ పెరుగులను, వెన్నలను, బుక్కిలించి, ఇల్లంతా ఉమ్మేస్తాడు. గోపెమ్మంతో చెప్పుకున్నా లాభంలేకుండా వుంది మగవాళ్లతో చెబితే "పోనిద్దూ" అంటారు. "బాలకృష్ణుని ఉదారచేష్టితాలు. వాటిని మనం సహించాలి" అంటారు. పెరుగు తిరుద్దాము అని పెట్టుకున్న బానలను వదిలిపెట్టిపోవడం భయం. కృష్ణుడు తన సైన్యంతో వచ్చి, వాటిమీద దాడినడిపించి, ఉగ్రులైన రాజులు శత్రువుల ఉక్కును ముక్కచేసినట్లు ముక్కలుచేస్తాడు. పాలసముద్రాన్ని మథించగా, అందులోంచి పుటిన అమృతాన్ని విష్ణుమూర్తి బృందారకులకు పంచిఇచ్చినట్లు, వ్రేపల్లెలో కృష్ణమూర్తి గోపికలు పెరుగును మథించి పుట్టించుకున్న వెన్నను గోపదారకులకు పంచిపెడుతున్నాడు. శ్రీకృష్ణమూర్తి తన మాస్నేహితులతో వారియిండ్లలో, వీరియిండ్లలో ఆరకాగిన పాలమీది మీగడలను లీలారమ్యంగా దేవి పరమ ఆప్యాయంగా తనతోటి మూకలకు పెడుతూ, తాను ఇంత తింటూవుంటే, ఆ బాలకులు దేవతలకన్నా ఎక్కువ సంతోషం పొందుతున్నారు.

పాలుగాని, వెన్నగాని, అందకుండా ఉట్లమీద ఎత్తుగా పెట్టుకుపోయినా లాభంలేకుండా వుంది. శ్రీకృష్ణుని సేన ఆ ఉట్లులను త్రెంచివేస్తుంది. వెన్నలు బాపుకుంటుంది. కుండల్లో పాలు సగం సగం చొప్పున త్రాగి, ఆ కుండలలో నీళ్లుపోస్తుంది. ఆ కుండలను నీళ్లతో నింపుతుంది. బానల్లో పెరుగంతా త్రోలి, పుల్లదల్లలు తెచ్చి వాటిల్లో పోస్తుంది నెయ్యి తీసుకుపోయి నిప్పుల్లోపోసి లంకాయాగం జరిపిస్తుంది. ఎవరన్నా అదిచూచి "ఇది ఏమిరా! మనవూరిమీదికి శ్రీరామసేన వచ్చినట్లుంది" అంటే వత్సశాలల్లోకి పారిపోతుంది. అక్కడ పేడతో ఆటలు. ఒళ్లంతా పేడ. తలలంతా పేడ. అట్లావచ్చిన పిల్లలను చూచి తండ్రులు సంతోషిస్తున్నారు, తల్లులు కేకలు వేస్తున్నారు. కేకలు వేసిసంతోషిస్తున్నారు. ఇటువంటి ఆటలు ఇప్పుడుగాని వ్రేపల్లెలో ఎప్పుడువున్నాయి! పిల్లలు కాకపోతే పెద్దలు ఆడుకుంటారా! అల్లరుచేస్తారా! అనుకుంటున్నారు. అనుకుని ఆనంద తుందిలు లౌతున్నారు.

ఒక్కొక్క సారి ఈ ఆటలు గోపికలకు పరమ వెక్కసంగా వుంటున్నాయి. వారిపనులు ఇప్పుడు పిల్లలు, పిల్లల పనులుగా లేవు. పాలల్లో పెరుగు, పెరుగులలో పాలు కలిపి ప్రతి ఇల్లూ ఆగడం చేస్తున్నారు. పిల్లదూడల పలుపులు వూడదీసి, తల్లులకు జారవిడుస్తున్నారు. పశువులను నలుగడలకు తోలివేస్తున్నారు. కొందరు ఉట్లు త్రెంచివేస్తున్నారు. రాను రాను తక్కిన గోపబాలకులకు గూడా రామకృష్ణుల ఆగడం భరించలేనిదై పోతున్నది. వాళ్లను వీళ్ళిద్దరు ఆడుకుందాం రమ్మంటారు. వాళ్ళు వస్తారు. ఆటలలో గెలుపు ఆగోపాలకులకు ఎప్పుడూ లేదు. ఆ ఇద్దరే గెలుస్తారు. గెలిచి, గెలిచి నందుకు ఉండుకవగా వారిని పట్టుకు తన్నుతారు. అందరి జుట్లు కలిపిముడివేసి "హో" అని అరుస్తూ, వీధులవెంట తోలుతారు. ఆగోపకులంలో ఎంతలావరి వున్నా వాడు కృష్ణునిముందు బలాదూరు. వీరి యీ విప్రకర్షణాన్ని వ్రేపల్లె భరించలేకపోతున్నది. వీరి ఈ అతిప్రసక్తి సర్వప్రజవిచారణకు పాల్పడుతున్నది, ఈ దుదుర్మదులను నందగోపుడు ఏమీ చేయలేకపోతున్నాడు. వారించగా శక్తిలేనివాడౌతున్నాడు.

ఇట్లా వారివల్ల వ్రేపల్లెకు వ్రేపల్లె ఒక్క కొలిక్కి వస్తున్నది. గోకులంలో చిన్నలకు, పెద్దలకు రామకృష్ణులచేష్టలు పరమవిషమంగా, బిట్టు వెక్కసంగా వుంటున్నాయి. కాని వాళ్లు పసివాళ్ళు! గారాబు బిడ్డలు! ఏమంటారు? ఏమీ అనలేకపోతున్నారు. అందువలన ఒకరోజున గోపికలంతా కూడబలుకుకొని యశోదదగ్గరకు వచ్చారు. యశోదకు వారి ఆ రాక ఆశ్చర్యాన్ని కలించింది. ఊళ్లో వున్న ఆడవాళ్ళంతా కట కట్టుకుని రావడమ రొు! యశోద వారిని "కూర్చోండి" అంది. వాళ్ళు మేము కూర్చొము అన్నారు. "అమ్మా! యశోదమ్మా! మాకు కూర్చుని మాట్లాడే వ్రాత ఆ భగవంతుడు వ్రాయలేదమ్మా! ఏడి! మీకృష్ణుడు! మళ్ళీ మాకొంపలమీదపడ్డాడు గావున్ను! గోపెమ్మా! ఈ పిన్నవాణ్ణి ఎట్లాకన్నావోగాని, వూరును వూరంతా పోరత్తిస్తున్నాడమ్మా" అన్నారు.

యశోద మనస్సుకు కష్టమైంది. "అది ఏమిటమ్మా! అట్లా అంటారు. అందరి పిల్లలు ఆడుకోవడంలేదు! మావాడు ఒక్కడేనా ఆడుతున్నది! ఏదో కొంచెం దురుసువాడే అనుకోండి. వాడిమీద దాడీలకు ఇట్లా కట్టకట్టుకు రావాలటమ్మా" అంది.

అప్పుడు ఆ వచ్చిన గోపికలలో ఒక్క ద్గుక దుుయ్యమంటూ లేచింది. లేచి "గోపెమ్మా! మేము కట్టకట్టుకు రావటమేమిటమ్మా! మమ్మల్ని గుట్టు చప్పుడుకాకుండా దావమన్నావా! నువ్వు ఎంతటి కుటిలురాలవో ఇప్పుడు తెలిసింది. అమ్మ నంగనాచి! ఆ పిల్లవాణ్ణి వూరిమీదికి త్రోసి గుట్టు చప్పుడు కాకుండా కూర్చున్నావు. మేమేమో! ఈవిడ మాయాలు యశోదమ్మ అనుకున్నాము! నీ ఆత్మకు కొంచెమైనా అక్కటికము వుండనక్కరలేదటమ్మా! విను చెబుతాను మీ అబ్బాయి మురిపాలు! కట్టకట్టుకు వచ్చామట, కట్టకట్టుకొని......"

ఆ గోపిక ఇంకా ఏమో చెప్పబోతూవుండగా ఇంకో గోపిక ఆమెను అవవారించి "ఓసి! యశోదా! నీవలే మహా గారాబపు కొడుకుని కన్నావు. వాడు పెట్టేపాట్లు మేము పడుతున్నాము. మీరు వున్నవాళ్ళు అనుకో. అట్లా అని లేనివాళ్ళకు బాధలంపమని వ్రాశాడా ఆ భగవంతుడు! మా పాటులేమిటో విచారించి తగవు తీర్చాలా! అక్కరలేదా! నువ్వు. మీ చిన్నవాణ్ణి పిన్నవాడనివమ్మి మిన్నక వూరుకోవడం ఎంతమాత్రం తగవు కాదు" అంది.

కృష్ణుడు ఏమిటో చేస్తున్నాడంటున్నారేగాని, ఏమిచేస్తున్నాడో వాళ్ళు చెప్పడంలేదు. యశోదకు నవ్వు వచ్చింది. "పొండమ్మా! మీరు మీ చెప్పరాని దాడీలూను!" అంది. అంతలో ఇంకో కరుక ముందుకు వచ్చి. "దాడీలుకాదుకాని గోపెమ్మా! ఈ మాటవినవే! మీవాడు ఎంతవాడో తెలుస్తుంది. నేను ఇంట్లో పదికడవల పాలు పెరుగూచేసి అట్లాపెట్టి, ఇట్లావెళ్లాను. మీవాడే కాకపోతే, ఆ పదికడవలపాలు పెరుగు ఎవరు త్రాగిపోతారే! నేను ఇట్లా ఇంట్లోకి వచ్చి చూస్తినిగదా, మీవాడు ఆ పది కడవలు త్రక్కున త్రోసి ముక్కలుచేసి నన్ను చూసి "గో" అని అరుచుకుంటూ అందకుండా పారిపోయాడు. పటుకుని వాల్గుపాయిద్దామనుకున్నాను గాని వాడు చిక్కితేనా!" అంది.

★ హరివంశం ★


ఇంతలో ఇంకో వ్రజస్త్రీ రేగి ఇట్లా అందుకుంది: "అమ్మా! మేము పేదవాళ్ళం. ఇంతటి పీడ ఎప్పుడూ ఎరుగము. ఎక్కడివాణ్ణి కన్నావమ్మా! ఇట్లా మా కొంపలు అల్లరి చేస్తుంటే ఏమి బ్రతుకగలం! మేము మీవాడితో పడుతున్న బాధ ఎన్నడానికి కొలది కాకుండా వుంది.

యశోద వారిని అపవారించి ఏమో అందామనుకుంది. కాని ఇంకో పల్లవనిత చటుక్కున లేచి "ఓ గోపెమ్మా! ఆ బ్రహ్మ ఈ రాక్షసుణ్ణి నీ కడుపున పడవేసినందుకు అనాలి! వీడు మానవుడేమిటమ్మా! రాక్షసులకు రాక్షసుడు! లేకపోతే ఏభై బానల వెన్నను కిమ్మనకుండా తిన్నవాణ్ణి ఎన్నడైనా కన్నారూ? ఆ బానలు నేను పదిలముగా ఉట్టిమీద పెట్టాను. మీవాడు చక్కసంగా ఆ వెన్నంతా మెక్కివేశాడు. బానలు క్రిందకుతోశాడు. ఉట్లు త్రెంచాడు. వీడితో నువ్వు ఎట్లా వేగుతున్నావో! మేముమాత్రం వేగలేకుండా ఉన్నాము. ఎక్కడికన్నా పొమ్మంటే పోతాముగాని ఇక్కడ మాత్రం నిల్వలేకుండా ఉన్నాము" అంటూ గంతులు చిందులు వేసింది.

ఇంకో గోపిక నిజంగా నాట్యమే చేసింది. నాట్యకత్తెలాగా చేతులుచాస్తూ, గంతులువేస్తూ, కృష్ణజనని బుగ్గలుపొడుస్తూ రెచ్చి మాట్లాడింది: "ఇంట్లో పాలు, వెన్న, నేయి దాచుకుందామంటే లేదుగదా! గోపెమ్మా! నేను మీవాడిబాధలు పడలేక తలుపు తాళం పెట్టిగాని ఎక్కడికీ కదలడంలేదు. మీవాడివి చేతులో, గునపాలో! తలుపులు పెల్లగించి లోపలప్రవేశించి ఆ పాలు, ఆవెన్న, ఆనెయ్యి ఒకచుక్క, ఒకబొట్టు లేకుండాచేసాడంటే నమ్ము! మేము యీ ఊరిలో బ్రతుకలేకుండా వున్నాము. ఇళ్ళకు నిప్పుముట్టించి ఎక్కడికన్నా లేచిపోవడం మేలనిపిస్తున్నది. మా పశువులు, మేము సుబ్బరంగా వుంటే అదే పదివేలు. ఏ నేలలోనైనా బ్రతుకుతాము. ఈ నేలలోనే ప్రొద్దుపోడవలేదుగదా!"

ఆవిడ మాట్లాడ్డం పూర్తికాకముందే, ఇంకోఆవిడ చర్రున లేచింది. ఆవిడ తనలో పట్టలేనంత ఆగ్రహం దాచుకువచ్చింది. ఇప్పుడు అది గట్టుతెగినట్టు బయటికివచ్చింది. తనముందువున్న అందరిని త్రోసుకుంటూ ముందుకువచ్చి "నీ కొడుకు వున్నాడే! వాడు పరమరాక్షసుడు. మా ఇల్లుయిల్లు చొరిచాడు, మేము చెడిపోయాము. ఏమిచెబితే ఏమి లాభం! నీవు మూగనోముపట్టిన నంగనాచివి! చెప్పినది వింటావు. ఊరుకుంటావు. మా ఇంట్లో పదిపుట్ల నేయి మీవాడు త్రాగివేశాడు. నీవు ఇస్తావా? పాలు పెరుగు కలగలిపి ఇల్లంతా కలయంపి చల్లాడు. ఎక్కడినుంచి వస్తాయి అవి! వాళ్ళను వీళ్లను పిలుచుకువచ్చి అన్నము, పాయసము, కూరలు— అన్నీ కూర్చొపెట్టి సంతర్పణ చేశాడు. ఇవి ఏమిపనులు! ఇంట్లో బిడ్డకు ఇంతఅన్నం పెడదామంటే లేదు. ఇన్నిపాలిద్దామంటే లేవు. మీకు ఈ మహాసుపుత్రుడు పుట్టాడని మేము చెడిపోవాలని వుందిటమ్మా! పూర్వపు ఆదరాలు, ప్రేమలు, అన్నీ ఇట్లా చట్టుబండలయిపోతున్నాయి" అంది.

యశోదకు ఏమీ తోచడంలేదు. ఆ మాటలు వింటుంటే ఆవిడకు నవ్వూ వస్తోంది. కృష్ణుడిమీద కోపమూ వస్తోంది. ఇంట్లో ఎప్పుడు ఇంత అల్లరిచేయడు కృష్ణుడు. బయట వీడికి అల్లరి ఇంత



యేమో అనుకుంది యశోద. ఈమాటలు జరుగుతూవుండగా రోహిణి కూడా వచ్చింది గాని, ఆవిడ కల్పించుకోలేదు. ఒక గోపిక ముఖం కండలు చించుకుంటూ వుంటే ఆవిడ నవ్వుతుంది. ఇంకో గోపిక వచ్చి నాట్యం చేస్తూఉంటే "బాగా ఉన్నదే! అమ్మాయి!" అంటుంది. ఆ గోపికలకు ఒళ్ళు మండిపోతూ వుంటుంది. ఈ చివర గోపిక ఆగ్రహంతో రోహిణీదేవికి పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వు వచ్చింది. ఆవిడ నవ్వింది. ఆనవ్వుచూచి, ఇంకో గోపిక, రోషము, కాఠిన్యము, అతిశయము, ఆధిక్యము అన్నీ కంఠంలో పెట్టి "అమ్మా! మీకు నవ్వుగానే వుంటుంది. మీపిల్లవాడి పనులు మీకు ముద్దుగానే వుంటాయి. మాకు ముద్దా! మా యింట్లో ఆయనకోసం, పిల్లలకోసం అని పాలు, పిండి పులఖండము, వెన్న ఎంతో ప్రియపడి జాగ్రత్తగా దాచుకుంటే, మీపిల్లవాడు పిల్లిలాగా చక్కా వచ్చి అవి అన్నీ తిని వేశాడు. మీ వాడు భూతమా! దెయ్యమా! పిల్లలెవరన్నా అట్లా తినగలరటమ్మా!" అంటూ బొబ్బరించింది.

ఆవిడకు తర్వాత కోపం పోయి ఏడుపు వచ్చింది. "నేను మా ఆయనతో ఏమని చెప్పను. యశోదమ్మగారి చిన్నబిడ్డవచ్చి అన్నీ తినిపోయినాడంటే, నమ్ముతాడు! ఇది నమ్మేట్లుగా వున్నదా! నా కాపురానికి నీళ్లు వచ్చాయి! నన్ను ఆయన ఎట్లాగూ వదిలివేస్తాడు! లేదా చంపుతాడు. నన్ను ఏమిచేయమంటారు" అంటూ గుడ్లనీళ్లు గుడ్లలో క్రుక్కుకుంది.

యశోదకు ఇప్పుడు చాలా కష్టం వేసింది. ఈకుఱ్ఱ నిజంగా అంత అల్లరి చేయకపోతే ఇంతమంది వచ్చి ఎందుకు తన దగ్గర ఇంతగా మొర పెట్టుకుంటారు! ఇందులో ఏదీ నమ్మ్యపనిగా లేదు. నమ్మక తప్పడం లేదు. "యశోదమ్మా! మాయింట్లో బానలో యవపిండి, పంచదార, కలిపిపోసి వుంచాను. మీచిన్నవాడు అది అంతా తిని వేశాడు. మా యింటినుంచి వెళ్లి వాళ్ల యింట్లో అన్నం అంతా తిని వేశాడు. ఇది విష్ణుమాయగా వుందిగాని ఇంకోరకంగా లేదు. ఇవి శిశువులో అణిగివుండే పనులేనా!" అని ఇంకో గోపిక అన్నప్పుడు యశోద నిజంగా ఉక్కిరిబిక్కిరైంది. భయపడింది. ఈ పనులు పరమ అమానుషంగా వున్నాయి. ఇట్లా ఈ గోపికలంతా ఈ కృష్ణుని ఈ బాధలు పడలేక, మేమంతా ఎక్కడికన్నా పోతము; నువ్వు నీ కొడుకు ఇక్కడే ఉట్టి కట్టుకొని ఊరేగుదురుగాని అన్నప్పుడు యశోద మనస్సు కలుక్కుమంది. కష్టము కల్గింది. దుఃఖము వచ్చింది కృష్ణునిమీద ఆవిడకు కోపమూ వచ్చింది. ముందు వీరిని అనునయించి పంపాలి. పేరు పేరు వరుసనా వారిని అనునయించింది. "మీ కష్టాలన్నీ తీరుస్తాను. ఈ పనులు రాక్షసులు చేసే పనులుగా వున్నాయి. నమ్మడానికి వీలులేకుండా వున్నాయి. అయితే మీరు అబద్ధాలు ఆడుతున్నట్లు ఎట్లా అంటాను. ఇప్పుడు చూస్తూ వుండండి. వీణ్ణి ఏమి చేస్తానో మీరు సుఖంగా ఇళ్ళకు వెళ్ళండి. ఇక మీ యిళ్ళకు రాకుండా బుద్ధి వచ్చేట్లు చేస్తాను ఆ కృష్ణుడికి."

గోపికలు వెళ్ళిపోయినారు. యశోద రూక్షకంఠంతో, రూక్ష ముఖంతో, రూక్ష గమనంతో, కృష్ణుణ్ణి వెదికి పట్టుకొని రావడానికి బయలుదేరింది. ★





రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

20-1-1960 బుధవారం మొదలు

26-1-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

లోగడ మీమీద ఉన్నటువంటి కార్యభారం క్రమక్రమంగా తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. పదిమందిలో పేరు ప్రతిష్ఠలు పొందగలుగుతారు. ధనాదాయం సంతృప్తికరంగా ఉంటుంది. మీ బుద్ధి చురుకుగా పనిచేయటంవల్ల కార్యసాఫల్యం, ధనలాభము పొందగలుగుతారు. తలవని తలంపుగా ఒక పెద్దమనుష్యునితో అభిప్రాయ భేదాలు రాగల అవకాశాలున్నవి. పిల్లలవలన సుఖసంతోషాలు లభిస్తవి. విద్యావంతులతో పరిచయం లభించగలదు. మీరు ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో అందకపోవచ్చు. కాని నిదానంగా అనుకూలత కలుగుతుంది. తలపెట్టిన పుణ్యకార్యాలు నిరాటంకంగా నెరవేరుతవి, ధనాదాయం తగ్గుతుందేమోనని అనుకుంటారు. కాని ఎంతమాత్రం లోటు ఉండదు. ఈ వారం రెండవ భాగంలో మిత్రుల సలహా ననుసరించి ముందు ముందు లాభించగల పనులలో ప్రవేశిస్తారు. 21, 22 లలో సభాగౌరవం, ప్రయాణ సూచనలు, వృత్తిలో అభివృద్ధి.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీకు సంబంధంలేని పనులలో ప్రవేశించటం, అందువల్ల మనస్సుకు అశాంతి, సహాయంచేయతగిన మనుష్యులు సమయంలో తప్పుకోవటంవల్ల మీ కార్యకలాపాలకు తాత్కాలికంగా ఆటంకం కలుగుతుంది. అయితే మొత్తంమీద శ్రమపడి మాట కాపాడుకోగలుగుతారు. వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. ఇతరులమీద ముఖ్య మనుష్యులు చెప్పే మాటలను నమ్ముకుని ఉద్రేకపడవలసిన సమయం కాదు. అధికారులతో అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి. మీకు ధనాదాయంలేని పనులని తెలిసికూడా పాటివారి సంతృప్తికోసం శ్రమపడవలసి వస్తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. ఆదాయం సామాన్యంగా ఉంటుంది. దుర్గాస్తోత్ర పారాయణం చేసుకోవటం మంచిది. మనోధైర్యం లభిస్తుంది. వ్యవహారజయం పొందగలుగుతారు. 25, 26 లలో వృథాప్రయాస, అపవాదులు వస్తవనే భయం.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం ఒకప్రక్క శుభసూచనలు కనిపిస్తుంటవి. కాని మరొకప్రక్క కలహప్రసంగాలు, ఉపయోగంలేని కార్యక్రమాలు మీ ఉత్సాహానికి భంగం కలిగిస్తుంటవి. మీ ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. ఉష్ణప్రకోపంవల్ల ఆహారమువంగు అయిష్టత. నరములయందు బాధకలుగవచ్చు.

> **గ్రహస్థితి**
>
> కన్యలో రాహువు, వృశ్చిక ధనుస్సులలో గురుశుక్రులు, ధనుస్సులో కుజశనులు, మకరంలో సూర్య బుధులు, మీనంలో కేతువు, కన్య, తుల వృశ్చిక ధనుస్సులలో చంద్రుడు.

ఎంతఆదాయం వస్తున్నా మధ్యమధ్య సర్దుబాటు చేసుకోవటం శ్రమకరంగా తోస్తుంది. సమయంలో కొంతవరకు స్నేహితులు ఆదుకొంటారు. మీ బుద్ధిబలంతో ముందు రాబోవు చిక్కులను తెలుసుకుని జాగ్రత్తపడగలుగుతారు. వృత్తివ్యాపారాలలో శ్రమకరంగా కనపిస్తుంది. కాని గౌరవం పెరుగుతుంది. చివరకు ధనాదాయంకూడా బాగానే ఉంటుంది బాహ్యఆడంబరం పెరుగుతుంది కాని అందువల్ల సుఖంకనుపించదు. క్రొత్త మనుష్యులతో కలిసి చేయు వ్యాపారంవంటి పనులలో చిక్కులురాగల అవకాశాలున్నవి. 20, 21 లలో వ్యవహారజయం, శుభకార్య ప్రయత్నాలు, వృత్తిలో శ్రమఅధికం.

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

పరిస్థితులు ఏవిధంగాఉన్నా మీ చాకచక్యంతో మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. అయితే నిబ్బరంతో వ్యవహరించటం అవసరం. పాటివారు మిమ్ములను మాటలతోనే భయపెటటానికి చూస్తారు. కుటుంబవ్యవహారాలు చాలావరకు ప్రశాంతంగా సాగిపోతూ ఉంటవి. ఆస్తి వృద్ధి ప్రయత్నంవంటి ఆలోచనలు చేస్తారు. అయితే పనిసంపూర్తిగా జరిగేఅవకాశాలు తక్కువ. శుభకార్యాలలో పాల్గొంటారు. ఎన్ని సమస్యలు మిమ్ములను కలవరపెడుతున్నా మీ కార్యక్రమాలు యథాప్రకారం సాధించుకోగలుగుతారు. చివరకు అన్నిరంగాలలోను మీ మాటను చెలామణిచేసుకోగలుగుతారు. కార్యనిర్వహణశక్తి బాగుంటుంది. తూర్పు, ఉత్తరదిక్కులనుంచి అనుకూలవార్తలు తెలుస్తవి. కోర్టుకచేరీలలో అనుకూలమైనకాలం. వస్త్రాభరణాలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. 22, 23 లలో మిత్రలాభం, గౌరవప్రాప్తి. అకస్మాత్తుగా ఆందోళనకరమైన వార్తలు తెలియవచ్చు.

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

అన్ని విషయాలలోను ధైర్యం అవసరం. ఈవారం దేహశ్రమ అధికంగా కనుపిస్తుంది. కాని శ్రమమాత్రం వృథాకాదు. మీకు అపకారం కలుగుతుందని అనుకునే సమయంలో ఒక పెద్దమనుష్యుని సహాయం లభిస్తుంది. ఆత్మీయులమాదిరి దగ్గరకుచేరే ప్రతివారిని నమ్మటంవల్ల అపవాదులు రాగల అవకాశాలున్నవి. సాధ్యమైనంతవరకు ఇతరులవద్ద అప్పులు చేయకుండా వుండటం మంచిది. వ్యాపారవ్యవహారాలలో అనుకూలమైన కాలం. మాటదక్కించుకోగలుగుతారు. స్నేహితులకు సహాయం చేయవలసివస్తుంది. సాంఘిక కార్యకలాపాలు అధికం అందువల్ల ఖర్చులు, దేహశ్రమ విశేషంగా వుంటవి. బంధువుల రాకపోకలు అధికం. అయితే దైవానుగ్రహంవల్ల ఆదాయం బాగుంటుంది. విశేషధనం పెట్టుబడిపెట్టి చేయతగు వ్యాపారంవంటి కార్యక్రమాలలో దిగటం మంచిదికాదు. జాగ్రత్తగా ఉండండి. 23, 24 లలో అనారోగ్యం. మిత్రులతో అభిప్రాయభేదాలు.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

అనుకున్న పనులు అనుకన్నట్లు జరుగుతూ వుంటవి. కాని, నిదానం కావచ్చు. మనస్సులో ఆందోళనమాత్రం బాధిస్తూ వుంటుంది. యథార్థంలో అపకారం జరగదు. కాని జరుగుతుందేమోననే భయం మాత్రం వేధిస్తువుంటుంది. డబ్బుకు కొంత ఇబ్బంది పడవలసివస్తుంది. అయితే మీశక్తికిమించదు.

కుటుంబంలో సమృద్ధి లభిస్తుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు బాగుంటవి. వృత్తివ్యాపారాలలో ఇంతకుముందుకన్నా అభివృద్ధి కనుపిస్తుంది. ఆదాయం మీరు అనుకున్నంతగా పెరిగే అవకాశాలు తక్కువ. బంధుమిత్రుల నిమిత్తం ఖర్చులు పెరగగల సూచనలున్నవి. కుటుంబంలోనివారి ఆరోగ్యం మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. పుణ్యకార్యాలు, శుభకార్యాలు నిరాటంకంగా జరుగుతవి. సంతోషప్రదమైన కాలం. 22, 23 లలో అకస్మాత్తుగ ధనలాభం, అధికారులవల్ల అనుకూలత.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మాటచెలామణి బాగుంటుంది. గౌరవప్రదమైన కాలం. మానసికంగా ఉంటున్న భయాందోళనలు క్రమంగా తగ్గిపోతవి. ఆదాయం విశేషంగా పెరగకపోయినా అన్ని విషయాలలోను ధైర్యము, కార్యదీక్ష మిమ్ములను ముందుకు తీసుకుని పోగలవు. కుటుంబంలోనివారి ఆరోగ్యం అంతగా బాగుండదు. వృత్తి ఉద్యోగాలలో శ్రమ అధికంగా తోస్తుంది. తరచు ప్రయాణాలు ఖర్చులు కనుపిస్తవి. ఎప్పటికప్పుడు చిక్కులను ఎదుర్కొంటు బంధుమిత్రుల సహాయంతో కార్యం సాధించుకోగలుగుతారు. ఇతరుల సలహాలను విని పట్టుదలలు పెంచుకుని కలహప్రసంగాలకు దిగటం మంచిదికాదు. అధికారులవల్ల అనుకూలత ఉంటుంది. కాని పనులు పూర్తికావు. బంధువుల వద్దనుంచి నిష్ఠురమైనవార్తలు రాగల అవకాశాలున్నవి. 21 22, 23 లలో సన్మానం, కార్యసిద్ధి, అధికారుల పరిచయం.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

దైవబలం బాగున్నది. అన్ని విధాలా మనశ్శాంతి లభిస్తుంది, కుటుంబంలో శుభపుణ్యకార్యాలు జరుగుతవి. చాలా రోజులుగా యోచిస్తున్న సమస్యలు ఈ సమయంలో నెరవేరుతవి. సుఖసంతోషాలు లభిస్తవి. ఆదాయం కూడా బాగుంటుంది. మీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించుకుని విశ్రాంతి పొందగలుగుతారు. పేరుప్రతిష్ఠలు పెరగగలసమయం. నూతన ఆదాయమార్గాలకై మీరుచేసే ప్రయత్నాలు కొంతవరకు అనుకూలించగలవు. మీరు అనుకునే పనులు మధ్యమధ్య కొద్ది మార్పులతో చేయగలసివస్తుంది. కాని అందువల్ల మనస్సుకు అసంతృప్తి కలుగవలసిన పనిలేదు. చివరకు ఫలితం బాగుంటుంది. మిమ్ములనుగురించి అనేకమంది అనేకరకాలుగా భావిస్తుంటారు. కాని అందుకు భయపడి మీ పనులలో అవకతవకలు చేసుకోవద్దు. నిబ్బరం అవసరం. 24, 25 లో అదృష్ట సూచనలు జేహ అస్వస్థత కార్యభారం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

గ్రహస్థితి చాలావరకు అనుకూలంగా ఉన్నది. ఎప్పుడు చూచినా కార్యభారం పైన పెట్టుకుంటు పట్టుదలతో సాధించటానికి ప్రయత్నిస్తుంటారు. ఈ సమయంలో చేతిలో ధనం స్థిరంగా కనుపించదు. అకస్మాత్తుగా వస్తుంది. తలపెట్టిన పని పూర్తి అవుతుంది. మళ్ళీ యథాప్రకారంగానే ఉంటుంది. స్వంత పనులకన్నా ఇతరుల నిమిత్తం విశేషంగా పరిశ్రమ చేస్తారు. ప్రతి విషయంలోను పాటివారి ప్రోత్సాహం, సహాయం లభిస్తు ఉంటవి. మీ ఆరోగ్యం సరిగా ఉండదు. రాజకీయాలలో మీ మాటకు విలువ పెరుగుతుంది. తరమా ప్రయాణాలు చేస్తుంటారు. పడమరదిక్కునుంచి అనుకూలవార్తలు, ధనలాభము ఉంటవి. వారం రెండవ భాగంలో సేవకుల వల్ల వస్తునష్టం. కలహకారణాలు కనుపిస్తవి. కుటుంబంలో అశాంతి కలుగవచ్చు. వ్యవహారాలలో వృథాశ్రమ. 24, 25 లలో త్రిప్పట, దండుగ ఖర్చులు, దుర్వార్తలు—

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ వారం మీరు తలపెట్టిన పనులు ఒక మార్గానికి వచ్చే అవకాశాలు తక్కువ, ఆరంభంలో మాత్రం వెంటనే జరుగబోతున్నట్లు తోస్తుంది. మీకు ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సకాలంలో కొంతవరకు వస్తుంది. అయితే త్రిప్పట, అవతలివారిని సంతృప్తి పరచవలసిన బాధ్యత అధికం కావటంవల్ల మనశ్శాంతి లోపిస్తుంది. ఆదాయం సాధారణంగా ఉంటుంది. వృత్తికి సంబంధించిన వార్తలు అనుకూలంగా వస్తవి. మీరు ఇతరులకు చెప్పినమాట ప్రకారం జరుపుకోగలుగుతారు. సంఘంలో మంచిపేరు సంపాదించుకొంటారు. కుటుంబంలో ఖర్చులు పెరగగల అవకాశాలున్నవి. తప్పనిసరిగా నిర్వహించవలసిన బంధువుల కార్యభారం పైన వేసుకోవలసి వస్తుంది. మొత్తంమీద ఓర్పుతో ఉండటంవల్ల అన్ని సందర్భాలలోను అపవాదు రాకుండా కాపాడుకోగలుగుతారు. 21, 22 లలో అధికారులవల్ల అనుకూలత, ధనలాభం.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

బాహ్య విషయాలలో అనుకూలమైన కాలం. వ్యవహారరంగంలో బుద్ధిబలంతో విజయం సాధించుకోగలుగుతారు. మీ న్యాయదీక్ష, పరోపకారలక్షణము మిమ్ములను అన్నివిధాల ఉన్నత స్థితికి తీసుకుని వెళ్ళుతవి. గౌరవప్రదమైన సమయం. మీ ప్రయత్నాలకు తోడు పాటివారి సహాయం బాగా లభిస్తుంది. ఇంతకుముందు ప్రతికూలంగా ఉంటున్న మనుష్యులుకూడా ఈ సమయంలో మిమ్ములను అనుసరిస్తారు. అనేక విషయాలలో ఇతరులకు యోచన చెప్పి చిక్కుసమస్యలను పరిష్కరించగలుగుతారు. అయితే స్వవిషయాలలో మాత్రం మీ శ్రమకు తగినంత ప్రయోజనం కనుపించదు. తలపెటిన పనులు నిదానంగా జరుగుతు ఉంటవి. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల ఆందోళన కలుగుతుంది. ఖర్చులు విశేషంగా ఉంటవి, బంధువులవద్దనుంచి సంతోషవార్తలు తెలుస్తవి. 24, 25 లలో మనస్సులో బాధ, కార్యసాఫల్యం, ధనలాభం.


మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

శుభదాయకమైన కాలం, మీరు ప్రారంభించినపనులు సుఖంగా జరుగుతవి. ముందు ముందుఫలితమున్ను బాగుంటుంది. విరోధులు మీకు అపకారం చేయవలయునని ప్రయత్నిస్తారు. అందువల్ల తాత్కాలికంగా మనస్సులో ఆరాటంతోస్తుంది. కాని అందువల్ల మీకు అన్నివిధాలా ధనము, గౌరవము పెరుగుతవి. మీ ఆరోగ్యం కుటుంబంలోని వారి ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. శుభకార్యాలు జయప్రదంగా నిర్వహించగలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో సమయానుకూలంగా ప్రవర్తించి మీ అంతస్తును కాపాడుకోగలుగుతారు. సాధ్యమైనంతవరకు మీ బాధ్యతలను ఇతరులను నమ్మి విడిచిపెట్టటం మంచిదికాదు. కొన్నిసమయాలలో అకస్మాత్తుగా ఉద్రేకం పెరిగి సాహసకార్యాలకుదిగే అవకాశాలున్నవి. జాగ్రత్తగా యుండండి. 20, 21 లలో విలాస వినోదాలు, నూతన కార్యక్రమాలలో ప్రవేశించటం, మహాత్ముల దర్శనం.

★

* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా : రు. 3 స్పెషల్ : రు. 5 అదనపు స్పెషల్ : 8/- ఇంగ్లీషునే వ్రాయండి.

P. DEEVEE & Co (M-I) CALCUTTA-40

సుభద్రా సదన్

సౌభద్ర



ప్రకాశానికి చిన్నప్పటినుండీ తండ్రంటే భయం. ఎప్పుడూ కాలం తల్లి దగ్గరే గడిపేవాడు. స్కూలుఫైనలు పరీక్ష మంచి మార్కులతో పాసయ్యాడు. ప్రకాశం తండ్రి ఒక షావుకారు గుమాస్తా. చదివింది చాలంటూ అతని కంఠటితో సమాప్తమాయింది అంగుళల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టించాడు కొడుకుచేత. ప్రకాశం తలలో మొలకెత్తిన ఆశలు పైకిరాకుండానే మణిగిపోయాయి. ఒకటీ రెండుమార్లు తల్లి

చదివితే బాగుండునని.

ఒకసారి ఏదోపనిమీద ప్రకాశం కొట్లోకి వెళ్లేసరికి షావుకారూ, తనతండ్రి మాట్లాడు తున్నారు. ప్రకాశం రాకను గమనించిన షావుకారు బంగారయ్య అతనివైపు చూసి అడిగాడు.

"ఏమయ్యా! ప్రకాశం! పరీక్షలలో మార్కు లెలా వచ్చాయట?"

"బాగానే వచ్చాయండి."

"మరి ముందేంచేస్తావు?"

"నాన్నగారి యిష్టముండి."

కష్టాలు చూడొద్దూ! నువ్వో కలెక్టరవ్వా లనుంది మీనాన్నకి—అవుతావా! తెలుసు కోలేదుంటాయి. బతుకు వెళ్ళొద్దూ!"

షావుకారు మాటలకు ప్రకాశం తండ్రి చిరునవ్వు నవ్వాడు. షావుకారు ప్రకాశం నుంచి ప్రత్యుత్తరానికి నిరీక్షిస్తున్నాడు.

"ఏదో ఉద్యోగం చేస్తానండి" అన్నాడు ప్రకాశం తలవంచుకుని.

"సరేలే. ఇంటికెళ్లు వచ్చినపని చూసుకుని" అని పంపించాడు ప్రకాశాన్ని. తర్వాత ప్రకాశం తండ్రికీ షావుకారుతో చాలాసేపు వాగ్యుద్ధమయ్యింది.

'విన్నారుగా! అబ్బాయి మాటలు. లేత బుఱ్ఱలో యిప్పట్నించీ సంసారం గొడవలు చొప్పించి బాధపెట్టడం నేనొప్పను కిరీటి గారూ!"

"ఆమాట నిజమే! అభాగ్యుడికి అంబారీ ఏనుగని బహుమతి ఇచ్చారట వెనకటికి రాజుగారు. అలాగ—వీడికి మంచి మార్కు లొచ్చినంతమాత్రాన నేను చీకటిలోకి నడవడమేనా?"

చూడు కిరీటి బాబూ! - నాకు డబ్బంటే వచ్చేప్రీతి. మనిషికంటే డబ్బుని విలువగా చూస్తాను. ఒక్కమాట. నీకున్న పదుపులో, తెలివిలో నాకేపాటుంది? దారిన పొయ్యే వాళ్ళంతా-అంగాస్త్రం, వినాయకుడిబొజ్జ, మసిబూసుకున్న యీ వికారాకారాన్ని కెందుకు దణ్ణమెడతారూ? డబ్బు. డబ్బు మూలాన. నాకు తెలుసు. అట్లు పెంటావున్న డబ్బు నాడబ్బుకిగాని నాకు కాదని. అందుచేతే మనిషిని నమ్మను. అలాటోణ్ణి, నా మనసు ప్రకాశం మొకంచూసి మంచి మేసింది. నువ్వన్నీ చెప్పు పంతులూ!, ప్రకాశాన్ని పాడు గుమాస్తాగిరిలో పడేసి ఆనక సంసారమీద లేకస తమతమాతూ వుంటే చూసి కుములటం నాకు నచ్చదు. అగ్గి, సమురు — వదుపాయా లున్నప్పుడే దివ్వెని వెలిగించకపోతే దీపావళ్ళెప్పుడు? అవుతుంది. నువ్వెలిగించే దీపం నీకొడుకే కాకుండా యింకెవళ్ళకి కూడా వెలుగిస్తది గా. మంటిగడ్డలాటికుర్రోళ్ళు మస్తుగా వున్నారు — ప్రకాశంలాటోళ్ళు మచ్చుకొక్కరే. అందుకే నేనింత తెసువుచేసేది.

"ఈ రోజుల్లో కాలేజీ చదువులంటే ఎలా వున్నాయో మీకు తెలియనిది కాదు. వేలకు వేలు..."

"అయ్యనీ నా కొడికెయ్. నువ్వు మాత్రం "ఊ" అను. ఇక కాయితం ముక్క మీదో సంతకం గిలికిపడేయ్. అలా అని నువ్వేమీ అనుమానించక. ప్రకాశం సంపాదించినప్పుడు కాని వాడు బాకీ తీర్చక్కరలేదు."

"అదిసరే—కాలేజీలో చదివే కుర్రకారు వ్యవహారాలూ, వ్యాసంగాలూ..."

"అబ్బబ్బ. అంతా నాకు తెలుసులే నరయ్యా! అయితే మిడతల దండొస్తదని విత్తు వెయ్యటం మానావా? ఒంటెని తింటాదని ద్రావకం ముట్టే బంగారం సుద్ధి చెయ్యటం మానావా?—నువ్వి య్యాన్ని చెప్పక ప్రకాశాన్ని పట్నం ప్రయాణం కట్టించు."

ఇంక కిరీటి మారు మాటాడలేక పోయాడు.

ఆ వూరు అంత పెద్దదీ కాదు. చిన్నదీ కాదు. టూరింగు సినిమా ఆడుతూవుంది. హైస్కూలులోనైనా విద్యార్థులు తక్కువ ఆ వూరిలో బంగారయ్య కొట్టుకే గిరాకీ ఎక్కువ. బంగారయ్య పెసరట్లు అమ్ముకుని తర్వాత యింటింటికీ తిరిగి బట్టలమ్మి పైకి వచ్చాడని చెపుతారు. బట్టలషాపు ప్రారంభించినప్పటి నుండీ కిరీటినే గుమాస్తాగా పెట్టుకున్నాడు బంగారయ్య. డబ్బు వడ్డీలకు తిప్పాడు. మనసు నొవ్వకుండా డబ్బు వసూలు చేసేవాడు కిరీటి. అతని తెలివితేటలు బంగారయ్య వ్యాపారం పెరగడానికి పనికి వచ్చాయి.—కాని తన సంసారంలో నాలుగురాళ్ళు వెనకేసుకోవటానికి కిరీటికి నిజాయితీ అడ్డొచ్చింది. ఆ గుణాన్ని బంగారయ్య వినియోగించుకున్నాడు. మొదట బాగా తక్కువ జీతమిచ్చేవాడు. కాని తర్వాత విసిగి వదలిపోతాడని భయం వల్ల—జీతం ఎక్కువ చేశాడు. అక్కడనుంచే కిరీటి, బంగారయ్యలకు ఒకరంటే మరొకరికి గౌరవమేర్పడింది. తన వ్యాపారానికి కిరీటి మూలమని బంగారయ్యకి గౌరవం. చాలా కాలం నుండి తనను ఉద్యోగంలో వుంచుకుని మన్నన చేశాడని కిరీటికి బంగారయ్యపట్ల స్నేహభావం. అందువల్లనే బంగారయ్య పనులన్నీ తన స్వంత వ్యవహారాలుగా పరిగణించి పనిచేస్తాడు కిరీటి.

చీకటి పడుతూవుంది. అరుగుమీద దీపం దగ్గర కూర్చుని 'జాన్సను' ఇంగ్లీషు వ్యాసాలు చదువుతున్నాడు ప్రకాశం. దూరాన మర్రిచెట్టు క్రింద గుడ్డి పోలయ్య తంబుర మీటుతూ తత్వాలు పాడుతున్నాడు. పొరుగావిడ ఆకలేస్తోందని ఏడ్చే కుర్రాణ్ణి 'చావమనీ', 'పీనుగ'నీ తిడుతూ దబదబ బాదుతూవుంది. ఇంతకీ కారణం—పగ్గడిచేయడానికి కొబ్బరికాయ కొట్టి—చలవచేస్తుందని ఆనీళ్ళు తను తాగబోతే కుర్రాడు తాగవచ్చి నేల పోశాడు—కుర్రాడు తప్పుచేశాడని శిక్షించడంకంటే, తను తాగేనీళ్ళు పోర్లతోశాడనే అక్కసుతో ఆవిడ కుర్రాణ్ణి కొడుతున్నట్లనిపించింది ప్రకాశానికి; పొరుగింటి బాలమ్మగారు కాఫీపొడరు బదులుకు వచ్చింది. ఆవిడ పటి వాగుడుకాయ. ప్రకాశంతల్లి సుభద్రా దేవి, మితభాషి. అందుచేత ఆమె 'ఊ' కొటడం తప్పించి సమాధానం యియ్యటంలేదు. కాఫీపొడిబదులుకు వచ్చినావిడ అందర్ని గురించి కథలు కల్పించి చెపుతూవుంది. ఆవిడ మాటల్లో ఏ ఒక్కర్ని గురించీ మంచిలేదు. కాని యీమె చెప్పిన వాళ్ళుకూడా తన తల్లి దగ్గరకువచ్చి యీ మాదిరే మాట్లాడతారే! తనతల్లి ఏవొక్కరి పక్షమూ వహించదు. వాళ్ళు చెప్పినవి విని వాళ్ళకు కావలసినవి చేసి పంపిస్తుంది.

బాలమ్మగారు కాఫీపొడి కొంగుచాటున పెట్టుకుని ప్రకాశాన్ని పలకరించి వెళ్ళిపోయింది.

పక్కింటి జగన్నాథరావు గార్ని, బంగాళాదుంపలు తేలేదని భార్య 'కస్సు బుస్సు'లాడుతూవుంది. నలభై రూపాయల ఎలిమెంటరీ మేష్టర్ని నవకాయ పిండివంటలకూ అనురాగా తెమ్మంటే ఎలా?—నాటకంలో వేషాలు వేసేవాళ్ళు స్త్రీ వాళ్ళకు వడ్డించడంలో లోపమెంచి, ఒకమారు తల్లి దవడమీద కొట్టాడు తండ్రి. ఏం మాట్లాడకుండా చాటున కన్నీళ్ళు తుడుచుకుంది తన వెర్రితల్లి. తండ్రి యింటికొచ్చి భోజనం చేసుంటే, భుజించేదికాదావిడ. ఒకసారి, తనేదో తప్పుచేసి తండ్రి గట్టిగా కొడుతూవుంటే, అడ్డువచ్చి ఆ తన్నులు తనుతింది—తర్వాత దగ్గరకు తీసుకుని తప్పు చెప్పి తనను బుజ్జగించింది. తన తండ్రి స్నేహితుడి నాటకంలో వేషాలువేసే వారందరూ తమ యింట్లోనే భోజనం చేసేవారు. తన తల్లి ఆపాతిక ముప్పైమందికీ కుష్షుగా పెట్టేది. వెళ్ళేటప్పుడు "పిన్నిగారూ! వచ్చే నాటకం మెప్పుకో—మీ చేతిభోజనం తింటా"మని దణ్ణం పెట్టి వెళ్ళేవారు. చిరునవ్వు తప్పించి ఏమీ మాట్లాడేది కాదు తనతల్లి. ఆమెది పచ్చని శరీరం. మొగాన నిండుగా బొట్టు పెట్టుకుంటుంది.

రెండిళ్ళావల, క్రిష్ణవేణమ్మగారి 'గొల్లు' మనే ఏడ్పువినబడింది ప్రకాశానికి.

"ఒరే ప్రకాశం! క్రిష్ణవేణమ్మ త్తయ్య గారేడుస్తున్నారు చూడు."

ప్రకాశం అరుగుమీదనుండి వంగి చూశాడు. ఏడ్పుతగ్గింది. ఏడ్పువిని పోగడిన వీధిలోవాళ్ళు పకపక నవ్వుతూ తిరిగివస్తున్నారు. ఆవైపునుండి గుడ్డి పోలయ్య తత్వం పాడుతూవస్తున్నాడు. పోలయ్య గొంతువిని సుభద్రమ్మగారు లోపలికి వెళ్ళింది.

"ఏమిటి తాతా! ఆగొడవ?" అని అడిగాడు ప్రకాశం.

"ఏముంది నాయనా! ఎవరో తెలిసిన వాళ్ళు ఆటంబాంబునుగురించి మాట్లాడారు. ఒకటి రెండేళ్ళలో తెల్లదేశాలవాళ్ళు యుద్ధంలో అటంబాంబు లేస్తారని. వూళ్ళ మీదకూడా యేస్తారని పదిమైళ్ళ దూరం వరకూ ఆటంబాంబు పురుగులేకుండా నాశనం చేస్తదని చెప్పుకుంటూవుంటే—తనూ, తన పిల్లలూ చచ్చిపోతారని కిష్టమ్మ తల్లి ఏడ్చింది." అన్నాడు పోలయ్య.

"తల్లీ, సుభద్రమ్మగారూ! పోలయ్య వచ్చాడు. మాధాకబళమెయ్యమ్మా" అని పిలిచాడు—సుభద్రమ్మగారు లోపలనుంచి కొంచెం అన్నం, ఊరగాయ పట్టుకొచ్చి పోలయ్య జోలిలో వేసింది.

ఈ సంగతి చెప్పి అన్నాడు పోలయ్య.

"అతల్లి ఎప్పటిచావుకో జడిసి ఏడుస్తా వుందమ్మా! చావు ఆటంబాంబు వల్లనే రావాలా తల్లీ, మరి మార్గాలు లేవా?...... నరుడజ్ఞానుడమ్మా! తన యెనక మృత్యువున్నాదనే ఎఱుకలేక తరాలవరకూ తయారుచేసి ఎంచేస్తావుంటాడు. మనం చెయ్యాల్సిందొకటే తల్లీ! చావు మనదగ్గరున్నాదనుకుని రేపు చెయ్యాల్సిన మంచిపని యీనాడే చెయ్యాలమ్మా! దానివల్ల పుణ్యమొస్తదని కాదమ్మా! మనిషికున్న మెదడు పువ్వుకాని కుంటదా? పువ్వుపూసి, పరిమళించి రోజులోనే వాడిపోతది. కాకి కూసి చిరకాలముంటది. ఐతే నేం? పువ్వుబతుకు పులుగు కెక్కడొస్తది? మృత్యువుని మనశత్రువులాగా కాక మిత్రుడుగానే చూడాల—బంగారుతల్లి నీకడుపుసల్లగావుండాలి, వస్తా

చలోక్తులు

న్యాయాధిపతి (సాక్షి నుద్దేశించి) ఒక్క విషయాన్ని గురించే మీరంతా అనేకరకాలుగా చెబుతున్నారే!

సాక్షి: "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అన్నారండి!

కవితా కామేశ్వరశర్మ.

తెల్ల వెంట్రుక లుండవు

రంగులను చూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా నూతన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇది గాక మెదడుకు చల్లదనమిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు, "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15. పూర్తిగ నెరసి వుంటే ఒక సీసా రు. 7-లు 3 సీసాలు రు. 18-లు పనిచేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి ఫ్రీ.

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh.)

గ్రైపెండ్
బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును
అన్ని షాపులలోను దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్ ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

57-T6

FREE
అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.
Contact:
MADAN MANJARI PHARMACY,
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు: Honest y Tea Depot, opp, Plaza cinema Dadar, Bombay.



నారసింహ లేహ్యము:
బంగారుతో చేరినది. మేహము, విక్లాక, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 ఏ. డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు. 1-1-0
డి. సి వి. అండ్ కంపెనీ ఆయుర్వేద వమూజం,
పెంటేపి (PO) నెల్లూరుజిల్లా.

★ సుభద్రాసదన్ ★

నమ్మా!" అని దీవించి ముందుకు సాగాడు పోలయ్య.

"ఇప్పుడిలా మంచికబుర్లు చెప్తున్నాడు కాని కళ్ళుండేప్పుడువీడు పచ్చిరౌడీటమ్మా వీడికి అన్నంపెడితే పాపం కూడానూ" అన్నాడు ప్రకాశం.

"ఏడిశావు. ఎవరూ పెట్టకపోతే ఎలా బతుకుతాడురా పాపం! వాడు కళ్ళులేక పోయినా లోకాన్నంతని చూస్తున్నాడు. వాడెలాంటి మాటలు చెప్పాడో చూడు. మనకి కళ్ళుండీ చూడలేనివి వాడు చూస్తున్నాడు. ఎప్పుడైనా నీదగ్గరున్న దింత యితరులకి పెట్టాలి కాని తూలనాడకూడదమ్మా!" అని లోపలికి వెళ్ళిపోయింది సుభద్రాదేవి.

అవును! ఎవరూ అన్నం పెట్టకపోతే ఆకలితోమాడి చచ్చిపోతాడు. అందరి మనుషుల మాదిరే పుట్టినపోలయ్య ఆకలితో ఎందుకు చచ్చిపోవాలి—బలే విచిత్రజీవులు క్రిష్ణవేణమ్మ, బాలమ్మ, పోలయ్యా—వీళ్ళందరి గొడవలో తన చదువేమీ సాగలేదు. పుస్తకంమూసి లోపలకు వెళ్లాడు ప్రకాశం. పుస్తకం షెల్ఫ్ లో వుంచి సావడిలోకి వచ్చే సరికి కండువా కొంకికి తగిలిస్తున్న కిరీటి,

"ఒరే ప్రకాశం! బట్టలు సర్దుకో. పట్నం వెళ్ళి కాలేజీలో చేరుదువుగాని"అన్నాడు.

ప్రకాశానికి చెప్పలేనంత సంతోష మొచ్చింది. హృదయం ఆనందంతో గంతులు వేస్తూంటే తల్లిదగ్గరకు పరుగున వెళ్ళి చెప్పాడీవార్త.

"పిచ్చివెధవ! మీ నాన్నగారికి తెలియదురా నీ ఉత్సాహం" అంది తల్లి.

* * *

అవకాయ, చింతకాయ పచ్చడి లాటి ఊరుగాయలు, మిఠాయి, కారపు పూస, తినుబండారాలు జాడీలు, డబ్బాలలో సర్ది ప్రకాశం ప్రయాణానికి సిద్ధంచేసింది సుభద్రమ్మగారు.

బయటనుంచి తండ్రి పిలుస్తున్నాడు. ప్రకాశం తల్లికి పాదాభివందనం చేశాడు. జన్మెత్తిన తరువాత ప్రకాశం ఎప్పుడూ తల్లిని విడిచి వుండలేదు. చదువుకోవాలని సరదావున్నా తల్లికి దూరమౌతున్నానన్నే దిగులెక్కువగా వుంది. — తనుచూసిన ప్రతిమనిషీ ప్రేమ చూపిస్తాడు. ప్రేమ చూపించే ప్రతి వ్యక్తి ప్రతి ఫలాన్ని పేక్షిస్తాడు. చివరకు తన తండ్రికూడా ఆశేవాడు. — "విడికోసం యింత తాపత్రయం పడుతున్నాం. చివరకేం చేస్తాడో" అని. — ఇచ్చకాలూ, మెచ్చులూ పలికే వాళ్ళందరకూ స్వార్థం, స్వలాభం ధ్యేయా[illegible]విస్తూ వుంటుంది తనకు.

తల్లి పుట్టినరోజున "నీకేం కావాల"ని తండ్రిఅడిగినప్రశ్నకు ఏమికోరాలో తెలియ లేదు తల్లికి. దివ్వెదగ్గర దణ్ణం పెట్టిన తల్లిని "నీకేం కావాలో అడగవేమే అమ్మా" అని తను ప్రశ్నిస్తే — "నువ్వు, మీ నాన్నగారు, అందరూ కులాసాగా వుండటం కంటె నాకేం కావాలిరా" అంది తల్లి.

సజల నయనాలతో దగ్గరకు తీసుకుని డగ్గుత్తికతో అస్పష్టంగా తల్లియిచ్చిన దీవెన తన శరీరాన్నంతనీ స్పృశించినట్లయింది. అత్తగారింటికి కొత్తగావెళ్ళే బాలికలా వెక్కి వెక్కి యేడుస్తున్నాడు ప్రకాశం.

"ఏడవకు నాన్నా! నాన్నగారు నీకు ఉత్తరాలు వ్రాస్తూంటారులే."

"కొత్తచోటికి వెళ్ళటం భయంగా వుందమ్మా" అన్నాడు ప్రకాశం.

"భయంలేదు. అందరితో ప్రేమగా మాట్లాడు — నిన్నందరూ ప్రేమిస్తారు. ఎవరినీ కోపగించుకోకు...... చెయ్యిజారిన సొమ్మైతే కోవచ్చు గాని పెదవిజారిన పలుకు తీసుకోలేము. — నీ ఓపినంతవరకూ ఎదుటి వాళ్ళకి సాయం చెయ్యి. క్షేమంగావెళ్ళి — లాభంగారా." కళ్ళొత్తుకుంటూ చెప్పింది.

ప్రకాశాన్ని పట్నంలో దిగవిడిచి రావటానికి కిరీటి బయలుదేరాడు. పునిస్త్రీ పడుచు శకునంతో బండి బయలుదేరింది. బండి కదులగా క్రిష్ణవేణమ్మ, బాలమ్మగార్ల యిళ్ళు దాటిపోతూంది. బండిలోనుంచే, వాళ్ళిద్దరికీ వెళ్ళొస్తానని చెప్పాడు ప్రకాశం. మర్రిమానిక్రింద పోలయ్యని కూడా దాటిపోయింది బండి. వీరితో అనుభూతులు స్మృతిపథంలో మెరిశాయి ప్రకాశానికి. వీళ్ళందరి వద్దనుండీ గ్రహించదగిన సత్యమేదో కనిపించిందతనికి. అప్పుడే వూరు విడిచిపెడ్తూంది బండి. దూరాన్నుంచి ప్రకాశం మిత్రుడు ముద్దుక్రిష్ణ పరుగెత్తుకు వస్తున్నాడు. అవకాశాలు లేక కళాశాల చదువు ప్రయత్నం విరమించుకున్నాడు. ముద్దుక్రిష్ణబండి ఆపి, మాట్లాడి ఉత్తరాలు వ్రాస్తూ వుండమని చెప్పి ప్రకాశానికి వీడ్కోలు యిచ్చాడు.

క్రమంగా మర్రిచెట్టు, ముద్దుక్రిష్ణ, గుడ్డి పోలయ్య తంబురధ్వని, తన వూరు దూరమై పోతున్నారు ప్రకాశానికి — ఆకాశంలో తెల్లని మేఘాలు — పట్నవాసం, కాలేజీ చదువు — ఏవో రమ్యహర్మ్యాలు నిర్మించుకున్నాడు భావిజీవితాకాశంలో.

ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు వ్రాసి యింటికి వచ్చాడు ప్రకాశం.

ఇప్పుడు ప్రకాశానికి ప్రకృతి, ప్రపంచం, శాస్త్రం — అంటే నిశ్చితాభి

ప్రాయాలేర్పడ్డాయి. హెచ్చుతగ్గులు జీవితంలో తన భావికి మరొకరి నిర్ణయాలు తీసుకు వేశాయి. ఇప్పుడు తన భవిష్యత్తు గురించి ప్రకాశానికి నిశ్చిత అభిప్రాయాలున్నాయి.

ఆ వూళ్లో యిప్పుడొక పెర్మనెంటు సినిమాహాలు నిర్మిస్తున్నారు. ప్రకాశం వున్న వీధిని మున్సిపాలిటీవాళ్లు కంకరరోడ్డు వేశారు. విద్యుచ్ఛక్తివారు సంభాలు పాతడానికి విశాలంగా సాచిన మఱ్ఱిచెట్టు బాహువుల్ని కొన్నిటిని కొట్టేశారు.

ప్రకాశం యింట్లో అడుగుపెడుతూనే తలిదండ్రు లిద్దరికీ నమస్కరించాడు. వారి సాదరవీక్షణాలతని నాహ్వానించాయి. పుత్రుడ్ని కంటినిండుగా చూసుకుంది సుభద్రాదేవి. ఆమె చాలా చిక్కిపోయింది.

"అంత చిక్కిపోయావేమమ్మా!" దిగులుగా అడిగాడు ప్రకాశం.

"పెద్దవాళ్లైనకొద్దీ చిక్కక బలుస్తారేంటిరా?" నవ్వుతూ అంది తల్లి.

ఈ జవాబు ప్రకాశానికి తృప్తి కలిగించలేదు. తన తల్లికిప్పుడు నలభై సంవత్సరాలైనా నిండలేదు. — కాలేజీ జీవితం ఉత్సాహంగా ఉన్నా ప్రకాశానికి తల్లి ధ్యాసే ఎక్కువగా వుండేది. తల్లి ఆప్యాయంగా మాట్లాడుతూ పెట్టే భోజనానికి నిరీక్షిస్తూ వుండేవాడు.

"ఏరా ప్రకాశం? ఇక ముందేం చేయదల్చుకున్నావు?" అన్నం వడ్డిస్తూ అడిగింది తల్లి.

"పెద్ద చదువులు చదవాలని వుందమ్మా!"

"ఇంకా పై చదువులా?" నిట్టూరుస్తూ అంది తల్లి. "నీకున్న ఆశలు మంచివేగాని నాన్నగారి తాహతు చాలదు నాయనా."

"ఇప్పటితో ఆపేసి ఉద్యోగంలో చేరితే యిప్పటివరకూ చదివినదంతా వృధా అవుతుందమ్మా! పైకి చదివితే చాలా ఉపయోగం వుంటుంది."

"తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని, మంచి ఉద్యోగాలు చేయాలని ఆశించనివారెవ్వరు?—కాని—ముత్యాలు దొరుకుతాయని మహాసముద్రంలో మునక వేస్తామా?"

"బెంగపడకమ్మా. షావుకారుగార్నెలాగో నేనే బ్రతిమాల్తాను."

నెమ్మదిగా చెప్పింది సుభద్రాదేవి.

"షావుకారుగార్ని నువ్వు బ్రతిమాల్తావు. అప్పు అప్పే అంటారు మీ నాన్నగారు. ఇప్పటికే రు 100/-లు అయింది. తేలడమెలాగో తెలియదని బాధపడుతున్నారు... మనకిచ్చే మంచినికూడా మితంగానే వినియోగించుకోవాలనే మనస్తత్వం మీ నాన్నగారిది. ఆవు పాలిస్తోందికదా అనే ఆశతో అవసరంకొలదీ పిండితే కొమ్ము విసరదా అంటారాయన—నీయిష్టం మరి."

"అవునమ్మా! నాన్నగారు నాటకాలకి ఎన్నిసార్లు పెట్టుబడి పెట్టలేదు. పెట్టిన డబ్బు ఒక్కసారైనా తిరిగి కళ్ళచూశామా? ...లేదమ్మా కోపం తెచ్చుకోకు.— నేను నాన్నగార్ని నిందించటంలేదు.—ఆ డబ్బు—నా చదువుకి ఖర్చుచేస్తే వృధాఅవుతుందా? మంచి అవకాశాలు కలుగుతాయికదా.—బతుకిచ్చి,— మనిషిగాచేసిన మీ యిద్దరికీ నేను పూర్తి సుఖమివ్వద్దా?—అందుకిదేమార్గం."

ఆ సాయంత్రం షావుకారుయింటికి వెళ్ళాడు ప్రకాశం. పొగాకు పాయలు విప్పి చుట్టలు చుట్టుకుంటున్నాడు బంగారయ్య.

"నమస్కారమండి, బంగారయ్యగారూ!"

"ఓహో! ప్రకాశమా! రా, రా. ఎప్పుడొచ్చావు?—ఏమే మన ప్రకాశమొచ్చాడే!" భార్య మాలక్ష్మమ్మని పిలిచాడు బంగారయ్య.

ప్లేటులో లడ్డూ, చక్కిలాలూ పట్టుకువచ్చి ప్రకాశం కందించింది మాలక్ష్మమ్మ.

"బాగున్నావా నాయనా?"

"బాగున్నానండి"

"పరీక్షలు బాగాయిచ్చావా?"

"ఆ బాగా వ్రాశాను"

"ఏమో.— పీక్కి, పిండేటి మీ నాన్నచేత అప్పుచేయించాను నీ చదువుకి" అంటున్నాడు బంగారయ్య.

"ఏరేం పరవాలేదు. మంచి మార్కులు వస్తాయి పరీక్షలో. నాకు ధైర్యంగానే వుందండి."

"కావచ్చునింక దరేలే.— లేకపోతే నాకేం? పెడేది నేగాదుగా...ఇకముందేం చేస్తా?"

"ఉద్యోగం చెయ్యొచ్చునండి. కాని యిప్పటివరకూ చదివినది— పైచదువు చదవకపోతే— వ్యర్థమండి. ఈ చదువుతో చేసే ఉద్యోగంవల్ల ఉపయోగముండదు."

"అయితేనయ్యా - మరి డబ్బు?"

"ఎలాగో మీరే సర్దితే, తెప్పమీదెక్కించినవారు తీరంచేర్చినవారౌతారు. మీరెలా చెప్పినా వినడానికి నాకేమీ అభ్యంతరంలేదు. నేనిమాత్రమైనా చదవడానికి మీరేగా కారణం!"

"ఆ—అదుగో—ఆ వినయమే తినేస్తావుంది నన్ను. ఇదుగో—ప్రకాశం—పదితిట్లు తిట్టించుకుని పావలా పుచ్చుకునేవాణ్ణి, నన్ను బాగా లొంగదీశావు.—మీ నాన్న నాటకాల్లో మా ఇలు కొక్కరం పట్టిచ్చాయి గావును. పరీక్షల్లో— నీ కిప్పుడు ముగుస్తే నువ్వు బియ్యేనో ఎమ్మేనో చదివి, యింటిదగ్గర గోళ్ళు గిల్లుకుంటూ కూచుంటే—మీ నాన్నే తేవాలి, మీ అమ్మే బువ్వెట్టాలి. నా అప్పుకి నేను గుడు గేలెయ్యాలి. మొదటి మాట లెలావున్నా, రెండో విషయం జరగడం కల్ల కా... అందుచేత...నువ్వు డాక్టరుకి అంటే. ఎమ్. బి. బి. ఎస్. చదువు డాక్టరవ్వు. పెళ్ళికి మంచిబేరం వలికి......నా అప్పూ తీరిపోతుంది. నీ బతుకూ సుకపడుతుంది." చుట్టకి నిప్పు ముట్టించుకుంటూ అన్నాడు బంగారయ్య.

"మీ అప్పుకేం లెండి. ప్రకాశం పెళ్ళమైతే వాళ్ళమ్మగారైనా కొత్త ఊపిరి పీలుస్తారు. మొన్నో పాలెళ్ళినప్పుడు చూశాను. కంపలావుంది.—ఏం నాటకాలో, ఏం లోకమో — నందిస్తున్నారువిణ్ణి. తల్లి!—తల్లో నాలిలా పనిచేస్తుంది. నోట్లో నాలిక లేదు— 'ఏంటండీ! సుభద్రమ్మగారూ! ఈళ్ళందరికీ వంటబ్రాహ్మణ్ణి మాట్లాడకూడదా' అంటే— "నేచేసేపనేముంది కనక?" అన్నదా వెర్రిల్లాలు."

ప్రకాశం భారంగా నిట్టూర్చాడు.

"అందుకే ప్రకాశం తొందరగా అందుకోవాలని నేనంటూవుంట.—ప్రకాశం!—మీ నాన్న నాటకాలేసినా, ఆయన సుగుణవంతుడు. డబ్బు అప్పు తీసుకోవటానికెంత బాధపడతాడో, అలాగే నాటకాల్లో రంగు పూసుకొని వాళ్ళ పిచ్చి యేషాలు వహించడం. అదా—మాయింటి దిలా అన్నదికదా—అని మీ నాన్న నేమైనా అనుకోనేవు—ఈకొట్లు, నాటకాలు. రెండింటి వల్లనా యిల్లు సరిగా చూడలేకపోతున్నాడంతే. అది వదలేగాని పట్నం మెళ్లో హిచ్చిన వాసనగా వాల్ను. పేటులో నాలుగుముక్కలెడితే రెండే కోరికోవు ఎక్కే బుజ్జి పెద్దదే తే చాలదు. మనిషిగావాలి—పాడుగ్గానావు కాని, దరు వెదీ?"

ప్రకాశానికి షావుకారికి కాలేజీ చదువులు, వ్యాసంగాలు గురించి కొంతసేపు ప్రసంగమైంది. చీకటిపడుతూవుంది. ప్రకాశం వెళ్ళడానికి లేచాడు.

"సరే.—నువ్వు దరఖాస్తులు, అయ్యేదాకా కుని సిద్ధంగా వుండు. మీ నాన్నకి నేను వచ్చి చెప్తాలే—చూడవే పిల్లల్లేని యిల్లాలా! ప్రకాశం యింటికెళ్తావున్నాడు. ఏమైనా పంపకూడదూ. మళ్ళీ యింత పెందలకడ వస్తావు?" అన్నాడు మాలక్ష్మమ్మకేసి సరస మాడుతూ.

"అయ్యో! మరెవరికన్నా వుందా పేమి— మీ కొక్కరికే గాని. మీ కంటె ముందే వంచిలో వుంచాను. చూడు బాబూ! లడ్డూ అయ్యో వున్నయి. పట్టుకెళ్ళు. ఆ తల్లి చలవల్ల మాగోడు పాపాలైనా పోదుల్తాయేమో!" అంది మాలక్ష్మమ్మ.

పెళ్లాన్ని మారి ముసి ముసి నవ్వులు నవ్వాడు బంగారయ్య. మాటి విరిచింది మాలక్ష్మమ్మ. నవ్వుకుంటూ మిఠాయి దినుసుల పంచితో యింటికి మరలాడు ప్రకాశం.

(45-వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

ఉద్యోగులలో అధికారుల ప్రాపకాలకై విచ్ఛిత్తిభావాలు వహించి, ఐక్యత విర్పరచుకొని, వ్యక్తిస్వాతంత్ర్యంనిలబెట్టుకోవాలనే ప్రయత్నం వదిలివేసినప్పుడే ప్రజాస్వామ్య రీతుల్లో వివిధ తరగతుల అధికార పదవీగర్విష్ఠులకు గుణపాఠం నేర్పి ప్రవర్తనలో పరువ్యాయం తీసుకురాగలరని భావించాడు శివరాం. అతినీచంగా అధికారుల ప్రాపకానికై ప్రాకులాడుతూ చేతులు నలుపుకునే గుమాస్తాలమన్య బ్రతికేకంటె వీధిలో జామిపళ్ళు అమ్ముకుంటూ స్వతంత్రంగానే బ్రతకడం ఉత్తమమనుకున్నాడు. ఒక్క ఒంటరి మనిషి జీవనంకోసం భయపడుతూ దాని పత్యంలోనే తన భావాలు ఇముడ్చుకుంటుంటే సంసారాల బాధ్యతలు నెత్తిన పడి భారంగా జీవితాలు గడిపే గృహస్థులకు స్వతంత్ర జీవనవాసనలు, ఆఘ్రాణించే అవకాశం జన్మలోలభ్యంకాదనిపించింది. అవకాశాలున్న తన జీవితంలో స్వతంత్రజీవనం అలవర్చుకోవడం చాలా అవసరం అని నిశ్చయించాడు శివరాం.

టోయిలెట్ సామానులు కొనుక్కుని బస్సుస్టాండువైపు నడిచాడు. బస్సుస్టాండులో వకీలుగారొకరు తనకు కేసు యిచ్చిన పార్టీతో అందులోని మంచిచెడులు వివరిస్తున్నాడు. చేతిలో మడతలుగా పెట్టుకున్న కాగితాల ఫైల్సు, నల్లటికోటు తెల్లటై, తెల్లపంట్లాంలో వకీలు కోర్టునుంచి వస్తూ దారిలో పార్టీని కలుసుకుని, విషయాలు వివరిస్తూ, గృహోన్ముఖుడై బస్సుస్టాండు చేరినట్లు భావించాడు శివరాం. మెదడుయొక్క శక్తిని వివిధరీతుల్లో విస్తారంగా ఉపయోగించి, స్వతంత్రజీవనాన్ని సంపాదించి, నిర్ణయవాక్ప్రసారానికి అవకాశమిచ్చి, న్యాయాన్యాయ విచక్షణజ్ఞానం అలవరచి, జీవిత తరగతుల్లో అంతస్తులు పెంచే వకీలు వృత్తి చేపట్టడం ఉత్తమమనిపించింది శివరాం[illegible] చేరి త్వరలో లాయరు కావాలని నిశ్చయించుకున్నాడు శివరాం.

పశ్చిమదిక్కుకు చేరిన సూర్యుడు ఎండవేడి తగ్గించి వెలుగు ప్రసరిస్తున్నాడు. తూర్పుదిక్కున దట్టంగా అల్లుకున్న నల్లమేఘాలు ఉవ్వెత్తున గాలికి ఆకాశంపైకి ఎగబ్రాకి వానజల్లులు కురిపించాయి. పదిహేను నిమిషాలు జల్లుల్లో చల్లటిచినుకులు మీదపడి బస్సుస్టాండులో అలసిపోయి నిలుచున్న ప్రజల ముఖాలు శీతలవాయువుల్లో వికసించాయి. సూర్యకిరణాలు వానజల్లుల్లో వక్రీకరించి ఆకాశంమీద ఇంద్రధనుస్సు తయారుచేశాయి. సప్తవర్ణాల ఇంద్రధనుస్సు మామూలు నీలిఆకాశంలో నవచైతన్యం కలిగించినట్లయ్యింది. పిట్టలబారులు స్వేచ్ఛగా హాయిగా ఎగురుతూపోతున్నాయి. వానజల్లుల్లో తడిసి, అస్తమయ సూర్యుని కాంతుల్లో మెరుస్తున్న సీమతంగేడు పుష్పాలు రాబోయే సంధ్యారాణిమకు పోటీగా భూమిమీద వెలిసినట్లుపడాయి. ప్రియభవిష్యత్తు అంతా ఉడుకు రక్తపు స్వతంత్రజీవనం అన్యాయాలను ఎదుర్కొనే విప్లవ చైతన్యంతో నిండిపోయిందనే కలతో శివరాం గుండె ఆనందంతో ఉప్పొంగింది.

13.

తెల్లారులో రామలింగాపురంనుంచి సంతపేటకు పోయేదారిలో ఇటికల కాంపౌండులో రేకులషెడ్డులో వున్న బియ్యపుమిల్లు గుప్పుగుప్పున పొగలు జిమ్ముతోంది. షెడ్డుకు ముందు చూరుక్రింద అరుగుపైనకట్టిన చిన్నగదిలో ఒక టేబిలు, రెండుకుర్చీలు, పూలహారాలు వేలాడదీసిన లక్ష్మీదేవి ఫోటో, డబ్బు దాచుకునే ఇనుపపెట్టెవున్నాయి. గుమాస్తా పద్దులు చూస్తున్నాడు. వెండిఫ్రేము కళ్ళజోడు సరిచేసుకుంటూ. నెరసిన జుట్టు చిన్నపిలక, సన్నగా, నల్లగా ఎండిపోయిన ముఖము, ఊడిపోయినముందుపళ్ళతొర్రితో గుమాస్తా యజమానికి లెక్కలు వివరిస్తున్నాడు. నారపరెడ్డి మల్లుపంచ, మల్లులాల్చీ తొడుక్కొని, బంగారుగొలుసువాచీ [illegible] రాలు అలంకరించి, సిల్కు కండువా బుజంమీద పాములా చుట్టుకుని చుట్ట కాలుస్తూ, గుమస్తా చెప్పే లెక్కలకు సంజాయిషీ అడుగుతున్నాడు.

షెడ్డులో పలమరలు గిర్రునతిరుగుతున్నాయి. కూలీలు చిన్నలాగులు, బనీనులుతొడుక్కొని తలకు గుడ్డలు కట్టుకుని, దుమ్ముతో బియ్యపు మరల మసితో, విబూది ఒంటినిండా పూసుకున్న సన్యాసుల్లా కనిపించారు. పులిగాడు ధాన్యం తట్టలో పోసుకుని వెళ్ళి బియ్యపు మరలో పోస్తున్నాడు. రోజుకు ఎన్నిసార్లు అట్లా చేస్తాడో పులిగాడు ఎప్పుడూ లెక్క పెట్టుకోలేదు. రోజంతా శ్రమపడి పనిచేస్తే చివరకు పధ్నాలుగుఅణాలు ఇవ్వడానికి నారపరెడ్డి సణుగుకుంటాడు. గిరజాలజుట్టు, బొద్దుమీసం, ఎర్రటికళ్లు, పలకలముఖం, పొట్టి దృఢకాయంగల పులిగాడిని చూస్తే మిల్లు యజమానికి ఎందుకో స్నేహాభావం, జాలి, దయ కలిగేదికాదు. పైగా ఒకదినం కూలి ఇవ్వక ఆలస్యంచేస్తే కోపం ఆపుకోలేక పులిగాడు చిందులుత్రొక్కుతూ యజమానులను తిట్టేవాడు. కూలివాడిచేత తిట్లు తినిపించుకునే స్థితి మనకెందుకని యజమానులు వీలైనంతవరకు పులిగాడిని దూరంగా ఉంచ మొదలెట్టారు. పులిగాడు పనిచేసిన మిల్లులు లెక్కపెడితే అప్పుడే ఇరవైయైదవ నెంబరు మారింది.

కాలమంతా స్వతంత్ర మొచ్చిందంటారే కాని కడుపుకు చాలేగంజి రోజూ ఎవ్వడు యివ్వటంలేదని పులిగాడు ఒక్కొక్కసారి తీవ్రంగా ఆలోచిస్తాడు. పైగా కష్టపడి పని చేశాక కూడా కూలిడబ్బులు యివ్వడానికి ధనికులైన యజమానులు పదిసార్లు తిప్పించుకోడం పులిగాడికి కోపం తెప్పించేది.

ప్రొద్దున్న ఏడు గంటలనుంచి పన్నెండు గంటలదాకా పనిచేసిన పులిగాడు అలసిపోయాడు. పన్నెండున్నరకు ఫలహారాలు తీసుకోడానికి కూలీలకు విరామం యివ్వబడింది. కూలీలంతా షెడ్డు వెనకాల కొండగుట్టలా నిలుచున్న ధాన్యపుపొట్టు గుట్టపై చేరారు. మెత్తటి ఊకమీద ఒరిగి మెల్లిగా పులిగాడు ముంతకు కట్టిన గుడ్డ తెరిచాడు. భార్య రంగమ్మ క్రితం దినం బ్రాహ్మల యింటి నుంచి తెచ్చిన తొక్కు, పప్పుచారు కలిపిన అన్నం ముంతలో కనిపించాయి. ఆకలితో వేగంగా ముద్దలు మింగి మంచినీళ్ళు త్రాగాడు పులిగాడు. పొట్ట నింపలేదు. ఏమిటో నీరసంగా మళ్ళీ, తప్పనిసరిగా సాయంత్రందాకా పనిచెయ్యక తప్పలేదు. రోజుకూలీ భయపడుతూ పులిగాడికిచ్చేశాడు గుమస్తా. ముంత చేతబట్టి సంతపేటకు దారితీశాడు. ఒక అణా ఎండు రొయ్యలు, అరణా తోటకూర, కానీ పిప్పరమెంట్లు కొన్నాడు. రొయ్యలు కలిపి తోటకూర పులుసు కారంచేత చేయించుకో

వాలని పులిగాడికి మనసు గలిగింది. దృఢ కాయుడయిన పులిగాడికి దమల కోరికలు ఎంతో హెచ్చు. బలహీనమైన రంగమ్మకు అంత తక్కువ. నాల్గు కానుపులు వచ్చి బిడ్డలు చచ్చిపోయారు రంగమ్మకు. రంగమ్మ ఆరోగ్యం పాడైపోయింది, తెచ్చిన కూలీ డాక్టరుకు యివ్వటానికే ఒక్కొక్కసారి చాలేదికాదు. అయినా రంగమ్మ ఓపిక తెచ్చుకొని మూడుయిళ్ళల్లో దాసీ పని చేస్తూ పది రూపాయలు సంపాదిస్తోంది. పులిగాడు పైకి ఎంత క్రూరంగావున్నా లోపల ఎంతో దయ. ఎవరైనా తోటి కూలీవాడు అప్పు అడిగితే చేతిలోని సగం కూలీ ఇచ్చేసి ఇంటికొచ్చేవాడు. అప్పు తిరిగి రాకపోతే, తన లాగే కష్టాలు పడేవాడు అప్పు ఎలా తీర్చ గలడని ఊరుకునేవాడు. ప్రొద్దు గూకగానే మనస్సు సుఖంగా ఉంచుకోవాలని కల్లు అలవాటు చేసుకున్నాడు. దొరక నప్పుడు ఎక్కడో తంటాలుపడి దొంగతనంగా ఎక్కువసేబ్బుకు త్రాగి ఇల్లు చేరేవాడు. చివరకి ఇంటికి పైసలు తేలేకపోవడంచే రంగమ్మ తెచ్చిన కూలీ ఒక్కటే వాళ్ళ బ్రతుకు ఆధారమైంది. ఆ రోజు పూర్తిగా కూలి రంగమ్మ చేతుల్లో పోయాలని ఎదుగుతున్న ఒక్క బిడ్డకు కొంత సొబ్బు పోగుచేసి చదువు చెప్పించాలని కుతూహలం కలిగింది పులిగాడికి. సంతపేటదాటి నడిచాడు. పులిగాడు. వీధిలో దుమ్ములో కుష్ఠువాడు వెల్లగిలా పడుకొని కడుపు బాదుకుంటూ సత్తుగిన్నె ధర్మంవెయ్యండంటూ తెరచిపెట్టాడు. పులిగాడి మనస్సు జాలితో జివ్వుమని పోయింది. చేతిలో పావలా తీసి ఆ ముష్టివాడి సత్తుగిన్నెలో రాల్చి కన్నీరు పెట్టుకున్నాడు. తనలాంటి బీద కూలివాడే తిండి తిప్పలు లేక ఆరోగ్యము చెడగొట్టుకుని చివరికి కుష్ఠువ్యాధితో అలమటిస్తున్నాడని వాపోయాడు పులిగాడు.

మూలపేటవైపున్న రోడ్డులోకి మళ్లాడు పులిగాడు. కట్టెలుకొట్టి యింటికి జేరుతున్న ఈరిగాడు కనిపించాడు. ప్రొద్దుటినుంచీ తిరుగుతే రెండ్లయింట్లో పుల్లలు కొట్టి అర రూపాయి సంపాదించుకున్నా నన్నాడు. ఆరుగురు పిల్లల సంసారం ఈడవడం, వచ్చే కూలితో కష్టమైపోతోందని తన బాధలు చెప్పుకున్నాడు ఈరిగాడు పులిగాడితో. పులిగాడి ఒళ్లు కనికరముతో నిండిపోయింది. పిల్లలు తనకు లేకపోడం యీ బీదరికంలో కొంత మేలు అనుకున్నాడు. ఈరిగాడు గొడ్డలి బరువు ఒక చేతిమీదనుంచి మరొక చేతికి మార్చుకుంటూ ఒగరుస్తూ నడుస్తున్నాడు.

పోలయ్య ఎదురుగా వచ్చేడు. ఈరిగాడు అతడిని పలకరించాడు.

'ఏం మామా!... బిడ్డడు కనిపించాడా? ఎక్కడికి పోయాడు!'

'పారిపోయినోణ్ణి ఎక్కడ పట్టుకోగలం— అనవసరంగా చితకకొట్టానని మా లచ్మి ఏడుస్తుంది. దానిబాధ చూడలేక నా కడుపు చెఱువై పోతుంది!" పోలయ్య దీనంగా నిట్టూర్చాడు.

'అడే తిరిగివత్తాడు...అమ్మబాబుల మీద ఎటువంటి కొడుకైనా అభిమానముంటుంది!" ఈరిగాడు పోలయ్యను ఓదార్చాడు.

'ఏం...అభిమానాలో...పులిగాడిలా పిల్లలు అంతా చచ్చిపోయినా ఒక్కొక్కసారి బాగుంటుం దనిపిస్తోంది...ఉండి ఏం సుఖపెట్టేట్టు...కోపంవస్తే...లేచిపోవాలా?" పోలయ్యకొడుకు పారిపోయా డనే బాధ ఎక్కువై కోపంతో రోజుతూ అన్నాడు.

పిల్లలున్న వాళ్ళకు ఒకరకం బాధ, లేని వారికి మరోరకం కష్టాలు దేముడు కలిగిస్తా డనుకున్నాడు పులిగాడు. కడుపున పుట్టిన బిడ్డను బ్రతికించమని దుర్గగుడికి నీరసంతోనైనా వారాని కొకసారి నడిచిపోయి వస్తుంది రంగమ్మ. ఆడవాళ్ళకు బిడ్డలంటే ఎందుకంత అభిమానమో అనుకున్నాడు పులిగాడు.

ఈరిగాడు, పులిగాడుగూడెం చేరారు. ఎవరి గుడిసెవైపు వాళ్ళు నడిచారు. అప్పుడే రాత్రి ఏడుగంటలు దాటింది.

గుడిసె తడికలతలుపు తీసివుంది. గుమ్మం ముందు నులకమంచం ప్రక్క నేలమీద కూర్చుని చిన్నగోతులు త్రవ్వి గోపిగాడు గోళీలాడుతున్నాడు మాసిన నలలాగుతో, నూనెలేక అట్టగట్టిన కేశాలతో, పగలు వీధుల్లో కుర్రాళ్ళతో దాగుడుమూతలు, పరుగు పందాలు, దూగుంపుల్ల, ఆడే టప్పుడు ఒంటేనిండా వ్యాపించిన ధూళితో ఆకల్ని గోపిగాడు పులిగాడిని చూసి ఆనందంగా ఎగిరి మీదికివచ్చాడు. తాటకూరకట్ట, గోయ్యలున్న ముంత, నెత్తిమీద తలగుడ్డ నులకమంచంమీద విసిరి గోపిగాణ్ని ఎత్తుకున్నాడు పులిగాడు. బొడ్డులో దాచిన పిప్పరమెంట్లు గోపిగాడి చేతుల్లో పెట్టాడు. ఒంటినిండా వున్న దుమ్ము చూసి తలగుడ్డతో తుడిచాడు పులిగాడు. గుడిసెలో సగం భాగం చిన్న మట్టిగోడతో వేరు చేయబడింది. ఆ మట్టిగోడ వెనకనుంచి రంగమ్మ కళ్లు నులుపుకుంటూ మాసిన చీరతో, చిరిగిన రవికతో, మెడలోని నల్లపూసలతో, శిరోజాల ముడితో, పులిగాడి దగ్గరికి వచ్చింది ఆప్యాయంగా.

'ఈ దినం కూలి తగలెట్టేసినావా ... ఏమన్నా మిగిలిందా!, నవ్వింది రంగమ్మ.

'ఏంటే ... యీ మద్దపాదు వు పెట్టన్నాగా!' అంటూ బొడ్డులోంచి ఏడణాల కానీ తీసి రంగమ్మ చేతిలో పెట్టాడు. ముంతమీది గుడ్డతీసి గుప్పున వాసనలు వెద జల్లే గోయ్యలు చూపించాడు. తోటకూర కాడ ఆకులతో ప్రేమగా రంగమ్మ ముఖం మీద దువ్వాడు పులిగాడు.

రంగమ్మ తోటకూరకట్ట, గోయ్యలముంత పదిలంగా లోపల దాచింది:

మల్లెపూలదండ శిరోజాలకొప్పులోముడుచుకుని పులిగాడి ప్రక్కన కూర్చుంది.

"గోపిగాడికి చదువు చెప్పించాలే... పంతులయ్య నడిగితే అయిదు రూపాయ లిమ్మన్నాడు!"

"మనవాడికి చదువు లెందుకు...ఇంకో ఏడుపోతే ఎవరి ఇంటిలోనైనా పనికి పెడితే

కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, సబ్జవిరేచనములు,
కలరాకు అమోఘముగాపనిచేయును
అన్ని షాపులలో దొరకును
కాంఫరాల్ లేబరేటరి, పాలకొల్లు.

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్న దనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలకపేటబిల్డింగ్స్, అజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ (దక్కన్) 2 A.P.



ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్‌జనరల్ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

పదిరాళ్ళయినా తెస్తాడుకదా!" రంగమ్మ నీల్గింది.

"నేను నదువులేక పాడైపోతిగదా... వాడుకూడా అట్టాగే వుండాలా?" నులక మంచంమీద చేతులు వెనకకు పెట్టుకుని ఒరిగాడు పులిగాడు.

"పో...కడుపునపుట్టిన బిడ్డకంటెఎక్కువ అభిమానం చూపిస్తున్నావు...!" రంగమ్మ మెటికలు విరిచినది.

"కడుపున పుట్టకపోతేనేం...ఉన్నవాణ్ణి సరిగా నూడొద్దూ!" మీసాలు సరిచేసుకున్నాడు పులిగాడు.

మట్టిగోడ వెనకాలనుంచి మాడువాసన వచ్చింది.

"నూడవే...కూడు మాడిపోయిందా!" రంగమ్మను లేవగొట్టాడు పులిగాడు.

పెద్దకుండలో నీళ్ళు గుడిసె ప్రక్క సందులో ఉంచింది రంగమ్మ. గోపిగాడి ఒళ్ళుకడిగి, తాను స్నానంచేసి ఇంట్లోకి వచ్చాడు. రెడ్డిఇంటో దొరికిన కూర, బ్రాహ్మలు ఇచ్చిన తొక్కు కంచంలో వేసి వేడిఅన్నం గుమ్మరించింది రంగమ్మ. గోపిగాడు పులిగాడిప్రక్కనే కూర్చుని కంచములో కలియబడ్డాడు. గోపిగాడు భర్త కంచంలో కలియబడ్డం రంగమ్మకు ఇష్టం లేకపోయినా భర్తకు కోపంకలిగించకూడదని ఊరుకుంది.

"ఎల్లుండి గణేశునిచవితి గదంటే...గోపిగాడికి పంతులుని కుదురుస్తా... నదువు సెప్పమని!"

"నీ కూలి ఇంటికే రాదాయే...నా కూలి కూడుకైనా సరిపోదాయె...గోపిగాడికి నదువు కెలా డబ్బుంటుంది!" రంగమ్మ అంది.

"నేను పొదుపు సేత్తా గా!" ధీవిగా నవ్వాడు పులిగాడు.

కడుపు నింపుకుని గోపిగాడు నేలమీది ఈతాకులచాపమీద ఒళ్లు తెలియక ఒరిగాడు. పులిగాడు బీడీకాలుస్తూ రంగమ్మ భోంచేసేదాకా పాకుంకూర్చుని పట్నం కబుర్లు చెబుతూ, భార్యతో సరసాలాడసాగాడు. రంగమ్మ ఒయ్యారం అందం ఒలకబోస్తూ పులిగాడిఒళ్ళు గగుర్పొడిచేలా నవ్వి కులికింది.

రాత్రి పదిగంటలు దాటింది. రంగమ్మ చెమటపటిన ముఖం నీళ్ళతో కడుక్కుని, కుంకం గుండ్రంగా తిలకంగా దిద్దుకుని, శిరోజాలు విప్పుకుని చిక్కపళ్ళ దువ్వెనతో దువ్వుకుని, కొప్పు సవరించుకుని చుట్టూ మల్లెదండ పెట్టుకుని నవ్వుతూ పులిగాడి భుజంమీద చెయ్యివేసింది. గతించిన కొన్నాళ్ళు, చచ్చిపోయిన బిడ్డలు, ఆ మసక వెలుగునీడల్లో రంగమ్మ ముందు కదిలాయి. తల్లికి స్వంతబిడ్డ ఉంటేగాని సంతృప్తి లేదనే భావం రంగమ్మకు చాలాకాలంనుంచి వేధిస్తోనేవుంది.

"పొంకోవే!" నవ్వాడు పులిగాడు.

రంగమ్మ నులకమంచంమీద పులిగాడిప్రక్కన కూర్చుంది. ప్రమిదెలో నూనె పూర్తయిపోయి వత్తి కొడిగట్టి ఆరిపో ప్రయత్నించింది. పులిగాడు, రంగమ్మ దీపంచూసి నవ్వుకున్నారు. దీపం ఆరిపోయి, ఎర్రగా మిగిలిన వత్తిలోంచి పొగలు ఎగిశాయి. అగరొత్తు ధూపంలా,

చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవార నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకవంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో నొప్పులువల్ల, బుడ్డ వరిబీజాలు,సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు,కుటుంబ నియంత్రణమార్గాలు,యింకా మీజీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రిందిచోటే దొరుకును. "దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రరాష్ట్ర వి. పి. పోస్టుద్వారామీకూ పంపబడును.

ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్సు.

సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామొగంజ్ పాత బోలిసుస్టేషను ఎదుట.

అందమునకు ఆరోగ్యమునకు వసంత్ సబ్బులు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,

వసంత్ నగర్ ౹ మదరాసు.

సాహసి, మేధావి డా॥ పట్టాభి

సైనికుల సాహసానికి ప్రాతిపదిక భయం అంటారు లోకంపోకడ ఎరిగినపెద్దలు. 'ఆ కోట ముట్టడించు; లేకుంటే, నీ ప్రాణం తీసేస్తా!' అంటాడట అధికారి. కోట ముట్టడించడంలో ప్రాణం పోవచ్చు; పోకపోవచ్చుకూడ. కాని ముట్టడించకపోతే ప్రాణం పోవడం నిశ్చయం. కనుక- సాహసం' తో ముందు కేగి 'విజయమో! వీరస్వర్గమో!' సంపాదించుకుంటాడు సైనికుడు.

లోకం పోకడ ఎరిగిన పెద్దలు చెప్పే విషయం ఇది. ఇందులో సత్యాసత్యాలుఎలా ఉన్నా, ఒక విషయం మాత్రం స్పష్టంఔతుంది. భయానికి, ధైర్యానికి అజ్ఞానం ప్రాతిపదిక కాలేదు. భయపడివాభయస్తుడు, ...నించినా? సాహసి - కార్యకారణాలతుఁ లక్ష్యాలను గమనించి ప్రవర్తిస్తాడు... వాలి. గత వారం రాజధానిలో కన్నుమూసిన డా. పట్టాభి జీవితకథను పరిశీలిస్తే, ఈ విషయాలు తేటతెల్లమౌతాయి.

కీ. శే. డాక్టర్ పట్టాభి

పటేల్ పార్టీలు కొమ్ములు పట్టుకు...నసక్కి- పెట్టినవారు 1947 కి పూర్వం కాంగ్రెసులో కొద్దిమందే ఉండేవారు. 1947 తర్వాత భారతదేశంలోనే కొద్దిమంది ఉండేవారు. సంస్థానాధీశులను జూలుపట్టుకు నిలపెట్టి, బ్రిటిష్ సింహం తోక తెగ్గోసినవా డాయన.

ఇరవై మూడు, ఇరవై నాలుగు సంవత్సరాలక్రితం సంగతి. కాంగ్రెసుపక్షం అధికారం స్వీకరించాలా లేదా అన్న విషయం ఒకవిధంగా వివాదాస్పదమైంది. కార్యవర్గ సభ్యుల్లో పటేల్ ప్రభృతులు-రాజాజీతో సహా-అధికారం చేపట్టాలన్నారు. అది కూడదన్నారు డాక్టరు పట్టాభి. పటేల్ రాజాజీద్వారా కబురంపారు: "కార్యవర్గంలో మా అభిప్రాయానికి మెజారిటీ ఎలాగూఉంది. మా మాట ఎలాగూ నెగ్గుతుంది, కాని - కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానంచేస్తే బాగుంటుంది. మీరుకూడా మా అభిప్రాయానికి చేరుతుంది" అని. అంగీకరించలేదు డా. పట్టాభి. తీర్మానం నెగ్గింది; కాని, పటేల్జీ మనస్సులో కోపం మిగిలిపోయింది.

తర్వాత కాంగ్రెసుకి పండిట్ నెహ్రూ అధ్యక్షులయ్యారు. పటేల్-నెహ్రూ రాజీ ప్రకారం, పటేల్ పన్నెండు 'నోభంజర్స్' పేర్లు సూచించాలి కార్యవర్గానికి. నెహ్రూ ముగ్గురు పోకులిస్టుల పేర్లు సూచిస్తారు. అపన్నెండింటిలో పట్టాభి పేరుంటుంది ఆచారం ప్రకారం. నెహ్రూ అచ్యుత పట్వర్ధన్, జయప్రకాశ్, నరేంద్ర దేవ్-ఈ ముగ్గురు పేర్లు సూచించారు. పటేల్ పన్నెండు పేర్లు ఇచ్చారు కాని అందులో పట్టాభి పేరులేదు. 'అదేమిటి!' అన్నారు నెహ్రూ. 'పట్టాభి నో ఛేంజర్ కాదు' అన్నారు పటేల్. 'పోనీ-నా మూడు స్థానాల్లో పట్టాభి కొకటిస్తాను' అన్నారు నెహ్రూ. 'పట్టాభి సోషలిస్టు కాదు' అన్నారు పటేల్.

మనసులో మాట చెప్పినందుకు, కార్యవర్గంలో స్థానంపోయింది డా॥ పట్టాభికి ఆవిధంగా.

కాని-డాక్టరుగారు లొంగి నిశ్శబ్దంలో దిట్ట. ముందువేగారు లోగమొక్కో నిర్ణయించి, సంస్థాన ప్రజల సమాఖ్య స్థాపించబడింది. సంస్థానాధీశుల పక్షాయం పంట్టుకు లభింపచేసిన పటేల్ సమర్థించడానికి, కాదన డానికి వీల్లేని పరిస్థితులో పడ్డారు. తర్వాతి సంవత్సరం డా॥ పట్టాభికి కార్యవర్గంలో స్థానం లభించింది.

అటువంటి సాహసి, మేధావి కి గర్వకారకుడు. కాని సాహసం హృదయానికి సంబంధించినది. ప్రకాశం పంతులుగారిలో హృదయం వెలుగు మెరుపులా ప్రసరిస్తే, డా. పట్టాభి మేథ హృదయాన్ని నీడలోకి తోసేస్తూ వచ్చింది. ప్రకాశంగారితో తమకు డా. పట్టాభి జీవితాంతం పోల్చుకుంటూవచ్చారు. అదేమని-ప్రజలూచేశారు. ఆ పొరపాటు జరక్కుండానుంటే, ఇప్పటికంటె కూడా అధికంగా ప్రజలమనస్సుల్లో స్థానం లభించేది డాక్టరుగారికి.


ఆంధ్రులకంటె కూడా ఆంధ్రేతరులు డా. పట్టాభిని ఆరాధించేవారు. ఈ విషయం మనకి 1956 తర్వాత బాగా అర్థమైంది. మధ్యప్రదేశ్ గవర్నరు పదవి విరమించేసిన డా. భోగరాజు ఆంధ్రుల రాజధానిలో స్థిరనివాస మేర్పరచుకున్నారు. జీవితంలోచరమదశ. అఘోరమైన నిస్పృహ ఆవరించింది ఆయనజీవితాన్ని. అఖిలభారతస్థాయికి ఎదిగిన ఈ ఆంధ్రుడి సేవలు ఆంధ్రకు లభ్యం కాకుండా చేసింది క్షీణిస్తున్న ఆరోగ్యం. కాని ప్రజాసంస్థలు—ప్రధానంగా ఆంధ్రేతర సంస్థలు—ఆయన ఆశీర్వచనాలను పొందుతూనే వచ్చాయి.

ఉత్తర కుమారుల సమస్య

'ఫలానా కుర్రాడు చాలా సాహసి. తలపెట్టాడంటే గుండెల్లేకుండా ముందుకు పోతాడు' అని అంతఃపురప్రాంగణాలలో గుసగుసలు బయలుదేరడానికి తాము కారణం కావాలని తరతరాలనుంచి యువకుల వాంఛ. ఈ యువక బృందానికి ఉత్తరకుమారుడు చిహ్నం. ఈ ఉత్తరకుమారు లొక పెద్ద సమస్యైకూచున్నారు ఈనాడు.

పూర్వాపరాలు తెలియకుండా ఈ ఉత్తరకుమారులు ప్రదర్శించే 'సాహసం' పరిణామాలు ఈనాడు విద్యార్థిరంగంలో కనబడుతున్నాయి. కార్యక్రమాలు నిర్వహించే తరుణంలో కనపడవలసిన క్రమశిక్షణ లేకపోగా, అనవసరంగా, అన్యాయంగా, అక్రమంగా, కార్యక్రమాలు భగ్నంచేసే యత్నాలు కొందరు కొందరు విద్యార్థులు చేస్తున్నారు: కొన్ని మాసాల క్రితం ఇక్కడ జరిగిన చిన్న ఎత్తు యువజనోత్సవాలలో జరిగిన అల్లర్లు గురజాడ శతజయంతి సందర్భంలో అభ్యుదయరచయితల సమితి కార్యక్రమాలను వాయిదా వేయించిన అల్లరి-తొందరపాటుగా వాక్యాలలో పత్యర్థికి.

ఈ వారం నిజాం కళాశాల ఆవరణలో జరిగిన ఆంధ్రాభ్యుదయోత్సవాలలో, చిత్తరంజన వెంకట్రామరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు తమ నాటకాన్ని రద్దుచేసుకోవలసి వచ్చింది. మైకు చేతపట్టుకొని ఎవరెవరు ప్రకటనలు చేయాలన్న వివాదం ప్రస్ఫుటంగా కనిపించిన కారణమై, రెండు



న్యూఢిల్లీలో ఏర్పాటైన వ్యవసాయసంతలో ఆంధ్రప్రదేశ్ వస్తుప్రదర్శనశాల "వరంగల్లుద్వారం."

★ రాజధానికబుర్లు ★

వర్గాలవిద్యార్థులు జట్టుజట్టు పట్టుకున్నారు. పదిహేను నిముషాలు అంతా గందరగోళమైంది. పీటన్ వీధులవెల్ల విస్ఫార ఘంటా ధ్వనిస్ చాటన్ బంపవలసిన సాహసమేం కాదు. ఇది. చివరికి-గంటకట్టుకు తిరగవలసిన విషయం కూడా కాదు. ఈ విషయం విద్యార్థులే స్పష్టం చేశారు. వేలకొలదిగా ప్రదర్శనలకు విచ్చేసిన వీరు 'ఓరిమి' ప్రదర్శించారు. విద్యార్థులందరూ ఉత్తర కుమారులు కారని నిరూపించారు.

ప్రదర్శనల అతివృష్టి-నాటికల అనావృష్టి

రాజధాని పౌరుల ఉత్సాహంపై శీతకాలం మంచు కురిపిస్తూనే ఉన్నా, కార్యక్రమాలు మాత్రం సైన్సుమేష్టర్ల నోడించి, వ్యాకోచం చెందుతూనే ఉన్నాయ్. గత ఏనిమిదిదినాల్లో, రాజధాని పౌరులు దాదాపు ముప్పైఐదు 'నాటికలు' చూశారు.

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్.



చూసి-'నాటికలు' అంటే ఇవి కాబోలు అనుకున్నారు. రైల్వే వెయిటింగురూముల్లో హోటల్ గదుల్లో, తలాతోకాలేని సంభాషణలు, సంఘటనలు కూర్చిన నాటికలు కొన్ని. జానీవాకరు శేలంగిని కలిపి, తెలుగు హాస్యాన్ని ఇంగ్లీషు కథలతో భాగించి, రాసిన నాటికలు కొన్ని. దేశాన్ని, విద్యార్థులను 'నవజీవన' పథాన నిలపడానికి గవర్నమెంటు ఫైల్సులోంచి తీసిన వాక్యాలతో సంభాషణ నడిపిన 'నాటికలు' కొన్ని. ఈనాటి నాటికలివి. మనకు కథకులు, కవులు ఉన్నారుగాని నాటక కర్తలు లేరని స్పష్టమైంది మరోసారి.

ప్రదర్శకులకు సంబంధించినంతవరకు నటనకు ప్రాధాన్యం కనబడదు. నటన 'మెరిగిన' వారు 'అతి' అంటే ఆపేక్ష కనబరుస్తున్నారు. డ్రాయింగురూమ్ అనగానే సోఫాసెట్టు, రేడియో, టెలిఫోన్ ఉండవలసిందే కదా? అదృష్టవశాత్తు-ఆముద్య ఫేవసైజ మేడమెట్లు మానుకున్నారు. రేడియోలు ఏరియల్ అక్కర్లేకుండానే, ప్లగ్గులతో పనిలేకుండా, బేటరీల అవసరమే లేకుండా పనిచేస్తాయ్. నంబర్ తిప్పకుండానే, టెలిఫోన్లు శబ్దప్రసారంచేస్తాయ్. ఊరుకీ ఊరుకీ మధ్య కారు పాడైపోతే, ఒక నాటికలో అందం కోసం మర్రిచెట్టు పక్కనే ప్రహరీగోడ ఒకటి అమర్చారు. మరో నాటికకు రంగాలంకరణ అద్భుతంగా జరిగింది. [illegible] రంగ'సలోప' జీవులు తెచ్చాడుతూ కనబడ్డా? కాక ప్రేక్షకులకి-ప్రాంప్టర్ మహాశయుం పుటలు తిప్పుతూ ఛాయారూపంగా తెను తెరపై సాక్షాత్కరించాడు.

"ఆక్స్‌ఫర్డ్ ప్లేహౌస్"

లక్ష్యం విస్మరించి సాధనాలకు ప్రాముఖ్యత ఇచ్చే నాటకలు, వివరాల ప్రాధాన్యతను విస్మరించి, కొద్దిలో అంతనూ పాడుచేసే ప్రదర్శనలు చూసిన తర్వాత, 'ఆక్స్‌ఫర్డ్ ప్లేహౌస్' బృందం ప్రదర్శనలు మనసుకు హాయికలిగించాయ్. 'మాలే[illegible] లియో, పాత్ర చిత్రణంతో మనం ఎం[illegible] వరకు అంగీకరించవచ్చు?' అని మనసు న[illegible] కలవరిచే ప్రశ్న తప్పిస్తే, 'ట్వెల్ఫ్త్ నైట్' చాలాబాగుంది. అందరూ చక్కగా నటిం[illegible]చారు. ముఖ్యంగా వయోలా పాత్రధారిణి 'మెన్ ఆఫ్ డెస్టినీ'కూడా సంతృప్తి క[illegible]గించింది. నాటకీయత లోపించిన 'డాన్ యువాన్ ఇన్ హెల్' మాత్రమే అం[illegible] చక్కగా లేదు. అనుభవజ్ఞుడు మరోపాత్రధారి డాన్‌యువాన్‌పాత్ర ధరిస్తే, నాటికకు జీవం లభించేదేమో?

ఈ ప్రదర్శనలు ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం ఆధ్వర్యాన, బ్రిటిష్ కౌన్సిల్ సౌజన్యంతో, ప్రదర్శింపబడ్డాయ్. హైదరాబాదులో ఏర్పాట్లు నీటుగానే జరిగాయి. కాని-తొలిదినం ప్రదర్శనానంతరం నటీనటులందరికి పుష్పగుచ్ఛాలను సమర్పించి, ఇద్దరు నటీమణులనుమాత్రం పుష్పమాలలంకృతలను చేయడంలో ఔచిత్యం కనపడదు. మరోపాత్రధారిణినివదిలివేయడం మరీ విచారకరమైన విషయం. ఇటువంటి

సవలు వెదజిమ్మింది. గాజులు వేసుకున్న సన్నని బాహువులు పులిగాడి దృఢకాయంలో గిలిగింతలు పెట్టాయి.

ప్రభాతమయింది! కోళ్ళు కూశాయి. బద్ధకంగా పులిగాడు లేచాడు. అంతకు ముందే లేచి మట్టిగోడల వెనక బియ్యం ఉడకబెడుతున్న రంగమ్మ చిరునవ్వుతో ఎదురుగా కనిపించింది. భార్య ముఖంలో కళ ఉందని, ప్రొద్దున్నే చూస్తే శుభమని పులిగాడు సరదా పడతాడు. అది తెలుసుకునే ఎదురుగా వచ్చి నిలుచుంది రంగమ్మ. గోపిగాడు ఒళ్ళు తెలియని స్థితిలో బద్ధకంగా దొర్లుతున్నాడు. చాపమీద, సూర్యకిరణాలు గుడిసె కన్నాల్లోంచి యింట్లోకి బాణాల్లా తొంగిచూస్తున్నాయి. లేచి ముఖం కడుక్కుని బట్టలు వేసుకోగానే రంగమ్మ ముంత చేతికందిచ్చింది.

"రేపు చవితిగదా...యజమానిని అర్ధరూపాయి డబ్బులు ఎక్కువ అడుక్కో!" రంగమ్మ పులిగాడి భుజం తట్టింది.

అన్నం ముంత చేతబట్టి గబగబ నడిచాడు వీధిలోకి పులిగాడు. మిలు కూత అప్పుడే వినిపించింది. ఆలస్యమైతే పిలక గుమాస్తా ఉరిమి చూస్తాడని నవ్వుకున్నాడు లోలోపల పులిగాడు. గబగబ అంగలు వేసుకుంటూ మిల్లు చేరాడు.

మిల్లులో మరల కరకర శబ్దాల్లో పులిగాడి ఆలోచనల వేగం హెచ్చయింది. పుట్టినప్పటినుంచి ఒకే వూళ్ళో బ్రతుకుతూ కాలక్షేపం చేస్తున్నారు. ప్రక్క ఊరు కావలి దాటి మరో చోటికి పోలేదు. ఎన్నో ఊళ్ళు ఉన్నాయని పరుగెత్తే రైలుబండి తెలుపుతోంటుంది. రైలుకమ్మీల మలుపుకవతల తాటిచెట్లు, ఈతతుప్పలు, జిల్లేడుపొదలు, పచ్చపొలాలే కాక ఎన్నో నగరాలు ఉన్నాయని విన్నాడు. మరోవూరు పోతే నాల్గు పైసలు బాగా సంపాదించవచ్చునేమో అనే ఆలోచన పులిగాడికి తట్టింది. ఉన్న ఊళ్ళో గుడిసెకూడ స్వంతం కాకపోయింది. గూడెం యజమాని ప్రతి నెలా వచ్చి నాల్గు రూపాయిలు చిక్కబెట్టుకుపోతున్నాడు. మిల్లు యజమానిలా ఎప్పటికైనా ఉంగరాలు పెట్టుకుని మల్లుల్చొక్కా వేసుకోగలనా అని ఆశపడ్డాడు పులిగాడు. "చూద్దాం సంగతి!" అంటూ హుషారుగా తట్టలో ధాన్యం నింపుకుని ఆలోచనల వేగంతో గబగబ మరలో పొయ్యసాగాడు.

సాయంత్రం కాగానే పిలక గుమాస్తా సొమ్ములేదన్నాడు. "యజమాని ఊరు వెళ్ళాడు. రెండు రోజుల తర్వాత కూలి యిస్తా"మన్నాడు భయపడుతూనే గుమాస్తా. మర్నాడు గణేశుడి పండుగ అని కూలీలంతా డబ్బుకోసం కాచుకు కూర్చుంటే కూలి యివ్వని గుమాస్తాను తిన్నతానంటూ లేచాడు పులిగాడు. మిల్లులోని కూలీలంతా పులిగాడి వెనక తలంచేశారు, తమకుకూడ కూలిదొరుకుతుందని. పులిగాడి దౌర్జన్య రూపం చూసి గుమాస్తాగుండె దడదడలాడింది. పిలక గాలిలో భయంతో వణికింది. తక్షణం ప్రక్కమిల్లులోనే పరుగెత్తి పాతిక రూపాయలు తెచ్చి కూలీలకు పంచి, భయంతగ్గించుకుని పదిలంగా కుర్చీలో కూర్చున్నాడు గుమాస్తా.

పులిగాడు కూలీ అందుకుని ఖులాసాగా వీధిలోకి వచ్చాడు. కూలితోనే మర్నాడు గణేశపూజ చెయ్యడం కష్టం అనుకున్నాడు. గబగబ అడుగులు వేశాడు పెన్నానదివైపు. నిండుగా నీరుతో వడిగా ప్రవహిస్తున్న పెన్నానదిలో ఒళ్ళుతోముకుని తుడుచుకున్నాడు. శుభ్రంగా. నదిఒడ్డున ఉన్న మారేడుచెట్టు ఎక్కి పత్రి కోశాడు. మామిడిచెట్ల కొమ్మలు విరిచాడు. నేరేడుచెట్ల ఆకులురాల్చి పోగుచేశాడు. గడ్డిపూలు త్రుంచాడు, ప్రక్కనే ఉన్న రంగనాయకుల దేవాలయంలోకిపోయి గుడిగంట మ్రోగించి, సాష్టాంగ నమస్కారం చేసి వస్తోంటప్పుడు పూజారి అనుమతితో కొంచెం తులసిపత్రి, గన్నేరు పువ్వులు కోసుకున్నాడు. వాటన్నిటినీ తలగుడ్డలో చుట్టి హుషారుగా ఈలవేస్తూ యింటివైపు నడిచాడు.

దారిలో సోలయ్య కనిపించాడు.

"ఒరే! పులిగా......ఆగరా!" అంటూ నవ్వుతూ పిలిచాడు సోలయ్య. ఎప్పుడూ విచారంగా కనిపించే సోలయ్య ఆనందంగా ఉండడంలో ఏదో విశేషముంది అనుకున్నాడు పులిగాడు.

"మావోడు వచ్చాడురా యీ ప్రొద్దు... హైద్రాబాదు పారిపోయాడట...సిగరెట్టు కంపెనీలో పని చేస్తున్నాడట...వందరూపాయలు యిచ్చినాడురా!" సోలయ్య ముఖం చేటంత అయింది. కళ్ళనుంచి ఆనంద బాష్పాలు జలజలారాల్చాడు నవ్వుతూ హాయిగా.

జడ్జి: (వాది ప్లీడరును ఉద్దేశించి) ప్రతిపక్షంవారి వాదన విన్నారుగదా! మీ అభిప్రాయమేమిటి?

వాదిప్లీడరు: "వాదో నావలంబః" అన్నాడు నారదుడు భక్తిసూత్రాలలో—

కవితా కామేశ్వరశర్మ.
పేకనూరు (కృష్ణా)

పులిగాడు జీవితంలో వందరూపాయలు ఒక్కసారి చూడలేదు. సోలయ్య కొడుకు అంతసొమ్ము కూడబెట్టుకున్నాడంటే ఏం ఉద్యోగమో, ఏంకథో పులిగాడికి అర్థంకాక ఆశ్చర్యపోయాడు.

"అక్కడ ఏం పనిచేస్తున్నాడురా నీ బిడ్డ!"

పులిగాడు సోరావలించాడు.

"సిగరెట్టు కంపెనీలో పనిట...ఏడాదికి మూడు నెలల జీతం ఊరికే యిస్తారటరా!"

సోలయ్య దవడలు నొక్కుకుంటూ, కొడుకు గొప్పతనానికి గర్వంగా నవ్వాడు.

పులిగాడికి తల్లో ఏదో మెరుపు మెరిసినట్లయింది.

"నీ కొడుకును చూడాలిరా!" అన్నాడు పులిగాడు.

"రేపు మీ యింటికి వెళ్ళమంటా." అంటూ సోలయ్య నిష్క్రమించాడు.

పులిగాడు యిల్లు చేరేటప్పటికి రంగమ్మ యింటికి రాలేదు. సూర్యాస్తమయం దాటి కనుచీకటి పడింది. గోపిగాడు ఆకలి అంటూ ఇంట్లో, కూర్చుని ఏడుస్తున్నాడు. తెచ్చిన పువ్వులు పత్రి, కుండపెంకుల్లో పోసి, భార్య రానందుకు కొంచెం చికాకుపడి, గోపిగాడిని ఊరడిస్తూ, పొయ్యి రాజేశాడు చిదుకుతో.

కొబ్బరి చెక్క పుచ్చుకుని, తలలో కనకాంబరం పువ్వు తురుముకుని, రంగమ్మ యింట్లోకి వచ్చింది. పులిగాడు అప్పుడే పొయ్యి రాజేస్తున్నందుకు నొచ్చుకుని, గబగబ లోపలికి వెళ్ళి, భర్తను ప్రక్కకు నెట్టి ప్రొయ్యిప్రక్కన తాను కూర్చుంది.

"రెడ్డిగారి భార్య చెరువుదగ్గర దుర్గగుడికి వెళ్ళింది...రమ్మంటే నేను వెళ్ళాను... దేవికి దండం పెట్టుకున్నా!" ఓరగా పులిగాడివైపు చూసి సిగ్గుగా నవ్వింది రంగమ్మ. చిన్న పొట్లంలో తెచ్చిన కుంకం పులిగాడికి బొట్టు పెట్టింది. పులిగాడు భార్య కోరిన వరం అర్థంచేసుకున్నాడు. తాను తెచ్చిన పత్రి పువ్వులు చూపించాడు పులిగాడు. రంగమ్మ పులిగాడి మనస్సులోని దైవభక్తికి మెచ్చుకుని నవ్వింది ఆప్యాయంగా.

"ఒసే...యీవూరు విడిచిపోదామే!" అన్నాడు పులిగాడు సాలోచనగా.

"ఎక్కడికి?" కవ్వున అరచినట్లు ఆశ్చర్యంగా చూసింది రంగమ్మ.

భార్య ఆశ్చర్యానికి పులిగాడు పకపక నవ్వాడు ఆడదానికి తన ఆలోచనల గొప్ప తెలియదని.

"చెబుతాలే!" అంటూ మౌనం వహించాడు పులిగాడు గంభీరంగా.

(44వ పేజీ చూడుడు)



అక్కయ్య అంతరంగం

మధురాంతకం రాజారాం

"తక్షణం బయల్దేరి రావలెను. వివరాలు నేరులో."—వచ్చింది జాబు. తంతి గాదు. కాని వచ్చినజాబు తంతిలా వచ్చిన మాటమాత్రం వాస్తవం. నిజానికి అక్కయ్యకి కోరికే అంత! తీరా వుద్యోగానికి సెలవుపెట్టి, ఇంటిదగ్గర భద్రంగా వుండవలసిందని హెచ్చరికలు పలికి ఏ బస్సులోనో, రైల్లోనో వెళ్ళి జాబుకు జవాబు పలికితే ఆమె నింపాదిగా "మన భోజనానికి వస్తా న్నాము. నువ్వొస్తే సరదాగా వుంటుం దనుకున్నాను" అని చెప్పినా చెప్ప గలదు.

అప్పుడు మరి! గజటెడ్ ఆఫీసరు గారి అర్ధాంగికి జీవితం వనవిహారంలా సుఖకరంగా తోచనంలో అబ్బుర మేమీ లేదు. కాని ఈ లోకంలో మిట్టపల్లాల డొంకదారు లాంటి బ్రతుకుబాటలు సైతం లేక పోలే దన్న విషయాన్ని ఆమె ఎందుకుగుర్తించదో నా కవగతం కాదు. బడిపంతుల్నిగా నాకు యిబ్బందు లుండకపోవు. కొజావల్ లీవు పూర్తి కావచ్చి వుండొచ్చు. ఇవాళ్టిక్షను దరిదాపుల్లో వుండొచ్చు. పరీక్షా పేపర్లు దిద్దవలసి రావచ్చు. వీటి సంగతలా వుండగా యింట్లో శ్రీమతికో, బిడ్డలకో ఆరోగ్యం తిన్నగా లేకపోవచ్చు. కాని అక్కయ్యకి అభిప్రాయం ప్రకారం యివన్నీ చింటి పాటలు. ఆమె ప్రేమ బాసంబాయుడే మహోజ్జ్వలకంఠంపోరాటం!

అక్కయ్యతో వచ్చిన చిక్కల్లా యిదే! ఆమె [illegible] న్ని రెండు వైపులుండే [illegible] చూడదు. ఒకవైపునుంచే చూస్తుంది. చూచి నప్పుడు తనకు కనిపించిన దృశ్యమే సత్య మని భావిస్తుంది.

ఇక బావగారి సంగతి సరేసరి! గంజాయి మత్తులో బావాజీ ఒకటి గాదు, ఆయనొకటి గాదు. బుద్ధిలో మెల్లగా యించుమించు స్థూలంగా పరిణమించిన ఆయన బుర్రలో వుద్యోగానికి సంబంధించిన విషయాలు మాత్రం లీలగా కదిలిపోతుంటాయి. ఆయన పదునువానకు పదరడు. పదిరితే, అయిగా నిమిషాలపాటు మన మనిషి కాడు. మెరుపులు, వురుములు, పిడుగులూ, జడివాన, ఝంఝూమారుతమూ, జరక్కీ ఉక్కపట్లో వుంటాను! పది నిమిషాల తర్వాత మళ్ళీ మామూలే— నిర్మల నిర్వికార నిరంజన స్వరూపం!

ఆ కుటుంబంలోని వ్యక్తులు ముగ్గురు. అక్కయ్యా, బావగారూ పోనూ మూడో వాడు గోపి. వాడు కుల ముద్ధరించడానికి తనొక్కడే చాలుననీ, తనవెనుక తమ్ముళ్ళూ చెల్లెళ్ళూ అనవసరమని దేవుడి దగ్గర వరం కోరివచ్చాడు. బాగా సంపాదించి పెట్టే తండ్రీ, ఆసంపాదనను తన కోసమే పొదుపు చేసిపెట్టే తల్లీ, పుస్తకాలు చదివి పరీక్షల్లో కృతార్థుడు కావడానికి కావలసిన తెలివి తేటలు–యివన్నీ ఆ వరానికి అనుబంధంగా వాడడిగి తెచ్చుకున్న చిన్న వరాలు! ఏ విధంగా చూచినా గోపిది కారులో షికారు లాంటి జీవితం. కాకపోతే తారు రోడ్డుపైన కారులో షికారు బయల్దేరిన వాడికి రోడ్డు కిరువైపులా వున్న దృశ్యాలు తప్పితే మిగిలిన ప్రపంచం కనిపించదు. గోపీలో ఈ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. వాడు అయిదు నుంచి పదిహేనేళ్ళ దాకా కాన్వెంటులో చదువుకున్నాడు. ఆపైన హాస్టల్లోవుండి కాలేజీలో చదువుకుంటున్నాడు. అయిదడుగులా ఎనిమిదంగుళాల బక్కపలచటి మనిషి. బాగా భోజనం చేసినప్పుడుకూడా నూరు పౌన్లకు మించడు. కానీ ఈవయసుకే వాడు చదువుకున్న వాటి నన్నింటినీ ఒక చోట రాశిపోస్తే ఓ వాగను పుస్తకాలైనా వుంటాయి. విపరీతంగా పుస్తకాలు చదవకూడదన్నది గాదు నా అభిప్రాయం. లోకజ్ఞానంలేని గోపీని కేవలం పుస్తకపరిజ్ఞానం ఎక్కడికి తీసుకెళ్ళి వదిలి పెడుతుందన్నదే నా అనుమానం!

"సాయంకాలం వూరికి వెళ్తున్నాను జానకీ! రెండు మూడు రోజుల్లో తిరిగొచ్చేస్తాను..." అంటూ మెల్లగా వుపక్రమించాను.

"వెళ్ళండి, వెళ్ళండి. మీ అక్కయ్య జాబు వ్రాయడమూనా, మీరు వెళ్ళక పోవడమూనా!" అంది జానకి.

"పోనీ, నువ్వూ వస్తావా జానకీ! అందరమూ కలిసి వెళ్ళొచ్చేద్దాం" అన్నాను.

"ఎందుకూ! నన్ను రమ్మని వ్రాయలేదుగా!"

"వ్రాయకపోతే వెళ్ళకూడదన్న షరతేముంది జానకీ!"

"అప్పటికీ వ్రాయకపోయినా వెళ్ళొచ్చు నన్న షరతొకటి వున్నట్టు! ఏమండోయ్, ఉన్నంతలో నా చేటు మాటూ వుంటుందని మీ అక్కయ్యగారితో మనవి చెయ్యండి. రమ్మనక పోతే వెళ్ళము. పొమ్మనే దాకా వుండము. మర్యాదిస్తే పుచ్చుకుంటాం. లేకపోతే వీహూ మాహూంపోష్టుదరదంటాం.

"టాంటాం. అమ్మ యిలా గంటోందని నువ్వు అత్తయ్యదగ్గర టాంటాం వేసేయాలి నాన్నా..." అంది శారద.

"వేయనీ. వేస్తే మనకేమైనా భయమా శారదా!"

"ఎందుకోగానీ, అత్తయ్యపైన నీకు కసిగా వున్నట్టుందే అమ్మా..." ఆలోచిస్తు అంది శారద.

"అవునే శారదా! ఎంత తనవైపుకే త్రవ్వుకోవడమంటే ఏమిటో ఇదే!"

"నిజమే జానకీ! నిజమాడితే నిష్ఠూరమంటే ఏమిటో ఇదే!"

రాబోతున్న నవ్వును బలవంతంగా ఆపుకుంటూ ముఖం మరోవైపు త్రిప్పుకున్నాను. శారద తలవంచుకుని హోంవర్కు చేసుకోసాగింది. జానకి మాత్రం ముఖం చిన్నబుచ్చుకుని చరచరా గదిలోపలికి వెళ్ళిపోయింది.

* * *


రాత్రి తొమ్మిదిగంటలకు రైలు దిగే సరికి మందహాసాలంకృతమైన ముఖారవిందంతో ప్లాటుఫారంపైన ప్రత్యక్షమయ్యాడు గోపి.


"బాగున్నావట్రా గోపీ!" అంటూ పరామర్శించాను.

"ఇంతకంటే బాగా వుండాలనే నా ప్రయత్నం మామయ్యా! కాఫీ మానేశాను ఓవల్టిన్ పుచ్చుకుంటున్నాను. భోజనానంతరం పళ్లుతినడం తప్పనిసరి! కానీ ఎంత చేసినా యిలాగే వున్నాను. బరువులో తేడా లేదు. పొడుగుమాత్రం ఒకటి రెండంగుళాలు పెరిగాను..." అన్నాడు గోపి.

"నీ ఆరోగ్యానికి నీ చదువే ప్రతిబంధకంరా గోపీ! నన్నడిగితే నువ్వు రెండేళ్ళపాటు చదువు మానేయడం మంచిది" అన్నాను.

"మెల్లగా చెబుతున్నావా మామయ్యా ఆ మాట! నేను బుద్ధితెలిసినప్పటినుంచి చదువుతూనే వున్నాను. ఇంకో ఎన్నాళ్లు చదవాలో తెలియడంలేదు. ఆమాటకొస్తే





అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుపపెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశపు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

ఆంధ్ర సేఫ్ కంపెని,

షోరూము:	వర్క్‌షాపు:
సరస్వతిటాకీస్ రోడ్, విజయవాడ-1.	మునిసిపల్ ఆఫీసురోడ్, విజయవాడ-1.

బ్రాంచి: ప్రకాశంరోడ్ - విజయవాడ-2.
మెయిన్‌రోడ్, చీరాల.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణములలో సేల్సుఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి.

అక్కయ్య అంతరంగం

పుస్తకం చేతిలో లేకుండా అయిదునిమిషాలు పూరికే కూర్చోడం నా చేతగాదు..." అన్నాడు గోపీ బుక్‌స్టాల్లో కొనుక్కున్న కొత్తపుస్తకాన్ని పాంటుజేబులో దాచేయడానికి ప్రయత్నిస్తూ.

"నువ్వు 'పాత్రమునగాక ప్రకృతిలో పుటలువిప్పి' చదవడం నేర్చుకోవాలిరా గోపీ! అందాకా ఈ పుస్తకాల బెడద నిన్ను వదలిపెట్టదు" అన్నాను.

గోపీ రిక్షాను పిలిచాడు. ఎక్కి కూర్చోగానే రిక్షా కదిలింది. కదిలిన రిక్షాతోపాటు గోపీ వాగ్ఝరి కూడా ముందుకురికింది. ఓ కాలేజి లెక్చరరు. కోటుజేబులో పోసుకొచ్చి బఠాణీలు తినేవైనమూ, ఒకానొక ప్రొఫెసరు నల్లబల్లదగ్గర నిలబడి వ్రాయడానికి చాక్‌పీసుకు బదులుగా సిగరెట్టు పైకి తీసుకున్న విచిత్రోదంతమూ, లేబరెటరీలో సంఘటించిన ప్రేలుడుకు అదిరిపడి ఓ అమ్మాయి అబ్బాయిని కౌగిలించుకున్న ప్రణయ సన్నివేశము-యిత్యాది వృత్తాంతాలను గురించి చెప్పుకపోతున్నాడు గోపీ.

ఇల్లు చేరువకు వస్తోంది.

"నిల్చున్నపాళంగా నన్నిలా రమ్మని జాబువ్రాయడంలో మీ అమ్మగారి ఆంతర్యమేమిటో నీకు తెలియదా గోపీ?" అన్నాను.

"అబ్బే, నాకేం తెలుసు మామయ్యా! సస్పెన్సు మెయిన్‌టెయిన్ చేయడంలో అమ్మకు అమ్మే సాటి..." అన్నాడు గోపీ.

రిక్షా యింటిముంగిట తోటలో ఆగింది. అక్కా, బావా దేవియుం దేవరలాగా గృహప్రాంగణంలోనే ఎదురయ్యారు.

"కులాసాయేనా కులపతీ!" బావగారు పలకరింపుతో కలిపి చిరునవ్వు చిలకరించారు.

వేడినీళ్ళ స్నానమూ, వేడి వేడిగా భోజనమూ ముగిసిన తర్వాత అక్కయ్య నన్ను వరాండాలోకి తీసుకెళ్ళింది. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్న తర్వాత "నువ్వు వేణుమాధవరావుగారిని ఎరుగుదువా గోపీ" అంటూ హఠాత్తుగా అసలు విషయంలోకి వచ్చేసింది.

"ఇంజనీరు వేణుమాధవరావుగారి నేనా అక్కయ్యా! తెలియకేం! ఆయనకూ మనకూ ఏదో దూరపు బంధుత్వంగూడా వుండాలికదూ..." అన్నాను.

"దూరపు బంధుత్వమేమిటికి? రాకపోకలు మానేశాం గనుక దగ్గరబంధువులు గూడా దూరపువాళ్ళుగా కనిపిస్తున్నారు. ఆయన స్వయానా




లైటు
విషయం
లోభత్వం కూడదు...

ఫిలిప్స్ అర్జెంటా

వాడి వివేక
వంతులు కండి

వంటిల్లు చీకటి చీకటిగా వుంటే "వంటచేయడం ఎట్లాగో" చెప్పడం చాలా కష్టం. వండే పదార్థాలు సరిగా వచ్చేలా చూడాలి. అందుకే మీ వంటింట్లో ఫిలిప్స్ 'అర్జెంటా' లాంపును అమర్చుకోండి.

ఇప్పుడు 150 వాట్లు లభిస్తోంది.



ఫిలిప్స్ అర్జెంటా

మిరుమిట్లు గొల్పని ప్రకాశవంతమగు కాంతినిచ్చు లాంపులు

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

P 3629

మీ బావగారి పెదతండ్రికి అల్లుడు. ఇటు మన తాతగారూ, మాధవరావుగారి నాన్నగారు పెత్తల్లి పిన్నతల్లి బిడ్డలు. ఇప్పుడు చెప్పొచ్చిందేమిటంటే ఆ వేణు మాధవరావుగారి రెండో కూతురికి ఎల్లుండి తెల్లవారుజామున పెళ్ళి. ఆ పెళ్ళికి నువ్వు వెళ్ళి రావాలి..."

"ఇది మరీ బాగుందక్కయ్యా! కనీసం ఆ పెళ్ళి సంగతైనా నాకు తెలియదు. ఆ పిలువని పేరంటానికి వెళ్ళడానికేనా నాకీ తంగిలాంటి పిలుపు..." అంటూ తెల్లబోయాను

"నువ్వు నీ పనికోసం వెళ్తున్నావు. ఆ పెళ్ళికోసం కాదు..."

"అంటే?"

ఆ వేణు మాధవరావుగారికి యింకా ఓ పెళ్ళికావలసిన కుమార్తె వుంది..."

'వుండొచ్చు. ఉంటుందికూడా..."

"మధ్యలో అడ్డు తగలొద్దు చలపతీ! తీరా చెప్పేదంతా విను, సదరు వేణు మాధవరావుగారి తమ్ముడు భుజంగరావుగారింట్లో గిరిజ, వనజ అని యిద్దరు పెళ్ళి కావలిసిన అమ్మాయిలున్నారు..."

"హారేరాం! ఇవేనా అక్కయ్యా నువ్వు నేరులో చెప్పదలచుకన్న వివరాలు?"

ఇంకా వున్నాయి! ఆ భుజంగరావుగారి తోడల్లుడొకాయనవున్నాడు, ఆదిశేషయ్యగారని! ఆ ఆదిశేషయ్యగారికి కూడా పెళ్ళికి సిద్ధంగా వున్న కూతుళ్ళొకరిద్దరున్నారు. కాని వాళ్ళందరూ ఆ విధంగా వారివారి తల్లిదండ్రులకు కూతుళ్ళైవుండడం కాదు విశేషం. అందరూ ఈ పెళ్ళికొకచోట చేరబోతున్నారు చూచావూ, అది విశేషం!"

"ఈ విశేషాన్ని మరికొంచెం విశ్లేషించి చెప్పలేవా అక్కయ్యా!"

"వెళ్తున్నవాడివి నువ్వక్కడ కాస్త మెలకువగా వుండి ఆ అయిదారుగురు అమ్మాయిల్లోనూ మన గోపీకి నచ్చే పిల్ల ఎవరో కనిపెట్టాలి..."

"కాని గోపీ ఎక్కడుంటాడక్కయ్యా?"

"ఎక్కడుంటాడు! వాడూ నీతో బాటే పెళ్ళికొస్తున్నాడు..."

"ఐతే ఇదంతా పెళ్ళిచూపుల తతంగమన్నమాట!"

"ఒకవిధంగా పెళ్ళిచూపులే అనుకో! కానీ ఇందులో సౌకర్యాలు చాలా వున్నాయి. ఒక్కొక్క వూరికె వెళ్ళి ఒక్కొక్క అమ్మాయిని చూడ్డానికి మొదలెడితే ఈ మూడు వాళ్ళకూ తిరిగిరావడానికి ఎంత లేదన్నా పదిరోజుల విరామం కావలసొస్తుంది. తీరా వెళ్ళి చూచినతర్వాత ఆ చూచిన అమ్మాయి నచ్చలేదని చెప్పవలసివస్తే ఎదుటివాళ్ళకు ఆశాభంగం కలుగుతుంది. ఎందుకొచ్చిన బెడద! మొదట పిల్ల మనకు నచ్చితే అటు వాత ఆ పెళ్ళిచూపుల ఆనవాయితీ కూడా జరిగిందంటే జరిగిందనుకుని, పెళ్ళికి ముహూర్తం పెట్టుకోవచ్చు..."

"ఐతే గోపీ పెళ్ళి సమీపభవిష్యత్తులో నే వుందంటావా అక్కయ్యా?"

'అవున్రా తమ్ముడూ! అవును. పిల్లలు నోరు తెరిచి అడగరు. కాని వాళ్ళపట్ల మన బాధ్యతల్ని సక్రమంగా, సకాలంలో నిర్వర్తించవలసిన కర్తవ్యం మనపైన వుంది..." అంది గంభీరంగా అక్కయ్య.

తాంబూలం నములుతూ మేడపైకివెళ్ళాను. గోపీ వాలుకుర్చీలో పడుకుని ఒకటి రెండు గంటలకు ముసుపు తను స్టేషనులో కొనుక్కున్న "మోహం" నవలలో అయిదో ప్రకరణం చదువుతున్నాడు.

"నీకు మీఅమ్మ పెళ్ళి చేయబోతోందిరా గోపీ" అన్నాను. వాడిని హఠాత్తుగా వుక్కిరి బిక్కిరి చేయాలనుకుంటూ!

"అలాగా మామయ్యా! ఇలాంటిదేదో జరగొచ్చునని నేనూ అనుమానిస్తూనే వున్నాను..." అన్నాడు ముభావంగా గోపీ.

"ఐతే నీ పెళ్ళిని గురించి నియిష్టాయిష్టాల ప్రసక్తి ఏమీ లేదన్నమాట!"

"ఇష్టంలేకపోయినా తప్పించుకోడానికి వీల్లేనిబంధాల్లో పెళ్ళిఒకటికదా మామయ్యా నీకు తెలియందేముంది?" అంటూ గోపీ నా ముంగాళ్ళకే బంధం వేసేశాడు!


* * *

పెళ్ళి అన్న పేరుతో కొట్టి కోలాహలం చేసేస్తున్నారు వేణు మాధవరావుగారు. వీధి పొడుగునా పందిరి వేయించారు. గుంజ గుంజకూ మెర్క్యురీ దీపం పెట్టించారు. పువ్వులతో పల్లకీ జోడించారు. దక్షిణాది నుంచి బ్యాండుమేళం రప్పించారు.

"ఇదేమిటి మామయ్యా! ఇక్కడ మాయా బజారుకోసం సెట్టువేశారేమిటి?" అంటూ విస్తుపోయాడు గోపీ.

పచ్చనికొబ్బరి మట్టల సువాసన వ్యాపిస్తూ పందిరి క్రిందనుంచీ, పెళ్ళి విడిదిలోకి వెళ్ళేసరికి చేమంతి పువ్వుల పరిమళం ఎదురై వచ్చి బరాబరులు పలికింది. కన్నెపడుచులు కొందరు జడలల్లుకుంటున్నారు. ముత్తయిదువులు కొందరు కంబాల చాటున నిల్చుని తమ తమ మగవాళ్ళకోసం నిరీక్షిస్తున్నారు. తల్లుల కొంగుల్ని పట్టి లాగుతూ పసిపిల్లలు కొందరు తమ కేదో కావాలని గోలపెడుతున్నారు.

"మనం డాబాపైకి వెళ్దామా మామయ్యా!" అన్నాడు గోపీ.



కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి

రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!



ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే

కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందనీ, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమనీ, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు, నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.


కాల్గేట్‌నుంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకుపెళ్ళి, అక్కడ కుళ్ళిపోయి ఉండే ఆహార పదార్థాల నలుసులను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడిపోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకొవడమంటే పిల్లలకు చాలా సరదా; ఎందుకంటే దానినుంచి వచ్చి చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ......ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది!

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే.

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



తెల్లని పళ్ళకోసం, నోటి పరిశుభ్రత కోసం.... ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

★ అక్కయ్యా అంతరంగం ★

డాబా పైనగూడా అలజడి తక్కువగా లేదు. కానైతే సందడిలో అక్కడికీ యిక్కడికీ వైవిధ్యంమాత్రం కనిపించింది. ఒవైపున పేకాట రసవత్తరంగా సాగిపోతోంది. మరో వైపున సిసింద్రీల్లాంటి కుర్రాళ్లు కొందరు బొంగుతో పక్కెగిసి 'చెడుగుడు' మొదలెట్టేశారు. ఇంకో వైపున భారీఎత్తున రాజకీయాలపైన చర్చలు కొనసాగుతున్నాయి. ఇంత గలభా చాలదన్నట్లు నల్లగా, కుదిమట్టంగా వున్న ఓనడిప్రాయపు పెద్దమనిషి ఏకాంత ప్రదేశంలో ప్రకృతి సౌందర్యాన్ని చూచి పులకించిపోయి అప్రయత్నంగా గొంతువిప్పి పాడుకుంటున్న గాయకుడిలా పిట్టగోడకు చేరగిలబడి తారస్థాయిలో రాగాలాపన సాగించేస్తున్నాడు.

“మాచావా మామయ్యా! ఇంతమందిలోనూ మనకు సొసైటీ అంటూ ఒకటి లేకపోయింది” అన్నాడు గోపీ.

'మనకు' అని నన్నుగూడా కలుపుకోకు గోపీ. నువ్వు కుర్చీలోనైతేగానీ కూర్చోలేవు. తెలిసినవాడొకడు వచ్చి తెలియనివాడిని పరిచయం చేసిపెట్టేదాకా, అతడితో మాటలు కలుపుకోలేవు. పోనీ, మాట్లాడకుండా ఒకచోట పడుకోగలవంటేనా, అందుకైనా నీకు ప్రత్యేకంగా ఒకగది కావాలి. పైగా ఒక పడక కావాలి. నీకు నీ హాస్టలుగదిలోనూ, స్వంత యింటిలోనూ వున్న సదుపాయాలన్నీ ఈ పెళ్ళివిడిదిలో ఎలా సమకూరగలవు చెప్పు...” అంటూ మావాడిని సముదాయించడానికి పూనుకున్నాను.

“ఐతే నేను సొసైటీకి అనర్హుడినంటావా మామయ్యా?” దిగులు పడిపోతూ అడిగాడు గోపీ.

చెప్పగూడదుగానీ పిల్లిని చంకనపెట్టుకుని పెళ్ళికి వెళ్ళినట్టయింది నా పని! పెళ్ళిళ్ళలో వేళకు సరిగ్గా భోజనాలు వడ్డించడం అరుదు. ఎనిమిదిన్నరకు పైగా తొమ్మిదిన్నరలోగా గోపీ చేతిగడియారాన్ని వందసార్లయినా చూచివుంటాడు. ఆతగాడినైతే నాకు ఆకలో ఆకలి అంటూ నోరె విడిచేశాడు. ఎలాగైతేనేం. పదికొట్టగానే భోజనాలకుపిలిచారు. అందాకా అన్నమో రామచంద్రా అంటూ బిట్టవాపోయిన గోపీ ఒక మైసూరు పాకులో సగం మాత్రం తిని, నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని రెండులోటాల మంచినీళ్ళుత్రాగి అంతటితో ఆకుమడతపెట్టి బంతిలో ఆదరాబాదరాగా ఖాద్యపదార్థాలను మటుమాయం చేస్తున్న వాళ్ళకేసి ఆశ్చర్యంగా చూడసాగాడు. భోజనం ముగిసింది గనుక కాసేపు నిశ్చింతగా వుండవచ్చు ననుకున్నానుగానీ, ఆ ఆశగూడా అడియాసే అయింది. చేయి కడుక్కోగానే తనకోక ఖాళీజాగా చూపించమన్నాడు గోపీ. పడక లేకపోయినా పరవాలేదులెమ్మన్నాడు. ఓ ముసలాయనను బ్రతిమాలుకుని, కూర్చున్న చోటునుంచీ ఆయనను లేపి ఓ చిన్న అరుగు ఖాళీ చేయించాను. నిద్రచో ఒరుగదు కావాలి! పడుకున్న అయిదునిమిషాలకే గోపి నిద్రాపరవశుడై పోయాడు.

ఆ అమూల్యక్షణాన్ని వృధాపోనివ్వకుండా నేను పెళ్లివారితో కలిసిపోయాను. పీటలపైన వధూవరులకు నలుగులు జరుగుతుండగా, కాబోయే పెళ్ళికూతుళ్ళెవరో ఆరాతీశాను. వాళ్ళ వాళ్ళ విద్యాయోగ్యతలేలాటివో వాకబుచేశాను. మొదట తల్లిదండ్రుల గుణగణాలెలాంటివో కూపీతీసి, పందిరిక్రింద తిరుగుతున్న అమ్మాయిల హావభావాలనుబట్టి వాళ్ళ గుణగణాలను ఎంతవరకూ పుణికిపుచ్చుకున్నారో వూహించడానికి ప్రయత్నించాను. గంట రెండు కావస్తోంది. వధూవరులు స్నానాలకు లేచారు. బంధువులందరూ ఒకనిద్రపోయి లేవడానికి వీలుగా ఎక్కడివాళ్ళక్కడే మేనువాల్చేశారు.

తెల్లవారుజామున మేళం మ్రోగగానే గోపి లేచి కూర్చున్నాడు. పెరట్లోకి తీసుకెళ్ళి ముఖం కడిగించి, వంట బ్రాహ్మణ్ణి మాలీసుచేసి ఒకకప్పు కాఫీ పుట్టించి మావాడిని మళ్ళీ మామూలు మనిషిగా చేయగలిగాను. పందిరిలోకి వచ్చేసరికి పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు.

“కాస్తా దగ్గరగాకూర్చుని పెళ్లంతా సాంగోపాంగంగా చూడాలి మామయ్యా” అంటూ తన వుబలాటాన్ని వెలిబుచ్చాడు గోపీ.

“దానికేం గోపీ! అందరికంటే ముందుగా పెళ్ళిపీటపైన్నే కూర్చోవచ్చు. కానీ అంగకు మొట్టమొదట గంతకుతగిన బొంతను ఎన్నుకోవాలి. అదిగో, పెళ్ళికూతురికి కుడివైపున పావడాపైన ఓనీ వేసుకుని నిల్చుంది చూడు, ఆమెగారే సంధ్య! వేణు మాధవరావుగారి మూడోకూతురు...” అన్నాను.

“అలాగా మామయ్యా! ఆవిడేనా సంధ్య? వేణు మాధవరావుగారి మూడోకూతురు!” చేజారిపోయిన పెన్నిధి హఠాత్తుగా చేతికి దొరికినంత సంభ్రమాన్ని ప్రకటించాడు గోపీ!

“అదేమిటి గోపీ! నువ్వీ సంధ్య అన్న అమ్మాయిని గురించి యింతకుముందే విన్నావేమిటి?”

“అబ్బే, అదిగాదు మామయ్యా! నువ్వీ అమ్మాయినిగురించి యింతగొప్పగా చెబుతుంటే నేనామాత్రం వుత్సాహమైనా కనబరచకపోతే ఏంబాగుంటుంది?” అన్నాడు నెమ్మదిగా గోపీ.

నాకో సందేహం కలిగింది. వీడు గానీ నన్ను ఏడిపించాలనుకోవడంలేదుగదా! దీన్నేమనుకోవాలి? అభినయమా, లేక అమాయకత్వమా?

వాడి ధోరణి సంగతలావుంచి నాపాటుకు నేను చెప్పుకపోసాగాను. “అమ్మాయి స్కూలుఫైనలుపాసై పియుసి చదువుతోంది. చక్కగా పాడుతుంది. నిక్కచ్చిగా మాట్లాడేస్తుంది. ఇంకో ముఖ్య విషయంరా గోపీ! విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది. ఈ అమ్మాయట, రనింగ్ రేసులో వాళ్ళ కాలేజీకంతా ఫస్టుగా వచ్చి ఓ వెండికప్పు సంపాదించిందట!”

ఉన్నట్టుండి ఆలోచనలో పడిపోయినట్టు కనిపించాడు గోపి. ఒకటి రెండు సార్లు కదిపిన తర్వాత భావపారవశ్యంలోనుంచి తేరుకున్నట్టు “మరేంలేదు మామయ్యా! ఓ కల్పన జ్ఞప్తికి వచ్చింది. చీకటిలాంటి కృష్ణుడు సంధ్యాసుందరిలాంటి రాధను వెన్నంటి తరుముతుంటాడట! ఎంత వేగంగా పరుగెత్తినా రాధ చివరకు కృష్ణుడికి దొరికిపోక తప్పదట! ఆతరువాతేముంది? వెన్నెల్లాంటి వాళ్ళ ప్రణయం లోకమంతటా వ్యాపిస్తుందట! మరి యిక్కడేమో, ఈ సంధ్య కూడా కాలికొద్దీ పరుగెత్తగలదని చెబుతున్నావు. ఈమెను కట్టుకున్న మానవుడు ఆ వేగాన్ని అందుకోలేకపోతే ఏం కావాలి?”

నిర్వచనం

శిష్యః 'నిర్వచనం అంటే ఏమిటి మేష్టారూ? అర్థమా-తాత్పర్యమా?'

గురుః ఏమా ప్రశ్న- ఏమా కథ?

శిష్యః నిర్వచనానికి నిర్వచనం దయచేయండి.


గురుః నిర్వచనం అంటే అర్థమూ కాదు. తాత్పర్యమూ కాదు. వచన రహితం అన్నమాట. పూర్తి పద్య కావ్యానికి వర్తిస్తుంది.

శిష్యః కాబట్టి నిర్వచనం అంటే పద్యమో- పాటో, ఆబాపతు కావ్యమో నన్నమాట.

PAKCO ప్యాకో స్లో-స్పీడ్, కోలు స్టారింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178 79 బ్రాడ్వే, మద్రాసు-1




పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యాప్తును గురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశిగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

మీరు తెలుసుకోవటం మంచిది



దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడా, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి. యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 33, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీరు కూడా ఒక పుస్తకం వెంటనే వి. పి. ద్వారా పంపబడును.

అక్కయ్య అంతరంగం

గడ్డు ప్రశ్నే మరి! ఎలాగైనా మావాడి తెలివితేటలు గొప్పవి. అవి సంకోచాలను సృష్టిస్తాయి. సమస్యను పరిష్కరించవు!

"పోనీ, యింకొక అమ్మాయిని చూపించలేవా మామయ్యా!" అన్నాడు గోపీ దాదాపుగా నన్ను బుజ్జగిస్తున్న వాక్యంతో.

"ఎందుకు చూపించలేను! అదిగో, ఆ ముసలావిడకు దగ్గరగా కూర్చుంది చూడు. తెల్లటి చీర, నిడుపాటి జడ, దీపంలాంటి బొట్టు—ఆ అమ్మాయి పేరు గిరిజ. భుజంగరావుగారి పెద్ద కూతురు......"

"మోకాళ్ళకు ముఖం ఆనించుకుని చెంపకు చేయి జేసగా వున్న కళ్ళతో సభా తెరలను చూస్తున్న అమ్మాయేనా మామయ్యా?"

"ఆమెలో కూడా ఏదైనా వంక కని పెట్టాలనుకుంటున్నావేమిట్రా గోపీ!" అంటూ అనుమానంగా వాడివైపు చూచాను.

"వంకకోసం కాదు మామయ్యా! భుజంగరావుగారి అమ్మాయని చెప్పావు కొట్టి పరిపోయిందిగానీ, లేకుంటే నేనామెను చలువరాతితో చెక్కిన శిల్పమనుకు నేవాణ్ణి! ముఖ్యంగా ఆకళ్ళు మామయ్యా! 'కాటుక కళ్ళలోన ఆలోచన లేమి లేవా రిణాలోచని' అన్న భావానికి రూపకల్పన లేదూ?"

"ఉందో లేదో చెప్పలేనుగానీ, నేను చెప్పగలిగిన విషయమొకటేరా గోపీ! భుజంగరావుగారికి ముగ్గురు కూతుళ్ళు కొడుకులు లేరు. లక్షరూపాయల ఆస్తి లక్షణంగా వున్న అమ్మాయి ఆతరువాత నీయిష్టం..."

గోపీ కాసేపు మౌనంగావుండిపోయాడు. కాని ఆ మౌనన్ని అర్థాంగీకారమనకో డానికి గూడా వీల్లేకపోయింది. ఎందుకంటే వాడి చూపులిప్పుడు చలువరాతి శిల్పంలాంటి అమ్మాయిపైన లేవు. అవిప్పుడు జరీఅంచు వచ్చిన నీలిరంగుచీరకట్టుకుని నడుముకు బంగారు వడ్డాణం బిగించి, జడనిండా పువ్వులు పెట్టుకుని విలాసంగా కుంచ కుని నిల్చున్న ఆ అమ్మాయి చుట్టూ తి ర గ్గాడుతున్నాయి

"ఆ అమ్మాయి పేరు ఇంద్రాణి అన్నాను.

గోపీ వులికిపడినట్లు కనిపించాడు. వెంటనే ఆతొట్రుబాటును సవరించుకోవలచిన వాడిలా "రంగారోగాణా చేయబోతున్న వర్తకలా కనిపించడం లేదా మామయ్యా!" అన్నాడు.

"లేదంటే కళ్ళు పోతాయిట్రా గోపీ! ఆమె

అది శేషయ్యగారమ్మాయి. హైస్కూల్లో చదువుకుంటోంది. చదువుకంటే లలిత కళలంటే చాలా యిష్టం. అందులోనూ నాట్యమంటే చాలు, నిద్రాహారాలు మానేస్తుంది."

ఏదో ఆంతరంగికమైన అభిప్రాయం చెప్పబోతున్నవాడిలా దగ్గరికి జరిగి కూర్చున్నాడు గోపి. "పట్నంలో ఒకాయనున్నాడు మామయ్యా! పామిస్ట్రీలో నిధి! ఆయన ఏమన్నాడో తెలుసా! నా చేతిని చూచి నీ పెళ్ళాం నర్తకిగా పెద్ద పేరు సంపాదిస్తుంది అలా జరక్కపోతే నా సాముద్రిక శాస్త్రం కాల్చేస్తానన్నాడు..."

నాకు నవ్వాలో ఏడవాలో తోచింది కాదు. నేను వారికి వరుసగా ముగ్గురమ్మాయిల్నీ చూపించాను. వారిలో ఏ ఒక్కరి పట్లా వాడు స్పష్టంగా సుముఖతనో, విముఖతనో కనబరచిన సూచనలు లేవు అక్కయ్య వాన్ని గొప్ప కుశాగ్రబుద్ధిగా భావించింది. ఏంలాభం! నేనే కుర్రకుంక యింగిత మేమిటో కనిపెట్టలేకపోయాను.

ఈ నా అసమర్థతను అక్కయ్య దగ్గర దాచిపెట్టుకోవలసిన అవసరమేమీ నాకు కనిపించలేదు. ఆమెగారి కుమారుడి మనస్తత్వం నాకు బొత్తిగా అర్థం కాలేదని వీలైనంత స్పష్టంగా నా అభిప్రాయాన్ని వెల్లడించుకున్నాను.

అక్కయ్య కెందుకో చెప్పరానంత కోపం వచ్చింది. ఆమె రుసరుసలాడుతూ "మీరు మామా అల్లుడూ కలిసి ఏదో గూడుపుఠాణీ చేస్తున్నారల్లే వుంది" అంటూ విసవిసనడిచి పోయింది.

ఇందులో గూడు పుఠాణి ఏమిటో ఆ దైవానికే తెలియాలి! నామట్టుకు నాకు అదొక అర్థంపర్థం లేనిమాటలా గోచరించింది.

స్వాగతమివ్వడానికి వచ్చినట్లే సాగనంపడానికి గూడ గోపి స్టేషనుదాకా వచ్చాడు. నేను రైల్లో కూర్చున్నాను. వాడు ప్లాట్‌ఫారంపైన నిల్చున్నాడు.

చివరిప్రయత్నం ఒకటి చేయడంలో తప్పేమీ వుండదనిపించింది. "ఐతే ఆ ముగ్గురమ్మాయిల్లో నీకొక్కరూ గూడా నచ్చలేదట్రా గోపీ" అంటూ నిలదీసి అడిగాను.

గోపి నా అమాయికతకు జాలిపడుతున్నవాడిలా వెకిలిగా నవ్వేశాడు. "నీకు చెప్పని రహస్యమేముంది మామయ్యా! తన మాట లేకుండా నా అంతట నేనే పెళ్ళి ప్రయత్నాలకు పూనుకున్నానని తెలిస్తే అమ్మ మండిపడుతుందని నాకు తెలుసు...ఆ అమ్మాయి మా కాలేజిలోనే చదువుకుంటోంది. పేరు రజని. చాలామంచిది! సంధ్యలా చక్కగా పాడుతుంది. గిరిజకున్నట్టే ఆస్తిపాస్తులున్నాయి. ఇంద్రాణీకిమల్లే నాట్యం గూడా చేస్తుంది..."

ఇంతలో రైలు కదిలింది. వెలవెల

బంధుప్రీతి

'ఉమ్మడి సంసారాలు గుమ్మడికాయలు. నిలవ ఉన్నకొద్దీ లోపల్నించి కుళ్ళుకొచ్చి భళ్ళున బుగిలి పగిలిపోవడం ఖాయం. అందుకనే ఇప్పటి కయినా కళ్ళు తెరచి విడిపోండని చెప్తోంట' అన్నాడు ఒక (రా) బంధువు నలుగురు బంధువుల్లోను కూర్చుని.

ఈ సలహాకు అంతా ఆశ్చర్యపోయారు.

'నేను కరుగ్గా మాట్లాడతాను—నా మాటలు పరశువులు. బంధుప్రీతికొద్దీ నేను నిర్మొహమాటంగానే చెబుతాను' అన్నాడు మళ్ళీ సదరు వ్యక్తి.

అంతట అతని ఆంతర్యం కనిపెట్టిన ఒకాయన ఇలా అని ఊరుకున్నాడు.

"మావగారూ మీ మాటలు పరశువులయినమాట నిజం. మీరు పరశురామునంతటివారు నిజం. మీ బంధుప్రీతి పరశురామప్రీతి అన్నమాట కూడ మహానిజం." ★

పోతున్న నా ముఖాన్ని చూచి గోపి లోలోపలే నవ్వుకున్నాడేమో నాకు తెలియదు. ఇంత త్వరగా గోపీ యిలా ప్రయోజకుడు కాగలడని నేను కలలోనైనా అనుకోలేదు. ఇందుకే కావచ్చు వసంతం రాగానే కోయిల కోయిలగా బయటపడి పోతుంటుందని చెబుతారు పెద్దలు!

* * *

ఒకటి రెండు మాసాలు గడచిపోయాయి. పరీక్షలు దగ్గరలోనే వున్నాయి గనుక బాగా చదువుకోవాలని చెప్పి సెలవులు పూర్తిగాక మునుపే గోపీ కాలేజికి వెళ్ళిపోయినట్టు అక్కయ్య జాబు వ్రాసింది. ఈ 'బాగా చదువుకోడా'నికి ప్రణయానికి సంబంధించిన పరిభాషలో అర్థమేమిటో గోపీనడిగి తెలుసుకోవాలనుకున్నాను. కానీ యిలాంటి విషయాలు తెలిసినా, తెలియనట్టు వూరుకోడం మంచిదనిపించింది. అది మన పెద్దరికానికి ఆరోగ్యకరమైన పద్ధతి!

ఒకరోజు వుదయం మార్కెట్టుకు వెళ్ళి తిరిగి వచ్చాను. బావ వ్రాసిన వుత్తరం అంటూ శారద నా చేతికో కవరందించింది.

ఎప్పుడైనా గాలి మళ్ళినప్పుడు ముచ్చటగా మూడు ముక్కలు గిలికి ఓ కార్డు పోస్టు చేయడం గోపీ వాడుక. అలాంటి వాడిచేత ఈ పాటి పొడుగైన వుత్తరం వ్రాయించగలిగిన పరిస్థితు లెలాంటివై వుండవచ్చునన్న విస్మయంతోనే కవరు చించి, కాగితం విప్పాను.

"ప్రియమైన మామయ్యా!" మామూలు సంబోధనతోనే వుత్తరం ప్రారంభమైంది. కానీ ఆ తరువాత లేఖాంశాల వైఖరి మాత్రం, మామూలు ధోరణికి విభిన్నంగా పరుగెడుతోంది.

"నేను మూర్ఖుణ్ణి. నాకు బొత్తిగా లోకజ్ఞానం లేదని నువ్వు మాటమాటకీ చెబుతూ వచ్చినమాట అక్షరాలా నిజం! లేకుంటే ఆ రజని అన్న అమ్మాయి విషయంలో నేనిలా బోల్తాకొట్టేవాణ్ణి కాను.

ఏం జరిగిందో తెలుసా మామయ్యా! సెలవుల్లో ఆ అమ్మాయికి పెళ్ళి జరిగిపోయింది. ఇప్పుడావిడ ఈ ప్రాంతంలో ఎక్కడా లేదు. హనీమూన్ గడిపి రావడానికోసం మొగుణ్ణి వెంట తీసుకుని మైసూరు వెళ్ళిపోయింది.

నేనెలాంటి అవివేకినో చూచావా మామయ్యా! ఎండమావిలో నీళ్ళుంటాయని భ్రమించిన అజ్ఞానం నాది. తెలివి తెచ్చుకుని చెంపలు వేసుకోవడం కన్నా నేనిప్పుడు చేయదగిందేమీ లేదు.

పోగా యిటీవల మనం చూచివచ్చిన ముగ్గురమ్మాయిల్లో ఎవరైనా నాకిష్టమే! ఈ ఎన్నికలో మళ్ళీ ఒకసారి నా తెలివి తక్కువతనాన్ని యిబట పెట్టదలచుకోలేదు. ఛాయిస్ నీకే వదిలేస్తున్నాను. నువ్వు కట్టమన్న అమ్మాయి మెడలో బొట్టు కట్టేయడానికి నేను తయారే..."

జాబు చదివిన తర్వాత నాకు కలిగిన భావాన్ని యిదమిద్ధమని తేల్చిచెప్పడం కష్టం. ఆ క్షణాన గోపీ గనుక నా ఎదుటవుండి

(46-వ పేజీ చూడండి)

పూజారి

ఏడిద వెంకటకొండలరావు

పూర్వము ఒక రాజ్యాన్ని ఒక రాజు పరిపాలిస్తూ వుండేవాడు. అతడు దైవభక్తి తత్పరుడు. ప్రజలను కన్నబిడ్డలవలె పరిపాలిస్తూ వుండేవాడు. ఆ రోజుల్లో ప్రజలు దరిద్రమను మాటయే లేక సర్వసుఖములనూ అనుభవిస్తూ వుండేవారు. ఒకనాడు రాజు తన ప్రజలను ఒక విషయమై అభిప్రాయము తెసుకొనుటకు సమావేశపరిచాడు.

రాజు : మంత్రి సామంతులారా! ప్రజలారా! మీరంతా నేను కోరిన రీతిగా సమావేశమయినందుకు కృతజ్ఞుణ్ణి. నేనొక్క విషయాన్ని మీతో సంప్రదించుటకు మిమ్మల్ని ఆహ్వానించాను. మన రాజ్యంలో అన్ని ఆలయాలు వున్నాయి. కాని శివాలయము లేకపోవటం పెద్ద కొరతగా వుంది. శివభక్తులు శివాలయము కొరకు కన్నడిగిన విషయము మీ కందరకూ విదితమే. అందువలన నేను శివాలయము మన రాజధాని నడుమ నిర్మించుటకు సంకల్పించితిని. యీ విషయములో నా ప్రజాభిప్రాయము తెసికొన గోరుతున్నాను. ముఖ్యంగా తమ అభిప్రాయం ఏమిటి మంత్రివర్యా!...

మంత్రి : మహారాజా...శివుడు అన్ని దేవతలలో ముఖ్యుడు. అట్టివాని ఆలయము లేకపోవుట నిజంగానే మన రాజధానికి తీరని లోటు. ఆ లోటు పూర్తిచేయించే తలంపు మీకు కలిగినందుకు సంతోషం.

రాజు: ప్రజలారా...ఇందు మీ యభిప్రాయము?

ప్రజలు : సార్వభౌముల అభిప్రాయంతో మేమంతా ఏకీభవిస్తున్నాము.

రాజు : అమాత్యా శివార్చనకు తగిన పూజారిని వెతికించండి...

మంత్రి : చిత్తం ... సంస్కృత



పండితుడు, జ్యోతిష శాస్త్రవేత్త, శివభక్తాగ్రేసరుడు అయిన కృష్ణశాస్త్రి శివార్చనకు తగినవాడు.

రాజు: ఎవరు? మొన్నటి పండిత పరిషత్తులో నెగ్గినవారేనా...

మంత్రి: చిత్తం. నెగ్గినవారందరిలో ఆయన ప్రప్రథములు...

రాజు: అయితే సత్వరమే ఆలయ నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేయించండి...

ప్రజలు : ఓం నమశ్శివాయ... ఓం నమశ్శివాయ ... ఓం నమశ్శివాయ...

కథ : మహారాజు ఆలయం నిర్మింపజేసి ఒక శుభముహూర్తాన ప్రారంభోత్సవం జరిపారు.—నాదస్వరం—

యీ ఆలయాన్ని కట్టిననాటి నుండీ జనం తండోపతండాలుగా వచ్చి భగవంతుని దర్శిస్తున్నారు. ఆ ఆలయం నిత్యకల్యాణం పచ్చతోరణంగా రాజిల్లుతోంది. ఒకనాడు...శివాలయంలో...

భటు : శాస్త్రిగారో...ఓ శాస్త్రిగారూ...

శాస్త్రి : ఆఁ...ఎవరు? నీవా? కుశలమా...?

భటు : ఆఁ మీ దయవల్ల...

శాస్త్రి : ఏమిటి పనిమీద వచ్చినట్లున్నావు...

భటు : మా బుల్లోడికి ఒళ్లంతా జ్వరంతో మండిపోతోంది. మా ఎచ్చగా వుంది. కొలువునుండి ఇంటికి పోతున్నానండి. కాస్త విభూది ఇప్పించండి...సాముగోరి యీ బూదికి మా మంచి పేరండి...

శాస్త్రి : అలాగే...ఇది గో విభూది... మొఖాన పెట్టు...యీ సాంబ్రాణిధూపం వెయ్యి...అన్నీ పోతాయి.

భటు : ఆయ్...అసలు సంగతి మరిచిపోయానండి మహారాజుగారు ఈ పూల తట్టిచ్చి కోటి పుష్పాలతో పూజ ఏలినోరి పేర చేయించమన్నారండి.

శాస్త్రి : తప్పకుండా...ఇలా పెట్టి వెళ్ళు...

కథ : భగవంతునికోస మిచ్చిన పూలు దండగుచ్చి పూజారి వేశ్యాలోలుడై ఆ పూలమాల భగవంతు

నికి వేయక తన వేశ్య మెడలో వేశాడు. మురుసామి యథావిధిగా ఆ వేశ్య మెడలో దండనే తెచ్చి పరాత్పరుడైన శివుని లింగముపై వేశాడు. తరువాత రాజు పూజా పుష్పములకోసం కబురంపగా ఆ దండలోని పూలనే పంపుతాడు. అక్కడ రాజదర్బారులో...

భటు: మహారాజా... ఇవిగో భగవంతుని పూజా పుష్పాలు... శాస్త్రిగారంపారు.

రాజు: ఆఁ ఏవీ...? ఎంత పరిమళమును వెదజల్లుతున్నాయి. వెన్నముద్దలా తెల్లగా ఎలా మెరిసిపోతున్నాయి... కళ్ళ కద్దుకుంటాను... ఆఁ ఏమిటీ కేశములు. భగవంతుని పూలమాలలో యీ తల వెంట్రుకలా... చిత్రంగా వున్నదే... కోపంతో-ఎవరక్కడ...

భటు: చిత్తం ప్రభూ...

రాజు: పూజారి నిలా యీడ్చుకొనిరండి... ఇంత పొగరా...? తక్షణమే వెళ్ళి యీడ్చుకొనిరండి...

—క్షణం నిశ్శబ్దం—

ఆచారి: మహారాజులకు అభివాదాలు.

రాజు: కృష్ణశాస్త్రీ... నీ వెంతో భక్తితత్పరుడవని, పుణ్యపురుషుడవనీ అనుకున్నాను.

ఆచారి: పరమేశ్వరానుగ్రహం...

రాజు: నీ భక్తి వినయాలు చాలించు... నీ దొంగ నాటకాలు యింక సాగవు...

ఆచారి: ప్రభువులు ఆగ్రహిస్తున్నారు...

రాజు. దేవదేవుని పూజార్థం యిచ్చిన పూలమాలలో యీ తల వెంట్రుక ఎక్కడనుండి ఎలా వచ్చింది? దీనివల్ల నిన్ను స్త్రీలోలునిగా శంకిస్తున్నాము.

ఆచారి: శివశివా... ఏలినవారు అనవసరంగా శంకపడుతున్నారు. పరమేశ్వరునికే శిరోజము లున్నవి మహారాజా...

రాజు: అబద్ధం...

ఆచారి: ఆ విషయము ప్రభువులు పరిశీలించి తెలిసికోవచ్చు...

రాజు: సరే......రేపే పరీక్షిస్తాం...నీ మాట అసత్యమైతే నీకు శిరచ్ఛేదం తప్పదు.

గేయకథా మంజరి

భలే బావ

ఇల్లలుకుచు తన పేరును
ఇట్టే మఱచిన యీగకు
మతిమఱపుల మా బావకు
మాంచి నేస్త ముందేమొ!

కమ్మని తలనూనె రాసి
క్రాపు దువ్వ మరుస్తాడు
గొప్పగ ధోవతిని గట్టి
గోచి జార విడుస్తాడు!

చేతిలోని కలమునూచి
పొరుగంతా గాలించును
కళ్ళకున్న చలువజోడు
కానక, యిల్లంత వెదకు!

పాదరక్ష లంటారా?
పది జత లొక ఏడాదికి
పార్కులోనో, బీచిలోనో
పారేసుకు వస్తాడు-

గొడుగు గొడవ నంటారా?
విడిగా నే జెప్పనేల?
అంగడిలో కొన్న గొడుగు
నక్కడనే వదుల్తాడు-!

కోటు తొడిగి బొత్తాముల
మాట నెట్లు మరుస్తాడో?
చేస్తూ స్నానం "వాచీ"ని
చేతి కట్టు లుంచుకొనునో?

ఒకసారేమో-అక్కకు
వస్తున్నా నింటికని,
ఆగునాళ్ళు సెలవిమ్మని
ఆఫీసరుగారికిని,

రెండు ఉత్తరాలు వ్రాసి
రెండే కవరులను గొని
అది దీన్లో యిది దాన్లో
అట్టె వుంచి పోస్టుజేసె!!

అక్క, ఉత్తరాన్ని తెఱచి
ఆ రోజులు తనను సెలవు
అర్థిస్తా డేమిటె యని
అయోమయంలో పడ్డది-

ప్రియభార్యకు బావగారు
ప్రేమతో వ్రాసిన లేఖను
ఆఫీసరు చదివి ఆగ్ర
హావేశము నందేడట!

పాపం! మా బావను గని
పది మందీ నవ్వుతారు;
మతిమఱపుల బావగార్ని
మది దలచిన జాలివేయు;

ఇల్లలుకుచు తన పేరును,
ఇట్టె మఱచిన యీగకు,
మతిమఱపుల మా బావకు
మాంచి నేస్త ముందేమొ!

నాగుబోయిన ఆదినారాయణరావు.

కథలాటి కథ

చిన్నప్పుడు చేసిన తప్పుపనులను గురించి తలుస్తుంటే ఒక్కొక్కసారి మనమీద మనకే అసహ్యమేస్తుంది. ఒక్కొక్కసారి నవ్వొస్తుంది. ఉదాహరణకు యీ క్రింది సంఘటన చూడండి:

అవి నేను ఐదవక్లాసు చదువుతున్న రోజులు. అప్పట్లో నాకు వాల్ పోస్టర్లు చించడం అంటే ఎంతో సరదా. మంచి మంచి రంగులతో పోస్టరు ఏ గోడమీదయినా కనుపిస్తే, దానిని యింటికి తెచ్చేటంతవరకు నిద్ర పట్టేదికాదు. ఆ ఆనందంలో వుండే అర్థమేమిటో యిప్పటికీ నా కర్థంకాదు.

ఆరోజుఆదివారం. బడి లేదు. నాన్నగారు 'ప్లేయర్సు' తెమ్మంటే అలా వీధి చివరి కొట్టుదగ్గరకు వెళ్లాను. ఆ గోడకి రెండు చక్కటి పోస్టర్లు అతికించి వున్నాయి. చాల బాగున్నాయి. వాటిని చింపేద్దామని బుద్ధి పుట్టింది. నాన్నగార్కి సిగరెట్టు కొని, యెవరు చూడడంలేదని నిశ్చయించుకొని, అవి రెండూ లాగేశాను. అప్పుడే అతికించబడినవేమో, వెంటనే వూడి వచ్చేశాయి. ఇంతలో ఆ కొట్టువాడు యిదిచూచి అరవటం మొదలెట్టాడు. నాకు భయం వేసింది. అప్పుడే ప్రక్కవీధిలో నుంచి వస్తూ ఆ 'సినిమావాడు' కనుపించాడు. ఇంకేముంది! ఒకటే దౌడు, మాయింటి వైపు! కాని వాడు కూడ నా వెంటబడ్డాడు. నేను చేసేది లేక, ప్రక్కనేవున్న మా 'విశాలాక్షి' యింట్లోకి పరుగెత్తాను. 'విశాలాక్షి' వాళ్ళ నాన్నగారు అడిగారు ఎందుకు వచ్చావని. విశాలాక్షి తాతగారింటికి వెళ్ళిందని నాకు తెలుసు. లెక్కల పుస్తకం కోసం వచ్చానని నాకు చెప్పి, అక్కడే ఒక పావుగంట గడిపేశాను. లెక్కల పుస్తకంతో మా యింటి వైపు నడిచాను.

రెండడుగులు వేశానో లేదో, వెనకాలే యెవడో వచ్చి నా చొక్కా పట్టుకున్నాడు. వెనక్కి తిరిగిచూచాను. ఇంకేముంది! ఆ 'సినిమావాడే!' ఇంకెప్పుడు పోస్టర్లు చింపడం వగైరా వగైరా పనులు చెయ్యనని మొరపెట్టుకున్నాను. వాడు అదేమి వినక, నా చేతులో పుస్తకం లాగుకొని, వాడివద్ద బంకంతా తలకురాసి, నవ్వుతూ వెళ్ళిపోయాడు. నాకు యేడుపాగిందికాదు. జరిగిందంతా అమ్మతో చెప్పాను. ఇంకెపుడు అలాటి పాడుపనులు చెయ్యవద్దని అమ్మ నన్ను తలంటుస్నానం చేయించింది. ★

సీతాపతి.

పూజారి

(-విచారంగా వీణా వాద్యం-)

కథ : విచారంతో పూజారి తిరిగి ఇంటికి వచ్చాడు. తన వేల్పుఅయిన శివుని శరణుకోరి అవితథభక్తితో పూజ చేశాడు...

-గంటల చప్పుడు-

ఆచారి : పరాత్పరా నన్ను రక్షింపుము. వేశ్యాలోలుడనై నిన్ను కళంకపరచితిని. రేపు మహారాజు వచ్చి నాకు మరణాన్ని నిర్ణయిస్తాడు. యీశ్వరా కటాక్షించు... భక్తుని కాపాడు...గుడిగంటల ధ్వని పెద్దగా వినిపిస్తుంది.

రాజు : కృష్ణ శాస్త్రి...గంభీరంగా—()

ఆచారి : మహారాజా...యీ గర్భాలయంలో అందమైన యీ కొప్పులింగేశ్వరుని తిలకిస్తున్నాను... దయచేయండి...

రాజు : కొప్పులింగేశ్వరుడా... (నవ్వి) ఆ పరమశివలింగంమీద శిరోజాలు వున్నాయి...ఇది నిజమేనా ... అయినా ఒక వెంట్రుక లాగిచూస్తాను. ఆ పరమశివుని లింగమునుండి రక్తము కారుతోంది.. మహాదేవ... నేను మహాపాపిని... నన్ను క్షమించు...నీ జుట్టు పెరికి నీకు బాధకలిగించాను. రక్షించు పరాత్పరా..మహాదేవా.. క్షమించు.

ఆచారి : మహారాజా లేవండి.. పరమశివుడు కరుణామయుడు...తన తప్పు తెలిసికొన్నవారిని తప్పక కరుణిస్తాడు.

రాజు: ఆచార్యవర్యా...నన్ను క్షమించండి ... తెలియక మిమ్ము దూషించాను. నన్ను మనసారా క్షమించండి...

ఆచారి : ప్రభూ...నను క్షమించుటకు నే నెంతవాడిని...మీరే నన్ను క్షమించాలి. వేశ్యాలోలుడనై మీకూ ఆదిదేవునికి అపచారం చేశాను. అందరి తప్పులను ఆ మహాదేవుడే క్షమించగలడు. జై హర హర మహాదేవ...హర హర మహాదేవ...జై కొప్పులింగేశ్వరా...

కథ : చూచారా మరి...పరమ

'వెనుకటి గుణ మేల...'

పూర్వం ఒక అడవిలో ఒక జిత్తుల మారి నక్క వుండేది. దానిని ఏ జంతువులు దరిచేరనిచ్చేవి గావు. ఏపనిలేక అది కొన్నాళ్లు తిరిగింది. దానికి విసుగుకలిగి ఒక నిర్ణయానికి వచ్చింది. మాంసాహారం మాని వేసింది. ఒకబడి ప్రారంభించి జంతువులపిల్లలకు చదువుచెప్పట ప్రారంభించింది. నక్క మాంసాహారం మానినందున అడవిలో గల అన్ని జంతువులు, పక్షులుగూడా తమతమ పిల్లలను బడికి అంపుచూ తిర్గి రాత్రి తీసుకపోతూ వుండేవి.

ఈలాగున వుండగా దగ్గర మడుగులోగల మొసలి ఒకటి యీ భోగట్టా విన్నది. విన్నంతనే తన నలుగురు పిల్లలను నక్క మాష్టరు బడికి తీసుకవచ్చింది. నక్కను కలసి మీయొక్క పేరు, నీతి విన్నాను; చాలా సంతోషించినాను. తల్లిలేని యీ నలుగురు పిల్లలను మీ కప్పగించుచున్నాను నేను అప్పఅప్పటకి వచ్చిచూచిపోతూ వుంటాను. మీ దయ. మీపిల్లలుగా భావించి వృద్ధిలోనికి తీసుకరావలసినదని కోరుచున్నాను అని ఏమో చాలా చెప్పింది అందుక్కు నక్క తప్పక ఆలాగుననే చేస్తానని మాటయిచ్చింది. నలుగురు మొసలిపిల్లలను అచ్చటనే వదలి మొసలి మడుగునకు వెళ్లింది. చాలోకాలంవర్కు మొసలి తిర్గి రాలేదు. అంతట నక్క ఏమి ఆలోచించినదోగాని ఒకటొకటిగా మూడుపిల్లలను తన పొట్టను పెట్టుకుంది. కొన్నాళ్ళకు మొసలిరానే వచ్చింది. దూరంనుండే నక్క మొసలినిచూచి అతివినయముగా ఎదురేగి మీరు లోనికి రాకండి. మిమ్ములను చూచి మిగతా పిల్లలు భయపడతారు. మరిన్ని మీరు యిచ్చటనేకూరోచ్చండి. మీపిల్లలకు విద్యాభంగంకాకుండా ఒక్కొక్కరినే తీసుకవస్తాను, మీరు చూడవచ్చును అన్నది. అందుకు మొసలి అంగీకరించగా నక్క లోనికివెళ్లి మొసలిపిల్లను ఆ ఒక్కపిల్లనే మరల మరల నాలుగుమారులు తనతో తీసుకవచ్చి మొసలికి చూపినది. మొసలి తన నలుగురు పిల్లలు క్షేమంగా చదువుకొనుచున్నారని చాలా సంతోషంతో మడుగునకు వెళ్ళిపోయినది. తదుపరి నక్క మిగిలిన ఆపిల్లనుగూడా తన పొట్టను బెట్టుకొన్నది. మొసలి మరిరాలేదు. బడి నడుస్తూనే వుంది.

నీతి

మహానుభావుడు వినాడో వ్రాశాడు.

వెనుకటి గుణ మేలమాను

వినురా సుమతి—

స్వామి,
పార్వతీపురం.

★

శివుడు దయామయుడు కనుకనే భక్తుడైన పూజారి తప్పుచేసినా ఔదార్యంతో, క్షమించి తనకు లేని కొప్పును భక్తరక్షణకై మొలయజేసి కాపాడిన అల్పసంతోషి. నాటి నుండి ఆ దేవునికి కొప్పులింగేశ్వరుడనే పేరు పరిపాటి అయింది. ★

★ విశ్వదాభిరామ.... ★

అన్నయ్య ఊరినుండివచ్చినాక సావడిలో కబుర్లు చెప్పకోవటంలో అన్నయ్య చిన్ననాటికబుర్లు వచ్చినాయి. చిన్నప్పుడు అన్నయ్యకు బాగా దుబ్బుజుట్టు ఉండేదని అది ఉంగరాలు తిరుగుతూ నొసలు మీదపడి చూపును భంగపరచేదని అమ్మ చెప్పతోంది...అందువల్లనే అన్నయ్యకు వాలుచూపు అలవడిందట...ఇప్పటికీ అట్లాగే వాలు చూపు చూస్తూంటాడు. ఈసారి అన్నయ్య తిరుపతి వెళ్ళి నున్నగా గుండుగీయించుకొని వచ్చినాడు... అలవాటకొద్దీ అమ్మచెప్పే కబుర్ల ధోరణిలో వాలుచూపు చూస్తున్న అన్నయ్యను అక్కయ్య ఆరేండ్ల కూతురు ఉమచూసి" అదా! సంగతి! "తలలుబోడులైన తలపులుబోడులా! విశ్వదాభిరామ! వినురవేమ" అనే పదానికి అర్థం తెలియక ఇన్నాళ్లూ తెగబాధపడుతున్నాను ... ఇప్పుడు బాగా అర్థమయ్యింది" అన్నది... ఈమాటలకి అన్నయ్య కూడా నవ్వాపుకోలేక "ఒసే! భడవా"అని పట్టకోపోతూంటే "బుజ్జిపిట్ట బుజ్జిపిట్ట తుర్రుమన్నదీ"...అంటూ బుజ్జిపిట్టలానే అన్నయ్య చేతికి చిక్కకుండా పారిపోయింది...ఇప్పుడిప్పుడే వస్తున్న తన జుట్టుకు అన్నయ్య అద్దం చూసుకున్నప్పుడల్లా ఉమను తలుచుకుని నవ్వుకుంటాడు... ★

లీల (హైదరాబాదు)

★ అన్వేషణ ★

(81-వ పేజీ తరువాయి)

గోపిగాడు ఆకలిఅంటూ రంగమ్మనిపీడిస్తున్నాడు. వంటచేసిభర్తకు,గోపిగాడికి పెట్టింది రంగమ్మ. భర్త తెచ్చిన పత్రి, పువ్వులపై నీళ్ళుజల్లి ఒకకుండలో ఉంచింది మర్నాడు వాడిపోకుండా.

పులిగాడురాత్రిఅంతా పరదేశప్రయాణం కలలు కన్నాడు. మహానగరంలోకి వెళ్ళిపోయినట్లు, దోసిళ్ళతో డబ్బు సంపాదించుకుని, రంగమ్మతో రిక్షాల్లో, బస్సుల్లో, తిరిగినట్లు, సినిమాలు చూసినట్లు ఊహల్లో తేలిపోయాడు. రంగమ్మ దృష్టి తనకు కావలసిన సంతానంపైనేవుంది. కలలోని ఎవరో మహాదేవి దేదీప్యమానంగా ప్రకాశించి అశరీరవాణి పలికి త్వరలో ఉత్తమ సంతానం పొందగలవని ఆశీర్వదించినట్లు, వచ్చీరానీ మాటలతో ప్రాకుతూ బోసినవ్వుల్లో మురిపించేపాప ఒడిలో కదిలినట్లు ఆనందానుభూతిపొందింది రాత్రి నిద్రలో.

వేగుచుక్క పొడవకుండా రంగమ్మ లేచి గుడిసెబయట పొయ్యి రాజేసి వేన్నీళ్ళు పెట్టింది. పులిగాడికి గోపిగాడికి తలంటు పోయాలని బ్రాహ్మలని అడిగి తెచ్చుకున్న కుంకుళ్ళు కొట్టి, నీళ్ళలో నురగరంగరించింది. గడపకు పసుపు రాసి కుంకం బొట్లు పెట్టింది. భర్త లేవకముందే అభ్యంగనం చేసి తడిశిరోజాలు ఆరవేసుకోసాగింది.

తలనిండా నూనెపోసి భార్య నెత్తిమీద బాదుతూ నూనెయింకడానికి ప్రయత్నిస్తోంటే పులిగాడి బుర్రలో నవచైతన్యం చిందులాడింది. రంగమ్మ వేళ్ళు గిల్లాడు, కొంగు లాగాడు. రంగమ్మ నూనె చేతులతో అల్లరి చెయ్యొద్దని పులిగాడి బుగ్గమీద కొట్టింది మృదువుగా.

అభ్యంగనం పూర్తిచేసుకుని, ఉతికిన పంచె బనీను తొడుక్కుని పులిగాడు గోపిగాడిని వెంటబెట్టుకుని సంతపేట వెళ్ళాడు. సూర్యుడు ఆకాశం పైకి రెపరెప లాడుతూ పైకి వస్తున్నాడు కిరణాల బాణాలతో ప్రజలను వేటాడాలని. సంతపేట అంతా సందడిగా ఉంది. విఘ్నేశ్వరుడి బొమ్మలు వివిధ రంగులతో దుకాణాల్లో పేర్చి ఉంచారు. రావి ఆకుల్లో మట్టి విఘ్నేశ్వరుడు పడుకొన్నాడు.

రావి ఆకుమీద పెట్టిన చిన్న మట్టి గణపతి విగ్రహం అణాకు కొనుక్కుని అర్ధణా పెట్టి ఒక తామరపువ్వు పుచ్చుకుని సంతపేటనుంచి గృహోన్ముఖుడైయాడు పులిగాడు.

పవిత్రంగా యిల్లుకడిగి, ముగ్గులు పెట్టి ఒక పీఠం అమర్చింది గణపతికి రంగమ్మ. పులిగాడు గణపతిని ప్రతిష్ఠించాడు. గూడెంలో అందరికీ పూజపంతులు పన్నెండు గంటలకు చెముటలు గక్కుకుంటూ మాటలుమానుకుంటూ, ఒగరుస్తూ వచ్చాడు. ఒక్కొక్క గుడిసెలో ఐదు నిమిషాలు చొప్పున గణపతిపూజ చేయించి దొరికిన ప్రసాదాలు, పైసలు మూటగట్టుకుని ఎక్కడో తద్దిన బ్రాహ్మణుడుగా వెళ్ళాలంటూ పరుగెత్తాడు.

రంగమ్మ పిండివంటగా పకోడీలు చేసింది. కడుపారభుజించాడు పులిగాడు. ఏదో సంతృప్తితో బరువైన శరీరాన్ని నులక మంచంమీద వాల్చాడు పులిగాడు. గోపిగాడిని వెంటబెటకుని రంగమ్మగూడెంలోని యితరగుడిసెల్లో గణపతి పూజామందిరాలు చూడాలని బయలుదేరింది.

రంగమ్మ యింటికి తిరిగివచ్చేటప్పటికి మూడు గంటలయింది. పులిగాడు నిద్రలేచి పోలయ్యకొడుకు లక్ష్మన్నతో మాట్లాడుతున్నాడు. లక్ష్మన్న ఎంతగానో మారిపోయాడు. జుట్టు కత్తిరించుకుని చక్కగా క్రాపు పెట్టుకున్నాడు. పంచె, బనీను తీసేసి, పంట్లాము సిల్కు బుష్‌కోటు వేసుకున్నాడు కాలికి బూట్లు తొడిగాడు. మనిషి లావెక్కి పచ్చబడ్డాడు. చూడడానికి ఎంతో నాగరికంగా కనిపించాడు లక్ష్మన్న.

"మాసేవుటే బస్తీలో లక్ష్మన్న పని... మనం కూడ పోదామె హైద్రాబాదు..." అన్నాడు పులిగాడు.

"పులినిచూసి నక్కవాతబెట్టుకున్నదట" రంగమ్మ నీల్గింది.

"నేను నక్కనుగాదే ... పులినే" పులిగాడు సరదాగా మీసాలు దువ్వాడు.


రంగమ్మ నవ్వింది.

లక్ష్మన్న ఒక వారంలో తిరిగి హైదరాబాదు వెళ్ళిపోవాలన్నాడు. వెళ్ళేటప్పుడు చెప్పమన్నాడు పులిగాడు.

గుడిసె వదిలేసి, మూటా ముల్లె సర్దుకుని క్రొత్త నగరం పోవాలనే కాంక్ష లక్ష్మన్న జీవితంచూసేక పులిగాడికి హెచ్చిపోయింది. రంగమ్మ గోపిగాడిని వెంటబెట్టుకుని బ్రాహ్మలు రెడ్ల యిళ్ళల్లో పనిచేయడానికి వెళ్ళింది. పండుగనాడు పబ్బాలు దొరుకుతాయని కుర్రాడిని కూడ వెంటబెట్టుకు వస్తే యజమానులు ఎక్కువ యిస్తారని రంగమ్మ ఉద్దేశపడింది.

పులిగాడు సెలవుదినంనాటి గుమాస్తాలా సాయంత్రం వాహ్యాళికి బయలుదేరాడు. ట్రంకురోడ్డులోని పత్రపుమీది బోర్డులో ఆనాడు టౌనుహాలు దగ్గర గణపతి పుట్టుక గూర్చి హరికథ, కరణాలవీధిలో నివసించే నెరజాణ పంకజాక్షిచేత అర్ధనారీశ్వర నృత్యం జరుగుతుందని వ్రాయబడింది. ప్రక్కవాడిచేత బోర్డుమీది విషయాలు చదివించుకుని శ్రద్ధగా టౌనుహాలు దగ్గరకు వెళ్ళాడు పులిగాడు. గుంపులో కూర్చున్నాడు. పట్టుపీతాంబరం ధరించి, ఎర్ర సిల్కు కండువా నడికి చుట్టుకుని, పంగనామం చిటికెస్తూ, తాళాలు వాయిస్తూ, పిట్టకథలతో నవ్విస్తూ హరిదాసు పార్వతి అభ్యంగన సమయంలో గణపతిని ఎలా సృష్టించిందీ, అతనికి గజాననం ఏవిధముగా సిద్ధించినదీ తెలియజేశాడు. జనాన్ని ఆకర్షిస్తూ కూర్చోపెట్టాలని పంకజాక్షి నృత్యం ఆఖరిని ఉంచాడు కార్యక్రమంలో. తకిట దిదికిట శబ్దాల మోతతో నెరజాణపంకజాక్షి ప్రజల నందరినీ ఆకర్షించింది. నృత్యం ఆఖరయ్యేదాకా పట్టణంలోని పెద్దలతో అందరూ పంకజాక్షిని చూస్తూ పరవశులైపోయారు.

ఏమిటి ఆనందానికి గంతులనుకుంటూ మధ్యలో పులిగాడు ఇంటికి వచ్చేశాడు. రంగమ్మ యజమానుల యిళ్ళల్లోంచి తెచ్చిన ఉండ్రాళ్ళు, కజ్జికాయలు తినిపించింది పులిగాడిచేత. పులిగాడు హైద్రాబాదు పోవాలనే తన నిశ్చయం చెప్పేశాడు రంగమ్మతో. రంగమ్మ కంగారుపడి కోపంగా అరిచింది పులిగాడిపైన. ఉన్న ఊరువిడిచి ఏమీ తెలియని క్రొత్త దేశంలో మసలడమంటె తనకు గుబులేస్తోంది అంది రంగమ్మ. "పులిగాడు ఉండగా నీకు భయమేలనే రంగి!" అంటూ రంగమ్మ బుగ్గమీద లాలనగా కొట్టాడు పులిగాడు. నవ్వుతూ. రంగమ్మ భర్తమాట కాదనలేక యిష్టంలేక ఒప్పుకుంది. ప్రయాణానికి. ఒకనెల భత్యానికి సన్నద్ధులం కావాలనుకున్నారు దంపతులిద్దరూ. యజమానుల యిళ్ళలో నెలాఖరుకు రావలసిన పదిరూపాయిలు తెచ్చింది రంగమ్మ. కాళ్ళకు తగిలించుకున్న వెండికడియాలు ఊడదీసి భర్త



★ సుభద్రా సదన్ ★

(27- వ పేజీ తరువాయి)

ప్రకాశం వైద్య విద్యార్థిగా నాలుగేళ్ల జీవితం గడిపాడు. ఈ నాలుగేళ్లలో సుభద్రమ్మగారు శారీరకంగా బాగా నీరసించింది. దానికి ఉబ్బసం. ఆస్త్మ. రాత్రులు ఎడతెగక దగ్గుతూవుంటే చాలా ఆందోళన చెందేవాడు ప్రకాశం. ఎలాగైనా తల్లి రోగం నయం కావాలి. అందు కామె విశ్రాంతి తీసుకోవాలి. తండ్రితో చెప్పే ధైర్యం లేక కాలేజీకి వెళ్ళి ఉత్తరం వ్రాశాడు.

ది......—

ప్రియమైన నాన్నగారికి, విశాఖపట్నం.

హృదయపూర్వక నమస్కారములు.

నా వైద్య విద్యార్థి జీవితము ప్రారంభించి నాలుగుసంవత్సరము లవుతోంది. ఇంత వరకూ మీదయవల్ల అన్ని విషయాల్లోనూ మంచి మార్కులు వచ్చాయి. కాని-పఠనానికి, ప్రయోగానికి చాలా తేడావుంది.

నేను యింటినుండి వచ్చునప్పటికి అమ్మకు ఆస్త్మ కొంచెం తగ్గుముఖం పటింది. అయినా తగు జాగ్రత్త తీసుకోనిచో యీ వ్యాధి విపరీత మార్గాల విజృంభించవచ్చు-ఈ విషయాలు డాక్టరుగారితో సంప్రతించాను. బహుశా-ఆయన ఈ పాటికి మీకు చెప్పే వుంటారు. ఇప్పటిలో అమ్మకు పరిపూర్తిగా మానసిక, శారీరక విశ్రాంతి అవసరం - మీరు సర్వజ్ఞులు. మీ యెదుట నిలబడి పలికే ధైర్యం లేక, యీ ఉత్తరం వ్రాస్తున్నాను. నాకు జ్ఞానం వచ్చినప్పటి నుండీ చూస్తున్నాను. అమ్మ చేసిన చాకిరికి యిప్పటికెంతో ఋణపడివున్నాము. ఎప్పుడూ మీరిచ్చిన కనీస సదుపాయాలతో తృప్తిపడటం తప్పించి స్త్రీ సహజమైన వాంఛతోనైనా ఫలానా వస్తువు తనకు కావాలని అమ్మ మిమ్మెన్నడూ అడుగలేదు. సంసారంలో దుఃఖాన్నికూడా చిరునవ్వుతో ఎదుర్కొని, చీకటిని వెలుగుతో నింపింది.

అమ్మచేతిభోజనము తిన్న వటువులున్నారు. కూతురుపెళ్ళి మీ ఖర్చుతో చేయించుకున్న మీ విధవ మేనకోడలుంది. కొడుకును అమ్మ పెంపకంలో వుంచి, వాడి విద్యకు మీడబ్బు వెచ్చిస్తూ అక్కడు పుక్కిలింతలుగా పెరిగనప్పుడు అమ్మమీద మీతో-లేనిపోనివి చెప్పి అవి అబద్ధమని మీకు తెలిసినా ఆమె తృప్తి కోసం మీచేత అమ్మను చాలా మార్లు తిన్నులు తినిపించిన - అమ్మ ఆడపడుచు, మీసోదరి లేక నా మేనత్త అయిన మంగళాంబ వుంది. నిస్స్వార్థమైన సేవమీది. అదలా వుంచండి — అమ్మ విశ్రాంతి తీసుకోవలసిన యీ సమయంలో ఆమె సత్తువ నెక్కువ పంచుకొన్న అత్త-మంగళాంబను కొంత కాలం యిక్కడకు రావలసినదిగా దయచేసి కోరండి. - చేతులు కాలకుండానే యీ విషయం తెలిసింది కనుక జాగ్రత్త తీసుకోవాలి. —అమ్మ కుటుంబంలో మనకు చేసిన సేవకు, మనం - యిప్పుడే జాగ్రత్త తీసుకోవటం మన విధి కదూ?

నాకు యీ వ్యాధిని తల్చుకుని మనసు వికలమై పోతూవుంటుంది. నేనూ కొన్ని ప్రత్యేక ప్రయోగాలు చేస్తున్నాను. భగవంతుడు మన కన్నివిధాలా సహాయ పడతాడనుకుంటాను.

అమ్మకు హృదయ పూర్వక నమస్కారములు తెలియజేయండి. నేను పైన వ్రాసిన విషయా లేవి అమ్మకు తెలుపవలదు.

శ్రీ బంగారయ్య దంపతులకుకూడా నమస్సులు తెలుప ప్రార్థన. ప్రకాశం."

ఉత్తరం మడిచి కవరులో వుంచి—చదువు కుపక్రమించాడు ప్రకాశం.

రమాకాంతం ప్రకాశం గదిలో వుండే మరొక వైద్య విద్యార్థి.

"ఒరే—ప్రకాశం...ఎప్పుడూ ఆ పుస్తకాలు పట్టుకునే కూర్చుంటావు కాని, ఒక్క మూరైనా నామొర వినవేమిరా?"

"ఇదుగో రమాకాంతం! నీకేదో మార్కులు బాగుకు సుమారుగా వచ్చాయని, యింటిదగ్గర వాళ్ళు నిన్నిక్కడికి పంపారని గుర్తుంచుకుంటే, నువ్విలా పొద్దంతా ప్రతిమా. ప్రతిమా అని ప్రతిమాలవు."

'నన్నేం చేయమంటావు చెప్పు! నాదా పొరపాటు—వెధవ- చవట! దద్దమ్మ, బాజమ్మ - వాడిదికాని-"

"ఎవరా బాజమ్మ? ఏమా కథ"? అంటూ ప్రవేశించాడు ప్రక్కగది విద్యార్థి పరమేశం.

"ఏముంది? మా మామూలేగా మనవాడికి. అమ్మాయిలు, అతిలోక సుందరులు - స్వప్నాలు- అంతేగా," అన్నాడు ప్రకాశం.

"అది కాదయ్యా! మంచి అనే పదానికి చెడు అనేమాట సృష్టించినట్టుగానే, తీపికి చేదుమాదిరే, అడకి మగతీరునే ఒక అప్సరసని తయారించిన వాడు, మరొక అప్సరసుణ్ణి చెక్కి భూమిమీద వదలేయవద్దా అంట?" అన్నాడు రమాకాంతం అభినయిస్తూ. పరమేశం పకపకా నవ్వాడు.

"నువ్వన్నావుగా సరసుడివి, వేరే ఎందుకని పూరుకున్నావేమోలే...అయినా నీ అందం ఎవరికుంది" అన్నాడు నవ్వుతూ ప్రకాశం.

"నువ్వెన్ని చెప్పు ప్రకాశం-ఆ అతిలోక సుందరినుంచి అంపము నేపదమే బలాదూరనుకో."

"పైత్యప్రకోపం ఎక్కువగా వున్నట్లుంది రమాకాంతానికి వేళ" అన్నాడు ప్రకాశం.

"ఒక్క సహాయంచేయి ప్రకాశం! మరేం లేదు-నువ్వంటే ఆ అమ్మాయికి చాలా గురిలా కనిపిస్తూంది-ఇంకోలా అనుకోకు-కాలేజీ ఉత్సవాలు, సమావేశాల్లో నీపాటా మాట కూడా ప్రోత్సాహంగా వుండడంవల్ల ఉత్సాహంగా నిన్ను చూడడం నేచూశానులే-అందుచేత-ఒక్కసారి ఆమె నోటు పుస్తకమేదైనా, అడిగిపుచ్చుకొని తిరిగి నా చేత పంపించు. మీదగల కార్య మీ గంధర్వుడు తీర్చుకలడు ఏం?"

"ఆ పనికూడా నువ్వే చెయ్యరాదూ?"

"చేస్తాననుకో తీరా చాలా కాలానికి కాని విరిగిన ఎముకలు అతుకోవేమోనని భయంగా వుంది."

'సంతోషించాంకాని పుస్తకం విప్పి యిప్పటికైనా చదవండి-మరీ శుంఠలుగా మారక"

"చిత్తం స్వామీ-అడగ్గానే వరమిస్తే అన్ని సార్లు దేవుడి ముందరకెందుకెళ్తారు అమాయకప్రజలు?-ఈ ప్రకాశం చుట్టూ యీ రమాకాంతం యిన్ని పరిభ్రమణాలెందుకు చేస్తాడు?"

(ఇంకా వుంది) ★

చేతుల్లో పెట్టి అమ్మిన సొమ్ము తెమ్మంది పులిగాడిని. సాయంత్రం వేళ మరో మూడు గంటలు రిక్షాలాగి మరో పదిరూపాయిలుసేకరించాడు పులిగాడు. లక్ష్మన్నతోపాటు రైలు ఎక్కాలని నిశ్చయించుకున్నారు రంగమ్మ, పులిగాడు. పులిగాడి సాహసానికి ఈరిగాడు నోరావలించాడు. మద్రాడిలా పెద్దపట్టణాలకు సంసారంతో పోతున్నాడని పులిగాడిని చూసి సోలయ్య లోలోపల దిగులు నొక్కుకుంటూ దిగ్భ్రమ చెందాడు. పులిగాడు తన నిశ్చయానికి తిరుగులేదని సవాలు చేశాడు.

ఆకాశంలో తెల్ల మేఘాలు దగ్గరగాజేరి తీర్చి దిద్దుకుని వెండికొండలా ఒక వైపున బారులుతీర్చి నిలుచున్నాయి. వెండి కొండ మీద నిలిచి విశ్రాంతి తీసుకోవాలన్నట్లు పక్షుల గుంపులు ఆకాశంలోకి ఎగురు

(ఇంకా వుంది) ★

కుట్టివాడు పుస్తకాన్ని ఒకదాన్ని నలిపేస్తూంటే వాళ్లమ్మ అడిగింది. "అదేమిరా! పుస్తకాన్నలా నలిపేస్తావూ?"

"మరి మేష్టారు నా పుస్తకం కొన్నది కొన్నట్టుంది, నువ్వేం చదవట్లేదని కొప్పడతారు."

డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండే సమయంలో, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeo-opathic College
(AWM) Jullundur City.

తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయకమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నులిచేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమను యిష్టగించకుండుట, నడుములో నొప్పి, మానసిక మాంద్యము, తొడల్లో నమ్మరి. నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. వైద్యనిపుణులతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం. అకలి గొంతు నోరు యెండుట, దురదలు కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం. శరీరమంతా పొక్కులు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, తీయ గడ్డలు. రాచ పుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల నెన్నో సంభవింపవచ్చును

"వీనస్ ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండి నివారణపొంది మృత్యుకరాళము నుండి రక్షింపబడిరి "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని వైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, ద్రావకముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పూర్తిగా స్వస్థత చేకూరినట్లనిపించును "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరం లేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థముల తినికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A. P. W)
P. O Box No. 587, Calcutta.

★ అక్కయ్య అంతరంగం ★

(39-వ పేజీ తరువాయి)

పట్టయితే నేను వాడిచెవులు గట్టిగా మెలిపెట్టి వుండేవాణ్ణి! ఐతే ఈ శిష్యుడు గోపి తన ప్రణయ వ్యవహారంలో తల క్రిందులయినంగుడు గాడు. గోడకుర్చీ కూర్చోబెట్టి తొడపాశం వేసి గురువు నేర్పించిన పాఠంలా అసంఘటన వాడికి నేర్పించిన గుణపాఠమే చాలు, అది వెయ్యి శిక్షలపెట్టు: ప్రస్తుత విషయం నేను వాడికొక పెళ్ళాన్ని ఎన్నిక చేసి పెట్టడం! పెళ్ళంటే హోటలుకు వెళ్ళి ఒకప్పు కాఫీ సేవించడంగాదు. పెళ్ళంటే బంకులో ఓ సిగరెట్టు కొనుక్కుని కాల్చి పారేయడం గాదు. అది నూరేళ్ళ పంట! తొందరపడి చేతులు కాల్చుకుంటే తరువాత అది ఆకులు పట్టుకున్నా లాభంలేని తంటాగూడా! ఒకానొక గ్రంథానికి పీఠిక వ్రాస్తూ విజ్ఞుడొకాయన ఈ పుస్తకం నీకిప్పుడు అర్థం గాపోతే యింక పదేళ్ళు గడచిన తర్వాత చదవమన్నాడు. అపదేళ్ళ జీవితానుభవం ఈ పుస్తకాన్ని చదివి అర్థం చేసుకోడానికి తోడ్పడవచ్చునన్నదే ఆవ్యాఖ్యకి వ్యాఖ్యానం. నీ జీవితంలో పాలుపంచుకుని నీతో చెట్టపట్టాలు వేసుకుని నడవగల సహచారిణి ఎవరో నువ్వు తేల్చుకోలేని సమయంలో నువ్వు నీ పెళ్ళి ప్రయత్నాన్ని కొంతకాలంపాటు వాయిదా వేయడం మంచిది. అంతేగాని ఎవరో చెబుతున్నారనీ, మరెవరినో సంతృప్తి పరచడానికనీ ఓ అమ్మాయి మెళ్ళో మంగళసూత్రాన్ని ముడి వేయడానికి సిద్ధపడడం ఈత తెలియకుండా నీళ్ళలో దిగడంలాంటిది!

ఈ అభిప్రాయాన్నే మరికొంచెం విశదీకరిస్తూ గోపీకి వుత్తరం వ్రాసి పోస్టు చేశాను.

పది పదిహేనురోజుల్లో ప్రత్యుత్తరం వచ్చింది. 'అమోఘమైన సలహా' యిచ్చినందుకు గోపి నాపైన అభినందనలు గుప్పించాడు. కానీ వలుతురువెంట నీడలా ఈ అభినందనను వెన్నంటి అభిశంసనగూడా ప్రారంభమైంది ఐతే ఈ అభిశంసన గోపిది కాదు. అది అక్కయ్య దగ్గరనుంచి గోపీకి చేరింది. వాడు దాన్ని నాకు 'రీడైరెక్ట్' చేశాడు!

"నీ సలహాప్రకారం రెండు మూడేళ్ళపాటు పెళ్ళిమాట తలపెట్టగూడదనుకున్నాను మామయ్యా! ఆ నిర్ణయాన్ని వెంటనే అమ్మకు తెలియజేశాను. అందుకామె దగ్గరినుంచి వచ్చిన జవాబు నన్ను విభ్రాంతిలో ముంచేసింది 'ఒరేయ్ పిచ్చి గోపీ! నీపాలిటికి తెల్లటివన్నీ పాలు. నల్లటివన్నీ నీళ్ళు. అసలు ఈ పెళ్ళి పెత్తనం మీ మామయ్యకెవరు పెట్టమన్నారు నా తప్పు. వాడి మనసులో ఏదో దురుద్దేశం మెదులుతోంది. దన్న అనుమానమైతే నాకేనాటినుంచో కద్దు! ఈ రెండు మూడేళ్ళు ఎలాగైనా నీకు పెళ్ళిగాకుండానే గడచిపోతే అప్పటికి శారదకు పెళ్ళీడు వచ్చేస్తుందని వాడి ప్లాను. అమ్మో, మీ మామయ్యంటే ఏమను కున్నావ్? వాడు నీటిలో చేపకు ఈదడం నేర్పించగలడు! లేకపోతే వాడికేం పలుకే బంగారమా! మనసువిప్పి గోపీకి మన శారదనే చేసుకోవాలి అక్కయ్య అంటే నేను కాదంటానా! వాడి సంగతిలా వుంచనీ, ఆడపిల్లను కని యింట్లో పెట్టుకున్న మీ అత్తయ్య కంత బెట్టెందుకు? ఇంట్లో పిల్లలెవరూ లేరు. ప్రొద్దుగడవడం దుస్తరంగా వుంది. శారదను నాదగ్గరుంచుకుంటాను— అంటే మా బిడ్డ మాకేం బరువు లేదు లే వదినా అంటుందా! ఎప్పుడైనా అక్కడికి రావలసిందేగదా— అంటే, అబ్బో, మహారాజులు మీరెక్కడ మేమెక్కడ అని సంగనాచితనం ఒలకబోస్తుందా! వాళ్ళకు పరిపకాస్తి చేయాలనుకున్నాను. కాని నువ్వెక్కడ! నువ్వూ వాళ్ళలో చేరిపోయావు. నువ్వూ మీ మామయ్య మీ అత్తయ్య మీరందరూ ఒకటే. చివరకు నేనొకతెనే యిలా వేరుపడిపోయాను...".

జాబు నా చేతిలో వుండగానే వెనుకవైపున నిల్చుని ఆద్యంతాలూ సాకల్యంగా చదివి ముగించిన జానకి "ఐతే ఆ తిరిగి కబళం నోటిదగ్గరికే వస్తోందికదండీ!" అంటూ సాగదీసింది.

"నిజమేగానీ ఆ కబళం అలా తల తిరిగి రావడానికి కారకు లెవరో తెలుసా జానకీ" అన్నాను.

"ఎవరు? నేనేకదూ! అవునండీ! ఎలాగైనా మీరందరూ ఒకటే! నేనే వేరు..." అంటూ ఆమాత్రానికే చీరచెరగు బిగుసుకుపోయింది జానకి!

అక్కడ అక్కయ్యయితేనేమూట! ఇక్కడ జానకి యితేమూట! వీళ్లు తమ అభిప్రాయాలేమిటో స్పష్టంగా తేల్చి చెప్పరు. ఏమిటో చేయాలనుకుంటారు. మరేమిటో చేస్తున్నట్టు అభినయిస్తారు. మనసు లోపలి మారుమూల గదిలో తమ కోరికలను కుప్పపరచుకుని తలుపుమూసి తాళంవేసి, ఆ తాళంచెవి మన చేతికి దొరకకుండా వుంచడానికి ఎంతశ్రమ తీసుకోవాలో అంతశ్రమా తీసుకుంటారు. అక్కయ్య అయితేనేమి? జానకైతేనేమి? అసలు స్త్రీ ప్రకృతే అంత! అందుకు గాకపోతే ఈ మగవాళ్లు 'దేవోనజానాతి కుతో మనుష్యః' అని నెత్తిన చేతులు పెట్టుకుని విచారిస్తూ కూర్చోవడం దేనికి! ★

వనితాలోకం



మన మహిళా సభలు

"పద్మశ్రీ"

మొన్న స్కూలునుండి వస్తుంటే వనజ దార్లో కనబడి, మహిళామండలి వార్షికోత్సవం, యింక రెండు రోజుల్లో ఘనంగా జరుగుతుందనీ ఫలాని ఎక్స్ మినిస్టర్ గారి సతీమణి శ్రీమతి......గారు అధ్యక్షత వహిస్తారని తప్పక రావలసిందని మరీ మరీ చెప్పింది. ఆ మహిళా మండలిని దర్శించుకోవాలని చాల రోజులుగా కోరిక వుండడంవల్ల సరేనని తలూపాను.

"తలూపితే కాదోయ్! తప్పకుండా రావాలి."

"ఓ! దానికేం! కావాలంటే ఓ గంట ముందుగా వస్తా" వనజ నవ్వి వెళ్ళిపోయింది.

నేను రానని గాబోలు వనజ మా యింటికొచ్చింది.

"మా క్లబ్బులో మెంబరుగా చేరకూడదూ?"

"అదెంత పని!" నేను నవ్వుతూ అన్నాను. "నీకన్నీ తమాషాలే: నేను సీరియస్ గా చెపుతున్నాను."

"నేనూ సీరియస్ గానే చెపుతున్నాను."

"అయితే చేర్తావా?" "ఓ..."

ఆ రోజు వార్షికోత్సవం వనజ చెప్పినట్లే చాల ఘనంగా జరిగింది. నన్నా క్లబ్బులో మెంబరు చేసిందాకా వనజకు నిద్ర పట్టలేదు. తర్వాత రెండు రోజులు యెక్కువ పని వుండడం మూలాన అటైపు పోలేకపోయాను. వారం రోజులు క్లబ్బుచుట్టూ తిరిగాను. సరే! తర్వాత రెండురోజులైతే అసలు తలుపే తెరవలేదు! తర్వాత రెండురోజులు నాలాంటి వాళ్ళతో బాట్ మింటన్ ఆడుతున్నారు. తర్వాతి రెండురోజులూ నిజం చెప్పొద్దూ! తలుపేమో తెరిచివుందిగానీ ఒక్క పురుగుంటే ఒట్టు! క్లబ్బులో మెంబరుగా చేరిందాకా వనజ నా ప్రాణం పీక్కుతిన్నది. తర్వాత మనిషి కంటికి కనిపిస్తేగా! విషయమేంటో తేల్చుకుందామని వెళ్ళాను.

"ఏముంది! రోజా రావాలంటే మాటలా?" వనజ ఒక్క మాటతో తేల్చేసింది.

"పోనీ యీవారం రోజుల్లో ఒక్క రోజన్నా వచ్చావా?"

"ఎవరన్నా వస్తేనా?" ఎదురు ప్రశ్న వేసింది వనజ.

"ఎవరూ రాకుంటే నేమి. నేను రావడం లేదూ?"

"బాగుందేవ్! యుద్ధానికొచ్చావేమిటి?"

నేను అంతటితో నోరునొక్కుకున్నాను. ఏమాత్రంపైన మహిళాసభలు పనిచేస్తున్నాయో నాకర్థం కాలేదు. అమాటే వనజనడిగితే తనకూ తెలీదంది!

"ఏ మినిస్టరో గవర్నరో వస్తున్నాడంటే నాలుగురోజులపాటు పనిచేయడమా? లేక నిర్ణీతమైన కార్యక్రమ మొకటి మన మహిళాసభకుందా! లేదా?" అని సెక్రటరీనే అడిగాను. దాని కామె యిచ్చిన సమాధానం నేను వ్రాయడానికి సబబుగా వుండదు, మీరు చదవడానికీ సబబుగా వుండదు.

అసలు మహిళాసభలు ఎందుకు స్థాపింపబడ్డాయి? ఏదో కాలక్షేపంకొరకు అని ప్రజాభిప్రాయం. ఇది కొంతవరకు నిజమే. కానీ యీనాడుకూడా యీ లక్ష్యంతోనే మహిళాసభలను నడపడం సమంజసంగా లేదు. సంస్థలను స్థాపించేటప్పుడు వాటి లక్ష్యాలు వేరుగా వుండొచ్చు. కానీ కాలం మారింది. అంటే ప్రజలలో వలసినంత మార్పొచ్చింది. ప్రజాభిప్రాయాన్ని, ప్రజాభిరుచినీ, గమనించి, ప్రజాక్షేమం కొరకు తమ లక్ష్యాలను కొన్నింటినైనా సంస్థలు మార్చుకోవాలి. అనాడే అవి ప్రజాక్షేమంకొరకు పాటుపడగలవు. అవిధంగానే పూర్వం మహిళాసభలను స్థాపించడంలో కాలక్షేపాన్నే దృష్టిలో పెట్టుకుని స్థాపించి వుండొచ్చు. ధనవంతులైన స్త్రీల కాలక్షేపంకొరకు ముఖ్యంగా వీటి స్థాపించి వుండొచ్చు. కానీ నేడు మధ్య తరగతి వనితల ప్రాముఖ్యం ఏ రంగంలో చూసినా తెలుస్తుంది. కనుకనే మహిళా సభల దైనందిన కార్యక్రమం గూడా మారాలి అని చెప్తున్నాను. ఉదాహరణకు కాంగ్రెసు సంస్థను స్థాపించడంలోని ముఖ్యలక్ష్యం స్వాతంత్ర్య సంపాదనే. కానీ నేడు ఆ లక్ష్యం మారింది.

ఇక మధ్యతరగతి అనగానే—"మింగబోతే మెతుకు లేదు! మీసాలమీదకు సంపెంగ నూనె" అనే సామెత మన మనోదృష్టిలో తప్పకుండా మెరుస్తుంది. పరువు ప్రతిష్ఠ కోసం ప్రాకులాడే తరగతి. అయితే యీ

(58 వ పేజీ చూడండి)

సరళసలహా

సంక్రాంతి వెళ్ళింది. పండుగలన్నిటిలోకి సంక్రాంతికి ప్రత్యేకస్థానముంది. పండగలన్నీ దండగలు కావచ్చుగాని సంక్రాంతి పండగమాత్రం కాదు. ఏటిపొడుగుటాకలు పండగా వచ్చే పండగ సంక్రాంతి. ఇల్లునిండగా ధాన్యలక్ష్మి వంటే పండగ సంక్రాంతి... అయితే బస్తీలలో లెక్కలమ్ముకుని బతికేవాళ్ళకు ప్రతినెలా ఒకటో తారీఖు సంక్రాంతి పండగే-ఏడాది పన్నెండు పండుగలు వాళ్లకు.

శ్రీనాథుడు సంక్రాంతిని 'పెద్ద బంధువు' అన్నాడు. ఒకనాటి ఆశయాలూ, ఆదర్శాలు అదంచలాలై— ఆధ్యేయాన్ని ఆరాధించి జ్ఞాపకం చేసుకు నెనుదినాలుగా ఈ పండుగలు నిలచిపోయాయి.

'కృషిఫలి' అనీ 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనీ జ్ఞాపకం ఉంచుకుని నిరంతరకృషికి పురోగమించడమే మనం ఈ సంక్రాంతికి చేయవలసినకర్తవ్యం.

ఇంటికి దీపం ఇల్లాలు!

('ఇల్లాలు' అంటే సరైన నిర్వచనమేమిటి? ఇంట్లో ఆమెస్థానం ఎట్టిది? అనూచానంగా ఆమెకు సంఘంలో స్వాతంత్ర్యం ఉందా? ఉంటే అది ఎటువంటిది? కావ్యాల్లోనూ, శాస్త్రరీత్యా ఆమెకు ఎలాటిస్థానం నిర్ణయింపబడింది.

అసంఖ్యాకంగా చాలామంది సోదరీమణులు పైవిధంగా ప్రశ్నిస్తూ ఉత్తరాలు వ్రాయకపోతే ఈవ్యాసం ప్రకటించవలసిన అగత్యమేలేకపోయేది.

'ఇల్లే ఇల్లాలు - ఇల్లాలే ఇల్లు - ఆమె లేకపోతే అది 'నిల్లే' - 'అడుగడుక్కీ మనస్సులో గుచ్చుకునేముల్లు ఆ యిల్లు'-అంటారు రచయిత్రి.

కాగా ఆ యీవిషయాలు కూలంకషంగా చర్చించటం ఈవ్యాసంలో జరిగింది.)

ఇంటికి ప్రాణం ఇల్లాలు. ఇల్లు ఇల్లాలి బహిస్స్వరూపం. ఆమె స్వభావం, శీలం, ఆత్మవికాసం, అభిరుచులు, ఆమె ముఖంచూసేగాక ఆమె ఇంటి ముంగిలిచూసి కూడ కనిపెట్టవచ్చు.

ఇల్లాలులేని ఇంటికి ప్రాణకళ ఉండదు. అది కళావిహీనమై వెలవెలబోతూ పాడుబడ్డట్టు ఉంటుంది. ఇంటికి ఇల్లాలితోనే వస్తుంది నిండు. 'రెప్పల్ నిండి విశాలనేత్ర మధురశ్రీలాత్మ సౌభాగ్యమున్' వ్యవసించుచుయుంటు పక్కులవధూశీలమ్ము రూపింపగా', ఆమె 'ఐహికరాజ్యలక్ష్మి నడయాడవోడంగినదో' అన్నట్లు పూచినతంగేడువలె వచ్చువచ్చుగా ఇంట్లో కనబడుతూంటే ఇల్లు తేజస్సును చిమ్ముతూ ఉంటుంది. కనకనే 'నగృహం గృహ మిత్యాహుః గృహిణీ గృహముచ్యతే' అన్నారు. ఇల్లాలులేని ఇల్లు ఇల్లుకాదు. ఇల్లాలే ఇల్లు. ఆమె లేనిచో అది 'నిల్లే'!

ఇల్లాలులేని భవంతి ఎంత పెద్దదైతే అంత బావురుమంటూ ఉంటుంది. ఎంతమంది ఉన్నా ఆమె లేని వెలితి వెలితే. బాధ్యతతో గృహకృత్యాలను నిర్వహించుకుపోయే 'నా' అనే ఇంటామె లేనప్పుడు ఎంతమందుంటే ఏం భాగ్యం! ఇంతెందుకు పదిరోజులపాటు ఆమె ఎక్కడికైనా పోతే ఇల్లంతా ఎట్లావుండాలో అట్లా వుంటుంది! పైనచూస్తే బూజు. క్రిందచూస్తే చెత్తచెదారం, ఎక్కడపడితే అక్కడే చిందరవందరగా మాసినగుడ్డలు! అంతా ముజిడుగా వుంటుంది. ఎంతిమంది నౌఖర్లుంటే ఏమి! వాళ్ళవల్ల పనివుచ్చుకొనే వాళ్ళుండాలిగా!

ఇంటియజమాని బయటికిపోయి ఎక్కడెక్కడో తిరిగి ఏకష్టనిష్ఠూరాలకో ఓర్చి మరుగులు కక్కుకుంటూ చీకాకుతో వాకిట్లోకి వచ్చేసరికి స్వాగత పురస్సరంగా చిరునవ్వు చిందేముఖంతో ఇల్లాలు కంటబడగానే అతని శ్రమ కొంతవరకు తీరుతుంది. తరువాత ఆమె ఉపచార వాక్యాలతోనూ సపర్యలతోను అతని మనస్సు తేరుకుంటుంది. ప్రేమతో ఆమె పెట్టే కలోగంజో షడ్రసోపేతమైన పంచభక్ష్య పరమాన్నంగా తృప్తితో ఆరగిస్తాడు. హాయిగా ఆమెతో ముచ్చటిస్తూ కష్టాలుమరచి విశ్రమిస్తాడు.

'అలసి సొడ డస్సి సొడ నా
కలి తృష్ణయు సైనయెడల కడుగొని ధరణీ
తలనాన పురుషునకు ని
మ్ముల భార్యయ పాము-చి తముని దుఃఖం
బుల్'

అన్నారు మన ఆదికవి నన్నయగారు. ఇక అతిథో అభ్యాగతో చుట్టమో పక్కమో గడపలోకివస్తే ఆదరాభిమానాలు తొణికిసలాడే మందహాస ముఖారవిందంతో ఇల్లాలు ప్రత్యక్షమై నోటినిండా పలకరించి కాళ్లు కడుక్కోటానికి నీళ్లు త్రాగేందుకు మంచి తీర్థం ఇచ్చి యోగక్షేమాలు విచారించి ఆప్యాయంగా ఆతిథ్యమిస్తుంది. ఇట్టి ఇల్లాలులేని ఇల్లు యిల్లా! ఇంట్లో యజమానికీ గడపలో అడుగుపెట్టే వాళ్లకీ కూడా అడుగడుక్కీ మనస్సులో గుచ్చుకొనే ముల్లు ఆ యిల్లు! వచ్చేవాళ్లతోను పోయేవాళ్లతోను ఎంత సందడిగా వున్నా అది ఒక సత్రమో రైల్వే స్టేషనో వెయిటింగు రూమో అనిపిస్తుంది గాని ఇల్లని మాత్రం అనిపించదు.

కమలా చంద్రశేఖర్

మన ఇల్లాళ్లు : వారి వంగసం :

మన దేశపు ఇల్లాళ్ళు పూర్వంనుండి పాతివ్రత్యానికి పేరుపొందారు. సీత, అనసూయ, సావిత్రి, అరుంధతి మొదలగు మహాపతివ్రతల చరిత్రల నిప్పటికీ వారు తమకు వరవడిగా పెట్టుకొని భర్తను ప్రత్యక్షదైవంగాభావించి అతనిని ప్రత్యేక గౌరవంతో చూస్తారు. అది వారి సాంప్రదాయం. పాతివ్రత్యం వారికి పెట్టని సొమ్ము. అదివారి కమూల్యాలంకారం. పాతివ్రత్య ప్రభావాన్ని మన పురాణేతిహాసాలలో ఎంతో ఉగ్గడించారు. పతివ్రతలకు అసాధ్యమైంది లేదు. వారు ఉభయవంశ పావనులు.

" పతివ్రతాయాః మాహాత్మ్యం
కులద్వయ సుఖావహం,
భర్తృ మృత్యు హరంచైవ
సావిత్రీవ నిదర్శనం. "

అని మన పూర్వ కావ్యాలు వర్ణిస్తున్నాయి.

'అపిమాం పావయేత్ సాధ్వీ స్నాత్వేతీచ్ఛతి జాహ్నవీ'- ఏ సాధ్వియైనా స్నానంచేసి తన్ను పునీతను చేస్తుందా అని గంగానది ఎదురు చూస్తూ వుంటుందట! అందరినీ పవిత్రంచేసే గంగకూడా పతివ్రతలస్పర్శచేత తాను పవిత్రం కావాలని చూస్తుంది.

ఇవన్నీ పుక్కిటిపురాణాలు గాను అతిశయోక్తులు గాను కొందరు భావించవచ్చు. కాని ఇటీవలి శారదామణిదేవివంటివారి చరిత్రలను వారు త్రోసివేయజాలరు. శీలవతియగు సాధ్వి తన ఇంటనే గాక బయట కూడ గౌరవింపబడడం మనం చూస్తూనే ఉంటాము. పతివ్రత కన్నులలో ప్రేమ పెద్దరికం కనబడుతూనే ఉంటాయి. వివేకం ఆమె కనుబొమల మీద విడిసి ఉంటుంది. చెడు నడతగలవారి కామె ముందు : చేయాడదు—వా యాడదు. ఆమె సౌశీల్యం గాంభీర్యం వారిలో భయభక్తులు కలిగించి వారిని పలుకకుండ నిశ్చేష్టులను చేస్తాయి. ఆమె ప్రభావం వల్ల ఆమె పరిసరమంతా పునీతమై పొంగిపోతుంది. పతివ్రతల ఈ ప్రభావం చూడగలవారికి ప్రత్యక్షమే.

ఇల్లాలు - నాడు

నవ నాగరకత పెచ్చు పెరుగుతున్న ఈ నాటి రోజులలో కూడ మన కుటుంబాలలో కొందరిల్లాళ్లు అనూచానంగా వస్తున్న కొన్ని

గృహాంగణంలో గృహలక్ష్మిగా నాడూ నేడూ-స్త్రీ ఆరాధ్య దేవత

సదాచారాలను విడువక పతిభక్తితో పాటు దైవభక్తిని కూడ నేరపుతూ కుటుంబంలో ఆస్తిక దృష్టిని నిల్పుతున్నారు. తులసిపూజ, దీపారాధన ప్రతిదినం నిష్ఠగా చేసి తమకు కలిగిన కలో గంజో భక్తితో భగవంతునికి నివేదనచేసి ఇతరులకు పెట్టి తామారగిస్తారు. సంవత్సరం పొడుగునా వచ్చే పండుగ దినాలలో నేగాక ఇతర సమయాల్లో కూడ అప్పుడప్పుడు వసతి చిక్కినప్పుడల్లా నోమనో వ్రతమనో పేరు పెట్టి ఇరుగు పొరుగు ఇల్లాళ్ళను పదిమందిని పిలచి పాదాలకు పసుపు పారాణి పెట్టి పూజించి ముచ్చటగా భోజనం పెట్టి, పూలు పండ్లు తాంబూలం ఇచ్చి సత్కరించి వారి వల్ల దీవనలు పొందుతూ ఉంటారు. దొడ్లు తోటలు గలవారు పూలు పండ్లు సమృద్ధిగా ఇంటికి వచ్చినప్పుడు అందులో శ్రేష్ఠమైన మొదటి కోత వాటిని ఏరి వేరుచేసి ముత్తైదువు వాయినాలిస్తారు అటా ఇవ్వకముందు తము సాధారణంగా వాటిని వినియోగించరు. భగవంతుడు తమకిచ్చిన తృణమో పణమో ఉచితానుభవానికి తగినంతగా ఉంచుకొని ఆదనంగా ఉన్నదానిని యథాశక్తిని ఈశ్వరార్పణ బుద్ధితో స్వచ్ఛందంగా సంతోషంతో అర్హులకు దానంచేసే మన సాంప్రదాయసిద్ధమైన ధర్మకర్తృత్వ మనస్తత్వపు ప్రశస్త పాఠాలను ఆచరణ పూర్వకంగా మొటమొదట మన బిడ్డలకు నేర్పేది మన ఇల్లాళ్ళే. పూర్వంనుండి మన సంఘంలో నిజమయిన సోషలిస్టు మనఃప్రవృత్తి నెలకొని ఉన్నది. దానికి ఇల్లాళ్ళే మూలకందం. ఆమెవల్లనే అది ఇంకా తీగలు సాగుతూ పూలు పూస్తుంది.

ఇల్లాలు - నేడు

రాత్రులందు ఇల్లంతా సర్దుకొని అందరికంటె ఆలస్యంగా నిద్రకుపోయి ఉదయం అందరికంటె ముందుగా లేచేది సాధారణంగా ప్రతి ఇంటిలోను ఇల్లాలే. ఆమె లేవకపోతే ఇంట్లో ఏపనీ జరగనే జరగదు. ప్రొద్దు పొడవగానే ముందు వాకిలి శుభ్రపరచి ముగ్గులతో అలంకరించాలి. ముగ్గు వేయకముందు గడపనెవరు దాటరాదు. అది ఇంటికమంగళం! ముఖ్యంగా సంక్రాంతి మొదలగు పండుగదినాలలో వాకిలిముందు రంగవల్లులు తీర్చడంలోను ఇంటి సింహద్వారం పసుపు కుంకుమలతోను పచ్చని తోరణాలతోను అలంకరించడంలోను ఇల్లాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. తెల్లవారి లేచినప్పటినుంచి రాత్రి పడుకోబోయేవరకు ఎన్నో పనులు సామర్థ్యంతోను చాకచక్యంతోను ఆమె నిర్వహించుకుపోవాలి. భర్త ఉపచారం బిడ్డలపోషణ అతిథుల మర్యాద నౌకర్లుంటే వాళ్ళకు పని చెప్పి చేయించుకోడం మొదలైన సమస్త కార్యాలు ఎప్పుడెప్పుడు ఏవిఎట్లా చేయాలో అట్లా ఎంతో ఓర్పుతోను నేర్పుతోను చేసుకుపోవాలి. పిల్లలుగల సంసారంలో ఒక్కొక్క ఇల్లాలికి మధ్యాహ్నం ఏ గంట రెండుగంటలో తప్ప రాత్రి పడుకోబోయేదాకా విశ్రాంతే ఉండదు. ఎంతమందికో సమాధానం చెప్పాలి. ఒక చెంప పాలవాడు, ఇంకొక చెంప చాకలివాడు, మరియొక వైపు కూరలవాడు ఇట్లా ఎంతమందికో సమాధానం చెబుతూ తన చేతిలో పని చెడకుండా చేసుకుపోతూ ఉండాలి. కొందరు ఇల్లాండ్రను కొన్ని సమయాలలో చూసే వారు అష్టావధానమో శతావధానమో చేస్తున్నారా అనిపిస్తుంది! ఈ పనులన్నీ ఆమె స్వయంగా చూచినా కొన్నిటి నెవరికైనా వప్పగించినా మొత్తంమీద అన్నిటి బాధ్యతా ఆమెదే. ముఖ్యంగా కార్యప్పట్ల ఈ నిర్వాహంలో ఏలోటు వచ్చినా మాట ఆమెకే వస్తుంది. ఆమె ఎంతో మెలకువతో ప్రవర్తించాలి.

"సోమరి తనమున కలసట
లేమగు పాటునకు చోటునీయక యామిం
టామె ఇలుదీర్చు కొంచుక్
ప్రేమించుక మగని ప్రాపు బిడ్డల ప్రోపున్."

అన్నాడు ఇల్లాలిని గూర్చి ఒక కవిశ్వరుడు. ఇటువంటి ఇల్లాలు సామాన్యంగా కనబడుతూనే ఉంటుంది. ప్రతి ఇంటా లేకపోతే గృహనిర్వహణ సక్రమంగా ఎటా జరుగుతుంది!

అతిథిని భగవంతునుగా భావించి అతనిని సత్కరించి అన్నదానంతో సంతృప్తిపరచి పంపడం భారతి గృహస్థధర్మం. ఈ ఉత్తమ ధర్మ నిర్వహణలో భర్తకు చేదోడు నీడగా ఉండి లోకోత్తరమైన కీర్తి నార్జించింది గృహిణి.

"వండ నలయదు వేవురు వచ్చిరేని
అన్నపూర్ణకు నుద్దియౌ నతనిగృహిణి
అతిథులే తేర నడికిరేయైన బెట్టు
వలయు భోజ్యంబు లింట నవ్వారిగాగ."

అన్నాడు పెద్దన్నగారు ప్రవరగృహిణిని



"ఇల్లే ఇల్లాలు—ఇల్లాలే ఇల్లు"

ఇంటికి దీపం ఇల్లాలే

గూర్చి. అతిథులెప్పుడు ఇంటికి వచ్చినా విసుగు విరామం లేకుండా ఇల్లాలు స్వయంగా వండిపెట్టేది ఆ రోజులలో. అది తనవిధిగా భావించేది. ఇట్టి ఇల్లాళ్ళిప్పటికీ కరవు కాలేదేమో! ఏ కొద్దిమందో లేక పోతారా అక్కడక్కడ! ఇప్పటికీ కొన్ని సంపన్న గృహస్థుల ఇండ్లలో ఇల్లాళ్ళు స్వయంగా వంటచేయక పోయినా వంటచేసేవారికి తగిన పద్ధతులను నేర్పి తమభర్తకు బిడ్డలకు వచ్చే అతిథులకు వారివారి అభిరుచులనుబట్టి వంటకాలను శ్రద్ధతో దగ్గరవుండి తయారు చేయించి స్వయంగా తాము వడ్డనలో పాల్గొంటూ ఏలోపము లేకుండా చూస్తూవుంటారు. ఇల్లాళ్ళు తమ విద్యుక్త ధర్మాల యెడ చూపే శ్రద్ధాసక్తుల మీదనే వారి ఇంటి గౌరవమర్యాదలు ఆధారపడి ఉంటాయి. ఈ యిల్లాండ్రు తమ సాంప్రదాయాన్ని తమ బిడ్డలకు ఉగ్గుబాలతో రంగరించిపోసి క్రమశిక్షణనలవరచి జాతిభావి భాగ్యోన్నతికి దోహదం చేస్తారు.

కాని కొందరిల్లాళ్ళిప్పుడిప్పుడు పాశ్చాత్య నాగరకతా వ్యామోహంలోపడి హైందవ సాంప్రదాయ సిద్ధమైన కొన్ని సదాచారాలను సరిగా గ్రహించక చాదస్తపు పద్ధతుల క్రింద జమకట్టి త్రోసిరాజంటున్నారు—కళాశాలలో ఇంగ్లీషు విద్య నభ్యసించి డిగ్రీలు పొందినంతమాత్రాన విద్యాధికులైనట్లు భావించి కొందరు స్వధర్మ నిర్వహణను నిర్లక్ష్యంచేసి ఉట్టికెక్క లేనమ్మ స్వర్గాని కెక్కబోయినట్లు ఇల్లుపట్టక లోకాన్ని మరమ్మతు చేయడానికి పూనుకోబోతున్నారు. కన్నబిడ్డల నితరుల కప్పగించి స్వయంగా చూచుకోవలసిన వారి పెంపును నిరక్ష్యం చేస్తున్నారు. ఈ నవనాగరికులలో తాము కన్నబిడ్డలకు స్తన్యమివ్వడం కూడ తగని పనిగా పరిణమించింది. బిడ్డలకు స్తన్యమివ్వడం ఇప్పుడు ఫాషన్ కాదు! నామోషీ!

ఆరోగ్యవతులగు తల్లులు తాము కన్న పసిబిడ్డలకు బొత్తిగా స్తన్యమివ్వకపోవడం అస్వాభావికం! కృత్రిమం. దీనివల్ల తల్లులకు బిడ్డలకుకూడ అనేక అనర్థాలు కలిగే అవకాశాలున్నవి. అది వేరేవిషయం అనుకోండి!

ఇల్లాలు శక్తిస్వరూపిణి

గృహనిర్వహణలో పురుషునికంటె స్త్రీది ప్రధాన పాత్ర. ఇంటి యజమాని కేవలం ఒక యంత్రంవంటివాడు. ఇల్లాలు ఆ యంత్రం నడిచేందుకు అవసరమైన శక్తి (Motive power) వంటిది. ఈ శక్తి లేకపోతే ఆ యంత్రం నడవదు; తుప్పుపట్టిపోతుంది. ఈ శక్తి ఆ యంత్రాన్ని ఆవహించి దానిలో లీనమై నడుపుతుంది. ఈ రెంటి అవినాభావ సంబంధంతో జరిగే యంత్రగమనాన్ని అనుసరించి దీనిమీద ఆధారపడ్డ కుటుంబ చక్రమంతా పరిభ్రమిస్తుంది. కనుకనే 'పురుషుడు శివుడు, స్త్రీ శక్తి' అన్నారు—ఈ శివశక్తుల ఐక్యమే జగత్కుటుంబ వ్యాపారానికి కారణం.

"శివశ్శక్త్యాయుక్తో యది
భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో నఖలు
కుశలః స్పందితు మపి"


అన్నారు. శివుడు శక్తిలేనిదే ఏమీ చేయజాలడు. కదలుటకుకూడ అశక్తుడే. శివశక్తుల అనగా దంపతుల అన్యోన్య సహకారమే జగత్కుటుంబానికిగాని కుటుంబ జగత్తుకుగాని కారణం.


'క్రియాణాం ఖలు ధర్మ్యాణాం సత్పత్న్యో మూలకారణం' అని కాళిదాస మహాకవి ఉగ్గడించాడు—పురుషుడు చేసే ధర్మకార్యముల కన్నిటికీ శీలవతియైన ఇల్లాలే మూలకారణం. ఆమె ప్రోత్సాహం తోడ్పాటు లేనిదే అతడే సత్కార్యం చేయ గలుగతడు!


ఆత్మబంధువు :

"అర్ధాంగలక్ష్మి నేత్రానందనజ్యోత్స్న
సత్కార్యరచన కుత్సాహశక్తి
అత్మయోదయవంశవృక్షాలవాలంబు
మనకు మర్మమునాచుకొనెడు చెలువ
మానుషానంద సంపదల పంటకొటారు
పుణ్యావగాహంబు పాడుపుటేరు
తోడువిడగలేని నీడ అంగంబుల
పొట్లంబు, సౌభాగ్య భోగ్యరాశి
ఇహమునందెగాక సహధర్మచారిణి
పరమునందుకూడ భద్రహేతువు..."

అని తన పరిణతమైన సాంసారిక జీవితానుభవంతో ఒక కవిశ్రేష్ఠుడు ఇల్లాలిని ప్రశంసించాడు. పండుగలతోను పబ్బాలతోను సర్వకార్యాలలోను ఆమెదే ప్రధానపాత్ర! ఆమె లేకపోతే ఏముంది! పుష్పించిన పున్నాగవలె కన్నులపండువు కూరుస్తూ ఆ సువాసిని తన సౌశీల్య సౌరభాన్ని విర







చోళీలకు చీరె అంచుల మీదకు డిజైన్‌లు

ఓ. వి. కామాక్షమ్మ.

చిమ్ముతూ తిరుగుతోంటే ఎంతో ముచ్చటగా వుంటుంది.

ఇంతేకాదు. కష్ట సుఖాలకు చలించక జీవితంలో సంభవించే ఒడుదుడుకులకు ఒకే తీరుగా నిబ్బరంతో ప్రవర్తిస్తూ చివరవరకు పడిలని హృదయపూర్వకమైన ప్రేమతో ఒక ఇల్లాలేకద పురుషుని అనుసరించేది! భవభూతిమహాకవి పేర్కొన్న ఈ ప్రేమ సామాన్యంగా ఇల్లాలివల్ల గాక ఇంకెవరివల్ల కలుగుతుంది?

అద్వైతం సుఖదుఃఖయోః
అనుగతం సర్వాస్వవస్థాసుయత్
విశ్రామో హృదయస్య
యత్రజరసా యస్మిన్నహార్యోరసః
కాలేనా వరణాత్యయాత్
పరిణతే యత్స్నేహసారేస్థితం
భద్రం ప్రేమసుమానుషస్య
కథమప్యేకం హితత్ప్రాప్యతే.

ఎట్టి దుర్భరబాధలైనా ఇల్లాలితో నున్నవాని నంతగా క్రుంగనీయవు.

'అఖిలదుఃఖరోగారుణ కౌషధంబు
గురుచిరంబుగ భార్యయయూవె యెందు
ఒనర భార్యాసమేతుడై యున్నవాని
కెట్టి యాపదలయ్యును ఎఱుకపడవు.'

అని నన్నయగారు అన్నారు. బాధల నుపశమింపజేసే ఔషధం ఇల్లాలు - మాదుమిక్కిలి తన ప్రేమోపచారాలతో శానలయం దాయకను సాధుర్యం కూడా చూపు సామర్థ్యం ఆమెకుంది! శీలవతి అయిన ఇల్లాలు దుష్టుడగు భర్తను అనుసరిస్తూ అతనికి ప్రియమును కూరుస్తూనే నేర్పులోను, ఓర్పులోను అతని హృదయాన్ని మారగొని దానికి ఏలికై అతనిని క్రమంగా వక్రమార్గంలోంచి మరల్చగలుగుతుంది.

దాసివలె పరిచర్య మంత్రివలె ఆలోచన తల్లివలె భోజనం సమకూర్చ ఇల్లాలిని ఏ బుద్ధిమంతుడు ఉల్లంఘించి శ్రేయస్సు పొందుతాడు!

కాళిదాస మహాకవి కణ్వమహర్షి చేత శకుంతలకెట్టి ఉపదేశమిప్పించాడో చూడండి:

'శుశ్రూషస్వగురూన్
కురుప్రియసఖీవృత్తిం సపత్నీజనే
భర్తుర్విప్రకృతాపి
రోషణతయా మాస్మప్రతీపంగమః
భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే
భాగ్యేష్వనుత్సేకినీ
యాంత్యేవం గృహిణీపదం
యువతయో వామాః కులస్యాధయః'

గృహిణీపదవి నలంకరించే స్త్రీ పెద్దలను గౌరవంతో పూజిస్తూ సాటి స్త్రీలతో స్నేహంతో మెలగుతూ భర్త తనమీద కోపించినా రోషంతో వ్యతిరేకించక కలిమిలో

అనూరాధ డైరీ

అబ్బబ్బబ్బ! ఏం పిల్లలోగాని పీక్కు తింటారు కదా. కొన్ని కొన్నియిళ్లు చూస్తుంటే కోతపుట్టి గోసి పోతాం. మొన్న వరదమ్మ దొడ్డమ్మగారింటికెళ్లానా ఆయిల్లు ఇల్లుగాలేదు సరికదా కొన్నేళ్లు అక్కడేగనక ఇంకా వుంటే నేను మ..ని షి...నే కాకపోదును. పాడుకోంపలూ, పాడుబదకాలూను. ఆ వంటిల్లుంది బాబూ మోకాటిలోతున...తల్చుకుంటే వాంతి వస్తోంది. ఇంతకీ ఆ ఇంట్లో పిల్లలమాట! వాళ్ళనవడం ఎందుకూ పాపం. అమాయకుల నన్న పాపాన పోతాంగానీ. ఆయింట అయ్యలకీ—అమ్మలకీ గూడా శుచీ శుభ్రం అక్కర్లేదు. ఆ పిల్లలకు అదుపూ ఆజ్ఞాలేవు. సరే భయం భక్తీ వాళ్ళకు తెలీలేవు. దొడ్డమ్మకి నెత్తిమీదకి అరవైవచ్చినా తోడికోడళ్ళనీ, వాళ్ళ కూతుళ్ళనీ (విలైతే) వాళ్ళ మనవళ్ళనీ వాళ్లి వెలువిడిచినవాళ్ళనీ కూడా వెనక్కి తిరిగితే వెక్కిరించేగుణం పోలా. ఏదో పాపం పెద్దది! ఆవిడ వెటకారమే దీవెన అనుకుందాం.

ఇహ నా పిల్లలు...అంటే ఆవిడ మనవలు మనవరాళ్ళు చేసేఅల్లరి అక్షరాల్లో చెప్పటం కష్టం. చేసి చూపించాలి—ఇహ అందుకు మరోజన్మ ఎత్తాలి.

వీళ్ళకాపురం ఎప్పుడూ వంటింట్లోనే... సెల్లపిల్లలూ అక్కడే...వీళ్ళంతా ఎవరి చేతయినట్టు వాళ్ళంతా అవంటయిల్లు పాడు చేస్తూనే వుంటారు. వాళ్ళ నిరంతర కృషికి చిహ్నంగానే ఉంటుంది 'దొడ్డమ్మగారి వంటిల్లు.' పెద్దమనవడున్నాడు—బంగారు నాయన—నోట్లో వేలూ, చీమిడి ఓ చేతముక్కూను. పదహారేళ్లుముడ్డికిందికివచ్చినయ్ పందునాయనకి! 'బామ్మగారి'దగ్గర ముద్దులు కుడుస్తాడు. నాన్న కోటుజేబునుంచి అణాకాయ జాడీవరకు తన 'సొరవేలు' (అంటే నోట్లో ఊరవేసిన వేలు) పెట్టి శోధిస్తూనే ఉంటాడు తిండిసంధి తప్పిస్తే వాడికి వ్యాపకం ఏమీలేదు. వెనకటికి తిరుపతి వేంకటకవులు కవిత్వంకోసమే పుట్టారని చెప్పుకునేవాళ్ళు. మన పందునాయన తిండికోసమే పుట్టాడేమో! నాన్న కోటుజేబులు సవరించి ఎంత అందితే అంతా లంకించుకుని 'బడి'పేర బయటపడతాడు.

మిర్చిబజ్జీ, చేగోడీ పకోడీ, వేరుసెనగకాయలు తింటూ ఏ పేటల్లోనో తిరగటం బచ్చాలు, బిళ్ళంగోళ్ళు డబ్బుల పందాలు పెట్టి ఆడటం, చూసినవాళ్ళకు మనస్సు చివుక్కుమని దొడ్డమ్మతో చెబితే...ఆవిడ అందిట—'అంతకూ ఇట్లాగే అనండి నాయనా—పుట్టించండి—మీ చల్లటికళ్ల పట్టతర్వాత ఇహ వాడు దబ్బున బాగుపడతాడు...ఇంతకూ చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవా' అని.

ఎవరెట్లా పోతేయేం—అని ఊరుకున్న వాళ్ళుకదా మంచివాళ్ళు.

గామాయణంలో పిడకలవేట నాకెందుకొచ్చింది నిజానికి.

* * *


అన్నట్లు సువర్చలా వాళ్ళ మాట బొత్తిగా తెలియలేదు సుమా! మోహన్‌కీ దానికీ మాటా మాటా వచ్చింతరువాత మళ్లీ ఏమయిందో ఏంతెలీలేదు. ఏముందీ...... ఇట్లాగే ఉద్రేకాలకు, పంతాలకు పోవటం జీవితాలు పాడుచేసుకోవటమూను.

అయినా సువర్చలకు అతిశయం ఎక్కువ. నిజమే—వాళ్లు డబ్బుగలవాళ్ళే ...... కానీ ఆపిల్ల మోహన్‌ని డబ్బుతో గడించాలనుకోవటం పొరబాటు. మనిషిని డబ్బుతో కొన్నా మనస్సును కొనలేదుగా.

స్వతహాగా మోహన్ చాలా ఆశావాది—కాని చాలా నిస్పృహలో పడిపోయాడు. ఏది యేమైనా సువర్చలకూ అతనికీ జీవితాంతం బంధం కుదరాలంటే అటు అతనయినా మారాలి—ఇటు ఈవిడయినా మారాలి.

ఇటు సువర్చల-అటు మోహన్ ఇద్దరూ నాకు కావలసినవాళ్ళు కదా అని నా తపన గానీ—మన మేం చేయగలం నిజానికి. పెద్దవాళ్ళకు మాటపట్టింపులుంటే విదిలించారు? అవి వీళ్ళ దాకా వచ్చినయ్ ఈనాటికి. ఏది యేమైనా ఎక్కడికి పోతుందీ లక్షణం? ఏగూటిచిలక ఆపలుకే పలుకుతుందనీ... "మీ పెద్దవాళ్లు ఒప్పుకోకపోతే మనం కలిసి వెళ్లిపోయి పెళ్లిచేసుకుందాం" అన్నాట్టతను. 'గాలిమాకలా పారిపోయి వచ్చేంత నేను బ్రతికి చెడ్డదాన్నేం కాదు,' అందిట యావిడ. అందులో శ్లేషకు మోహన్ బాధపడ్డాడు. ★

ఎప్పుడూఇంతే - 18 శంకర్.



★ ఇంటికి దీపం ఇల్లాలే ★

పొంగిపోక ఇరుగుపొరుగువారితో ఉచిత మొగి మెలుగుతుంది! దీనికి భిన్నంగా నడిచే స్త్రీ-జాతికి వ్యసన కలిగిస్తుంది. ఇల్లాలి యోగ్యతలిట్టివి.

ఇల్లాళ్ళ స్వతంత్రము

పూర్వం మన దేశంలో స్త్రీలకు స్వతంత్రం ఉండేది కాదని బాల్యంలో తండ్రికి, యౌవనంలో భర్తకు, వార్ధక్యంలో పుత్రునకు లొంగి ఇంట్లోనే చాకిరీచేస్తూ లోకజ్ఞానం లేక కూపస్థమండూకాలవలె వారు ఉండేవారనీ కొందరి అపోహ. స్త్రీ పురుషుడికొక దాసిగా ఉండేదని కొందరంటారు! 'న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అని మనువు శాసించాడంటారు! మన పురాణాలను, స్మృతులను సరిగా చదివి చరిత్రను సాంప్రదాయాన్ని అర్థంచేసికొంటే ఈ అభిప్రాయాలకు తావుండదు. బాల్య యౌవన వార్ధక్యావస్థలలో తండ్రి భర్త పుత్రుల ఆదరణలో వారి వల్ల ఆయాస్థితులకు తగిన మర్యాదను పొందుతూ ఉచిత స్వతంత్రాన్ని ఎప్పుడూ స్త్రీ మన సంఘంలో అనుభవిస్తూనే వచ్చింది. సందర్భోచితంగా తల్లిని ఇల్లాలిని కుమార్తెనూ సంప్రతించనిదే ఇంటి యజమాని కుటుంబక్షేమానికి సంబంధించిన ఏ పనినీ చేయనే చేయడు. కుటుంబంలో వారి సహకారం సానుభూతి లేకుండా అతడే పనిని జయప్రదంగా సాగించగలుగుతాడు! తండ్రిని భర్తను పుత్రులను ధిక్కరించి ఇష్టానుసారం ప్రవర్తించే స్వతంత్రం మాత్రం స్త్రీకి లేదు. అట్టి స్వతంత్రం మానవతి అయిన స్త్రీ కోరనూ కోరదు. కొన్ని హద్దులకు లోబడి స్త్రీ ఎప్పుడూ తనకు ఉచితమైన స్వతంత్రాన్ని మన కుటుంబంలోను సంఘంలోను అనుభవిస్తూనే ఉంది. ఐతే ఈ కొన్ని హద్దులైనా ఎందుకుండాలంటారేమో! ఆమాటకొస్తే అసలు పురుషుడు సర్వస్వతంత్రుడేనా అని నే నడుగుతాను. హద్దులేని స్వతంత్రం ఎవరికుంది? ఈ హద్దులు దేశకాల పాత్రలనుబట్టి మారుతూ వుంటై. స్త్రీలుగాని పురుషులుగాని వారి వారి అధికార తారతమ్యాన్నిబట్టి వివేచనతో వారి వారి స్వతంత్రాన్ని సంఘర్షణ లేకుండా వారే నిర్ణయించుకుంటూ వుంటారు. ఇంతకూ 'న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అన్నది స్త్రీ సామాన్యాన్ని గూర్చి అన్నమాట అని మనం గుర్తించాలి. అవధి శౌరులకు స్త్రీలు హద్దుమీరి సంఘంలో బయటపడి విచ్చలవిడిగా ప్రవర్తించడం జాతి మర్యాదకు భంగకరం కాదూ! జాతిగౌరవం కాపాడవలసిన స్మృతికర్తలు ఈవిధంగా శాసించడం అనవసరంఅంటారా??

ఇల్లాలు గృహజీవనంలో పూర్వం ఎటి గౌరవస్థానం అలంకరించేదో భర్తవల్ల ఎంత మన్నన పొందేదో విశాఖదత్త మహాకవి రచించిన ముద్రారాక్షస నాటకంలో ఒక పాత్రధారి భార్యను సంబోధించిన తీరును బట్టి మనం కొంత గ్రహింపవచ్చు చూడండి.

గుణవత్యుపాయ నిలయే
స్థితిహేతోః సాధకే త్రివర్గస్య!
మద్భవననీతి విద్యే! ఆర్యే!

భార్యయెడల ఎంత గౌరవముంచే భర్త ఆమెను ప్రస్తుతిస్తూ ఈ విధంగా సంబోధిస్తాడో ఆలోచించండి! గుణవతివని, కార్యకౌశలం కలదానివని, పురుషార్థసాధనమని గృహనీతి తెలిసినదానవని మనుగడకే ఆధారమవని ప్రస్తుతించాడు. ఇల్లాలి పదవిలో భర్తవల్ల ఇట్టి మన్నన పొందే స్త్రీకి ఉచితమైన స్వతంత్ర మేమిలోపమౌతుంది! ఈమె భర్తచేతనే గాక లోకంచేతకూడ గౌరవింపబడేదీ! ఇట్టి ఇల్లాళ్లకెట్టి స్వతంత్రం ఇంకా కావాలి? బయటపడి ఇంతకంటె బావుకొనే దేముంటుంది!

మనువు
'యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే సర్వదేవతాః
యత్రైతాస్తు న పూజ్యంతే
సర్వాస్తత్రాఽఫలాః క్రియాః'
అన్నాడు.

ఇల్లాళ్ళు గౌరవింపబడేచోట శాంతి సౌఖ్యాలు నెలకొని ఉంటై. దేవతలు ఆనందిస్తారు. లేకపోతే పనులన్నీ పాడే!' న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అన్న మనువే ఈమాటలన్నాడు! కనుక ఎటువంటి స్వాతంత్ర్యం స్త్రీకి పనికిరాదన్నాడో ఇప్పుడు మనం ఊహించుకోవచ్చు.

జాతినిర్మాతలు ఇల్లాళ్ళు

జాతి సౌధ నిర్మాణానికి మొట్టమొదట గట్టి పునాదులు వేసేది గృహకృత్యాలను స్వకర్మతత్పరులై నిర్వహించే సామాన్య కుటుంబాలలోని శీలవతులగు ఇల్లాళ్ళే. వీరే కందకాలు తవ్వి రాళ్లు రప్పలు ఇసుక

కున్నం మొదలైనవాని నన్నిటిని తలలు బొప్పిలు కట్టేటట్లు మోసి తెచ్చి కందకాలు పూడ్చి చేతులు కాయలు కాసేటట్లు దిమ్మిసాచేసి కానరాని కష్టంతో నిరాడంబరంగా సౌధనిర్మాణానికి తోడ్పడే వారు! ఈ సౌధం తయారైనతర్వాత విద్యాధికులైన స్త్రీలు పైన తిరుగుతూ మెరుగులు దిద్ది అలంకరిస్తూ ఉంటారు.

గృహ నిర్వహణ: రాష్ట్ర నిర్వహణ:

గృహ నిర్వహణ ఒక కొద్దిపాటి రాష్ట్ర నిర్వహణవంటిది. రాష్ట్ర నిర్వహణలో వుండే సమస్యలన్నీ కొద్ది ఎత్తున గృహనిర్వహణలో కూడ వుంటై. రాష్ట్రపాలన కున్నట్లే గృహపాలనకుకూడ ఒక రాజ్యాంగ వ్యవస్థవుంది. ఇది లిఖితమైన చట్టంకాదు. బ్రిటిష్ రాజ్యాంగంవలె ఇది చాలవరకు సాంప్రదాయ సిద్ధమైన వ్యవస్థ.

గృహనిర్వహణలో ఇంటి యజమానిది భారత రాజ్యాంగంలో అధ్యక్షుని హోదా వంటిది. ఆయన కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప సామాన్యంగా దైనందిన గృహ కృత్యాలలో జోక్యం కలిగించుకోడు. ఆయన దొక గౌరవస్థానం. ఇల్లాలే గృహ కృత్యమంతా మొత్తంమీద నిర్వహించుకు పోతూవుంటుంది. ఆమెది మన రాజ్యాంగంలో ప్రధానమంత్రి స్థానంవంటిది. ఆమె ఇష్ట ప్రకారమే ఇంట్లో పిల్లలు సౌకర్యం అంతా నడుచుకుంటూ వుంటారు. యజమాని కూడ ఆమెతో సహకరించి ఆమెకు తోడ్పడుతూ ఉంటాడు.

రాష్ట్రపాలనలో వలె గృహనిర్వహణలో కూడ అనేక శాఖలున్నవి. అవి ఆర్థిక వ్యవహారాలు, (Finance) గృహవ్యవహారాలు (Home) నిర్మాణ శాఖ (Construction Works) ఇరుగు పొరుగు సంబంధాలు (External affairs) అభివృద్ధి శాఖ (Development Dept) విద్యాశాఖ (Education) మొదలైన వీటి కన్నిటికీ ప్రత్యేకమైన సిబ్బంది లేకపోయినా వీటి నిర్వహణ విధానాన్ని (Policy) అధ్యక్షుడు స్థూలంగా సూచిస్తే ఆయన పర్యవేక్షణక్రింద ఆయన సలహా సంప్రదింపులతో ప్రధానమంత్రివంటి ఇల్లాలే నిర్వహించుకు పోతుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రం ఆయన ప్రత్యక్ష చర్య తీసుకుంటాడు.

ఆదాయాన్ని బట్టి ఒక్కొక్క శాఖకు ఎంతెంత సొమ్ము కేటాయించాలో ఇరువురూ సంప్రతించుకొని స్థూలంగా అంచనా వేసుకొంటారు. విలువనుబట్టి వీటిలో అప్పుడప్పుడు మార్పులు చేసుకొంటారు. గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, గృహాలంకరణ, భోజన భాజనాదుల ఏర్పాట్లు, ఇంటికొక్క వలసిన వస్త్రాలు, పాత్రలు ఫర్నిచరు వీటి చేసికొనడం వానిని ప్రత్యేక స్థలాలలో ఉంచడం మొదలైన విషయాలలో ఇల్లాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. సంవత్సరానికి ఇంటికి కావలసిన ఊరగాయలుపచ్చళ్లు ఆయా ఋతువులలో జాగ్రత్తగా పెట్టించి నిల్వ చేస్తుంది. ఇంటి ఆవరణలో పూలమొక్కల పెంపకం కాయకూరలు కాపించడం మొదలైన పనులన్నీ ఆమె శ్రద్ధతో నడిపిస్తుంది. ఇరుగుపొరుగు ఇల్లాళ్లతోను బంధువులతోను స్నేహసంబంధాలు ఉచితరీతిని ఆమె చూచుకుంటూ వుంటుంది. తన బిడ్డల నౌకర్ల నడవడి ఆమె వేయికండ్లతో కనిపెడుతూ వుంటుంది. మొత్తంమీద కుటుంబపు మంచిచెడ్డల కన్నిటికీ ఆమెయే బాధ్యతవహించి మెలకువతో వ్యవహరిస్తూ ఉంటుంది. కుటుంబపు ప్రతిష్ఠ అంతా ముఖ్యంగా ఆమె శీలంమీద సామర్థ్యంమీద ఆధారపడి వుంటుంది.

ఇల్లాలు తన సౌశీల్యంవల్ల బిడ్డలకు భర్తకు శాంతి సౌఖ్యాలు సమకూరుస్తుంది. ఇంటిని ఆనందనిలయం చేస్తుంది. ఆవాతావరణంలో ఆమె పెంపులో పెరిగిన బిడ్డలు ఉదాత్త గుణోపేతులౌతారు. పెద్దదైనకొద్దీ ఆఇల్లాలు వటవృక్షంలా బిడ్డలప్రాపుతో అంతకంతకు బలపడి విస్తరించి బంధువులు భృత్యులు యాచకులు బాటసారులు మొదలైన అనేకమంది ప్రాణులకు నిల్వనీడకల్పించి ఆనందిస్తుంది. ఈ సంతానకల్పశాఖిని అర్ధాంగిగా బడసినవాడు అదృష్టవంతుడు. ఆమెని తల్లీయని పిల్చుబిడ్డలు ధన్యులు. ఆ ఇల్లాలు విహరించే చోటే ఇల్లు. ఇల్లుకాదది స్వర్గధామం! ★

★ మన మహిళా సభలు ★

(47 పేజీ వ తరువాయి)

తనగతికోరకు మహిళాసభలు ఏ విధంగా పాటుపడగలవు?

ఉదాహరణకు ఓ గుమాస్తా భార్యనో, లేక టీచరుభార్యనో తీసుకోండి. వచ్చే ఆదాయమూ, అయ్యే ఖర్చునూ చూసుకుని గుండె పగిలి చావవలసిందే! రేపెలా జరుగుతుందా అనే బెంగతో కృశించిపోతారు కొందరు. గృహస్థు ఆదాయానికి గృహిణి కూడా కొంత తోడ్పడితేగాని యీనాడు సంసారాలు జరిగేటట్లు లేవు. అయితే గృహస్తుతోపాటు గృహిణికూడ వుద్యోగంచేసి సంపాదించాలంటే, అందరూ చదుకుని వుండకపోవచ్చు. ఒకవేళ చదువుకునివున్నా యీ కాలంలో వుద్యోగాలు దొరకాలంటే ఎంతకష్టంగా వుందో మనం చూస్తూనే వున్నాము.

గృహిణికి చేసుకోగల శక్తి వున్నా చేతకాకనో, లేక సోమరితనంవల్లనో డబ్బును ఖర్చుచేస్తుంది. ఒక జాకెటు కుట్టిందానికి బస్తీలో అయితే అర్ధ రూపాయ కచ్చితంగా అక్కడ పెట్టవలసిందే! ఇక పట్టణాల్లో మాటైతే చెప్పనవసరంలేదు. ఓ నలుగురున్న పెద్దకుటుంబంలో అయితే మనిషికిపదిచొప్పున అయినమందికి సంవత్సరానికి 25 రూపాయలకు పైగా అవుతుంది! (ఒక్క జాకెట్టులకే!) ఇక తక్కినవన్ని లెక్కిస్తే ఏ రెండొందలకు పైనో అవుతుంది. ఇంత ఖర్చు గృహిణి సోమరితనంవల్ల అవుతుంది. అలాకాక కత్తిరింపూ కుట్టూ గృహిణికి తెలిసివున్నట్లయితే సంవత్సరానికి కొన్ని వందలు మిగుల్చుకోవచ్చు! ఇంతేకాక, చలి కాలంలో వేసుకోను ఒక స్వెటరు కావాలంటే పదిరూపాయలు మనవి కావనక్కోవాల్సిందే. గృహిణికి ఆ అల్లకం తెలిసివున్నట్లయితే నాలుగయిదురూపాయల్లో స్వెట్టరొస్తుంది. అల్లికలు, ఎంబ్రాయిడరీ, షిఫుడ్ కట్టింగ్స్ మన కంత అవసరం కాకున్నా, తీరిక సమయాల్లో చేసి మహిళా మండలి ద్వారా అమ్మవచ్చు.

ప్రతిగృహిణికీ ఇవి చేతగావుగనక మహిళా సభలు యిందుకై ఎక్కువ పాటుపడాలి. తమ కొచ్చినకుట్లూ, అల్లికలూ యితరులకు చెప్పేందుకు ప్రతిమహిళా పాటుపడాలి. జీతం తీసుకుని పనిచేయడమె కష్టమైతే, జీతం భత్యంలేని ఉద్యోగం ఎవరు చేస్తారు అంటే—ఆ మార్పు మనలో రావాలనే నేను చెప్తున్నాను. ఆ నేర్చుకున్న కత్తిరింపూ, కుట్టూ తీరికసమయాల్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడమో, లేక యిరుగు పొరుగుల్లో ముచ్చటించడమో జరిపేకన్నా ఏదైనా వుపయోగకరమైన పనిచేసుకోవడం మంచిది. అలాగని ఇరుగు పొరుగుల్తో మాటా మంతీ లేకుండా మూతి ముడుచుక కూర్చోమని కాదు అర్థం! ఏ గంటో అరగంటో అయితే సరిగానీ, ఎక్కువ మాట్లాడిందానివల్ల కాలం వ్యర్థమవడమే గాక, ఒక్కొక్క సారి చీవాట్లుకూడ తినాల్సొస్తుంది! అందుకే ఏదికూడా మితిమించి వుండరాదని అంటారు పెద్దలు.

అయితే, యీ గురుతరమైన బాధ్యతను మహిళాసభలమీదనే ఎందుకు వేయాలి? యీ పనులన్నీ చేయడానికి ప్రభుత్వము వారు సెంటర్సును స్థాపించారు కదా? అనే అనుమానం కలగొచ్చు.

★ ఉత్తరాలు ★

2 వ పేజీ తరువాయి)

త్యాగం నాటకం చాలబాగుంది. అజ్ఞానములోపడి మెలగే పురుషులకు ఇది గుణపాఠము నేర్పుతుంది. పి. దేవయ్యగారికి నా అభినందనములు.

కె. డా బేశ్వరమ్మ, రాజమండ్రి.

* * *

పాత్రలసృష్టి, రచనాశైలి చాలా చక్కగా ఉన్నాయి.

సుసర్ల సుజాత, రాజమండ్రి.

* * *

6-1-60 సంచికతో అంతమయిన "త్యాగం" అనే నాటకం అద్భుతంగా వుంది. ముఖ్యంగా చివరఘట్టం చాలవుద్రేకపూరితంగా వుంది. కమలకోసం ప్రకాశం చేసిన త్యాగం మనోహరంగా చిత్రించబడింది. కమలను అపార్థం చేసుకొన్న భర్తను మార్చి, మళ్ళీ మానవుణ్ణిచేసి తాను జైలుకు పోవడం చదువరులను కదలించివేస్తుంది. "అస్థిరమయిన జీవితంపై మమకారంతో విద్యుక్తధర్మాన్ని మరచిపోవడం మానవత కాదు" అనే ప్రకాశం మాటలు మానవలోకానికే మకుటంలాంటి ప్రబోధం. "ఇవి ఇనుపసంకెళ్ళు కావు... నా జీవిత పరమార్థానికి చిహ్నాలు భారత నారీమణుల దీక్షాకంకణాలు." ప్రకాశంపాత్ర యీ పలుకులతో మరీ మహోత్కృష్టమయింది దేవయ్యగారి "త్యాగం" ద్వారా వారి హృదయావిష్కరణమే జరిగింది. వారికి నా హృదయపూర్వకములయిన వందనాలను 'ఆంధ్రపత్రిక' ద్వారా అందజేస్తున్నాను.

కాంతిశ్రీ, పులివెందుల.

మన మహిళాసభలు

కొన్ని ప్రదేశాల్లో యింకా సెంటర్లు స్థాపించలేరు. అటువంటి ప్రదేశాల్లో మహిళాసభలు ఎక్కువ ఉత్సాహంతో పని చెయ్యాలి. సెంటర్లు వున్నా బాధ్యతనంతా వాటిమీద రుద్దడం భావ్యంకాదేమోనని అనుకుంటాను. మధ్యకుటుంబీకుల ఆర్థిక చిక్కులు తొలగాలంటే దేశం కొంచెం బాగుపడాలంటే, ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థా పాటుపడాలి.

మరో విషయం ముఖ్యంగా మనం గమనించాల్సింది - ఏ కాలక్షేపానికో లేక ఆటలాడకోనో పోవాలంటే మనకూ కష్టంగానే వుంటుంది - యింటో పంపాలన్నా కష్టంగానే వుంటుంది. కనుక మధ్యతరగతి వారికి లాభకరంగా వుండేటట్లు మహిళాసభలు పనిచేస్తాయని ఆశిస్తాను. ★

గొలుసుకట్టు

సంక్రాంతి సంచికలో ప్రచురించిన క్రొత్తరకం గొలుసుకట్టు బాగున్నది. కాని చాలసులువుగనున్నది. మామూలుగ ప్రచురించుచున్నటువంటి గళ్ళనుడికట్లనే యింకనూ ప్రచురించుచుండుగోర ఆశిస్తున్నాను.

బి. ఎస్. హనుమంతరావు, మద్రాసు.

* * *

మీరు ప్రచురించే ఆంధ్రపత్రిక గళ్ళనుడికట్టు విజ్ఞానాత్మకంగాను, వినోదాత్మకంగాను ఉంటోంది. ఆంధ్రపత్రిక రాగానే మా స్నేహితులూ, నేనూ ఆత్రుతగా పూర్తిచేసి ఫలితాలకోసం వచ్చే పత్రికకోసం ఎదురుచూస్తుంటాం.

యేలేటి వెంకట్రావు చౌదరి, పాలతోడు
(వయా ద్వారపూడి)

* * *

మీ నుడికట్టు మూలాన ప్రతివారం నెల్లూరులో మొట్టమొదటిసారిగా "ఆంధ్ర వారపత్రిక" నాచే కొనబడుచున్నది. నుడికట్టులో మీరిచ్చే ఆధారాలు సులభముగా అవగాహనగుటవలన నేను ప్రతిసారి పత్రిక కొనినవెంటనే "ఆల్ కరెక్టు"గా పూర్తిచేస్తున్నాను. కావున మీరు నుడికట్టును కొంచెము క్లిష్టముగా ప్రతిసారి విసుగకుండా ప్రచురించగలరని ఆశిస్తున్నాను.

రామ్‌చంద్, నెల్లూరు.

శ్రీ ప్రసాద్

ఎన్నాళ్ళనుంచో ఎదురు చూచుచున్న ప్రముఖ సినీమానటుడు, దర్శక, నిర్మాత అయిన శ్రీ ఎల్. వి. ప్రసాదుగారిపై స్కెచ్ చదివి చాలసంతోషించాను. వారినిగూర్చి వ్రాసినది చాలతక్కువైనప్పటికీ చాలబాగున్నది వీరుతీసినసినిమాలు నీతిదాయకముగా, విజ్ఞాన, వినోదకరముగా వుంటాయి. వీరు ఇంకమీదటకూడ మంచిసినిమాలు తీసి ప్రజలను ఆనందింప చేయవలయునని దేవుని ప్రార్థించుచున్నాను.

ఎమ్. నారాయణ, గుత్తి.

లంకె బిందెలు

ఇటీవల ముగిసిన లంకెబిందెలు బొమ్మల సీరియల్ ఎంతో బాగుంది. 'బాపు' గారు బొమ్మలకు తగినట్లు మాటలు, మాటలకు తగినట్లు బొమ్మలు ఎంతో చక్కగా వ్రాశారు. ఆయనకు నా అభినందనలు. ఆయన వ్రాసిన 'బంగారం—సింగారం' ఎంతో బాగావుంది. 'రాజా—రైతూ...' దేనికదే...!!

కేశవ గోపాల్, రాయచోటి.

6-1-1960 ఆంధ్ర సచిత్ర వార పత్రికలో "పుట్టింటి అభిమానం ఎంతవరకు సమంజసం"? అను వ్యాసాన్ని వ్రాసిన కౌర్యంపూడి లక్ష్మీకాంతమ్మగారు వనితలోకమునకు చక్కని శోభ కూర్చినారు. అదగ్గ వనితలకిది యొక గీటురాయి.

ఇందులో చిలకా, గోరువంకల సహజ సంబంధము ఎట్టిదో రచయిత్రిగారిచే ఆంధ్రుల అభిమాన వార పత్రికలో ప్రకటింతురని ఆశించుచున్నాను.

చంద్రగిరి జనార్దనశర్మ,
ఆలేటిపాడు.

మధ్య తరగతి మగువలు

శ్రీమతి హనుమావతిగారు "మధ్య తరగతి మగువలు చాలా బాగా వ్రాసినారు. అందులోని విషయములన్నీ, నా స్వానుభవములో జరుగుచున్నవి.

సరళగారి సలహాలు కూడా చాలా సరళముగా ఉంటూ అందరికీ సహాయము చేయుచున్నవి.

టి. శేషు,
కాకినాడ.

* * *

స్త్రీల సరదాలు తీర్చే విషయంలో వారి భర్తలకుగల బాధ్యతపై హనుమావతిగారి వ్యాసం పాక్షికంగావుంది. సరదాలంటేనే ఏవగించుకునే నారీరత్నాలు కొందరున్నారు. వారికి ముద్దుముచ్చట్లంటే కొంచెం గూడా గిట్టవు. ఆ సంగతలావుంచి, పురుషులకేమీ సరదాలు వుండవా స్త్రీలద్వారా తీర్చుకోడానికి? మరి, వారి సరదాలు తీర్చటానికి భార్యలు సహకరించాల్సిన అవసరంలేదా? అసలింతకీ, ఒకరి అభిరుచుల్ని మరొకరు అర్థం చేసుకుని అందుకనుగుణంగా భార్యాభర్తలిద్దరూ వ్యవహరిస్తేనే దాంపత్యం ఆనందదాయకంగా వుంటుంది.

ఎన్. హెచ్. సీతారామశర్మ,
నెల్లూరు.

* * *

"మధ్య తరగతి మగువలు" చాలా బాగుంది. కొంతమంది సోదరులు చూచిన పిక్చరే మరీమరీ చూస్తారుగాని ఒక్కసారి కూడా తమ ఆడవారిని తీసుకు వెళ్ళరు. అలా ప్రవర్తిస్తే వారెంత బాధపడతారో తెలుసుకో ప్రయత్నించరు. నిజంగా, మగవాళ్ళలోయున్న ముఖ్యమైన ఒక లోపాన్ని చక్కగా చూపెట్టినందుకు రచయిత్రిని అభినందించక తప్పదు.

బి. మన్‌మోహన్.

"అనూరాధ డైరీ"

తల్లిని ఎంతోవ పెట్టాలని భార్యను అష్టకష్టాలుపెట్టే పురుషులు ఈ నవనాగరిక కాలంలో లేకపోలేదు. స్త్రీకి కలిగే కష్టాలు 'అనూరాధ డైరీ'లో బాగా వర్ణిం

★ పెళ్ళిచూపులు ★

(15-వ పేజీ తరువాయి)

'ఏమండీ! సంధ్యగారూ! నన్ను పెళ్ళి చేసుకోవడం మీ కిష్టమేనా?' అని అడిగాడు కమలాకరం.

ఇష్టమే నన్నట్లుగా తల వూపింది.

'ఇక ఏమీ అడగక్కర లేదండి. మీ అమ్మాయి ఏమైనా అడగదలచుకొంటే అడగవచ్చు' అన్నాడు కమలాకరం.

అమ్మాయిని ప్రశ్నలు అడగడం ఖచ్చితంగా జరగాలన్న కమలాకరం ప్రశ్నలు అడగవలసినవి ఏమీ లేవనటం విన్న శోభనరావుగారు, రామచంద్రరావు ఆశ్చర్యపడకుండా ఉండలేకపోయారు. రాజ్యలక్ష్మిగారు మాత్రం 'వీళ్ళ సంభాషణ చాలసేపు జరిగిందన్నమాట' అనుకొన్నారు.

'అమ్మాయ్! సంధ్యా నీ వడగదల్చుకొన్న ప్రశ్నలు ఏమైనా ఉన్నాయా?' అన్నారు శోభనరావుగారు. ఏమీ లేవన్నట్లుగా తలకాయ ఊపింది.

అనుమానం వదలని శోభనరావు గారు—

'పాట ఏదైనా పాడించమంటారా?' అని అడిగారు.

'అక్కరలేదండి' అన్నాడు కమలాకరం.

'అయితే అమ్మాయిగురించి మీ అభిప్రాయం?'

'నచ్చిందండి. ముహూర్తము పెట్టడానికి మా నాన్నగారిని పంపిస్తాను. మీరూ వారూ ఆలోచించుకొని మిగతా విషయాలు పూర్తి చేయవచ్చు' అంటూ లేచాడు.

సిగ్గుతో ఎర్రగులాబీలవలె తయారైన సంధ్య చెక్కిళ్ళు చూస్తూ బయటికి నడిచాడు. గేటువరకు శోభనరావుగారు వచ్చారు. ఆటోరిక్షాను పిలిచారు.

కమలాకరం రిక్షాలో కూర్చుంటూ "నువ్వురారా! రావూ?" అన్నాడు.

'వెళ్తొస్తానండి' అని శోభనరావుగారి వద్ద శెలవు తీసుకొని రిక్షా ఎక్కాడు రామచంద్రరావు.

ఇద్దరి దగ్గరా శెలవు తీసుకొన్న శోభనరావుగారు కాబోయే అల్లుడి మనస్తత్వానికి నవ్వుకుంటూనే ఇంటిలోనికి నిష్క్రమించారు.

రిక్షాలో బయలుదేరిన రామచంద్రరావు 'ఏరా! కమలం! నాతో మాట మాత్రంగానైనా చెప్పలేదేరా?' అని అడిగాడు.

'ఎందుకక్కరకు వచ్చిందీ అసలు నివేమైనా అడిగేవురా?' అని ఎదురుప్రశ్న వేశాడు కమలాకరం.

'ఏడవలేకపోయావు-సరేకాని. ఏవేవో ప్రశ్నడుగుతానని చెప్పావట. ఏమీ అడగలేదేం?'

'అడగవలసినవన్నీ మీ ఇంటిదగ్గరే అయిపోయాయి.'

'అయితే ముందు పెళ్ళిచూపులు మా యింటిలోనే అయ్యాయన్నమాట.' అన్నాడు రామచంద్రరావు. అప్పటికే ఇద్దరూ ఇల్లు చేరారు.

రాజ్యలక్ష్మిగారు వెళుతూ, 'సంధ్యా! సాయంత్రం మాయింటికి ఒకసారిరావమ్మా' అంది.

'ఏమనుంటారేమో!' అంది సంధ్య.

"ఏమంటే యేం. కావలసినవారేగా! అయినా ఆయన 2 గంటలకు మెయిల్‌లో వెళ్ళిపోతారు. నువు సాయంత్రం 4 గంటకు రా' అంది.

ఇంతలో సంధ్య అమ్మగారు వచ్చారు. చేసినసహాయానికి ఎన్నో కృతజ్ఞతలర్పించారు.

రాజ్యలక్ష్మిగారు, 'మేము చేసిందేముందండి—మీఅమ్మాయిని సాయంత్రం మా యింటికి పంపండి' అంది.

"అలా గేనండి"

శెలవుతీసుకొని రాజ్యలక్ష్మిగారు మెల్లగా 10 గంటలకు ఇంటికి చేరారు.

భోజనాలు పూర్తయేయి. కమలాకరం దగ్గరలేకుండా చూసి రాజ్యలక్ష్మి రామచంద్రరావు చెవిలో ఒక రహస్యం ఊదింది. "బలేబలే" అన్నాడు అతను.

"మెయిలుకు వెళ్ళిపోతాన్రా" అన్నాడు కమలాకరం.

"ఎందుకు." అక్కడకెళ్ళి ఏడ్చేదేముందేమిటి? రేపొద్దున్న జనతాకెళుదువుగాని. సరిగ్గా భోజనాల టైముకి ఇంటికి వెళ్తావు' అన్నాడు.

"నిన్న వచ్చి అప్పుడే వెళ్ళిపోవడమేమిటండీ" అంది రాజ్యలక్ష్మి. ఎలాఅయితేనేం కమలాకరాన్ని ఆ వేళకి ఆపివేశారు.

4 గంటలైంది. సంధ్య అప్పుడేవచ్చింది. రాజ్యలక్ష్మి ఫలహారం తయారు చేసింది. టేబులుకు అటురెండు, ఇటురెండు కుర్చీలు వేశారు. రాజ్యలక్ష్మి, రామచంద్రరావు ఒక వైపున కూర్చున్నారు. రెండవవైపున సంధ్యను కూర్చోపెట్టారు. ఇంకో కుర్చీ ఎందుకు వుంచారో సంధ్యకు తెలియలేదు. ఎందుకంటే అంతవరకు కమలాకరం ఆమెకు కనబడలేదు. అప్పుడే కమలాకరం చేతులు తుడుచుకొంటూ గుమ్మందగ్గరకొచ్చి ఆగిపోయాడు. ఆగుమ్మం సంధ్య కూర్చున్న వెనుకవైపువుంది. కమలాకరం రావడం ఆమె చూడలేదు. 'రారా కమలం' అన్న రామచంద్రరావు మాటలు విని వెనక్కి చూసి ఉలిక్కిపడి ఛంగున వంటగదిలోకి పరుగెత్తింది. ఒక కుర్చీలో కమలాకరం కూర్చున్నాడు. రాజ్యలక్ష్మిగారు ఆమెని బలవంతాన తీసుకొచ్చి కమలాకరం ప్రక్కన కూర్చోపెట్టారు. సంధ్య సిగ్గుతో ముడుచుకుపోయింది. ఆగది నవ్వుల ప్రతిధ్వనులతో నిండిపోయింది. ★

...చారు రచయిత్రిగారు. వారికి నా ధన్యవాదాలు. ఇటువంటి కీర్తికలే యింకా కల్పించి సంఘంలో ఉండే క్రుళ్ళునుయెత్తి చూపుతూ, పాఠకుల అభిమానాలు చూరగొంటారనుకొంటాను.

ఇట్లు

పుల్లాది మోహన్,
పెద్ద గోర్పాడు.

తెలిసినవారు

"వెజిటబుల్, వెజిటేరియన్, పులావు", "సూపు" ఆంధ్ర పత్రిక ద్వారాఎవరైనా తెలుపవలెను.

పి. లక్ష్మి,
జబల్‌పూర్.

ఓయాసిస్


గడచిన అక్టోబరునుంచీ నేను బాపట్ల వదలి అహమ్మదాబాదులో ఉద్యోగం చేస్తూ, ఒంటరిగా ఉంటున్నాను. దాక్షిణాత్యులెవరైనా కనిపించినా, తెలుగులో ఏదైనా కనిపించినా ప్రాణంలేచి వస్తుంది. ఇలాంటి పరిస్థితిలో మొన్న మీఆంధ్ర వారపత్రికఆఫీసుకి వచ్చేసరికి, ఆఫీసుపని మానేసి గబగబా చదివేశాను. నాకే ఇలాఉంటే చిరకాల ప్రవాసాంధ్రులకెలా ఉంటుందో. "జననీ జన్మభూమిశ్చ" (30-12-59) అనే స్కెచ్ ఈ పరిస్థితిలో చదివి చాలా సంతోషించాను. నాకు మీ పత్రిక ఎడారిలోని ఒయాసిస్ అనుకోండి.

మాధవపెద్ది రామకృష్ణ,
అహమ్మదాబాదు.

* * *

ది 16-12-59 తేది ఆంధ్ర-సచిత్ర వారపత్రికలో "హరివంశము" చదువుతూ ఉండగా, మా ఎదురింటి ముసలమ్మగారు విని, మర్నాడు ఒక అరడజను మందిని వెంటపెట్టుకొని మా యింటికివచ్చి, నిన్న చదివిన కథ మరల చదవమన్నారు. ఈ విధంగా అది మొదలు వారపత్రిక వచ్చేసరికి వాళ్లు రావడం, నేను చదవడం పరిపాటి అయిపోయింది. పవిత్రమైన పరమాత్ముని పుణ్యగాథ పరమానందంగా ఉంది. హరివంశము అందరికీ ఆనందంగా ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ఇకటూరి రాజశ్రీ,
అయితంపూడి. ★



ఆంధ్రులకు, అమెరికన్లకు అభిప్రాయ సామ్యాలు

మీ రెవరు? మీరు నెలకు ఎన్ని చిత్రాలు చూస్తారు? ఈనాటి సినిమాగురించి మీ రేమనుకుంటున్నారు? సినిమాలు చెడ్డాయా? బాగు పడ్డాయా? మీ కేం కావాలి? అని అమెరికాలో కూడా జనవరి తొలి వారంలో సినిమా ప్రేక్షకులను కనుక్కుంటే గత పదిసంవత్సరాలలో సినిమాలస్థాయి పెరగలేదని సగానికిపైగా ప్రేక్షకులు జవాబిచ్చారు. ప్రసిద్ధ అమెరికన్ పత్రిక 'లైఫ్' అక్కడ ఈ అభిప్రాయసేకరణ నిర్వహించింది. ఈ సర్వే ఫలితాలుకూడా గతవారమే వెలువడ్డాయి

సినిమాలపై ఇటువంటి అభిప్రాయసేకరణ ఉద్యమాన్ని తొలిసారిగా ఆంధ్ర సచిత్ర వారపత్రిక రెండు నెలలక్రితం (నవంబరు 4) నిర్వహించింది. అందులో ఆంధ్ర ప్రేక్షకుల అభిప్రాయాలను, గతవారం 'లైఫ్' సర్వేలో వెలువడ్డ అమెరికన్ ప్రేక్షకాభిప్రాయాలకూ కొన్ని ముఖ్యాంశాలలో సామ్యాలు ఉన్నాయి. మనలోలాగే అక్కడకూడా – సినిమాలు ఎక్కువసార్లు చూడడానికీ—చూసేవారి రాబడికీ అంత సంబంధం ఉండనక్కర లేదని స్పష్టపడింది. అక్కడకూడా సినిమాలస్థాయి పెరగలేదని సగానికిపైగా భావిస్తున్నారు. (అందుకనే) నూటికి 81 మంది బజారులో సినిమాకన్న ఇంట్లో టెలివిజన్ హాయి అని ఇంట్లోనే కూర్చుండిపోతున్నారు...అమెరికాలో సినిమాలు చూసేవారిలో విద్యార్థులే ఎక్కువ అని ఈ లెక్కలు తేల్చాయట. కాగా సినిమామీద ఒకవిధమైన చిన్నచూపు ఉన్నట్లు కూడా కనిపించింది. విద్యాధికులు చాలమంది సినిమాకి వెళ్ళినట్లు చెప్పడానికేం దుకు మొహమాటపడి, ఎప్పుడో ఓసారివెళ్తాం అని చెబుతున్నారట.

"లైఫ్"కన్న ముందుగా, మనకి సంబంధించినంతవరకు ఆంధ్ర సచిత్రవారపత్రిక తలపెట్టి నిర్వహించిన ఈ అభిప్రాయసేకరణోద్యమం ఇంత జయప్రదమై స్పష్టమైన అభిప్రాయాలు గర్వించతగిన పరిమాణంలో (10,000), స్థాయిలో రావడానికి శ్రద్ధాసక్తులు చూపి, సహకరించిన మా పాఠకులను మరొకమారు అభినందిస్తున్నాము.

మూడుపువ్వులూ ఆరుకాయలూ

1934 లో సగటున సాలుకు రెండుచిత్రాలతో ప్రారంభమైన దక్షిణభారత ఫిలిం పరిశ్రమ ఈనాడు 183 చిత్రాలు తీసింది...వీటిలో తమిళచిత్రాలు 76, తెలుగువి 47, కన్నడం 5, మలయాళం 8, హిందీ 5. (గత సంవత్సరం తమిళం 61, తెలుగు 36 మాత్రమే) వీటిలో కొ్ గ్కొతలు తీసిన చిత్రాలు 72. మొత్తం 186 లోనూ సాంఘికాలు 84, జానపదాలు 26, పౌరాణికాలు 19. సగటు చిత్రం నిడివి 1957 నాటి 16 వేల నుండి 15633 కు దిగింది. తెలుగుచిత్రం సగటు నిడివి 1958 లో 16 వేలుకాగా, 59 లో 15482. ఈనాడు నిర్మాణంలోవున్న చిత్రాలు 263. వీటిలో తెలుగువి 110 ల వరకూ ఉన్నాయి. —(ఫిలింఛేంబర్ జారీచేసిన సమాచారంనుండి)

సంక్రాంతి కానుకలు

జనవరి 7 నుండి 14 వరకూ నాలుగుచిత్రాలు విడుదలకావడం ఈ సంవత్సరారంభంలో విశేషం. క్రితం జనవరి ప్రారంభోత్సవంకన్న ఈసాలు సంరంభం అధికం. నాలుగింటిలోనూ రెండు సాంఘికచిత్రాలు; రెండు పౌరాణికాలు. చిరంజీవి "తెలుగుసినిమా కథ" ఒకదాంట్లోనూ, "కథాప్రకారం" మరొకదాంట్లోనూ యథాప్రకారం సాగాయి. అయినా అన్నీ కొత్తముస్తాబులతో అందగించాయి. కథావస్తువులలో ఒకటి నమ్మకం, మరొకటి అనుమానం; ఒకటి పాతివ్రత్యం. మరొకటి మహత్యం.



‘నమ్మినబంటు’లో సావిత్రి.

శంభూ ఫిలింస్‌వారి ‘నమ్మినబంటు’

హనుమంతుడివంటి నమ్మినబంటుకు తన యజమానిమీద మోజు విరిగి, తిరస్కారం కోపం, ద్వేషం పెరిగి అతడు ఎగబడి తిరిగి పగ సాధించడం శంభూ ఫిలింస్ వారి నమ్మిన బంటులో ఉన్నంతటి కొత్తదే కాకపోవచ్చు. అది అయితే సినిమాల్లో చెప్పే అపోహలవల్ల లీలా మోహన్లు వేరై చివరి రీలులో గ్రూపు ఫోటో తీయించుకోవడం గమ్యస్థానాలుగాగల నేటి చిత్రాలలో, నౌకరు నరి గురించి యజమాని ఆరాటపడడం అనేది, అది ప్రాతిపదికగా కథ నడపడం అనేది కొత్త విషయం మాకసరికల కథావస్తువు. సమర్థులైన నటీనటులతో ఉత్సాహయుతమైన దర్శకత్వాన నిర్మాత శంకర్ చౌదరిగారు ఈ కథను తెరమీద కెక్కించారు.

“నమ్మినబంటు” ప్రసాద్‌కు జమీందారు గుమ్మడిమీద భక్తి, ఆయన మంచితనంపట్ల గురికూడా ఉంటాయి. అందువల్ల ఆయన రైతు రంగారావును వంచించి పాడబడ్డ మావిడితోటను బాగుచేయించుకొని రెండెకరాల మాగాణిబదులు ఏగాణి చెయ్యని మొరకభూమి ఇచ్చినా ప్రసాద్ ఆక్షేపించడు. పిచ్చమానికతో వద్దు కోరిచి పాతేళ్ళను మోసగించినా పట్టించుకోడు. రైతురంగారావు, ఆ మొరకభూమినే, తన తోటాకు నమ్మినబంటు—గా ముడవేగిత్త చెప్పినట్లు స్వయంభరోసాతో బాగుచేస్తాడు. అంగుకు జమీందారుకుమార్తె, మేనల్లుడు అంగబలం అర్థబలం సమకూర్చి ఆదుకుంటారు. ఐలవతుంది. అక్కడి పొలాలను సాగుకు లాయిక్కీ చేసుకోవడానికి మోటబావి దగ్గర నీటియంత్రం అమర్చలనకుంటారు రైతులు. రంగారావు కూతురు సావిత్రి ఎడ్ల పందాలలో గెల్చిన డబ్బుతో ఆ యంత్రం కొనబోతారు. జమీందారు మండిపడి, పందాలలో ఆ పిల్ల గెలవడానికి, తనబంటు ప్రసాద్ కావాలని ఓడిపోవడమే కారణమని నిందవేస్తాడు. అందుకు పరిహారంగా గెల్చిన ఎడ్లను విషంపెట్టి చంపెయ్యమని ఆజ్ఞాపిస్తాడు. నమ్మినబంటుకు మోజు, భక్తి విరిగిపోతాయి.

ఎదిరించి నౌకరీ వదలిపోతాడు; పోయి ఎడ్లను కాపాడబోతాడు. అక్కడా అతని మీదనే నిందపడుతుంది. అతనే చంపవచ్చాడని రైతులు అనుకుంటారు. సావిత్రి అతన్ని నానామాటలూ అంటున్నా, అపోహ తొలగకుండా అసలు సంగతి చెప్పకుండా టాకీలలో వినబడే టాకీ డైలాగులలో కనబడి నిలబడతాడు. ప్రసాద్. తరవాత జమీందారు బావిదగ్గర యంత్రాన్ని డైనమైటుతో ధ్వంసంచేయించేవేళ తిరిగి అడ్డుపడ గాయపడి, పాటపాడి... లేచేసరికి—

చక్కని చిక్కని ఈకథ ఆగిపోయేనా? ముందుకు సాగిపోయేనా?

—తరువాతి ముక్తాయింపు. (ఉత్తేజకరమైన ఆరంభంలాగే) నీసు సినిమా ఫక్కీలో హుషారుగా కసిగా పరుగులెత్తి ఉద్వేగభరితమైన ఈ చిత్రానికి ప్రాణప్రాయమైన— తెలుగుసినిమాకు అలవాటైన—ఎన్నికవేళమీద జాలి అగుతుంది. అక్కడ, భయంకరమైన ఊబిలో జమీందారు కూరుకుపోతూ ఆర్తనాదాలు చేస్తూఉంటాడు. ఎదట, గట్టుమీద అతను ఆదరించి పెంచి పెద్దచేసిన నమ్మిన బంటు నిలబడి ఉంటాడు. అతని ఉప్పుతిన్న విశ్వాసం కోర్కె చెలిచ్చి వికిలాగాక, ఇంత కాలం చేదుమింగిన బాధ కోర్కె కసి కోర్కె అతని మనస్సులో అన్యోన్యత సమానంగాలో తేల్చుకోలేక బంటు ముహూర్తకాలంపాటు తొట్రుపడతాడు. తేలుకొని, చేయూతనివ్వాలని తీర్మానించి తెగించి దిగుదామని పైకిలాగే సరికి ఆలస్యం అయిపోతుంది.

కొత్తదనం ‘కాని’ కొత్తదనంతో ఒప్పిన ఈ కథను దర్శకుడు ఆదుర్తి (మాంగల్యబలం) సుబ్బారావు చాలవరకు చైతన్యవంతంగా చిత్రించారు. కథ మొత్తంమీద సన్నివేశాల సమన్వయం, పాత్రల నడక ఉండతగినంత కట్టుదిట్టంగా లేకపోయినా, కొన్ని పాత్రలు. వాటిచేష్టలు అనోపలాగ ఉంటూనే కథని అవసరాన్నిబట్టి కదలింపగలిగినా, కొన్ని పాత్రలు కొన్ని సన్నివేశాలలో స్వేచ్ఛగా మాట్లాడడానికి భయపడినా, కొన్ని సన్నివేశాలలో ధైర్యంగా పోరపడడానికి (పడితే కథ తెల్లబోతుంది) జంకినా ఈ చిత్రంలో బలం జవం నిలుపగలిగారు దర్శకరచయితలు. సాముచేసినవారుకి సాహసం ఉన్నవారికికూడా పూర్తిగా బాక్సాఫీసు కలవరలి సాము చేయడం దుస్సాహసం అనిపించి కొన్నాళ్లు కొన్ని బాక్సాఫీసు సామ్యులు తప్పలేదు. కసాయి వాళ్ళ పాలబడ్డ గొడ్లను విడిపించడానికి వెళ్లినవాళ్లు సినీవాళీ డాన్సులకు తడికట్టడం, డైనమైటు దెబ్బతిన్నవాడు అఘాతంతో డమేకాక ప్రేంసీక్వెన్సులో యుగళగీతం పాడడం జరిగాయి. ఇవి, కథ గొప్పతనాన్ని ఏవిధంగాను పెంచలేదు. తుదంలో సగంలో కలిగిన భావానికి అపాట రూపకల్పన అని సమర్థించినా కథగరించి తహతహలాడుతున్న ప్రేక్షకుడు సంతోషంలో పొంగిపోయి చప్పట్లుకొట్టడు. అలా మార్చింతవగ్గ సన్నివేశాలు వేరే ఉన్నాయి. పల్లెపట్టుల ప్రకృతిస్వరూపాలూ, (ఇంకొంచెం గా ఉత్సాహకరంగా కూర్చతగ్గ) ఎడ్లపందాలూ, రంగారావు బావి తవ్వడం, చదలవాడ కుటుంబరావు, హేమలతల ప్రేమలతో మొదలైనవి హృదయంగమంగా ఉన్నాయి. అలాగే విడివిడిగా అనేక ఘట్టాలను దర్శకుడు, ఛాయాగ్రహణదర్శకుడు మెచ్చతగ్గ అందచందాలతో కొత్తదనంతో చిత్రించారు. నమ్మినబంటుగా నాగేశ్వరరావు, అతనిజంటగా సావిత్రి ప్రశంసనీయంగా నటించారు. రైతుగా రంగారావు పాత్రకు కోపం రాతగ్గవేళ పిచ్చి ఎత్తినందువల్ల తప్పిగా, నిండుగా నటించిన రంగారావు కృషి, చివర తేలిపోయింది. కొన్ని పాటలు కథకు అపకారం చేసినా అన్నీ వినడానికి హాయిగా ఉన్నాయి. కొత్తతరహాగా ఆ కథనుకట్టిన శంకర కొత్తగా చిత్రించిన సుబ్బారావు అదను పదను చూచి సంభాషణలు సమకూర్చిన సుంకర, తాపీ ధర్మారావు అభినందనీయులు. కొసరాజు రాఘవయ్యగారి పాటలు హుషారుగా ఉన్నాయి. ★



'రేణుకా దేవి మాహాత్మ్యం'లో జగ్గయ్య, రాజనాల.

రేణుకాదేవి మాహాత్మ్యం

ప్రకాష్ ప్రొడక్షన్స్‌వారి ప్రథమ పౌరాణిక చిత్రం 'రేణుకాదేవిమాహాత్మ్యం' ఈ నెల 14 న సంక్రాంతి కానుకగా విడుదల అవుతోంది. కె. ఎస్. ప్రకాశరావు (దీక్ష, ద్రోహి) దర్శకత్వాన తయారైన ఈ చిత్రంలో గుమ్మడి వెంకటేశ్వరరావు, జి. వరలక్ష్మి, మిక్కిలినేని, సూర్యకళ, రాజనాల, రమణారెడ్డి, ఆదోని లక్ష్మి, మొదలగువారు నటించారు. జమున, జగ్గయ్య, రమణమూర్తి మొదలగువారు అతిథులుగా పాల్గొన్నారు. మాటలు డి. వి. నరసరాజు, పాటలు ఆరుద్ర వ్రాశారు. సంగీతం మల్లేశ్వరరావు సమకూర్చారు. కళా దర్శకత్వం ప్రసన్నకుమారి నిర్వహించింది.

రేణుక కథ చిన్నది. రచయిత నరసరాజు గారు దానికి పూర్వగాథను కొంతవరకు కల్పించి బరువు బలం సమకూర్చి నడిపారు. రేణుకాసురుడి తపోఫలంగా అవతరించిన రేణుక, బాల్యంలోనే తల్లిని పోగొట్టుకొంటుంది.

ఆమెకు పాలి పెటిన సవతితల్లు లిద్దరూ కూడా తమ పాపానికి తామే బలి అయిపోవడంతో తండ్రిచాటుబిడ్డగా పెరుగుతుంది. దేవి ఆదేశానుసారం, రేణుకాసురుడు కుమార్తెను జమదగ్ని మహర్షికిచ్చి వివాహం చేస్తాడు.

అసురుల అకృత్యాలతో బాధపడుతున్న ఋషులను ఆదుకోవడానికై క్రోధాన్ని ఆవహింపచేసుకొన్న జమదగ్ని రేణుక సహవాసాన్ని భక్తిప్రపత్తులను నిదానించి, "ఈమె సచ్ఛీల" అని ప్రశంసించి వివాహం చేసుకొంటాడు. వైకుంఠంలో విష్ణుమూర్తిని అహంకారంతో తృణీకరించిన ర్జునుడై భూలోకంలో అవతరించినందువల్ల విష్ణువుకూడా దానవసంహారార్థం పరశురాముడై రేణుకగర్భాన ఉదయిస్తాడు.

స్వర్గంలో ఆడుతూపాడుతున్న గంధర్వులిద్దరి ప్రతిబింబాలను నదీజలంలో చూసి క్షణకాలం వివశురాలైన రేణుకను జమదగ్ని శపిస్తాడు—కుష్ఠువ్యాధిగ్రస్తగా. ఆమెను ఆశ్రమంనుంచి బహిష్కరిస్తాడు. అప్పుడామె పాతివ్రత్యమాహాత్మ్యంతో పరమేశ్వరుడిని ప్రసన్నుణ్ణి చేసుకొని శాపవిముక్తిపొంది భర్తదగ్గరకువస్తుంది. ఇది తనను పరాభవించడమేనని జమదగ్ని కోపించి తనపుత్రుడిచేత ఆమెకు శిరచ్ఛేదం చేయిస్తాడు... ఆమె తిరిగి పతిఅనుగ్రహంపొంది సజీవురాలైన తరువాత, కార్తవీర్యార్జునుడి దౌర్జన్యోదంతం, వేరేరథన ఎందుకని కామధేనువు మొదటనే అంతర్ధానంకావడం, పరశురాముడువచ్చి అర్జునుడిని సంహరించడం మొదలైన ఘట్టాలను ఏర్పరిచారు. ఈ కథను దర్శకుడు సరళమైనశైలిలో స్థిమితంగా చిత్రించారు. రచయిత వినడానికి హాయిగాఉన్న వ్యావహారిక భాషలో మాటలాడించారు—రమణారెడ్డి వ్యావహారిక భాష కట్టుతప్పినా... జమదగ్ని గారు రేణుకకు దర్శనీయమైన శాపంఇవ్వకపోవడం, కోపానికి రూపకల్పన గొప్పగాఉన్నా, దాన్ని సవతిగా వ్యవహరించడం, కోపాన్ని అవహింపమని కోపంగా ఆదేశించడం, పరశురాముడి అస్త్రాలు కార్తవీర్యార్జునుడి అస్త్రాలను ధ్వంసంచేస్తూ ఉండగా జగ్గయ్య ఆశ్చర్యపోవడంవంటి చిన్న పొరపాట్లు లేకపోతే చిత్రం ఇంకా నిండుగా ఉండేది. పాటలు—

శ్రీ ప్రొడక్షన్స్ వారి

పేరు చూడగానే "ఇందులో 14 రీళ్ళ అశాంతి చిందులు తొక్కుతుందని" పసిగట్టి, అశాంతి నివాసం అని మీరో' శంక పేరుపెడతారని సముద్రాల జూనియర్ కూ, దర్శకుడు సి. ఎస్. రావుకూ తెలుసు. అందుకని వారి రీలు తిరక్కుండా ఆ యింటి బోర్డుమీద ఆ పేరు రాసి ఊరుకున్నారు; ఊరికే లేరు పుంజుకున్నారు. ముందే చెప్పేశాం కాబట్టి ముండం చేసినా చేయించినా మరేమీ ఫరవాలేదన్న భరవసాతో. ఆ చేత్తోనే కథలో పాత్రలకూ, వాటిని ధరించిన నటీనటులకూ కూడా లైసెన్సు ఇచ్చేశారు మీ యిష్టం అని—ఎటొచ్చీ పతివ్రాతం చూపించారు. కథ నడవడానికి పనికొచ్చే పాత్రలకూ, నటులకూ, ఊహలకూ, అపోహలకూ మాత్రమే ఈ స్వేచ్ఛ ప్రసాదించి మిగతా వాళ్ళకి అంతు పట్టించారు. జీవితంలో అయితే గోటమీటే వాటికి — సినిమాలో గొడ్డలితో నరకడం అవసరం కాబట్టి, లావుపాటి భూతద్దాలు తెచ్చి బిగించారు కెమెరాల కళ్ళకి. ఆపైన ప్రతి యింటా, తటస్థపడే మనుషులతో, సందర్భాలతో కథ కట్టి స్పష్టమైన నిర్ణీతమైన గమ్యస్థానానికి చుగ్గా ధీమాగా అంగలు వేసుకుంటూ తీరిక రీలులలో ఆడుతూ పాడుతూ ఉత్సాహకరంగా కథను పాత్రలమాతో లునుకుపోయారు ఇద్దరూ. అందుకనే గడుసువాడు నాగయ్యగారు 'అంతా వాడి లీల' అంటూ వచ్చారు చిత్రం పొడుగునా—ఎవరి లీలో స్పష్టపరచకుండానే.

మొత్తానికి శాంతి నివాసంలో పోగైన జనాభా అంతా అన్నిరకాల వాళ్ళూను. పాత్రచిత్రణలో కలిసిపోకుండా ఎవరి పేర్లు వాళ్ళకున్నా, ఒకొక్కళ్ళకు ఒకొక్క ఊతపదం ఇచ్చి నిలబెట్టారు. ఇంటిపెద్ద—మాజీ దివానుగారికి కథారంభం నాటికి ఇద్దరు కొడుకులూ ఒక కూతురూను. పెద్దవాడు బొంబాయినుంచి రావలసిఉంది. అందమైన భార్య ఫోటో జానికి గా ఎదురు చూస్తోంది. చిన్నవాడు గోపికి పెళ్లి కావలసి ఉంది. రాఘకోసం ఉత్సాహంగా వెతుకుతున్నాడు. వదినగారంటే అమితమైన ప్రేమ. చూసేవారికి చిరాకూ, మాసీ చూడని వారికి అపోహ కలిగేటంత చనువుగా పూసుకు తిరుగుతున్నందువల్ల అన్నగారు రాగానే అపోహకు దృశ్యాలు ఏర్పాటుఅవుతాయి. కోడళ్లను రాచి రంపానబెట్టే అత్తగారు సూర్యకాంతం అసరా చూసుకుని, ఆయింటి ఆడపడుచు బాలసరస్వతి వదినగారిమీద అపనిందను అన్నగారి చెవిన వేస్తుంది.


శాంతి నివాసం



సరళచిత్రవారి 'మగవారి మాయలు'లో రాజశ్రీ, చలం.

లాంగ్ షాట్‌లలో తన తమ్ముడూ, భార్యా దగ్గరగా మరీ చనువుగా మాట్లాడుకొంటున్న దృశ్యాన్ని చూచి చక్కాపోతాడు. మనసు విరిగి ఇల్లు వదలిపెట్టి, ఇంకో పిల్లవెంట్న తిరుగుతూ, ఇల్లు దోచిపెడుతూ ఉంటాడు. ఇంట్లో సూర్యకాంతం మరీ రెచ్చిపోయి కోడల్ని వెళ్ళగొట్టబోయిన వేళకు, నోటి సిస్ట్రిక్కు ఫలితంగా దివానుగారు మేలుకొని, తిరిగిన భార్యను మూసి లేని పెత్తనం తీసుకుంటాడు. అంతవరకూ పెళ్ళాన్ని కాపరానికి తీసుకెళ్ళలేక అవస్థపడుతున్న ఇల్లరికపుటల్లుడులాటి మొతకవాడు 'కలంగి' కూడా ఈ మరికపద్ధతివల్ల తన భార్యను తీసుకుపోతాడు. మూడోపుడీ చల్లారి దుష్టులు అణగారిన వేళకు పూర్తిగా అంతరించిపోబోతున్న అశాంతి ఒక్కసారిగా ఆఖరు వెలుగు వెలుగుతుంది. పెద్దకొడుకు ఇంటికి వచ్చి భార్యను కులట అని నిందించడం, ఆమె నూతిలో దూకబోవడం, తమ్ముడూ అన్నను తన్నడం జరుగుతాయి. రింగ్ మాస్టర్ కలంగి అందర్నీ ఒక చోటుకు చేర్చుకొచ్చి దుష్టుంచేత అపరాధాలు ఒప్పించి, ఇవన్నీ నిజాలని పెద్దబ్బాయిని నమ్మించి—

కథ అయిపోలేదు. మీరు ఎదురుచూడని చిన్న ముక్తాయింపుతో, అత్యంత హృదయంగమమైన సన్నివేశంతో ఇది సమాప్తమవుతుంది. నిసలైన సినిమా పాత్రలతో కట్టిన అసలైన సినిమాకథ అయినా, 'శాంతి నివాసం' చిత్రంలో మెచ్చుకోదగ్గ అంశాలు పుష్కలంగా ఉన్నాయి. మొదట ఇవన్నీ కథావస్తువును అతిశయోక్తిగా చూపిస్తున్నాయి అని స్ఫురిస్తే ఏదీ ఎబ్బెట్టుగా తోచదు. ఆపైన సముద్రాల జూనియర్ చురుకుగా ఎక్కడా ఒక్క క్షణం తెరిపి లేనంత వేగంతో వ్రాసిన సంభాషణలూ, అడుగడుగునా అందమైన చెణుకులతో, మెరుపులతో సి.ఎస్. రావు చేసిన చిత్రణ, ఇటీవలి చిత్రాలలో మీరు చూచి ఉండనంత చురుకుగా ఉత్సాహంగా నాగేశ్వరరావు, అతని ఉత్సాహానికి ప్రతిగా కాంతారావు, అతనికి యతిగా దేవిక ప్రదర్శించిన నటన ఈ చిత్రానికి బలాన్ని వేగాన్ని సమకూర్చాయి. కలంగి, ఖల్వరూపం ధరించిన సూర్యకాంతం, కొత్త తరహాపాత్ర ధరించిన రమణారెడ్డి, దానివిధాలైన పోకడలలో బాల సరస్వతి ఈ చిత్రంలో మిగతా అడుగులు విసి విసుగెత్తకుండా కాలక్షేపంతో నింపివేశారు. లాయరు కె. వి. ఎస్. శర్మ పాత్ర మితిదాటినందువల్ల దాని హాస్యానికి వాడితనం పోయి పసివానితనం అబ్బింది. మొత్తానికి మహా వేగంగా పరుగెత్తిన ఈ చిత్రకథలో ఐదారు పాటలకు (నాలుగైదు పద్యాలకు కూడా) చోటుచేసి శంకర్ జైకిషన్, నయ్యర్, వగైరాలను పునః పరిచయం చేశారు. ఘంటసాల, జిక్కి పాడిన పాటలు, ఆరంభంలో శ్రీనివాస్ పాడిన పాట శ్రావ్యంగా ఉన్నాయి. కమల్ ఘోష్ ఛాయాగ్రహణం నిర్వహించారు. మైసూరు బృందావన్ గార్డెన్స్‌లో యుగళగీతాల చిత్రణ రూపకల్పన కొత్తగా అందంగా ఉన్నాయి. మూడు గంటలసేపు వినోద కాలక్షేపానికి, మీ యింటిలో ఒకరినొకరు ఓరికొకరు పోల్చుకు హేళన చేసుకోడానికి అన్ని విధాలా అనుకూలమైన చిత్రం. అందువల్ల మీకు విడిగా సినిమాకెళ్ళే అలవాటున్నా ఈసారి కుటుంబంతో కలసి వెళ్ళండి. ★



శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం'లో గుమ్మడి, రామారావు.

పద్మశ్రీవారి

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం

కంటికి నదరైన భవనాలలో, తోటలలో, తిరుపతి కొండ చరియలలో మనసుకు నదరైన తీరున పి. పుల్లయ్య గారు పునరావిష్కరించిన పౌరాణిక గాథ "శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం"లో కథాప్రకారం యథాప్రకారంగానే వున్నా డాబూ ముస్తాబూ సరికొత్తవి. కథనంలో ఆనాడు లేని సాంకేతిక సదుపాయాలూ హంగులూ ఈనాడు ఉన్నందుకు వాటిని సమగ్రంగా వినియోగించుకొని చిత్రం రమణీయమై కొన్ని సుందర ప్రకృతి దృశ్యాలతో కనువిందు చేశారు. లలితమైన శ్రుతి మధురమైన స్వరాలతో (పెండ్యాల) అలంకరించారు. వీటన్నిటిమధ్య, కెమెరా (రాయ్), అనుభవజ్ఞుడి ధీమాతో, ధాటీగా విహరించింది.

భృగుమహర్షి త్రిలోక యాత్ర, భంగపాటు, రమా, ధవుడూ దివినుండి భువికి దిగి రావడం మొదలైన సన్నివేశాలను రమణీయముగా రూపొందించారు. ఈ సన్నివేశాలలో—కనిపించిన ఐదు నిమిషాలూ గుమ్మడి ప్రతిభావంతంగా నటించాడు.

మహావిష్ణువు భూలోకవాసి అయిన క్షణం నుండి వెంకటేశ్వరుడుగా వెలసే క్షణంవరకూ కథను మానవుల కథగా, వ్యథను మానవులు సానుభూతి చూపగల వ్యథగా రూపొందించారు.

శ్రీనివాసుడుగా రామారావు, పద్మావతిగా సావిత్రి, శ్రీ మహాలక్ష్మిగా ఎస్. వరలక్ష్మి, శ్రీనివాసుని ఆదరించి పెంచి పెళ్లి చేసిన తల్లి వకుళగా శాంతకుమారి నటించారు. రామారావు దర్శనీయమైన విగ్రహంతో చక్కని నటనతో శ్రీనివాసుని పాత్రను మోహనంగా నడిపాడు. సావిత్రి, వరలక్ష్మి సరితూగి నిలచారు.

కథ గాని కథగల ఈ చిత్రం ఉత్తరార్థం డాక్యుమెంటరీ అయినా అత్యంత ఆహ్లాదకరంగా ఉంది. శ్రీకారం నుండి స్వస్తి వరకూ మంగళకరమైన సంగీతంతో మరింత శోభించింది. పాటలూ పద్యాలూ బాగున్నాయి.

హీరోలు హీరోయిన్లు నిర్వహించేవే ఉన్నతపాత్రలనీ, చిన్న నటులు ధరించేవి చిన్న పాత్రలనీ విభాగించుకోకపోయినా — లేదా అందరికీ 'సుభ్యరమైన' వ్యవహార భాష వ్రాసినా ఆత్రేయ సంభాషణలు కూడా పూర్తిగా చిత్రంతో తులతూగేవి. కొన్ని సన్నివేశాలలో చక్కని పొందిక గల మాటలు ప్రయోగించిన రచయిత, బహుశా పైన పేర్కొన్న కారణంవల్ల మొత్తంమీద అందరి భావాలకూ శ్రుతి కలపలేకపోయినట్లు తోస్తుంది. విష్ణువుకన్న నారదుడు, నారదుడికన్న రమణారెడ్డి శిష్టతరమైన భాష వాడడంవల్ల వాడుక భాష శిష్టభాషా కూడ కొన్ని చోట్ల వేరుగా భాషలపోయాయి. దేవతలు గోరుముద్దలనూ వాటిమీద కోటి బొట్లనూ ఉపమానాలుగా వేసుకొని మంచి చెడ్డా మాట్లాడడం వగైరాలు—కథకు అపకారం చేసే సన్నివేశాలు తొలగించినందుకు పరిహారంగా ఏర్పాటు చేసి ఉండాలి

మొత్తంమీద సర్వాంగ సుందరంగా, సంగీత ప్రధానంగా, కథావస్తువు పట్ల గౌరవ ప్రపత్తులతో తీర్చిదిద్దిన ఈ చిత్రం భక్తాగ్రగణ్యులు కానివారు కూడా చూచి ఆనందించతగినది. వారు ఇందులో నీతి ఏమిటి? సందేశం ఏమిటి? అని తెల్సుకోదలచుకుంటే సమాధానం—ఒక రచయిత అన్నట్టు—సర్వాంతర్యామి అనిపించుకొన్న భగవంతుడు కూడా ఇద్దరు భార్యల మధ్య క్షణకాలం కూడా నిలబడలేడని. ★



అరవై చెంచాలు

= అరవై కప్పులు

బహు వీలుగా ఒక్కొక్క చెంచా చొప్పున
నిజమైన కాఫీ, ఒక కప్పు వేడినీళ్లలో కలిపి
పంచదార, పాలుపోస్తే సరి; చాలాచౌకమాత్రమే
గాక, రుచికరమైన 60 కప్పులు తయారగును.

Slanes

స్వచ్ఛమైన కాఫీ. ప్రతిచోట అమ్మబడును

ది యునైటెడ్ కాఫీ సప్లయి కం., లి., కోయంబత్తూరు



G.ST.2

పుస్తకసమీక్ష

రూమ్ నెంబర్ ఫోర్ (నాటిక)

రచన: సీతంరాజు

దొరకుచోటు: కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, రాజమండ్రి.

వెల రు. 1-50 న.పై. పేజీలు 98.

ఇది రెండు నాటికలుగల పుస్తకము. మొదటి దానికన్నా, రెండవ దానిలో కథ వున్నది.

పేరును చూడగానే ఏ డిటెక్టివ్ నాటకమనో పొరబడేరు. డిటెక్టివ్ జాతికి ఎంత మాత్రము సంబంధించినది కాదు. హాస్య నాటిక.

ఈ రోజులలో కొందరు రచయితలు తెలిసో, తెలియకో, హాబీయనో, కాపీ కొట్టియో ఆడువారి పేర్లు, మారుపేర్లు పెట్టుకుని రచనలు సాగించుట పరిపాటయిపోయినది. కాని దానివల్ల ఎవ్వరికి కన్యాయమయినప్పటము కలుగకుండా వున్నచో ఖర్మ లేదు. ఆ వారిని మగవారిని కొన్ని పేర్లు ఒకే విధంగా వుంటాయి. అప్పుడు ఆడవారి పేరుకుతగ్గట్లు పేరు మార్చుకొని రచనలు సాగిస్తే 'రమణ' లాంటి అమాయక రసికులు (త్వరలో నే) ఆ రచయిత(త్రి)ని ప్రేమిస్తారు. వాళ్ళను పెళ్ళిచేసికోవాలని చాల ప్రయాసపడతారు. ఇట్టి వృత్తాంతము కలది 'రూమ్ నెంబర్ ఫోర్'.

'శ్యామలరావు' అనే రచయిత తన పేరులోని 'శ్యామల'ను పత్రికలలో ప్రకటించుతూవుంటే అతనికథలను చదివి 'రమణ' వంటి రసికుడు ఆమె కథలను మెచ్చుకొని, ప్రేమించి శ్యామలను పెళ్ళాడటకు చాల ప్రయాసపడి ఒక పత్రికాధిపతి వలన నిజం తెలుసుకొని మోసపోతాడు.



రెమి హాస్యనాటకం — ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ — 41.72 మీటర్ల మీద సా॥ 6-80 నుండి 6-45 గం॥లవరకు వినండి.

రెండవ నాటిక దురదృష్టవంతులు. సుగుణ, రాము చిన్ననాటి ప్రేమికులు. కాలేజీ చదువు మానుకొని రాము పెద్దచదువులకు పోయాడు. సుగుణను రాము అన్నకిచ్చి పెండ్లిచేస్తుంది సంఘం. అన్నగారి పెండ్లికి వీలులేక రాలేకపోతాడు. హఠాత్తుగా వదినగారు తన ప్రియురాలని తెలుస్తుంది. అక్కడ వుండలేకపోతాడు.

రామూపై ఎన్నో ఆశలు పెట్టుకొన్న అన్న మధు దురదృష్టవంతుడు. సుగుణ, రాములు మనోవ్యాధితో బాధపడ్తూ అమాయకుడైన మధుని గరదృష్టవంతుని చేస్తారు. రాము తన వదినగారికోరకు తెచ్చినసగబహుమతిని అన్నను ఇవ్వమంటే 'నాకు నా తమ్ముడికి భేదం లేదు. నీవే సుగుణకు ధరింపచెయ్యి,' అంటాడు. ఒకవేళ మధు రాము సుగుణలు ప్రేమికులని మొదట్లో తెలిసికొన్నచో అవివంగా చేయనిస్తాడా? అతనిలో అంతత్యాగమే వున్నచో తన భార్యని ఎలుకొమ్మని అనగలడా? అది సందేహమే. ఒకవేళ మధులాంటి పిచ్చిఅమాయకులు అట్లంగీకరించినా అంగీకరించవచ్చునేమో!

పెండ్లికుమారులకై వేటాడే తండ్రులు, వారు పడేబాధలు, ముఖ్యంగా ఒకచోటకలసినప్పుడు ఏవిధంగా వివాదాలు, పోటీలు పడేది చక్కగా చిత్రీకరించారు.

మొదటిదానిలో వున్న సంభాషణల పటుత్వము రెండవదానిలో లేదు.

రచయిత సాహిత్యంలో అందరికీ పరిచితులు. నేటి నాటకరచయితలలో వీరిపేరు తెలియనివారరుదు. మేలురకమయిన తెల్లని కాగితముమీద ముద్రణ బాగున్నది.

కాలక్షేపానికి ఒకటి రెండుగంటలు ప్రదర్శించుకోవటానికి అనువుగానున్నది.

'రామూ' ★

క్రీడా రంగం:

బొంబాయి టెస్టులో బేగ్ ప్రతిభ



క్రికెట్ ఆటలో ఆస్ట్రేలియాను మించిన దేశం ఈనాడు లేదు. అలాంటి ఆస్ట్రేలియా ఆటగాళ్ళతో భారతీయులు సమఉజ్జీ అయినారు.

ఢిల్లీ టెస్టులో వీగిపోయిన భారతజట్టు కాన్పూర్‌లో ఆస్ట్రేలియాను ఓడించినది. అప్పట్లో మన ఆటగాళ్లను అదృష్టం వరించినదని భావించే వారికి బొంబాయిలో జరిగిన మూడవ టెస్టు కనువిప్పు.

బొంబాయిలో అయిదురోజులు హోరాహోరీ సాగిన ఈ సమరంలో భారతీయులు ఏ రంగంలోను ఎదిరి పక్షానికి తీసిపోమని బుజావు పరచుకొన్నారు. ఇది నిజంగా గర్వించదగిన విషయం.

ఆఖరిరోజు టీవేళ వరకు జయాపజయాలు అనిర్ణీతంగానే ఉన్నవి. అంతవరకు ప్రేక్షకుల ఆసక్తి పోషించిన ఘనత మాత్రం ఆస్ట్రేలియా కాప్టన్ రిఛీ బెనాడ్‌కే దక్కుతుంది.

అంతమే కాదు కథా ప్రారంభం కూడా అంతే రక్తి కట్టినది. భారతీయుల నాయకుడు రామ్‌చంద్ 'టాస్' గెలుచుకొన్నాడు. మనవారు రంగంలో ప్రవేశించి కొంచెం ఇంచుమించుగా (15 నిమిషాలు తక్కువ) రెండురోజులు ఆస్ట్రేలియా వారిని ప్రతిఘటించి నిలిచారు. ఇది ఇటీవలి చరిత్రలోనే కాదు. భారతదేశం చరిత్రలోనే అపూర్వమైన సంగతి. దీన్ని అనేక పర్యాయాలు ఆదుకొంటు వచ్చిన నారీకంట్రాక్టర్, హైదరాబాదు యువకుడు అబ్బాస్ అలీ బేగ్ దీనికి ప్రధానంగా బాధ్యులు.

వికెట్ స్థితి బాట్స్‌మన్‌కే అనుకూలంగా ఉన్నదని కూడా ఇది సూచిస్తుంది. దానికి తగినట్లుగానే తమవంతు వచ్చేసరికి ఆస్ట్రేలియా ఆటగాళ్ళు మనవారిని మించిపోయారు. ఎడమచేతివాటం ఉన్న నీల్ హార్వే, యువకుడు నార్మన్ ఓనీల్ చెరొక నూరు పరుగులకు మించిచేసి అద్వితీయమైన తమ ప్రతిభ ప్రదర్శించినారు. 98 పరుగుల ఆధిక్యం సాధించగానే మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు బెనాడ్ ప్రకటించారు.

మిగిలినది ఆఖరిరోజు. టీ విరామ సమయంలోగా భారతీయులను అవుటు చేసి కాన్పూర్ పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవచ్చునని బెనాడ్ ఆశ.

నాలుగవరోజు సాయంకాలం వరకు పంకజ్ రాయ్, నారీకంట్రాక్టర్ నిలిచారు.

ఆఖరిరోజు ఆట ప్రారంభమైన కొలదిసేపటికే నలుగురు అవుటుఅయ్యారు. వారిలో రాయ్, కంట్రాక్టర్ కూడా ఉన్నారు. గాయపడిన ఉమ్రీగర్ బాట్ చేయగలిగిన స్థితిలో లేడు. తతిమ్మావారిలో గత అనుభవం దృష్ట్యా గట్టిగా నమ్మకొనదగిన బాట్స్‌మన్ లేరు. బెనాడ్ ఆశ సఫలమయ్యే సూచన కనుపించినది.

అలాంటి విషమస్థితిలో యువకుడు బేగ్ బాటింగ్ ప్రారంభించినాడు. అగ్నిపరీక్షకు నిలిచినాడు. కీర్తి వరిస్తుంది. విఫలమైతే దేశానికి అపజయం తప్పదు. గురుతరమైన ఈ బాధ్యత మొదట్లో అతని ప్రశంగదీప్తి వశ్చే గోచరించినది. తరువాత నిశ్చాంగత సిద్ధించినది. ఎదిరిపక్షాన్ని త్రోసి రాజనాలనే పట్టుదల అవహించినది. వీర విహారమే చేశాడు. తనజట్టుకు అపజయ శంక లేకుండా చేశాడు. కామనాధ్ కెన్నీ అతనితో డినాడు.

కాన్పూర్ టెస్టులో భారతజట్టు గెలుపొందడానికి ఒకరు (జానూపటేల్) కారణమైతే, బొంబాయిలో ఓటమినుంచి కాపాడినది ఒకరు. యౌవనంలోనే ఇంతటి చొరవ, ప్రతిభ ప్రదర్శించిన బేగ్ ప్లోబాలింగ్‌ను ఎదుర్కొనడంలోనూ సమానమైన నేర్పు సంతరించుకొంటే దేశం ప్రతిష్ఠ ఇనుమడింప చేయగలరు. సందేహం లేదు.

జానూపటేల్ లేని లోపాన్ని ఈ టెస్టులో మరొక యువకుడు బాపూనడ్కర్ణి తీర్చినాడు. ఈతడు ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సులో 105 పరుగులకు ఆరు వికెట్లు తీసకొన్నదిట్టు:


భవితవ్యం ఆశాజనకంగా ఉండడానికి కారణమైన ఈ యువకులకు దేశం ఋణపడి ఉన్నది.

—కామరాజు ★

చదరంగం

సమస్య-15

నలుపు-1



తెలుపు-6

(16-వ పేజీ తరువాయి)

మేర బస్సులమీదను, ట్రాములమీదను వెళ్ళినప్పటికీ, కొన్ని ప్రదేశాలు చూడానికి కాలినడకనే వెళ్ళవలసి వచ్చింది. తిరిగి.తిరిగి సాయంత్రానికి కాళీఘాట్ చేరుకున్నాం కాళికాదేవి దర్శనార్థం. అప్పటికి, నాజోళ్ల ప్రభావం వలన కాళ్ళవేళ్లమీదను, మడమలమీదను బొబ్బలెక్కి, చర్మంచిట్లి,రక్తం చిమ్మడం ప్రారంభించింది. అడుగుతీసి అడుగువేయడం వరకబాధ అనిపించింది. ఎలాగో కాళికాలయ ప్రాంగణంలో ప్రవేశించి, గర్భగుళ్ళోకి వెళ్ళేముందు మా జోళ్లను ఒక ప్రదేశంలో వదలిపెట్టేము.

తిరిగి గర్భగుళ్ళోంచి బయటికి వచ్చేసరికి నా జోళ్ళు మాయమైపోతే బాగుండు ననుకుంటూ గుళ్ళో ప్రవేశించేను. దేవిదర్శనం చేసుకొని. బయటికి వచ్చేసరికి నా జోళ్ళు కనపడలేదు. నాకు ఆశ్చర్యం, ఆనందం కలిగేయి. నా మిత్రులు నా జోళ్లను వెదకుట ప్రారంభించెరు. నేను వారిని శ్రమపడవద్దని బతిమాలుకొని, కాళీమాత నా కోరిక మన్నించింది కాబట్టి సంతోషంగా పోదామని మా మిత్రుల నోదార్చి నపిమ్మట ముగ్గురం మా బసకి బయలుదేరాం.


నా జోళ్ళు మాయమైపోవడం, కాళికా ప్రభావమో, యింకెవరి ప్రభావమో నేనిప్పటికీ నిర్ణయించలేక పోతున్నాను. ★

గొలుసుకట్టు

ఈ క్రింద ఇచ్చిన ఆధారాలను బట్టి అ నుంచి డ వరకు ఉన్న వరుసలలో గళ్లను పూర్తిచేయండి.

1 నుండి 32 వరకు గల గడులలో వచ్చే అక్షరాలను వరసగా కలిపి చదివితే మహాభారతంలోని ఒక పద్యంలో కొంతవరకు వస్తుంది.

అ. బాలము
ఆ. ఈ పువ్వు చాలా గొడవచేసింది.
ఇ. ఎద్దు కన్నులోంచి చూస్తారా!
ఈ. వాయసంలో సగ విభాగం.
ఉ. జాగ్రత్త!
ఊ. మీ చేతిలో పదిమూర్లు ఉన్నదా!
ఎ. పొట్టు.
ఏ. అప్పు ఇవ్వకపోతే గట్టిగా మాట్లాడు.
ఐ. ఆకాశంలో సుంద్రంది అని వ్రాస్తే ఈ మాట వస్తుంది.
ఒ. పాకలను దులుపుకొంటూ ఉంటేకాళ్లను తొడుక్కోవచ్చు.
ఓ. తోడుకుంటే గాని ఎక్కువ అవదు.
ఔ. చేతికి తొక!
అం. క్రమము
అః. ఈ ఉరిస్వత్యాన్ని గూర్చి వార్తపత్రికలో చదివిఉంటారు.
క. గొంతుకమండాలంటే అడుగు
ఖ. నోము విశదముగానోచుకుంటేసరదా కనిపించవచ్చు.
గ. వికృతమైనమాట
ఘ. కొటుక కంటినీరు చనుకట్టుపయింబడ వేలవీడ్చెదో...గర్భరాణి
చ. తలమీదమోసం
ఛ. గీతాన్ని తలక్రిందులుగా బోస్తు చెయ్యండి.
జ. అభివృద్ధిలోను, ఆరామములోను అందము ఉన్నది.
ఝ. అటైనా, ఇటైనా ఎటైనా దీనిమీద నడుస్తారు.
ట. గుంపు
ఠ. సున్నా చుట్టూ
డ. పకిలు వనజంపుటుకు కొగు.



గతవారం గొలుసుకట్టు

జవాబు.

"అక్కరకురాని చుట్టము - మ్రొక్కిన వరమీనివేల్పు. మోహరమున దానెక్కిన బారనిగుఱ్ఱము గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!

అటీ ఇటీ

నయాపైసాకు కప్పు టీ

ఒకకప్పు 'టీ' ఒక్క నయాపైస. న్యూఢిల్లీలోని ఆయుర్వేదమండలివారు దీనిని తయారు చేశారు. ఇందులో 30 ఓషధులు కలుస్తాయి. వీటిలో చాలా ఓషధులు మనదేశంలో తప్ప మరెక్కడా దొరకవు. రంగు, రుచి, పరిమళం అన్నీ మామూలు టీ లాగే ఉంటాయి. శీతజ్వరం, జలుబు, తలనొప్పి, దగ్గుకు మంచి మందుకూడా. ఉబ్బసానికి కూడా మంచిది. చాలా ఆస్పత్రులలో దీనిని పరీక్షించారు. మామూలు టీ లాగే దీనిని పాలు, పంచదార కలుపుకు తాగవచ్చు.

* * *

ముగ్గురు మనుష్యులను పొట్టన పెట్టుకొని 'నరాహారి'గా తయారైన ఒక పెద్దపులిని, గయదగ్గర ఉన్న రాజపూర్ గ్రామస్థులు చుట్టుముట్టి రాళ్లురువ్వి, చేతికర్రలతో కొట్టి చంపివేశారు.

* * *

సంవత్సరాదినాడు, ఇంట్లో పాతసామాను అన్నీ కిటికీలోంచి బయటకు విసిరివేయడం ఇటలీలో పరిపాటి. మొన్న డిసెంబరు 31న చిత్తుగా తాగిన ఒక ఇటాలియన్ 'నూతన సంవత్సరానికి' ఇలాగే స్వాగతం చెబుతూ ఆ ఉత్సాహంలో చేతికందిన సామానన్నీ అయిపోగా, భార్యను పట్టుకుని కిటికీలోంచి విసిరేశాడు. క్షణం తరవాత సంగతి తెలిసి క్రిందికి పరుగెత్తాడు కంగారుగా. అతని భార్య పల్లెత్తుమాట అనలేదు సరిగదా ఒక ముద్దు బహూకరించింది.

* * *

సంవత్సరాది సంరంభమే లండన్‌లో 31 మందిని చిక్కుల్లో పెట్టింది. వారంతా 'ఉత్సాహం' పట్టుగా పోసుకుని ఆ హడావుడిలో మాటూ బూటు సహా ట్రఫాల్గర్ స్క్వేర్‌లోని జలయంత్రాలదగ్గర స్నానాలు చేసి, దీప స్తంభాలు ఎక్కి కేకలు వేసి, అక్కడి పోలీసులతో పేలు ఎగరదన్ని అల్లరి చేశారు. పోలీసుకోర్టులో వాళ్లకు 5 షిల్లింగులనుండి 6 పౌండ్లవరకు జరిమానాలు పడ్డాయి. వారిలో నలుగురు భారతీయులున్నారు. అరెస్టయిన మిత్రుడిని విడిపించబోవడం వారి నేరం.

* * *

ఆట్లాంటా విమానాశ్రయంలో ఒక ప్రయాణీకుడిని అధికారులు ఆపి అతను తెస్తున్న సామాను బరువు ఉండతగిన దానికన్న అరపౌను ఎక్కువ అని చెప్పారు. అతను వెంటనే సంచి తెరిచి ఒక తినుబండారంలో అరపౌను ముక్కకోసి గబగబ తినేసి విమానం ఎక్కాడు! ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at


అత్యంత సొగసు
మీరు "'హేజ్‌లైన్' స్నో" వాడుతుంటే అత్యుష్ణ
ప్రాంతపు ఎండ, గాలి లేక వర్షము మీ సొగసును
కళంక పర్చజాలవు. చర్మ సౌందర్యమును
గలిగించుటకు దివ్యమైన "'హేజ్‌లైన్' స్నో"
మీ చర్మమును మృదువుగాను సొగసుగాను వుంచును.
ఇది చోర-విరోధక ప్యాకింగుతో వచ్చుచున్నది
For the Skin
HAZELINE SNOW
MADE IN INDIA
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బర్రోస్ వెల్‌కమ్ ఉత్పత్తి
BW-4

శరీరమంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

ఎంతో మెత్తనైన క్యూటిక్యూరా టాల్కం పౌడరును రాసుకొంటే దేహమునకు అంటి ఉంటి మిమ్మల్ని రోజంతా తాజాగా మరియు హాయిగా ఉండేలా ఉంచుతుంది. ఉపశమనము, నవోత్సాహము మరియు చల్లదనము చేకూర్చే క్యూటిక్యూరా ఎంతో మెత్తగా ఉండి చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి, తేలికైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. క్యూటిక్యూరా టాల్కం పౌడరును నేడే మీ షాపులో కొనండి.



డబ్బా ధర
రు.1.75 నయా పైసలు

క్యూటిక్యూరా

కుటుంబములో అందరూ వాడదగిన
సర్వోపయుక్తమైన టాల్కం పౌడరు.